25-11Pg1exHMNWJQE:Layout 1 1/1/02 6:21 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 295, పేజీలు : 16 వెల : 6.50



ఇజ్రాయెల్-హామాస్ మధ్య కాల్పుల విరమణ మొదలు 5లో

ఉత్తరకాశీ టన్నెల్ వద్ద రెస్క్యూకు అంతా సిద్ధం




ఐఆర్ఆర్ కేసు: చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై

## విచారణ 29కి వాయిదా

### ఇసుక స్కాం కేసులో విచారణ 30కి

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షతనేత చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ కేసుపై శుక్రవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. కేసు తదపురి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.ఈ లోపుగా ఆయనపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసులో చంద్రబాబు పూర్తిస్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఐడీ న్యాయవాదులు హైకోర్టులో వాదించారు.ఆయనకు ఈ కేసులో కీలకప్రమేయం ఉందనడానికి అనేక ఆధారాలు న్నాయని సీఐడీ న్యాయవాదులు వాదించారు.ఇది కేవలం చంద్రబాబును వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అభాసుపాలు చేసేందుకు సీఐడీ ఆధారాలు లేకుండా ఈ కేసును ఆపాదించిందని ఆయన తరపు న్యాయవాదులు వాదించారు. చంద్రబాబుకు ఈ ≫2

## గ్రామీణ ఆరోగ్యకేంద్రాల నుంచే

# కేన్సర్ పరీక్షలు



### బోధనాస్పత్రిలో కేన్సర్ బాధిత పిల్లల కోసం ప్రత్యేక వైద్యవిభాగం

### ఆరోగ్యశ్రీ పథకంలో అపరిమిత సేవలు

### ఆరోగ్య సురక్షలోనూ తక్షణ వైద్యసేవలు: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** కేన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు నూతన సేవలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చింది. అత్యాధునీకంగా అందుబాటులో ఉండే విధంగా 54కు కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చింది.ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు పరిధి ఆస్పత్రుల్లో కేన్సర్ వ్యాధిగ్రస్తుల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని ఇప్పటికే సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఆరోగ్యశ్రీ పరిధిలో క్యాన్సర్ రోగులకు అందించే సేవల పట్ల అలసత్వం వహించినా సహించేది లేదని స్పష్టం చేసారు.ఈ క్రమంలో క్యాన్సర్ వైద్యసేవలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విస్తరించింది.ఈ పథకం పరిధిలో వైద్యసేవలను అపరిమితం చేసింది.వ్యాధిగ్రస్తులకు అవసరతలకు అనుగుణంగా వైద్యసేవలను అందించాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని గ్రామీణ పరిధిలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఆందోళనకరమైన పరిస్థితుల్లో ఉంది.మహిళల్లో ఎక్కువగా రొమ్ము.సర్వైకల్ క్యాన్సర్ ఎక్కువగా ఉంటున్నట్లు సమాచారం.దీంతో పాటుగా శ్వాస సంబంధమైన క్యాన్సర్ కన్పిస్తోంది.పిల్లల్లోను క్యాన్సర్‌వ్యాధి లక్షణాలను గుర్తిస్తున్నారు.క్యాన్సర్ బాధితులకు పూర్తి స్వస్థత,ఈ వ్యాధితో జరుగుతున్న మరణాలను నియంత్రించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇందులోభాగంగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రస్థాయి నుంచి క్యాన్సర్‌ను గుర్తించేందుకు స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రతి కమ్యూనిటీ.ఏరియా,జిల్లా ఆస్పత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తోంది ఏపీ ప్రభుత్వం, ఇందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పరధిలోకి క్యాన్సర్ వ్యాధి గ్రస్తులను తీసుకుని వచ్చి,వారికి కిమో సైకిల్స్,ఇతర చికిత్సా విధానాల్లో ఎంత ఖర్చుయిన భరిస్తామని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆయా సందర్భాల్లో ప్రకటించారు.ఈ వ్యాది. గ్రస్తులకు రాష్ట్రంలోని,పొరుగు రాష్ట్రాల వైద్యశాలల్లో సేవలు వర్తింపచేస్తున్నట్లు ప్రకటించారు.అంతేకాకుండా వీరికి చికిత్స అనంతర విశ్రాంతి సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు. ప్రతి కమ్యూనిటీ, ఏరియా,జిల్లా ఆస్పత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తుంది.రాష్ట్రంలో ఆరోగ్యశ్రీపరంగా క్యాన్సర్ వైద్యసేవల విస్తరణకు సంబంధించి అధికారిక ఆదేశాలను రాష్ట్ర ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వుల రూపంలో జారీ చేసారు. వీటితో పాటు రాష్ట్రంలోని ఇంటి ముంగిటనే వైద్యసేవలు అందించేందుకు వీలుగా గ్రామాల్లో విలేజీ క్లినిక్,పట్టణాలు,నగరాల్లో అర్బన్‌క్లినిక్‌లు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రతికేంద్రంలో ల్యాబ్స్ ఉంటాయన్నారు. ఇక్కడనుంచి క్యాన్సర్ స్క్రీనింగ్‌కు చర్యలు తీసుకుంటామన్నారు.ఆరోగ్యశ్రీ ≫2



## డిసెంబరు 9నుంచి కులగణన మొదలు

### -మంత్రి చెల్లుబోయిన

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కులగణన కార్యక్రమం డిసెంబరు నెల 9నుంచి ప్రక్రియ మొదలవుతుందని స్పష్టం చేసారు. ప్రతిపక్షాలకు కులగణన అనగానే వెన్నులో చలిపుడుతుందన్నారు.సామాజిక కోణంలోనే కులగణన జరుగుతుందన్నారు. ఆయన మీడియాకు విడుదల చేసిన సమాచారపత్రంలో దాదాపు వందేళ్ల తరువాత కులాల వారీగా లెక్కల సేకరణ రాష్ట్రంలో జరుగనుందన్నారు. పేదవాడి జీవితానికి సమగ్రత కులగణన భద్రత కల్పిస్తుందన్నారు.సామాజిక సాధికారితకు చిరుమామాగా సీఎంజగన్ ఉన్నారన్నారు. ప్రస్తుతం కులగణన కోసం కులసంఘాల నాయకుల అభిప్రాయాలు సేకరిస్తున్నామన్నారు. విజయవాడ, తిరుపతి, కర్నూలు విశాఖ, రాజమహేంద్రవరం నగరాల్లో కులగణనన అంశంపై అన్ని పక్షాలతో రౌండ్ టెబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు.బీసీ సంఘాల నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు. యాప్, మెయిల్ ద్వారా కూడా సూచనలు తీసుకుంటామన్నారు. కులగణన అంశంపై బడ్జెట్ సమావేశాల్లోనే ప్రభుత్వం ≫2

### 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'తో

## ప్రజలకు మెరుగైన సేవలు

### కేంద్రపథకాల ప్రయోజనాలు అందరికి అందించడమే లక్ష్యం: గవర్నర్ నజీర్

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలందరికీ అందించటమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్యఉద్దేశ్యమని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరుకు సమీపంలోని లాల్‌పురంలోని ఎఎస్ఆర్



శుక్రవారం గుంటూరులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న గవర్నర్ నజీర్

కన్వెన్షన్‌లో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎపి గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల నజీర్ పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో హౌసింగ్, గ్రామ, వార్డు సచివాలయాల స్పెషల్ సిఎస్ అజయ్ జైన్, కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభరి అధికారి పియూష్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు, రాజ్యసభ సభ్యుడు, అయోధ్య రామిరెడ్డి, జడ్పీ చైర్స్‌పర్సన్ హెనీ క్రిస్టినా. జెసి రాజకుమారి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే సుచరిత, గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరి, జిడిసిసి బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను గవర్నర్ సందర్శించారు. పంట పొలాల్లో రసాయనాలు వెదజల్లేందుకు ఉపయోగించే అత్యాధునిక డ్రోన్ ప్రదర్శనలను పరిశీలించారు. వికసిత్ సంకల్ప యాత్ర ఐఈసీ వ్యాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు.. అనంతరం గవర్నర్ మాట్లాడారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ప్రజల సంతృప్తిస్థాయిని పెంచే ప్రధాన ఉద్దేశనయంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర దేశవ్యాపనతంగా అన్ని గ్రామ పంచాయతీలు, నగర పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించేలా నిర్వహించటం జరుగుతోందన్నారు. అర్హత ఉండి పథకాల ప్రయోజనాలు పొందని వారికి లబ్దిని అందించటం, పథకాల గురించి వివరించటం, యాత్ర సమయంలో గుర్తించిన అర్హులకు పథకాలు అమలుకు నమోదు చేయటం ప్రధాన లక్ష్యాలని తెలిపారు. భారత ప్రభుత్వం గిరిజన ప్రజల అభివృద్ధి కోసం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, గ్రామీణ, పట్టణ నగరపాంతాల్లో నివసించే ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అనేక కార్యక్రమాలను సంతృప్తి స్థాయిలో అమలు చేస్తోందన్నారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని ప్రధాన కార్యక్రమాల్లో పేదకుటుంబాలకు ఉచిత ఆరోగ్య సంరక్షణకు సంవత్సరానికి రూ. 5లక్షలు ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా అందిస్తోందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,అర్బన్ హౌసింగ్‌స్కీమ్, స్వచ్ఛభారత్ ≫2

## వైజాగ్ మీకు చేసిన అన్యాయం ఏమిటి?

### ఇక్కడికి ప్రభుత్వ కార్యాలయాల తరలింపు ఎందుకు వద్దంటున్నారు?

### మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్న

**విశాఖపట్నం, నవంబరు 24, ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ప్రాంతం ఈ రాష్ట్రంలో లేదా? ఈ ప్రాంతం అభివృద్ధి చెందాల్సిన అవసరం లేదా అని పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శుక్రవారం సర్క్యూట్ హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతం పై ఎందుకంత అక్కసు వెళ్లగక్కుతున్నారు. గ్రాఫిక్స్‌లో చూసిన అమరావతిలోనే ప్రభుత్వం ఉండాలా? అని ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నుంచైనా పరిపాలించవచ్చు ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకించడం సరికాదు విశాఖ పట్నం ఎంతో శక్తివంతమైన నగరం నగరానికి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉంది ఎగ్జిక్యూటివ్ క్యాపలిటల్ వల్ల ఇక్కడ ఎంతో పురోగతి ఉందని మంత్రి స్పష్టీకరించారు. పొలిటికల్ టూరిస్టులుగా చంద్రబాబు ఆయన పుత్రులు ప్రభుత్వ నిర్ణయాన్ని అదే పనిగా తప్పుపడుతున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌ను ప్రజలు హర్షిసు_న్నారు. ఇకనైనా చంద్రబాబు వాస్తవాలు



గుర్తించాలి అని వైఖరి మార్చుకోవాలని కోరారు.

**ఎందుకంత అక్కసు?:** విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలు తరలింపునకు సంబంధించి నిన్న ప్రభుత్వం జీఓ జారీ చేసింది శాఖలకు నగరంలో భవనాల కేటాయింపును అందులో వివరించారు. దీనిపై ఉత్తరాంధ్రబిడ్డగా ఈ ప్రాంత ≫2

## రెండు ఘోర ప్రమాదాల్లో

### ఏడుగురు మృతి

**తిరుపతి జిల్లాలో కాలేజీ బస్సు-కారు ఢీ: నలుగురు దుర్మరణం**

**మరొక మహిళ పరిస్థితి విషమం, 10మంది విద్యార్థులకు గాయాలు**



కాలేజీ బస్సు-కారు ఢీకొన్న దృశ్యం

**నారాయణవనం(తిరుపతి జిల్లా), నవంబర్ 24 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని పుత్తూరు-చెన్నై జాతీయ రహదారిలోని నారాయణవనం మండలం స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో శుక్రవారం సాయంత్రం 5.30గంటల ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పుత్తూరు నుంచి పిచ్చాటూరు వైపుగా వెలుతున్న పుత్తూరు డిగ్రీ కళాశాలకు సంబందించిన బస్సు, చెన్నై నుంచి పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం గ్రామానికి చెందిన రమేష్‌నాయుడుతో పాటు కుటుంబసభ్యులు ప్రయాణిస్తున్న కారు ఢీకొనడంతో కారులోని నలుగురు అక్కడక్కడే దుర్మరణం చెందారు. కారులోని మరో మహిళలకు తీవ్రగాయాలు ఏర్పడింది. ఈ ఘటనలో కాలేజీ బస్సులో ప్రయాణిస్తున్న ≫2

### కావలి జాతీయ రహదారిపై మరో ముగ్గురు దుర్మరణం

**కావలి(నెల్లూరు), నవంబరు 24 ప్రభాతవార్త:** తిరుమల వెంకన్న దర్శనం చేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి రూరల్‌మండలం రుద్రకోట సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. విజయవాడకు చెందిన వస్త్రవ్యాపారి ≫2



రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు





శుక్రవారం పాలకొండ మండలం చినమంగళాపురంలో జరిగిన సాధికారిత సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం రాజన్న దొర. బస్సు యాత్రలో పాల్గొన్న అశేష జనసందోహం

# అందరికి సమన్యాయం జగన్ లక్ష్యం

### బడుగు, బలహీనవర్గాలకు అనేక పథకాలు

### అగ్రవర్ణపేదల సంక్షేమానికీ ప్రాధాన్యం

### పాలకొండ ప్రజాసాధికారత యాత్రలో డిప్యూటీ సిఎం రాజన్న దొర

**పాలకొండ, నవంబర్ 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి అమలుచేయలేని పథకాలు అవలంభించి తమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజాహృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, పేద, గిరిజన, బడుగు బలహీన వర్గాలు, అగ్రవర్ణాల పేదలకు కూడా సమ న్యాయం, సామాజిక న్యాయం చేశారని గిరిజన శాఖామాత్యులు, డిప్యూటీ సిఎం పీడిక రాజన్న దొర వ్యాఖ్యానించారు. పాలకొండ మండలం చినమంగళాపురంలో శుక్రవారం సామాజిక సాధికారత యాత్ర నిర్వహించారు. ఈ యాత్ర పాలకొండ ఎంఎల్‌ఎ విశ్వసరాయి కళావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అతిధిగా వ్యవహరించిన రాష్ట్ర వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన డిప్యూటీ సిఎం పీడిక రాజన్న దొర మాట్లాడుతూ నిరుపేద బడుగు, బలహీన వర్గాల వారికి అన్ని సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌కే చెల్లిందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీలతో విబేధం లేకుండా సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారన్నారు. దేశంలో ఎక్కడా చేయలేని సంక్షేమాలను అమలు చేసి ఎటువంటి అవినీతి జరగకుండా నేరుగా నిరుపేదలకు బ్యాంకు అకౌంట్లలో జమచేసే విధానం అమలు చేశారన్నారు. గత ప్రభుత్వంతో సరిపోల్చుకోవాలన్నారు. గత టిడిపి ప్రభుత్వం ≫2

# ఎస్సీ వర్గీకరణపై త్వరగా కమిటీ

### కేంద్ర కేబినెట్ కార్యదర్శికి ప్రధాని మోడీ ఆదేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్24:** ఎస్సీ రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి త్వరగా కమిటీని ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా,ఇతర అధికారులను ఆదేశించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఎన్నికల నేపథ్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పిఎస్) నిర్వహించిన సభలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌కు సంబంధించి త్వరలో ఓ కమిటీ ఏర్పాటు ≫2

25-11Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:22 AM Page 1





శుక్రవారం న్యూఢిల్లీలోని జాతీయవార్ మెమోరియల్ వద్ద నివాళులర్పిస్తున్న బ్రిటన్ రక్షణమంత్రి కార్యదర్శి డేవిడ్ విలియమ్స్

# విచారణ 29కి వాయిదా

కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని వాదించారు.ఇరుపక్షాల వాదనను విన్న తరువాత హైకోర్టు ధర్మాసనం కేసును ఈ నెల 29కి వాయిదా వేసింది.ఆయనపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.సీఐడీ ఆపాదించిన మరో కేసు ఇసుక కుంభకోణంలో ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ గురువారం జరిగింది.ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.ఈ కేసులో చంద్రబాబు ప్రభుత్వ హయంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి ఆయన విధానాల కారణంగా తీవ్ర నష్టం జరిగిందని సీఐడీ ఆరోపించారు.చంద్రబాబు తన అనుచరులకు,పార్టీ నేతలకు ఇసుకలో భారీగా సంపాదించుకునేందుకు అవకాశం కల్పించారని ఆరోపించారు.

# ఎస్సీ వర్గీకరణపై త్వరగా కమిటీ

చేయనున్నట్లు ప్రకటించారు. రిజర్వేషన్ల ఫలాలు తమకు అందడం లేదంటూ ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాల నుంచి చేస్తున్న ప్రతి పోరాటంలో బిజెపి వారికిఅండగా నిలిచిందని మోడీ చెప్పారు. ఈ అన్యాయానికి వీలైనంత త్వరగా ముగింపు పలికేందుకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఎస్సీలకు సాధికారత కల్పించడానికి సాధ్యమైన అన్నిమార్గాలను అనుసరించే కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో త్వరగా కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులకు ప్రధాని సూచించినట్లు తెలుస్తోంది.

## బిఆర్‌ఎస్ మాజీ సలహాదారు ఎకె గోయల్ ఇంట్లో ఎన్నికల సంఘం తనిఖీలు

**హైదరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త:** నగరంలోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 22లో గల విశ్రాంత ఐఎఎస్ అధికారి, బిఆర్‌ఎస్ మాజీ సలహాదారు ఎ.కె గోయల్ ఇంట్లో శుక్రవారం రాత్రి ఎన్నికల సంఘం అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేబట్టారు. గోయల్ ఇంట్లో బిఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు దాచి వుంచారని అందిన సమాచారం మేరకు పోలీసుల సహాయంతో ఎన్నికల సంఘం అధికారులు ఈ సోదాలు చేబట్టారు. ఈ సందర్భంగా గోయల్ ఇంటి బయట జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్, పిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవిల నేతృత్వంలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆందోళనకు దిగడంతో పాటు ఇం ట్లోకి చొచ్చుకు వెళ్లేందుకు యత్నించగా పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో గోయల్ ఇంటి వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ అక్రమ నగదు తరలింపు విషయంలో, డబ్బులు దాచివుంచిన అంశంలో పోలీసులతో పాటు ఎన్నికల సంఘం అధికారులు తీవ్రంగా వ్యవహరించసాగారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల దాడులు, సోదాలు చేసిన పోలీసులు 600 కోట్ల రూపాయల నగదు, నగలు, ఇతర విలువైన వస్తువులను జప్తు చేశారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 22లో వుంటున్న విశ్రాంత ఐఎఎస్ అధికారి, బిఆర్‌ఎస్ మాజీ సలహాదారు ఎ.కె గో యల్ ఇంట్లో బిఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు దాచివుంచారని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. ఇదే సమయంలో ఇందులో నిజం వుందని కాంగ్రెస్ నాయకులు కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో రాత్రి ఏడు గంటల ప్రాంతంలో ఎన్నికల సంఘం అధికారులు టాస్క్‌ఫోర్స్, శాంతి భద్రతల పోలీసులతో కలిసి సర్చ్ వారంట్‌తో ఆకస్మికంగా తనిఖీలు చేబట్టారు.

# క్యాన్సర్ పరీక్షలు

పథకం పరిధిలో క్యాన్సర్ వైద్యసేవలతో పాటుగా కష్టపడి వ్యాధిగ్రస్తులకు,బోదకాలు వారికి నెలవారి సామాజిక పెన్షను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చర్యలు చేపట్టారు.ఆ దిశలో కార్య చరణను ఆరంభించారు. వీరికి ప్రభుత్వం నెలకు రూ.మూడువేలు నుంచి అయిదువేల వరకు పెన్షను అందిస్తోంది.దయాలసిస్ బాధితులకు రూ.10వేల వరకు పెన్షన్ ఇచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది.ఇదే సందర్భంలో ప్రభుత్వం బోన్‌మారోవంటి శస్త్ర చికిత్సలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చింది.పిల్లల్లో కన్పిస్తున్న అనేక క్యాన్సర్ సమస్యలను నియంత్రించే క్రమంలో రక్తకణ సంఖ్యను గణనీయంగా పెంచే దిశలోను ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.పిల్లల్లో క్యాన్సర్‌ను నియంత్రించేందుకు వీలుగా బోన్‌మారోలకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పెంచుతుంది.అవసరతను బట్టి వారికి పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని ఇస్తూ వైద్యసేవలను విస్తృతం చేయాలనే దిశలోను ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది.కనీసం ప్రతిజిల్లా స్థాయి ఆస్పత్రులోను.జీజీహెచ్‌లోను ఒక అంకాలాజీ వైద్యనిపుణుడు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నిర్ణయించింది.వీటితో పాటు కేంద్ర ఆరోగ్యమిషన్ సహకారంతో క్యాన్సర్ తీవ్ర స్థాయిలో ఉండి మంచానికి పరిమితమైన వారికి, వృద్ధులకు జిల్లా,ఆస్పత్రియ ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా పాలియేటివ్ వార్డులను ఏర్పాటు చేస్తారు. ఇక్కడి వ్యాధిగ్రస్తులకు జనరల్ ఫిజీషియన్ల ద్వారా వైద్యం అందిస్తారు.క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు అవసరమై అన్ని చికిత్సలను అందించేందుకు వీలుగా మొత్తం వైద్య వ్యవస్థలో మౌలికమైన మార్పులను చేపట్టాలని సీఎం వైఎస్ జగన్ మోహనరెడ్డి వైద్యఆరోగ్యశాఖ అధికారులతో పలు పర్యాయాలు నిర్వహించిన క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు అపరిమిత వైద్య సేవలను అందించాలని ఆదేశించారు..ప్రతి కమ్యూనిటీ ఏరియా,జిల్లా ఆస్పత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకుని రావాలన్నది ముఖ్యమంత్రి జగన్ తన ఆదేశాల్లో స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వెల్లడించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ తదనుగుణంగా కార్యచరణను చేపట్టింది. మెడికల్ అంకాలాజీ(క్యాన్సర్‌కు మందులవల రమైన చికిత్సను అందించే విభాగం)లో 26 వైద్యసేవలను అదనంగా అందుబాటులోకి తీసుకుని వచ్చారు.రేడియేషన్ విభాగంలో అదనంగా రెండు సేవలను,సర్జికల్ అంకాలాజీ(శస్త్రచికిత్స పరంగా క్యాన్సర్ నివారణకు సేవలు అందించే విభాగం)లో 16 సేవలను విస్తరించారు.

# డిసెంబరు 9నుంచి కులగణన మొదలు

కీలక నిర్ణయంగా తీసుకుందన్నారు.అసెంబ్లీలో ఈ అంశంపైన తీర్మానం చేసి కేంద్రానికి పంపా మన్నారు.అక్కడనుంచి ఇందుకు అనుకూల స్పందన రాకపోవడంతోను,కులగణనలో జాప్యత ఎక్కవ అవుతుందని గుర్తించామన్నారు.అందుకే రాష్ట్ర ప్రభుత్వమే కులగణన చేయాలని నిర్ణయించిందన్నారు.25వేల జనభా ఉన్న కులాలకు ఓ కార్పోరేషన్ ఏర్పాటు చేసామన్నారు.బీసీ సంక్షేమానికి సీఎం జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు.కులగణన అంశంలో గ్రామ,సచివాలయ వాలంటీర్ల వ్యవస్థనను వినియోగించుకుంటామని తెలిపారు.కులగణనలోవిషయంలో ప్రతిఅంశాన్ని ప్రామాణికంగా తీసుకుంటామన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు

అభియాన్ అర్బన్ వంటి పథకాలతో పాటు, జాతీయగ్రామీణ జీవనోపాధి మిషన్ పేదరిక నిర్మూలన కార్యక్రమాలు, పిఎం స్వానిధి పథకం ద్వారా వీధి వ్యాపారులకు ఆర్థికసాయాన్ని అందించటం, తదితర కార్యక్రమాల అమలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభరి అధికారి పీయుష్ కుమార్, రాష్ట్ర గ్రామ, వార్డు సచివాలయాలు, హౌసింగ్ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అజయ్ జైన్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, రాజ్యసభసభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ క్రిస్టినా ప్రసంగించారు. అడిషనల్‌ఎస్పీ సుప్రజా, డ్వామా పీడీ వెంకట రామిరెడ్డి, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, సాంఘిక సంక్షేమ శాఖఉపసంచాలకులు మధుసూధనరావు,జిల్లా ఏఓఎస్.వెంకటేశ్వర్లు పలువురుజిల్లా అధికారులు పాల్గొన్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన భారత్-యుకె రక్షణ సలహాబృందం సమావేశ దృశ్యం

# రెండు ఘోర ప్రమాదాల్లో ఏడుగురు మృతి

సుమారు 10మంది విద్యార్థులకు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఈ ఘనటకు సంబందించి పూర్తి వివరాలు ఇలా వున్నాయి. పుత్తూరు మండలం పరమేశ్వరమం గళం గ్రామానికి చెందిన వి రమేష్‌నాయుడు కుటుంబసభ్యులు శుక్రవారం ఉదయం చెన్నైలోని బందువుల వివాహానికి సంబందించి పెళ్లి పత్రికలు కొట్టడానికి బయలుదేరి వెళ్లారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో సరిగ్గా 5.30గంటల ప్రాంతంలో నారాయణ వనం పోలీస్‌స్టేషన్ సమీపంలోకి రాగానే పుత్తూరు శ్రీవిద్య డిగ్రీ కళాశాలకు చెందిన కాలేజీ బస్సు ఢీకొనడంతో కారులోని వి. రమేష్‌నాయుడు (63), అతని భార్య వి.పుష్ప(62), కుమార్తె ఎస్ భాను(52), వి వనజాక్షమ్మ(65)లు అక్కడకక్కడే మృతి చెందారు. ఇదే కారులో ప్రయాణించిన రమేష్‌నాయుడు బంధువు అయిన శివమ్మ(69)కి తీవ్రగాయాలు ఏర్పడడంతో పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అందించిన తర్వాత మెరుగైన వైద్యసేవల కోసం ఆమె తరలించారు. ఇదే ఘటనలో శ్రీ విద్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మౌనిక, సంతోష్, అబినయ్‌లతో పాటు మరో కొంత మంది విద్యార్థులకు స్వల్పగాయాలు ఏర్పడినది. గాయపడ్డ విద్యార్థులు కొంతమంది పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలను అందుకున్నారు. స్థానిక పోలీసులు జరిగిన ప్రమాదానికి సంబందించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కావలి జాతీయ రహదారిపై

బైసాని జీవన్ కుమార్ రెండు కార్లలో తిరుమల దర్శనానికి వెళ్లారు. జీవన్ కుమారుడు వివాహం కావడంతో దైవదర్శనానికి వెళ్లారు. పెళ్లికొడుకు, పెళ్లికూతురు ఒక కారులో, కుటుంబ సభ్యులు మరో కారులో విజయవాడకు వెళ్తున్నారు. మార్గమ ధ్యంలోని కావలి జాతీయ రహదారిపై రుద్రకోట సమీపంలో రోడ్డు దాటుతున్న మద్దూరుపాడుకు చెందిన కనకమెట్ల సుబ్బమ్మ(60)ను బైసాని జీవన్‌కుమార్ కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. అతివేగంగా వెళ్తున్న ఈ కారు లారీని ఢీకొట్టింది. కారు నుజ్జునుజ్జు అయింది. ఈ సంఘటనలో బైసాని జీవన్‌కుమార్(55), మహంకాళి సునీత (50)లు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న బైసాని నీలిమ,మహంకాళి లక్ష్మీనరసింహారావులు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రుల్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. పెళ్లి కూతురు, పెళ్లి కుమారుడు పయనిస్తున్న కారు ముందుగా వెళ్లిపోవడంతో వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. రూరల్ ఎస్ఐ సుమన్,పోలీస్ సిబ్బంది సంఘటన ప్రదేశానికి తరలివెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైజాగ్ మీకు చేసిన అన్యాయం ఏమిటి?

ప్రజలందరి తరపున సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అయితే దీనిపై ఎల్లో మీడియా మాత్రం నిన్నటి నుంచి విషం కక్కుతోంది ఉత్తరాంధ్ర అసలు ఈ రాష్ట్రంలో లేనట్లు, ఈ ప్రాంతంపై అక్కసు వెళ్లగక్కుతోంది. రాష్ట్రానికి పొలిటికల్ టూరిస్టుగా వచ్చి పోతున్న చంద్రబాబు కానీ ఆయన కుమారుడు కానీ దత్తపుత్రుడు కానీ, టీడీపీ అనుకూల మీడియా కానీ అందరూ ఈ ప్రాంతానికి ప్రభుత్వ కార్యాలయాలు ఎలా తరలిస్తారని బాధ పడుతున్నారు. ఈ ప్రాంతంపై కోపం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు రాజమండ్రి జైలులో ఉన్నప్పుడు తప్ప ఈ నాలుగున్నర ఏళ్లలో ఏనాడైనా 50రోజుల రాష్ట్రంలో ఉన్నారా? అదే కదా మీ భయం? చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు కానీ ఓడిపోయిన తర్వాత కూడా ఇక్కడ కేవలం గెస్టుగానే ఉన్నారు. తప్పు ఏనాడు ఈ ప్రాంతాన్ని ఓన్ చేసుకోలేదు. ఆయన సొంత ఇల్లు కూడా హైదరాబాద్ లోనే ఉంది ఓడిపోయిన తర్వాత మొత్తం ఆయన అక్కడే ఉంటున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా తీసుకున్న నిర్ణయాన్ని చంద్రబాబుకానీ, ఆయన అనుకూల మీడియా కానీ ఒప్పుకోవడం లేదు. కేవలం గ్రాఫిక్స్ లో చూపిన అమరావతి నుంచే పరిపాలన సాగాలని చంద్రబాబు కోరుకుంటున్నారు ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ విశాఖకు తరలిస్తే అమరావతిలో తమ భూములను విలువ పడిపోతుందని చంద్రబాబు భయం ఆందోళన తమ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నష్టపోతామని భయం. అదే వారిలో బాధ అదే కనిపిస్తోంది.

**ఇక్కడి వారు మిమ్మల్ని క్షమించరు:** ప్రభుత్వ నిర్ణయం వల్ల ఈ ప్రాంతం బాగా వెనుకబడి ఉన్న ఉత్తరాంధ్ర కూడా బాగు పడుతుందని కానీ శక్తివంతమైన నగరంగా విశాఖ అభివృద్ధి చెందుతుందని కనీస ఆలోచన చేయడం లేదు ఇది బాధాకరం విశాఖ పేరు ఎత్తినా, అక్కడి నుంచి పరిపాలన చేస్తామని చెప్పినా సరే, ఈ ప్రాంతంపై చంద్రబాబు ఆయన కుమార్డు ఈ ప్రాంతంపై విషం కక్కుతున్నారు. చివరకు ఇదే ప్రాంతానికి చెందిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కూడా ప్రభుత్వం నిర్ణయాన్ని తప్పు పట్టడం సరికాదు దీని న్న ఇక్కడి ప్రజలు క్షమించరు. సీఎం నిర్ణయం ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేస్తుంది. అయినా వారు వ్యతిరేకించడంఏమాత్రం సరికాదు నిజానికి ప్రభుత్వ నిర్ణయాన్ని ఇక్కడి ప్రజలంతా ఆమో దిస్తున్నారు. అయినా ఇక్కడ విశాఖలో కార్యాలయాలు ఎలా పెడతారని ప్రధాన విపక్షం ప్రశ్నిస్తోంది.

**ప్రశ్నంచే వాక్కు మీకు లేదా:** మీ మాదిరగా జగన్ హైదరాబాద్ లో ఉండడం లేదు కదా? రాష్ట్రంలోనే ఉంటున్నారు. విజయవాడ నుంచి విశాఖ వస్తామని చెబుతున్నారు. కాబట్టి ఆయన నిర్ణయాన్ని ప్రశ్నించే హక్కు మీకు లేదా సీఎం ఎక్కడి నుంచైనా పరిపాలించవచ్చు దాన్ని ఆపే శక్తి ఎవరికి లేదు. దీన్ని అందరూ గుర్తించాలి కాబట్టి ఎల్లో మీడియాలో దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు. నిజానికి ఉత్తరాంధ్రతో పాటు ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాలకు విశాఖ సెంటర్ హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో విశాఖ కు గుర్తింపు ఉంది. నాడు ఉమ్మడి రాష్ట్రంలో మహానేత వైయస్సార్ విశాఖను ఎంతో అభివృద్ధి చేశారు.

**అవి ప్రభుత్వ భవనాలు తప్పేమిటి:** నగరంలోని మిలేనియం టవర్స్‌లో ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు కేటాయిస్తే అక్కడ ఐటీ పరిశ్రమలు రావని రాయడం దారుణం అది 2లక్షల చదరపు అడుగుల్లో కట్టిన భవనం అది ప్రభుత్వానిది అక్కడ ప్రభుత్వ కారా ్యలయాలు పెడితే తప్పేమిటి? ప్రభుత్వ నిర్ణయం వల్ల, విశాఖకు ఐటీ పరిశ్రమల రావా? ఏమిటా రాతలు? విశాఖ మీకు ఏం అన్యాయం చేసింది? ఎందుకా విమర్శలు అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారు. మీరు మాత్రం అదే పనిగా విషం చిమ్ముతున్నారు.

**వాటిని మేనిఫెస్టోలో పెట్టగలరా?**ప్రజలకు మరింత చేరువలో సేవలందించేందుకు గ్రామ వార్డు సచివాలయాలు ఏర్పాటు చేశాం పరిపాలన సౌలభ్యం కోసం 13జిల్లాలను 26జిల్లాలు చేశాం దానికి అనుగుణంగా అధికారులు పెరిగారు దీనివల్ల ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైంది. అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారు. ఇకనైనా వాస్తవాలు గుర్తించండి

72గంటల్లోనే ఆదుకున్నాం: ఎక్కడ ఏం జిరిగినా వేగంగా స్పందిస్తున్నాం ఇక్కడ ఫిషింగ హార్బర్‌లో బోట్లు తగలబడితే మూడు రోజుల్లోనే చొరవ చూపి దాదాపు రూ. 7.5కోట్లు ఇచ్చాం దాదాపు 49మంది పడవల యజమానులు, వాటిపై ఆధారపడిన మరో 450మందికి కూడా ఆర్థిక సాయం చేశాం.

**మత్స్యకారులకు భరోసా అండ:** ఇవాళ దత్తపుత్రుడు వస్తున్నాడు ఆయన రూ. 50వేలు ఇస్తాడట, మళ్లీ టీడీపీ వారొచ్చి లక్ష ఇస్తారట నిజానికి బోట్లు తగలబడితే పూర్తిస్థాయిలో మత్స్యకారులకు అండగా నిలబడిన సీఎం వారు ఊహించిన దాని కంటే ఎక్కువగా ఇచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 25-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
త్రయోదశి సా.5.22, అశ్విని మ.2.55,
వ.ఉ.11.06-12.38,
2) రా.12.11-1.44, దు.సా.6.17-7.02
శుభసమయం ఉ.5.10-5.40 అనురాధ కార్తె
రాహుకాలం మ.9.00-10.30 వరకు

## వారాఫలం

**మేషం :** మాట తీరులో కొద్దిపాటి మార్పులను చేయడం వలన అధికంగా లాభపడతారు.

**వృషభం :** సమాజంలోని ఉన్నత స్థాయి వర్గం వారు కూడా మీ సలహాలను స్వీకరిస్తారు.

**మిథునం :** స్వయం ఉపాధి పథకాలకు గాను ప్రభుత్వ సహాయం లభిస్తుంది.

**కర్కాటకం :** ప్రజా సంబంధాలు విస్తృత పరచుకోగలుగుతారు. పెండింగ్ బిల్స్ ఓ దరికి వస్తాయి.

**సింహం :** అన్యభాషలు నేర్చుకోవాలనే ఆలోచనలు మెదులుతాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి.

**కన్య :** నిష్ణాతుల నుండి తీసుకునే సూచనల వలన లాభపడతారు. సందర్భోచితంగా వ్యవహరిస్తారు.

**తుల :** మొదట కొంత నింపాదిగా పనులు సాగినప్పటికీ తుది ఫలితాలు మెరుగ్గా ఉంటాయి.

**వృశ్చికం :** సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి. సిఫార్సు పత్రాలు చేతికందివస్తాయి.

**ధనుస్సు :** బంధువర్గంతో ఏర్పడిన వివాదాలు సమసిపోతాయి. విద్యార్థులకు అనుకూలం.

**మకరం :** క్రయవిక్రయాలకు సంబంధించిన అంశాలు సానుకూల పడతాయి. అధికంగా శ్రమిస్తారు.

**కుంభం :** మీ మాటలకు వక్రభాష్యాలు చెప్పే వారు అధికమవుతారు. వాహన యోగం.

**మీనం :** ఆత్మస్థైర్యం, వ్యక్తిగత విషయాలకన్నా, వృత్తిఉద్యోగాలకు ప్రాముఖ్యత నిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అందరికి సమన్యాయం జగన్ లక్ష్యం

రైతులకు రుణమాఫీ చేస్తామని, మహిళలకు పొదుపు, డ్వాక్రా లోన్లు రుణమాఫీ చేస్తామని చెప్పి కళ్లబొల్లి కబుర్లు చెప్పి మోసం చేశారని, కానీ జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు, మహిళలకు ఎటువంటి ప్రయోజనం కలిగిందో ఇప్పటికే తెలిసిందన్నారు కుల, మత, రాజకీయ సంబంధాలు లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేశారన్నారు. అట్టడుగన వున్న బడుగు, బలహీన వర్గాల వారికి సమన్యాయం చేసిన ఘనత అయనకే దక్కిందన్నారు. తాము చేస్తున్న సామాజిక సాధికారిక యాత్ర అనేది ప్రతి నియోజకవర్గంలో ఎంతో స్పందన లభిస్తుందని ప్రజలు కూడా ఒక జాతరలా, యాత్రలా భావించి తమకు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం మద్యంపై చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. మద్యం బ్రాండ్లు తాము తెచ్చినవి కావని, గత ప్రభుత్వం అమలు చేసినవేనని, తప్పులన్నీ ఆ ప్రభుత్వం చేసి తమపై రుద్ది ప్రజల్లో అభూత కల్పన చేస్తున్నారని విమర్శించారు. బెల్ట్ షాపులను తమ ప్రభుత్వం నిర్మూలించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిరుపేదలకు వివిధ సంక్షేమ పథకాల రూపేనా వారి బ్యాంకు అకౌంట్లకు నేరుగా జమచేసి రుజువు చేసుకున్నామన్నారు. తమ నేత జగన్మోహనరెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను దాదాపు 90 శాతం నెరవేర్చాని, ఇలాంటి ముఖ్యమంత్రి కావాలా లేక బాబు వస్తాడు జాబు ఇస్తాడని అబద్దాలతో చెప్పిన ఇతర ప్రభుత్వం కావాలా నిర్ణయించుకోవాలన్నారు. అనంతరం ఎంఎల్‌సి, విప్ పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల వారికి సంక్షేమ రూపేనా సహాయ సహకాలు చేశామన్నారు. నిరుపేదలకు 1010 కోట్లు రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలు, అలాగే నాన్‌డిబిటి కేడర్‌లో మరో 200 కోట్లు సంక్షేమ రూపేనా జమచేయడం జరిగిందన్నారు. గతంలో ఏ పరిపాలకులు చేయనటువంటి సాహసోపేతర నిర్ణయం ముఖ్యమంత్రి తీసుకున్నారన్నారు. 175 నియోజకవర్గాల్లో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం గొప్ప విషయమన్నారు. ఎంఎల్‌ఏ విశ్వాసరాయి కళావతి మాట్లాడుతూ పాలకొండ నియోజకవర్గంలో ఒక పండగ ఈ సాధికారిత యాత్ర అన్నారు. కార్యక్రమంలో టిటిడి చైర్మన్, రాష్ట్ర వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఎంపి గొట్టేటి మాధవి, పార్వతీపురం జిల్లా వైసిపి అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజ్, ఎంఎల్‌సి పి.సురేష్‌బాబు, రాజాం ఎంఎల్‌ఏ కంబాల జోగులు, సాంఘిక సంక్షేమం తరుపున ఎం.నాగార్జున, జిసిసి చైర్మన్ భోభాస్వాతిరాణి, డిసిఎంఎస్ చైర్మన్ గొండు క్రిష్ణమూర్తి, స్థానిక నాయకులు ఎంపిపి బొమ్మాళి భాను, వైస్ ఎంపిపిలు కనపాక సూర్య ప్రకాష్, వాకముడి అనిల్, పట్టణ అధ్యక్షులు వెల మల మన్మధరావు, సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, మంగళాపురం వైసిపి నాయకులు బంకి లక్ష్మణమూర్తి, సర్పంచ్ గోగుల, పాలకొండ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం సుమారు 200 మంది కార్యకర్తలు, అభిమానులు బైక్ ర్యాలీగా మంగళాపురం నుండి పాలకొండ వరకు నిర్వహించారు. జైజగన్, జైజై జగన్ అంటూ నినదాలు చేస్తూ పాలకొండను మారుమ్రోగించారు. అనంతరం మంగళాపురంలో నూతనంగా నిర్మాణం చేసిన రైతు భరోసా కేంద్రాని న్న డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, ఎంఎల్‌సి విక్రాంత్, ఎంఎల్‌ఏలు కళావతి, జోగులు ప్రారంభించారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:24/11/23

| DAY - SINGAM SERIES Dr No:214 | DAY - KUIL SERIES Dr No:214 |
|---|---|
| 1st Prize Rs.100000/- 783158 | 1st Prize Rs.100000/- 588589 |
| 2nd Prize Rs.7000/- 42021 | 2nd Prize Rs.7000/- 47427 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00468 23463 29144 36227 48405 | 06329 16676 26039 34616 47035 |
| 61165 61560 72941 78950 93590 | 50397 58606 72226 85869 91814 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0535 1867 3935 5532 5672 6593 6748 | 1379 2752 2910 2935 3099 4315 6408 |
| 7770 7898 9397 | 8041 9143 9797 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0070 1857 3908 4739 6058 6819 7643 | 1056 1237 2056 4340 4846 5687 6787 |
| 8618 8632 9017 | 8128 8342 9304 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 1025 2448 4410 5461 6952 8873 | 0022 1768 3163 4968 6172 7369 8817 |
| 0098 1178 2614 4455 5480 7070 9113 | 0101 1786 3386 5012 6189 7479 8901 |
| 0116 1224 2785 4469 5625 7380 9605 | 0184 1791 3412 5056 6302 7573 8965 |
| 0206 1286 2810 4512 5662 7381 9621 | 0300 1918 3451 5162 6320 7725 8971 |
| 0216 1320 2825 4577 5848 7591 9632 | 0434 1955 3762 5202 6341 7802 8978 |
| 0345 1380 3002 4599 5851 7680 9715 | 0552 1996 3834 5224 6373 7855 9376 |
| 0359 1598 3062 4623 5854 7707 9798 | 0560 2112 3911 5295 6531 7970 9463 |
| 0481 1672 3126 4633 5886 7715 9828 | 0896 2343 3998 5501 6653 8022 9555 |
| 0492 1896 3170 4648 6018 7762 9848 | 0914 2618 4345 5727 6822 8088 9602 |
| 0516 2007 3399 4679 6185 7878 9945 | 1101 2620 4482 5818 7115 8213 9710 |
| 0517 2126 3455 4786 6193 7982 | 1180 2627 4555 5886 7178 8456 |
| 0566 2129 3469 4897 6286 8199 | 1187 2661 4580 5920 7197 8497 |
| 0666 2150 3588 5186 6334 8432 | 1479 2727 4782 5931 7232 8543 |
| 0748 2305 3704 5217 6530 8612 | 1679 2815 4812 6010 7316 8714 |
| 0837 2315 4170 5257 6844 8872 | 1710 2994 4920 6045 7335 8718 |

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:24/11/23

| DAY - ROSA SERIES Dr No:214 | DAY - DEAR SERIES Dr No:214 |
|---|---|
| 1st Prize Rs.100000/- 772943 | 1st Prize Rs.100000/- 133187 |
| 2nd Prize Rs.7000/- 73599 | 2nd Prize Rs.7000/- 60041 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07838 18878 42747 57176 61830 | 10235 26286 27232 38599 58459 |
| 65717 66618 93076 93631 95525 | 60386 64264 67174 69930 72932 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0863 1271 3072 5449 6433 7856 8001 | 1491 2176 3253 3504 3745 5418 6432 |
| 8558 8786 8864 | 7026 7667 9655 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0338 0721 1798 3619 5691 5951 6502 | 1813 3016 3742 4198 5749 6911 8164 |
| 6717 7528 9757 | 9020 9062 9547 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0114 1892 3181 4720 6296 7754 9192 | 0004 1769 2961 4603 5895 7557 8897 |
| 0517 1971 3199 4908 6297 7910 9254 | 0316 1810 3009 4639 5990 7634 9088 |
| 0615 2073 3209 4940 6319 7969 9268 | 0343 2047 3239 4668 6083 7647 9307 |
| 0796 2174 3238 4971 6432 8019 9421 | 0368 2083 3370 4845 6223 7864 9395 |
| 0888 2198 3289 5235 6504 8515 9431 | 0540 2100 3376 4923 6393 7892 9464 |
| 0935 2405 3445 5244 6655 8575 9474 | 0665 2219 3379 4974 6480 7898 9544 |
| 0987 2434 3503 5299 6724 8664 9617 | 0688 2232 3390 4986 6633 7941 9574 |
| 1293 2437 3695 5341 7105 8714 9840 | 0816 2349 3438 5379 6877 7989 9613 |
| 1307 2445 3702 5355 7218 8715 9855 | 0867 2417 3757 5405 6967 8194 9637 |
| 1383 2680 4032 5651 7219 8808 9919 | 1119 2424 3803 5417 7007 8219 9714 |
| 1566 2799 4122 5671 7225 8879 | 1283 2573 4019 5420 7201 8352 |
| 1587 2895 4156 5685 7399 8961 | 1445 2661 4233 5428 7203 8408 |
| 1682 2904 4203 5715 7540 9036 | 1451 2744 4373 5455 7336 8585 |
| 1868 2948 4243 5738 7591 9081 | 1618 2810 4435 5753 7353 8742 |
| 1881 3109 4470 5908 7631 9124 | 1726 2868 4474 5772 7476 8761 |

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:24/11/23

| DAY - THANGAM SERIES Dr No:214 | DAY - VAIRAM SERIES Dr No:73 |
|---|---|
| 1st Prize Rs.100000/- 762136 | 1st Prize Rs.50000/- 583682 |
| 2nd Prize Rs.7000/- 79525 | 2nd Prize Rs.7000/- 08180 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 20483 22320 25620 27689 58150 | 04329 07409 32767 58407 59627 |
| 70861 89042 94064 97095 97755 | 60103 61094 76359 87906 92248 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0399 3257 3706 4304 6663 6968 9079 | 1569 1701 1868 2652 3092 4076 6569 |
| 9286 9657 9751 | 7359 7923 9205 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0651 2399 2738 3047 3406 4508 5768 | 1188 2406 2910 3477 4342 5475 6620 |
| 5868 7796 7952 | 7104 7961 8748 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0093 2188 3297 5089 6395 7996 9350 | 0197 1681 2489 4293 5544 7264 9178 |
| 0133 2226 3315 5129 6416 8062 9473 | 0327 1682 2574 4557 5676 7547 9192 |
| 0183 2285 3502 5293 6818 8130 9579 | 0826 1695 2616 4567 5688 7550 9232 |
| 0341 2298 3506 5310 6836 8135 9589 | 0870 1742 2718 4711 5962 7600 9271 |
| 0401 2303 4050 5402 7037 8282 9644 | 0989 1847 2949 4712 6142 7664 9486 |
| 0458 2330 4062 5417 7116 8604 9753 | 1005 2022 3058 4821 6160 7867 9502 |
| 0500 2367 4365 5426 7152 8605 9801 | 1073 2036 3163 4940 6422 7933 9669 |
| 0605 2459 4373 5448 7170 8725 9898 | 1202 2045 3378 5014 6428 7964 9764 |
| 0797 2519 4398 5460 7173 8791 9988 | 1207 2101 3665 5064 6437 8049 9883 |
| 1154 2573 4567 5576 7212 9041 9996 | 1239 2116 3795 5067 6469 8188 9918 |
| 1155 3014 4706 5881 7548 9137 | 1276 2140 3847 5104 6500 8196 |
| 1363 3055 4811 5963 7616 9190 | 1281 2159 3956 5117 7050 8334 |
| 1610 3151 4812 6055 7721 9199 | 1421 2285 3960 5200 7087 8454 |
| 1867 3181 5074 6130 7802 9268 | 1568 2290 4181 5400 7143 8493 |
| 1888 3209 5084 6168 7819 9302 | 1677 2302 4194 5424 7185 8997 |

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:24/11/23

| DAY - NALLANERAM SERIES Dr No:214 | DAY - MANI SERIES Dr No:73 |
|---|---|
| 1st Prize Rs.50000/- 829311 | 1st Prize Rs.50000/- 948188 |
| 2nd Prize Rs.7000/- 83668 | 2nd Prize Rs.7000/- 28381 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17719 43227 55221 57412 57732 | 27804 33676 37052 37077 37830 |
| 63556 71764 71998 79876 98779 | 67119 79462 83470 91967 92063 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0506 0890 3601 4737 5310 5759 5951 | 0249 1684 2425 2990 3365 5214 5733 |
| 7015 7043 7070 | 6208 7332 8509 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0088 1889 2260 2643 4015 4920 6699 | 0056 3411 3526 5212 5587 8212 8376 |
| 7121 7434 9391 | 8724 9760 9849 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0126 1863 3476 5011 6552 7904 9209 | 0145 1671 2881 4430 6349 7582 9153 |
| 0144 1913 3560 5062 6553 7928 9222 | 0236 1743 2887 4518 6433 7683 9245 |
| 0188 2206 3615 5068 6632 7969 9284 | 0272 1810 2962 4700 6580 7904 9246 |
| 0203 2262 3647 5399 6712 8028 9416 | 0287 1917 3161 5018 6596 8195 9288 |
| 0219 2263 3817 5626 7125 8187 9514 | 0424 2081 3327 5022 6630 8306 9317 |
| 0235 2309 3880 5647 7163 8317 9675 | 0453 2100 3392 5027 6768 8429 9333 |
| 0390 2362 4011 5669 7310 8331 9686 | 0631 2145 3396 5092 6773 8545 9469 |
| 0421 2373 4110 5690 7374 8514 9698 | 0685 2148 3456 5137 7006 8582 9498 |
| 0483 2515 4114 5745 7386 8605 9788 | 0765 2186 3553 5285 7073 8597 9657 |
| 0646 2572 4343 5773 7392 8771 9912 | 0811 2195 3588 5480 7096 8712 9775 |
| 1033 2868 4377 5979 7499 9030 | 0913 2407 3640 5551 7211 8837 |
| 1235 2872 4454 6054 7504 9057 | 1226 2438 3771 5755 7300 8920 |
| 1723 3110 4502 6233 7705 9068 | 1289 2572 4053 5966 7323 8940 |
| 1762 3355 4511 6297 7826 9096 | 1565 2714 4324 6186 7326 8966 |
| 1858 3358 4543 6433 7873 9195 | 1656 2804 4427 6339 7547 8998 |

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:24/11/23

| DAY - KUMARAN SERIES Dr No:214 | DAY - VISHNU SERIES Dr No:214 |
|---|---|
| 1st Prize Rs.50000/- 156300 | 1st Prize Rs.50000/- 768633 |
| 2nd Prize Rs.7000/- 34459 | 2nd Prize Rs.7000/- 57924 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03623 12336 12758 26285 39692 | 05157 11875 40059 50035 55143 |
| 46022 62818 80528 83622 98971 | 72568 81544 86051 86562 97053 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1021 1809 3493 4267 5458 6473 6764 | 0764 3974 4942 5838 6407 6770 6987 |
| 7255 7824 9278 | 7057 9015 9476 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0889 2824 3137 3154 6072 6235 6392 | 0821 2792 3346 3639 6046 7440 7599 |
| 6436 9930 9946 | 7784 7794 7902 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0051 2105 3595 4866 6717 8235 9496 | 0025 1315 2850 4483 5634 6872 8580 |
| 0565 2135 3643 4877 6794 8384 9515 | 0051 1397 2914 4564 5663 7154 8711 |
| 0630 2387 3745 5317 7145 8603 9576 | 0123 1446 2964 4638 5690 7200 8765 |
| 0723 2437 3826 5705 7297 8611 9656 | 0244 1493 2975 4647 5707 7808 8774 |
| 0853 2463 3845 5766 7366 8701 9674 | 0402 1710 3156 4780 5731 7919 8814 |
| 1072 2469 3976 6044 7487 8843 9780 | 0484 1842 3266 4801 5919 8051 8912 |
| 1074 2501 4079 6045 7516 8853 9786 | 0552 1949 3281 4813 5966 8163 9226 |
| 1300 2516 4209 6116 7555 8867 9799 | 0819 1977 3422 4842 6044 8237 9442 |
| 1331 2752 4404 6119 7820 8871 9809 | 0825 1980 3658 5070 6169 8242 9743 |
| 1516 2807 4449 6360 7848 9131 9829 | 0863 2075 3973 5224 6344 8269 9861 |
| 1557 2828 4651 6427 7890 9155 | 0984 2267 4042 5343 6408 8329 |
| 1580 3034 4708 6441 7998 9257 | 1067 2372 4063 5361 6561 8338 |
| 1707 3148 4714 6590 8004 9309 | 1101 2378 4292 5419 6757 8346 |
| 1714 3383 4798 6620 8061 9430 | 1139 2531 4322 5521 6795 8413 |
| 2019 3398 4848 6703 8166 9438 | 1143 2662 4435 5537 6805 8574 |

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:24/11/23

| SWARNALAXMI SERIES Dr No:214 | DAY - LION SERIES Dr No:73 |
|---|---|
| 1st Prize Rs.50000/- 638818 | 1st Prize Rs.50000/- 672796 |
| 2nd Prize Rs.7000/- 51317 | 2nd Prize Rs.7000/- 37312 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16337 27573 49352 51767 62581 | 15970 26466 37592 48825 59793 |
| 73168 73798 84241 95424 95881 | 61467 72290 83381 83670 94545 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0149 2566 2639 2677 7291 8516 8728 | 0801 2020 2372 3147 3435 6826 6922 |
| 8807 8808 8966 | 7652 7677 8901 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0390 1383 1995 2925 6748 6831 7207 | 0463 0931 1592 2140 4643 5305 5461 |
| 7383 8171 9222 | 6333 7038 7845 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0123 1569 2817 4792 6497 7508 8864 | 0023 1738 3267 4112 5296 7407 9163 |
| 0182 1589 2934 4831 6558 7591 8968 | 0036 1909 3344 4114 5326 7437 9169 |
| 0300 1759 3057 4925 6587 7687 8998 | 0110 2227 3352 4191 5487 7450 9318 |
| 0461 1812 3139 4927 6588 8157 9369 | 0149 2304 3404 4209 5595 7653 9426 |
| 0496 1858 3285 4973 6604 8197 9590 | 0223 2377 3465 4226 5602 7816 9440 |
| 0612 1966 3364 5109 6723 8214 9659 | 0290 2414 3469 4350 5814 7955 9445 |
| 0657 2178 3388 5628 6768 8251 9798 | 0514 2441 3570 4359 5829 8084 9585 |
| 0971 2301 3422 5656 6799 8377 9829 | 0633 2565 3571 4479 5899 8111 9671 |
| 1019 2311 3455 5823 6951 8378 9832 | 0760 2759 3675 4494 5997 8127 9814 |
| 1088 2413 3740 5870 6985 8441 9834 | 0829 2789 3683 4847 6308 8158 9958 |
| 1229 2636 3821 6028 7066 8487 | 1241 2791 3826 4864 6703 8300 |
| 1249 2658 4281 6077 7125 8560 | 1348 2797 3948 4875 6894 8365 |
| 1424 2768 4400 6363 7146 8646 | 1562 2875 4072 5171 7277 8435 |
| 1433 2773 4611 6421 7180 8661 | 1563 3089 4085 5244 7336 8559 |
| 1443 2799 4740 6489 7365 8707 | 1620 3199 4102 5267 7357 8781 |

25-11Pg3exHMNWJQE:Layout 1 1/1/02 5:58 AM Page 1





## ఎసిబి వలలో ఆర్థికశాఖ సెక్షన్ ఆఫీసర్

### రూ.40వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక శాఖలో పనిచేస్తున్న ఓ సెక్షన్ ఆఫీసర్ లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు . వివరాలిలా ఉన్నాయి. రాష్ట్ర సచివాలయంలోశుక్రవారం ఎసిబి దాడులు కలకలం సృష్టించాయి.. సచివాలయంలోని బస్‌షెల్టర్ వద్ద నాటకీయంగా ఆర్థికశాఖ సెక్షన్ ఆఫీసర్ లంచం తీసుకుంటూ ఎసిబి కళ్లకు చిక్కారు. విదేశీ విద్యోన్నత నిధులు మంజూరుకు సంబంధించిన ఫైలు విషయంలో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఒంటెద్దు నాగభూషణరెడ్డి రూ.40వేలు లంచం తీసుకుంటూ ఉండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కర్నూలు పట్టణం బలాజీనగర్‌కు చెందిన మహమ్మద్ సదీమ్ హుస్సేన్ కుమారుడు అజంతుల్లా షరీఫ్‌కు విదేశీ విద్య స్కాలర్‌షిప్ మొత్తం విడుదలకు సంబంధించిన ఫైల్‌ను ప్రాసెస్ చేయటానికి గానూ నాగభూషణరెడ్డి లంచం తీసుకుంటూ ఉండగా, ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఈమేరకు కేసు నమోదుచేశారు.

## భక్తులకు 26న కోటి దీపోత్సవ ఆహ్వానాలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 24, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో 26న కార్తీక పౌర్ణమి సందర్భంగా కోటి దీపోత్సవం నిర్వహించనున్నామని, ఈ దీపోత్సవం సాయంత్రం నుండి అమ్మవారి ప్రధానాలయం, ఉపాలయాలు, ఘాట్‌రోడ్డు, కనకదుర్గానగర్ ఆలయ ప్రాంగణ పరిసర ప్రాంగణముల్లో అత్యంత వైభవంగా కోటి దీపోత్సవ, 27న సోమవారం ఉదయం ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ నిర్వహించబడు తుందని, భక్తకోటి ఈ దీపోత్సవంలో పాల్గొన వలసినదిగా ఆలయ ఈవో కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల సన్నిధిలో ఇంద్ర కీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో కార్తీక సోమవారం సహస్ర మృతిక లింగాలతో ఏకలింగం చేసి ఏకరూపితమైన సహస్ర లింగాలకు చేసి ధూప, దీప నివేదనలు అందించారు.

# సమన్యాయం చేసిన వ్యక్తి జగన్

## సంక్షేమ పథకాల ఆలోచన అనిర్వచనీయం

## పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు

**పాలకొండ, నవంబర్ 24 ప్రభాతవార్త** పేద, ధనిక నిరుపేద, బడుగు, బలహీన వర్గాల వారికి సమన్యాయం చేసిన వ్యక్తి వైస్ జగన్మోహన రెడ్డి అని , సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత చూపి, పార్టీలకు అతీతంంగా సమన్యాయం చేసిన వ్యక్తిగా కీర్తి గడించారని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. పాలకొండ సామాజికి సాధికారిత యాత్రల భాగంగా స్థానిక దుర్గ గుడి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం స్థానిక ఎంఎల్ఎ విశ్వాసరాయి కళావతి అధ్యక్షతన జరిగింది. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు ఎంతో మంది ప్రజలకు నచ్చాయని, అందుకే ప్రతి కార్యక్రమంలో ప్రజలు పట్ట కడుతున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి, నిరుపేతలకు ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ఎంతో మందికి నేరుగా మధ్యవర్తిత్వలేకుండా ప్రభుత్వ ఫళాలు అందేలా చూసారన్నారు. స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ఇటువంటి ముఖ్యమంత్రి మరలా రారని. ప్రజలు, పేద ప్రజలకోసం ఆలోచించి ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి వారి అభివృద్ధికి పాటుపడిన సిఎం ఒక్కరే జగన్ అని



సభలో మాట్లాడుతున్న సీదిరి అప్పలరాజు

అభిభాషించారు. పలువురు నాయకులు వైసిపి అభివృద్ధి కోసం పాటు పడ్డారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి వస్తే ప్రజలు మరింత అభివృద్ధిబాటన పడతారన్నారు. కార్యక్రమంలో టిటిడి చైర్మన్, రాష్ట్ర వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఎంపి గొట్టేటి మాధవి, పార్వతీపురం జిల్లా వైసిపి అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజ్, ఎంఎల్‌సి పి.సురేష్‌బాబు, రాజాం ఎంఎల్ఎ కంబాల జోగులు, సాంఘిక సంక్షేమం తరుపున ఎం.నాగార్జున, జిసిసి చైర్మన్ భోభాస్వాతిరాణి, డిసిఎంఎస్ చైర్మన్ గొండు క్రిష్ణమూర్తి, స్థానిక నాయకులు ఎంపిపి బొమ్మాళి భాను, వైస్ ఎంపిపిలు కనపాక సూర్య ప్రకాష్, వాకముడి అనిల్, పట్టణ అధ్యక్షులు వెలమల మన్మథరావు, సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, మంగళవాపురం వైసిపి నాయకులు బంకి లక్ష్మణమూర్తి, సర్పంచ్ గోగుల, పాలకొండ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం సుమారు 200 మంది కార్యకర్తలు, అభిమానులు బైక్ ర్యాలీగా మంగళవాపురం నుండి పాలకొండ వరకు నిర్వహించారు. జైజగన్, జైజై జగన్ అంటూ నినదాలు చేస్తూ పాలకొండను మారుమ్రోగించారు. అనంతరం మంగళాపురంలో నూతనంగా నిర్మాణం చేసిన రైతు భరోసా కేంద్రాని ్న డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, ఎంఎల్‌సి విక్రాంత్, ఎంఎల్ఎలు కళావతి, జోగులు ప్రారంభించారు.

# నరేంద్ర బెయిల్ విషయం కోర్టు విచారణలో ఉండగానే అరెస్టు కోసం పోలీసుల వెంపర్లాట ఎందుకో?

**- మీడియా సమావేశంలో టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ధ్వజం**

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి నేతలపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, కొందరు పోలీసు అధికారులు విచ్చలవిడిగా బరితెగిస్తున్నారని, అందుకు ప్రధాన కారణం జగన్‌రెడ్డే అని టిడిపి సీనియర్ నేత అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ధ్వజమెత్తారు. జగన్ తాయిలాలు, బెదిరింపులకు భయపడి కొందరు పోలీసులు చట్టాలను తుంగలో తొక్కుతూ మితిమీరిన స్వామిభక్తితో ప్రవర్తిస్తూ,, సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని మాణిక్యరావు అన్నారు. శుక్రవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. జగన్‌రెడ్డి తన స్వార్థం కోసం పోలీసులను, అధికారులను వాడుకుని వదిలేస్తారనే వాస్తవాన్ని రెచ్చిపోతున్న కొందరు పోలీసు అధికారులు గ్రహించాలన్నారు.. పోలీసుశాఖతో తెలుగుదేశం పార్టీకి, ఆపార్టీ నేతలకు ఎలాంటి రాజకీయ వైరుధ్యాలు లేవన్నారు.. ఎపి పోలీసు శాఖ, దాని అనుబంధ విభాగాల్లోని కొందరు అధికారులు, కొద్దిమంది సిబ్బంది బరితెగించి ఎందుకు వ్యవహరిస్తున్నారన్నదే తమ ప్రశ్న అన్నారు. టిడిపి ప్రభుత్వంలో రౌడీయిజం, ఫ్యాక్షనిజం, గూండాయిజం, సంఘవిద్రోహ శక్తుల కట్టడిలో సమర్థవంతంగా వ్యవహరించి, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజారక్షణలో దేశస్థాయిలో ప్రశంసలు పొందిన ఎపి పోలీసుశాఖ నేడు ఇలా దిగజారిపోవటానికి కారణం ముమ్మాటికీ జగన్‌రెడ్డే అని పేర్కొన్నారు. తన స్వార్థం కోసం, తన పనులు చక్కబెట్టుకోవటానికి జగన్‌రెడ్డి పోలీసుల్ని , ఇతర అధికారులను బాగా వాడుకుని తర్వాత విసిరి అవతల పడేస్తారనే వాస్తవాన్ని ఇపుడు రెచ్చిపోయి పనిచేస్తున్న పోలీసులు గుర్తించాలన్నారు. గతంలో డిజిపిగా ఉన్న గౌతమ్ సవాంగ్‌ను చీఫ్ సెక్రటరీగా పనిచేసిన ఎల్వి సుబ్రహ్మణ్యంను, గతంలో సిఐడి బాస్‌గా వెలగబెట్టిన సునీల్‌కుమార్ పరిస్థితి ఇపుడెలా ఉందో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు.. శాంతి భద్రతలు, ప్రజారక్షణలో విఫలమై, ప్రతిపక్ష నేతలు, ప్రజలపై తప్పుడు కేసులకు సమాధానం చెప్పుకోవటానికి కొందరు పోలీసు అధికారులు చేతులు కట్టుకుని కోర్టుల్లో



కూడ నిలబడ్డారని అన్నారు. పోలీసులు ఆయన అరెస్టు కోసం వెంపర్లాడాల్సిన అవసరం ఏమొచ్చింది? తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అరెస్టు కోసమని పోలీసులు నేడు పరిధి దాటి వ్యవహరించారని తప్పుబట్టారు. నరేంద్రను అరెస్టు చేయటానికి పోలీసులు ప్రొక్లెయిన్లు తీసుకుని మరీ సంగండెయిరీ ప్రధాన కార్యాలయం వద్ద శుక్రవారం వీరంగం చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.

# హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్‌పై అంతర్జాతీయ సదస్సు



అంతర్జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ ,రెక్టార్, డాక్టర్ నాగరాజులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు24, ప్రభాతవార్త:** వర్సిటీలోని ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం యూజిసి సహకారంతో 'ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ ఆపర్చునిటీస్ ఇన్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ ' అనే అంశంపై వచ్చేఏడాది మార్చి15,16,17 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్, విభాగాధిపతి డాక్టర్ బట్టు నాగరాజు తెలిపారు. ఈమేరకు శుక్రవారం సదస్సు పోస్టర్‌ను వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయంగా, దేశంలోనూ వైద్య రంగంలో విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి. వాటిని అధ్యయనం చేస్తూ వైద్య, ఆరోగ్య రంగాల్లో పరిశోధన, ఆసుపత్రుల నిర్వాహణలో యాజమాన్య పాత్ర, మార్పులు-అవకాశాలుపై సదస్సులో విస్తృతంగా చర్చ జరుగనుందన్నారు.

ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి ప్రముఖవైద్య నిపుణులు, పరిశోధకులు, ఫార్మాసూటికల్ రంగ నిపుణులు, వివిధ కార్పోరేట్ హాస్పటల్స్ నిర్వాహకులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, విభాగం అధ్యాపకులు డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ చుండి ప్రసాద్, డాక్టర్ సాధిఖ్, డాక్టర్ బి. శ్రీధర్ రెడ్డి, జి. డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల వేటగాళ్లు హాల్చల్!

**నాటు తుపాకులు, కారు స్వాధీనం - ఫారెస్ట్ అధికారుల అదుపులో వేటగాళ్లు - నిందితులను తప్పించేందుకు రంగంలో దిగిన ప్రజాప్రతినిధులు**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 24, ప్రభాతవార్త :** గోకవరం అటవీ ప్రాంతంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో వన్యప్రాణుల వేటగాళ్ల హాల్చల్ చేశారు. ఎర్రపాలెం గ్రామ సమీపంలో రెండు షూటింగ్ రైఫిల్స్‌తో వన్య ప్రాణులను వేటాడుతున్న ముగ్గురిని ఫారెస్ట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారి రెండు రెండు షూటింగ్ రైఫిల్స్ తుపాకులతో పాటు నల్లరంగు ఫోర్డ్ ఎండీవర్ ఏపి39 ఎఫ్ డబ్ల్యూ 1 నెంబరు కారుని స్వాధీనం చేసుకుని, గురువారం తెల్లవారుజామున రాజమహేంద్రవరం ప్రాంతీయ అటవీ సంరక్షణ అధికారి కార్యాలయానికి తరలించారు. నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న కారులో అడవి పంది లేదా జింక మాంసంను గుర్తి ంచినట్లు సమాచారం. నిందితుల్లో ఒకరు రాజమహేంద్రవరం ప్రైవేట్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌గా పనిచేసు ్తన్న నేషనల్ షూటింగ్ క్రీడాకారుడు ప్రవీణ్, అతని స్నేహితులు సాయి, కరుణాకర్‌లు ఉన్నట్లు సమాచారం. గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకూ రాజమహేంద్రవరం ప్రాంతీయ అటవీ సంరక్షణ అధికారి కార్యాలయంలో నిందితులపై కేసు నమోదు కాకుండా అటవీశాఖ అధికారులపై ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లు తేవడంతో ఫారెస్ట్ అధికారులు వెనక్కు తగ్గారని తెలుస్తోంది. మీడియాకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఆరు లక్షలకు నిందితులతో బేరసారాలు జరిపినట్లు తెలుస్తోంది. తీవ్రమైన కేసుగా పరిగణించే వన్యప్రాణులను వేట కేసును నామమాత్రపు పూచికత్తుతో వదిలేశారంటూ అటవీశాఖ అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నత స్థాయి అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.

# 'అనకొండ' అవినీతి బాగోతం బహిర్గతం

## కోర్టు నోటీసులపై స్పందించే ధైర్యం జగన్‌కు ఉందా?

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు వెనకేసుకున్న జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మరో రూ.2లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు.. జగన్ తన సహ నిందితులకు లక్షల కోట్లు ప్రభుత్వ సొమ్ము దోచిపెడుతున్న విషయం ఒకొక్కక్కటీ బట్టబయలవుతున్నాయని అన్నారు. కలుగులోంచి ఎలుకలు బయటకొచ్చినట్టు... జగన్‌రెడినడ అవినీతి కార్యక్రమాలు ఒక్కొక్కటీనేడు కోర్టు ఆదేశాలతో బయటకొస్తోందన్నారు. మైకు దొరికితే చాలు.. నీతులు వల్లించే జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల,పెద్దిరెడ్డి, వాసుదేవరెడ్డి సహా 41 మందికి కోర్టు నోటీసులు ఇవ్వటంపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. ప్రభుత్వ ప్రకటనలన్నీ ఏకపక్షంగా జగన్‌రెడ్డి పత్రికకు కట్టబెట్టారన్నారు. ప్రభుత్వ పనుల కోసం సిమెంట్ సరఫరాకాంట్రాక్టుల్ని భారతి సిమెంట్స్, దాల్మియా సిమెంట్స్, పెన్నా సిమెంట్స్‌కు ఇచ్చారన్నారు. 104, 108 అంబులెన్సుల నిర్వహణ బాధ్యతలు, రామాయపట్నం, కాకినాడ పోర్టుల్ని తన అవినీతి కేసుల్లోని అరబిందోకు ఇచ్చారన్నారు.. ఇలా జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ..తీసుకున్న నిర్ణయాలన్నీ క్విడ్ ప్రోక్టో-2లో భాగమేనని హైకోర్టు నోటీసులతో బహిర్గతమైందన్నారు. శుభం పలికే బల్లి..కుడితలో పడి చచ్చినట్టు.. నోరు తెరిస్తే పచ్చి అబద్ధాలు వల్లించే జగన్‌ముఠా నేడు కోర్టు ఆదేశాలతో కుడితిలో పడ్డ ఎలుకలా తయారైందన్నారు. తన బినామీలకు, తన అవినీతి సహ నిందితులకు ప్రభుత్వ ఆస్తులు ధారాదత్తం చేస్తూ అడ్డంగా దొరికిపోయారన్నారు. జగన్‌రెడ్డి చేసిన పాపాలన్నీ ఇప్పటిప బట్టబయలయ్యాయని, త్వరలోనే మిగిలిన నిజాలన్నీ బయటకొచ్చి అటు నుంచి తీహార్ జైలుకు పోవటం తథ్యమని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.



మీడియా సమావేశంలో మొహమ్మద్ షరీఫ్, పరసా రత్నం

# ఇటు ప్రజల ఛీత్కారాలు, అటు కోర్టు నోటీసులు జగన్ అండ్ కో బెంబేలు

**- మీడియా సమావేశంలో టిడిపి సీనియర్ నేతలు మొహమ్మద్ షరీఫ్, పరసా రత్నం**

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుతం జగన్‌రెడ్డి పరిస్థితి కుడితిలో పడిన ఎలుకలా తయారైందని, ఒకవైపు ప్రజల ఛీత్కారాలు మరోవైపు వెంటాడుతున్న తన అవినీతి కేసులతో సిఎం స్థానంలో ఉండీ భయంభయంగా నిద్రలేని రాత్రుళ్లతో నరకయాతన అనుభవిస్తున్నారని, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసన మండలి మాజీ చైర్మన్ మొహమ్మద్ షరీఫ్, మాజీ మంత్రి పరసా రత్నం పేర్కొన్నారు . శుక్రవారం తెదేపా జాతీయ కార్యాయలంలోమీడియా సమావేశంలో సంయుక్తంగా మాట్లాడారు. జగన్ కేసులకు సంబంధించి తాజాగా వచ్చిన కోర్టు నోటీసులతో జగన్‌రెడ్డి అండ్ కో బెంబేలెత్తునున్నారని అన్నారు. గతంలోతండ్రి అధికారంతో లక్షల కోట్ల ప్రజల సొమ్మును కొల్లగొట్టిన జగన్‌రరెడ్డి , సిబిఐ, ఈడీ విభాగాల దర్యాప్తులో దోషిగా నిరూపించబడి, 16నెలలు జైలు జీవితం గడిపి బెయిల్‌పై బయటకు వచ్చారన్నారు. తన తప్పుల్ని , అవినీతిని కప్పిపుచ్చుకోవటానికి తగుదునమ్మా అంటూ ప్రజల్లోకి వచ్చి. ఒక్కచాన్స్ అని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు.

నాలుగున్నరేళ్ల పాలనలో తన సహచరులు, గతంలో తనదోపిడీకి సహ కరించిన వారితో కలిసి దాదాపు రూ.2లక్షల కోట్లకు పైగా ప్రజల సొమ్మును కొల్లగొట్టారన్నారు. తెలం గాణ హైకోర్టు తనతోపాటు,తన సహచరులు దోపిడీ భాగస్వాములైన 41 మందికి ఇచ్చిన నోటీ సులపై జగన్‌రెడ్డి నోరు విప్పాలన్నారు.

# తిరుమల సమాచారం



## రేపు కొండలరాయుడికి కార్తీకదీపోత్సవం -27న పౌర్ణమి గరుడసేవ

**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో పౌర్ణమిఘడియలు పురస్కరించుకుని ఆదివారం తిరుమలలో కార్తీకదీపోత్సవం వేడకగా నిర్వహించనున్నారు. ప్రతి ఏటా తిరుమలలో కార్తీకపౌర్ణమి దీపాలు వెలిగించడం ఆనవాయితీ. సాయంత్రం స్వామివారికి కైంకర్యాలు, నివేదనలు పూర్తయిన తరువాత దీపోత్సవం జరుగుతుంది. సాయంత్రం 5గంటల నుండి రాత్రి 8గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణంచేస్తూ ఆనందనిలయంలో వేంకటేశ్వరునికి హారతి ఇస్తారు

.ఆ తరువాత గర్భాలయంలో, అఖండం, కులశేఖరపడి, రాములవారి మేడ, ద్వారపాలకులు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి ఇలా మహద్వారం, స్వామి పుష్కరిణి ఆలయం వెలుపల అంతటా దీపాలు వెలిగిస్తారు. సాయంత్రం జరిగే సహస్ర దీపాలంకరణ సేవ రద్దు చేశారు. 27వతేదీ సోమవారం సాయంత్రం పౌర్ణమిగరుడసేవ వేడుకగా జరిపిస్తారు.

## బాలలు పాఠశాలలో ఉండేలా చూస్తున్నాం

**- బాలల హక్కుల కమిషన్ చైర్మన్ అప్పారావు**

**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** 14ఏళ్ళలోపు బాలలు బడిలో ఉండి చదువుకునేలా చూస్తున్నామని,ఇందుకు అన్ని శాఖల అధికారులతో పటిష్టంగా చర్యలు తీసుకుంటున్నామని బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. శుక్రవారం వేకువజామున తిరుమలకు చేరుకుని, శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి అభిషేకసేవలో దర్శనం చేయించారు. అనంతరం వేదాశీర్వచనం అందుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## శ్రీనివాసుడి చెంత చక్రతీర్థముక్కోటి పూజలు



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలోని సప్తగిరుల్లో చక్రతీర్థంలో శుక్రవారం ఉదయం చక్రతీర్థముక్కోటి వేడుకలు విశేషంగా నిర్వహించారు. కార్తీకమాసంలో ద్వాదశిరోజు చక్రతీర్థముక్కోటి పూజలు జరిపిస్తారు. శుక్రవారం ఉదయం వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి అర్చకులు, పరిచారకులు, భక్తులు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ చక్రత్తాళ్వార్‌కు, నరసింహస్వామికి, ఆంజనేయ స్వామికి విశేష అభిషేకం, పుష్పాలంకరణ చేపట్టి హారతిఇచ్చారు. అనంతరం భక్తులకు ప్రసాదాల వితరణ చేశారు. శేషగిరుల్లోని 60వేలకోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైన చక్రతీర్థంలో భక్తులు పుణ్యస్నానాలాచరించారు. ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## వేకువజామున ఉగ్రశ్రీనివాసమూర్తి కటాక్షం - కైశిక ద్వాదశిన వేడుకగా ఉత్సవం



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో కైశికద్వాదశి పర్వదినాన శుక్రవారం వేకువజామున 4.45 గంటలకు శ్రీదేవిభూదేవిసమేత ఉగ్రశ్రీనివాసమూర్తి భక్తులకు కటాక్షించారు. ప్రతి ఏటా కైశిక ద్వాదశిన మాత్రమే సూర్యోదయానికి ముందు ఉగ్రశ్రీనివాసమూర్తి ఉత్సవర్లు ఆలయంలోపల సన్నిధి నుండి వెలుపలకు వచ్చి భక్తులను అనుగ్రహించారు. అనంతరం కైశికద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తి అమ్మవార్ల ఊరేగింపు అనంతరం ఉదయం 6గంటల నుండి 7.30గంటల వరకు బంగారువాకిలిలో వేంచేపుచేసి అర్చకులు పురాణపఠనంతో కైశికద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథమ్, బోర్డు సభ్యులు సుబ్బరాజు, యానాదయ్య, సౌరభ్‌బోరా, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా తులసీదామోదర పూజ



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో ద్వాదశిపర్వదినాన శుక్రవారం సాయంత్రం తిరుమలలోని వసంతమండపంలో తులసీదామోదర పూజ శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు సాయంత్రం 3గంటల నుండి 4.30గంటలవరకు నిర్వహించారు. అంతకుముందు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులను వసంత మండపానికి వేంచేపుచేశారు. ఎదురుగా తులసి, ఉసిరి వృక్షాలను కొలువుదీర్చారు. పురాణ పండితు రామకృష్ణశేషసాయి తులసీదామోదర పూజ విశిష్టతను తెలిపారు. కార్తీకమాసంలో ఈ పూజ చేయడం వల్ల పితృదేవతలు విష్ణు సాన్నిధ్యాన్ని చేరుతారని, కోటి జన్మల పుణ్యం లభిస్తుందని చెప్పారు. అనంతరం విష్ణుపూజా సంకల్పం,బ్రహ్మాది దేవతలకు ఆరాధన చేశారు. పండితులు కృష్ణఅష్టోత్తర శతనామావళిని పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పాల్గొన్నారు.

వార్త

ప్రపంచంలో ఎలాంటి సన్నాహం
అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.

-రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్

# కాటేస్తున్న కాలుష్యం!

కాలుష్య నివారణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో, ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా పాలకులు కాలుష్యనివారణకు రూపొందిస్తున్న నిబంధనలు, చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధులబారిన పడి మంచానికి పరిమితమై అసువులు బాస్తున్నారు. అంతకంతకు కాలుష్యమేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. నగరాల్లో పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతున్నది.ముఖ్యంగా దేశరాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పిపోతున్నది.మొన్న దీపావళి పండుగ సందర్భంగా విధించిన నిబంధనలను కొందరు పాటించకపోవడం, ఇష్టానుసారంగా దీపావళి మందులు కాల్చడంతో పరిస్థితి అదుపు తప్పింది. ఫలితంగా పది రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఢిల్లీలోనే కాదు దేశంలోని అనేక నగరాల్లో కాలుష్య పరిస్థితి ప్రమాదకరస్థాయికి చేరుకుంటున్నదని వార్తలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా కోల్‌కతా, ముంబాయి నగరాలతోపాటు దక్షిణాది బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలలో వాయునాణ్యత క్షీణిస్తుంది.ఢిల్లీకి పొరుగునున్న యుపి, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా రోగధూళి విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ఆరుమెట్రో నగరాలు ముంబయి, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, ఢిల్లీలలో జరిపిన సర్వేల్లో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం, నీటి,గాలి,నాణ్యత వాతావరణంలో మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్త నిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఆ సర్వేలో వాయు కాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు పోట్లు పొడుస్తుందన్న విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు వెల్లడయింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చే గాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. గ్రామాల నుండి నగరాలకు వలసలు పెరిగిపోవడం, ఒక క్రమపద్ధతి, ప్రణాళిక లేకుండా కాలనీలు వెలుస్తున్నాయి. మురికివాడల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమం తీసుకుంటున్నా మరొకపక్క ఈ వలసలతో అవి ఎక్కడికక్కడే పెరిగిపోతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతంకాలేదు. 2019లో భారత్‌లో ఎంపిక చేసిన 102 నగరాల్లో ధూళికణాల ముప్పును 20 నుండి30 శాతం మేర తగ్గించడానికి జాతీయ వాయుశుద్ధి కార్యక్రమం ఆరంభించారు. ఆ తర్వాత క్రమేపీ మరో 30 నగరాలకు విస్తరించారు. 2025-26 నాటికి సూక్ష్మకణాలను నలభై శాతం దాకా నియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాదాపు ఏడువేల కోట్ల రూపాయల వరకు వెచ్చించినా పరిస్థితుల్లో పెద్దగా మార్పురావడం లేదు. పంజాబ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, యుపి, తదితర రాష్ట్రాల్లో నిబంధనలను ఏమీపట్టించుకోవడం లేదు. అంతర్జాతీయంగా ముఖ్యంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నట్లు అనేక అధ్యయనాలు స్పష్టంచేస్తున్నాయి. కాలుష్యాలకు మూలమైన దాదాపు ఐదువందలకుపైగా కారుమోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు దాదాపు ఫుల్‌స్టాప్ పెట్టించింది.అడవుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. మనదేశంలో పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించిన పొగను వదులుతున్న వాహనాల సంఖ్య కోట్లల్లోనే ఉండొచ్చు. వాటిని నియంత్రించేందుకు ఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. నిబంధనలు విధించారు. జరిమానాలు వేస్తున్నారు. అన్ని కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్‌ఆక్సైడ్, దుమ్ముధూళి పెరుగుతున్నది. పెట్రోలు, డీజిల్‌లో జరుగుతున్న కల్తీ కూడా ఈ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నది. ఈ కల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదు. మొత్తం మీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విషవాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. గతంలో ఒక విశ్వవిద్యాలయం పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో 132 దేశాల కంటే భారత్ అట్టడుగునున్నట్లు వెల్లడయింది. భారత్‌లో ధూళి కణాలు ఉండాల్సిన స్థాయికన్నా ఐదురెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది. ప్రత్యేకించి భావితరం బాలికల బతుకు దీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు బయటపడింది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతూ, పక్షవాతానికి, ఊపిరితిత్తులకు, కేన్సర్‌కు మూలమవుతుందనే విషయాన్ని ఆ పరిశోధనలో బయటపడింది.ప్రజల ఆరోగ్యంపైతీవ్రప్రభావం చూపుతున్న ఈకాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలను ప్రకటించడమే కాదు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి జరగాలి.

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.



సామ్ లెవన్‌సన్

అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.



జార్జి బెర్నార్డ్ షా

# ప్రజాస్వామ్యాన్ని వెక్కిరిస్తున్న మేనిఫెస్టోలు!

**మేనిఫెస్టో ప్రకటించడమంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరు స్తామని కోట్లాది మంది ప్రజలకు తిరుగులేని ప్రమాణం చేయడమే. ఇలా కోట్లాది ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రంలోని అంశాలను పట్టించుకోకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? అందుకే ఎన్నికల విధానంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు అత్యంత కీలకమైనవి. రాజకీయ పార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. ఆ ఎన్నికల్లో ఏపార్టీఅయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే మేనిఫెస్టోలకు చట్టబద్ధత, జవాబుదారీతనం ఉండాలి. రాజకీయాలకు అతీతంగా పార్టీల నేతలు ప్రజాస్వామ్యవాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబా

ఆచరణయోగ్యమైనవే చెప్పాలి. చెప్పిన తర్వాత ఎంతటి కష్టనష్టాలనైనా భరించి ఆచరించాలి. అంతేకానీ ముందు,వెనుక ఆలోచించకుండా తాత్కాలిక అవసరాల కోసమో, ఆవేశంతోనో ప్రకటించడం ఆ తర్వాత మాట తప్పడం ప్రజాభిమానం ఉన్న నేతలకు ఏమాత్రం మంచిది కాదు. అందులోనూ కీలక పదవుల్లో ఉన్ననేతలు అన్ని కోణాల్లో ఆలోచించి, సాధ్యాసాధ్యాలు పరిగణనలోకి తీసుకొని పెదవి విప్పాలి. ప్రధానంగా ఇతర రంగాలేమోకానీ రాజకీయాల్లో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు వ్యవహరిస్తున్న తీరు, చేస్తున్న వాగ్దానాలు చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యం పాలవుతున్నదో అర్థమవుతున్నది.ఎన్నికల్లో ఓట్ల కోసం, సీట్లకోసం, అధికారం కోసం చేస్తున్న వాగ్దానాలు, మొక్కుతున్న ఆపదమొక్కులు చూస్తుంటే విస్మయం కలుగుతుంది. పదవుల్లో ఉన్నన్ని రోజులు అటువైపు చూడని, ఎండపొడ సోకని కొందరు నేతలు ఎన్నికలు వచ్చేసరికి సూర్యోదయాని కంటే ముందే దండాలు పెడుతూ ప్రచారం ప్రారంభించి సూర్యుడు అస్తమించిన రెండు,మూడు గంటల తర్వాత కానీ ఇంటికి చేరుకోవడం లేదు. నిత్యం ప్రజలను ఎలా ఆకట్టుకోవాలనే లక్ష్యం తప్ప మరొకటి కన్పించదు. అందుకోసం వారు చేయని విన్యాసాలు లేవు. ఒక్కమాటలో చెప్పాలంటే చలికాలంలో కూడా చెమటలు పట్టే శ్రమే చేస్తున్నారు. గతంలో ప్రచారం చేసిన ఆనాటి నేతలు ఎంతో హుందాగా వ్యవహరించేవారు. తాము , తమపార్టీ ఆగ్రామానికి, ఆ నియోజకవర్గానికి, రాష్ట్రానికి చేసిన సేవలు భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించేవారు. వారి వేషభాషల్లో, వ్యవహార శైలిలో ఎంతో హుందాతనం ఉండేది. విమర్శలు, ప్రతివిమర్శలు అన్నీ నిర్మాణాత్మకంగా, సిద్ధాంతపరంగా ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. కొందరు డప్పులు, బాజా బజంత్రీలు రకరకాల వేషగాళ్లను చుట్టూపెట్టుకుంటూ ఊరేగింపుగా వెళ్తున్నారు. మధ్యమధ్యలో ఆగి మంగళహారతులు తీసుకుంటారు. రోడ్లపక్కన ఉన్న చిరుహోటళ్లలో తామే తినుబండారాలు తయారు చేస్తారు.మరికొందరు చీపురు పట్టుకొని ఊడుస్తారు. చెప్పులు కుడుతున్నారు. హెయిర్ కట్టింగ్ షాపుకు వెళ్లి క్రాప్ చేస్తున్నట్లు గడ్డం చేయడం లాంటి విన్యాసాలు చేస్తూ ఫొటోలు దిగి ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారు. ఈ విన్యాసాలతో ఆయా వర్గాలకు దగ్గరై ఓట్లు సంపాదించుకోవాలనే ఆలోచన ఆశతో ఈ కళలు ప్రదర్శిస్తున్నారనేది అందరికి తెలిసిందే. ఇక ఉపన్యాసాల్లో చివరకు అగ్రనేతలు కూడా తాము ఇంతవరకు చేసిన పనులు, చేయబోయే కార్యక్రమాల కంటే ప్రత్యర్థులపై విమర్శలు, వ్యక్తిగత దూషణలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పత్రికల్లో రాయలేని, వినలేని భాషను కూడా ప్రయోగిస్తున్నారు. అలాంటి భాష వాడినప్పుడు సభలో చప్పట్లు మోగవచ్చు. ఎందుకు కొడుతున్నారో, ఎవరికి ప్రోద్బలంతో కొడుతున్నారో ఆ సమావేశాలు పరిశీలించి చూస్తే వేదికమీద ఉన్నవారి సంకేతాలకు అనుగుణంగా ఈ చప్పట్లు మోగుతున్నాయనేది తెలియనివారు ఉండరు. ఇదంతా ఒకఎత్తు అయితే పార్టీలు ప్రకటిస్తున్న మేనిఫెస్టోలు ఒక మిథ్యగా మారిపోతున్నాయి. పోటీలుపడి వరాల జల్లు కురిపిస్తున్నారు. ప్రజలు అడిగినవేకావు అడగనివి కూడా ఎన్నో మేనిఫెస్టోలో పొందుపరుస్తున్నారు. పోని గతఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ఏమేరకు పట్టించుకున్నారు? వాటిలో ఎన్ని అమలు చేశారు? అమలు కాకపోతే ఎందుకు చేయలేకపోయారు? అనే ప్రశ్నలకు సమాధానం సంగతి దేవుడెరుగు. కనీస ప్రస్తావన కూడా చేయరు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. అన్ని పార్టీల్లోనూ ఈ సంప్రదాయం ఎన్నికలకు ఎన్నికలకు పెరిగిపోతున్నది.తాజాగా ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో ప్రధానంగా తెలంగాణలో ప్రధాన పార్టీలు మూడు ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను పరిశీలిస్తే విస్మయం కలుగుతుంది. అవి పూర్తిచేయడానికి ఎన్నేళ్లు పడుతుంది? ఎన్ని లక్షల రూపాయలు ఖర్చు అవుతాయి? నిపుణుల అంచనాలకే అందడంలేదు. ప్రజలు కూడా అలవాటుపడిపోయారు.ఎన్నికల వాగ్దానాలపై ప్రజల్లో నమ్మకాలు సన్నగిల్లుతు

## ఒక్క మాట

న్నాయి. ఇవి అయ్యేవా? పోయేవా? ఏదో ఓట్లకోసం చెబుతున్నారని ప్రజలుకూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. అంతెందుకు పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు కూడా అమలు చేయకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? తెలుగు రాష్ట్రాల్లో విభజన సందర్భంగా పార్లమెంటులో ఇచ్చిన హామీలు దాదాపు దశాబ్దం కాలం గడుస్తున్నా నేటికీ కొన్ని అమలుకు నోచుకోలేదంటే ఇక మేనిఫెస్టోల గురించి ఎవరు పట్టించుకుంటారు. అలా ప్రకటించిన అన్ని వాగ్దానాలు పూర్తిగా విస్మరిస్తున్నారని చెప్పడం లేదు. అనుకూలమైనవి, చేయగలిగిన వాటిలో కొన్నింటిని మాత్రమే కొంత వరకే చేస్తున్నారు. అసలు మేనిఫెస్టోలో ప్రకటించిన అంచనాలు పూర్తిచేయాలంటే డబ్బు ఎంత అవుతుంది?ఎలా ఎక్కడి నుంచి సేకరిస్తారు? పర్యవేక్షణకు అవసరమైన మేరకు సిబ్బంది ఉందా? తదితర అంశాల జోలికి వెళ్లడంలేదు. అసలు ఆచరణలో సాధ్యాసాధ్యాల జోలికి వెళ్లడంలేదు. పోనిమిగులు బడ్జెట్ అంటే అదీ లేదు.ఇప్పటికే లక్షలాది కోట్ల రూపాయలు అప్పు చేశారు. వేలాది కోట్ల రూపాయలు వడ్డీరూపంలోనే చెల్లిస్తున్నారు. 'పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా'న్నట్లుగా ఉంది ఆర్థిక పరిస్థితి. అప్పులు సేకరించడానికి కార్పొరేషన్లు అంటూ రకరకాల మార్గాలను నిత్యం అన్వేషణ చేస్తుంటారు. ప్రజాసొమ్ముకు కాపలాదారులమనే విషయాన్ని విస్మరించి ఇష్టానుసారంగా వెచ్చించడంతో ఆర్థిక పరిస్థితి దిగజారిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. అప్పులు పుట్టని పరిస్థితివస్తే మిగిలింది పన్నులే. ఇప్పటికే అటు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వేసిన పన్నులతో పెరిగిన ధరలు సామాన్యుల జీవితాలను దుర్భరం చేస్తున్నాయి. ఈ హామీలన్నింటిని పూర్తి చేయాలంటే పన్నులు పెంచక తప్పదు. అప్పులు చేసినా, పన్నులు పెంచినా ఎన్ని వంకలు తిరిగినా కావడి ఇంటికి పోక తప్పదు అన్నట్టు ఈ భారం అంతా ప్రజలపై పడకతప్పదు. ఏ వస్తువు ధర ఎంత పెరిగినా డబ్బు ఎలా ఖర్చుపెట్టాలో తెలియని నల్లధనస్వాములకు ఇబ్బంది ఏమీలేదు కానీ రెక్కాడితే డొక్కాడని బడుగు జీవులు, మధ్య తరగతి ప్రజల పరిస్థితి ఏమవుతుందో ఒక్కసారి మనసు పెట్టి ఆలోచించాలి.పన్నులు వేయక, అప్పులు దొరకని పరిస్థితులు ఏర్పడితే ఈవాగ్దానాలను అమలు చేయలేరనేది వాస్తవం. ఎన్నో పథకాలు నిధుల కొరత కారణంగా ఏళ్లతరబడి నత్తనడక నడుస్తున్న విషయం ప్రత్యక్షంగానే చూస్తున్నాం. మనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న లక్షలాది బడుగు,బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే.వారికి అన్నిరకాల సహకారం అందించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ఆదాయాన్నిదృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగానే అడుగులువేయాలి.ఈ ఆర్థిక సూత్రాన్ని విస్మరించి అధోగతిపాలైన రాజులగూర్చి విన్నాం, సంస్థలను చూశాం, చూస్తున్నాం. ఇటీవల పొరుగునున్న శ్రీలంక పరిస్థితిని తిలకించాం. రెండు దశాబ్దాల క్రితంవరకు వారికి ఆర్థిక సమస్యలు లేవు. దశాబ్దాల తరబడి నడిచిన ఎల్‌టిటిఇ సమస్య ఆ దేశపు ఆర్థికవ్యవస్థపై అంతగా ప్రభావం చూపలేకపోయింది. ఎగుమతులు, పర్యాటకం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునేవారు.కానీ రాజపక్స కుటుంబం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాయాన్ని పట్టించుకోకుండా ఆలోచనారహితంగా నిర్ణయాలు, ప్రకృతి వ్యవసాయంపేరుతో ఒక్కసారి కూడా ముందువెనుక ఆలోచించకుండా రసాయనిక ఎరువులు,క్రిమిసంహారక మందులను నిషేధించడంతో దిగుబడులు తగ్గి ఎగుమతులు పడిపోయి రాబడి దిగజారిపోవడం లాంటి కారణాలతో ఆర్థికవ్యవస్థ పతనావస్థకు చేరుకున్నది. ఆ దేశ ప్రజలు ఎంతటి ఇబ్బందులపాలైనారో తెలియందికాదు. ఇక ఆ సంగతి అలా ఉంచితే మేనిఫెస్టోలకు ఎలాంటి చట్టభద్రత, జవా బుదారీతనం లేకపోవడం కూడా ఇష్టానుసారంగా హామీలు పొందుపరుస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేర్చి తీరాలని రాజ్యాంగ నిబంధనల్లో కానీ, పార్లమెంటుచట్టంలో కానీ లేకపోవడంవల్లనే న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేకపోతున్నాయి. మేనిఫెస్టో ప్రకటించడ మంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాది మంది ప్రజలకు తిరుగులేని ప్రమాణం చేయడమే. ఇలా కోట్లాది ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రంలోని అంశాలను పట్టించుకోకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? అందుకే ఎన్నికల విధా నంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్న మైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు అత్యంత కీలకమైనవి. రాజ కీయ పార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. ఆ ఎన్నికల్లో ఏపార్టీఅయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే మేనిఫెస్టోలకు చట్టబద్ధత, జవాబుదారీతనం ఉండాలి. రాజకీయాలకు అతీతంగా పార్టీల నేతలు ప్రజాస్వామ్యవాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. ●

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం


ఎస్.కిష్టయ్య

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. కానీ ఈ మధ్యకాలంలో ఎక్కడపడితే అక్కడ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి.ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవిస్తుంది.పాదచారులు,గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు,వరదలు, భూకంపాలు, ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్నిప్రమాదం సమయంలో ప్రతిక్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపకశాఖకు సమాచారం అందించగలిగితే ఎక్కువ నష్టం కలుగకుండా నివారించవచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుద్ఘాతం, ఎండవేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కనపెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండాకాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్ద పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగే ఆస్కారముంది.ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్టవచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడుకంగారు, అయోమయానికి గురికాకుండా ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆస్పత్రులు, హోటళ్లు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టూ ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాల చుట్టూ, ముందుభాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాల ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ల తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించడానికి మరో స్టెయిర్‌కేసు సమకూర్చుకోవాలి. ఎమర్జెన్సీ లో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యాసంస్థలు, ఫ్యాక్టరీలు, ఆస్పత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంటగ్యాస్ కనెక్షన్లు,వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయోగించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన్ దీపాలను దూరంగా ఉంచాలి.కాగితం వంటి మండే పదార్థం, వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయబడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. అగ్నిప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలి. అగ్నిప్రమాదం జరిగినప్పుడు కంగారుపడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. గందరగోళానికి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి. ●

# చట్టాల అమలు ద్వారానే మహిళలకు భద్రత!

ఐ.ప్రసాదరావు

ప్రపంచ జనాభాలో దాదాపు సగం మంది మహిళలుఅనగా 403 కోట్లు పైబడి (మొత్తం ప్రపంచ జనాభాలో 49.5శాతం) ఉన్న నేటి తరుణంలో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, ఆసియా ఖండాల్లో బాలికలు మహిళలు తీవ్రమైన శారీరక, మానసిక, గృహహింసలకు లోనవుతూ జీవితాలు జీవచ్ఛవంలా గడుపుతూ ఉండటంపట్ల అందరం దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది. మహిళలను దైవసమానంగా చూసే మనదేశంలో కూడా ప్రతి 16 నిమిషాలకు ఒక మహిళ అత్యాచారానికి గురవుతున్నట్లు గణాంకాలుచెబుతున్నాయి. భారతదేశంలో రోజుకు సగటున 77మానభంగాలు (రేప్స్) జరుగుతున్నాయి. 2022లో మొత్తం మహిళలకు సంబంధించి నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ (యన్.సి.డబ్ల్యూ)కు అందిన ఫిర్యాదులు 31వేలు. వీటిలో ప్రత్యేకించి గృహహింసకు సంబంధించిన కేసులు 6,100.వీటిలో 55శాతం బాధితులు ఉత్తరప్రదేశ్ మహిళలవి. పది శాతం ఢిల్లీ, ఐదు శాతం మహారాష్ట్ర నుంచి వచ్చినట్లు సమాచారం. ప్రపంచంలో ఎక్కువగా గృహహింసకు గురవుతున్న మహిళలు అమెరికా దేశంలోని 'ఒక్లహోమా' రాష్ట్రానికి చెందిన వారు. 2023తాజా సమాచారం ప్రకారం 40.7శాతం గృహహింస బారినపడినట్లు నివేదికలు చెబుతున్నాయి.ఇక మనదేశంలో 2022లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం 6,900 గృహహింస కేసులు నమోదు అయినట్లు తెలిపారు. మహిళా భద్రతలో డెన్మార్క్ మొదటిస్థానంలో ఉండగా,భారతదేశం మహిళా రక్షణ సూచిలో 22స్థానంలో ఉండుట గమనార్హం. జెండర్ ఈక్వాలిటీలో భారత్ 126వ స్థానంలో ఉండుట శోచనీయం. ప్రపంచవ్యాప్తంగా మహిళల పరిస్థితిని 'యూరో స్టాట్' సర్వే కొన్ని విషయాలు బహిర్గతం చేశారు. ప్రతి ముగ్గురు మహిళల్లో ఒక ఫిజికల్ సెక్సువల్ వేధింపులకు గురవుతున్నారు అని. ప్రతి 20 మందిలో ఒకరు మానభంగానికి గురవుతున్నట్లు, ప్రతి ఐదుగురిలో తన భాగస్వామితో వేధింపులకు గురవుతున్నారు అని, ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు శారీరక హింసకు గురవుతున్నారు అని దాదాపు 55 శాతం మహిళలు సెక్సువల్ వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. ప్రతి ఐదుగురిలో ఒకరిని 'వెంబడించడం (స్టాకింగ్) చేయడం జరుగుతుంది అని తెలిపారు. అంగవైకల్యం కలవారు,లెస్బియన్లు, ట్రాన్స్‌జెండర్ మహిళలు మరింత ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారు అనిపేర్కొన్నారు.ప్రపంచ వ్యాప్తంగా లింగ వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు అంటే చులకన భావం.తక్కువగా చూస్తూ అనేకరకాలుగా అవమానాలు, దోపిడీ చేస్తూ పురుషాధిక్యత ప్రదర్శిస్తూ, నేటికీ అనేక దేశాల్లో పిల్లలు కనేయంత్రంగా, మగవాడికి సేవలు అందించే బానిసగా చూడడం మన కళ్లముందే కదలాడుతూ ఉండే సజీవ సాక్ష్యం. ఉద్యోగాలు చేసే మహిళలు, చదువుకున్న మహిళలు, రాజకీయ పదవుల్లో ఉన్న మహిళలు కూడా పురుషుల ఆధిపత్యం నీడనే



ఉంటున్న విషయం తెలిసిందే.ఈ పరిస్థితిని నుంచి బయటపడినప్పుడే మహిళా సాధికారత సాధించినట్లు. ప్రతి స్త్రీవిద్య నేరవేరాలి. ధైర్యంగాఉండాలి. ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలి. చట్టాలపై అవగాహన ఉండాలి. అప్పుడు మాత్రమే వారికి జరిగే దోపిడీలు,అవమానాలు నుంచి బయటపడి ప్రపంచ పటంలో ప్రముఖపాత్ర పోషించగలరు.మనదేశంలో మహిళా క్రీడాకారిణిలపై జరుగుతున్న వేధింపులు ఇటీవల రెజ్లింగ్ క్రీడాకారిణులు న్యూఢిల్లీలో చేసిన పోరాటం ద్వారా బహిర్గతం అయింది. అయినా పాలకులు తగు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. 52 శాతం మహిళలు మాత్రమే నేటికీ వారికి నచ్చినరీతిలో వివాహాలు జరుగుతున్నాయి. అక్రమ రవాణా కేసుల్లో 71 శాతం మహిళలు, బాలికలే. వీరిలో ప్రతి నలుగురిలో ముగ్గురు అఘాయిత్యాలకు గురవుతున్నారు. గర్భంలో ఉన్నప్పుడే భ్రూణహత్యలు 20 శాతం జరుగుతున్నాయి. అంటే ఎంత దారుణ పరిస్థితులు విస్తరించి ఉన్నాయో అర్థం అవుతుంది. ముఖ్యంగా మూడు రకాలుగా సెక్సువల్, ఫిజికల్, సైకలాజికల్ హింసలకు గురవుతున్నట్లు గుర్తించారు.ఈ రోజుకి 49దేశాల్లో మహిళలు గృహహింస నుంచి రక్షించేందుకు చట్టాలే లేవు అంటే ఎంత పురుషాధిక్యత కొనసాగుతుందో మిలిగిన ప్రపంచం ప్రజానీకం అవగాహన చేసుకొనుట సముచితం. ప్రస్తుత పాలస్తీనా, అఫ్ఘానిస్థాన్, ఇరాన్, మహిళల పరిస్థితులు, సిరియాలో శరణార్థుల ఆక్రందనలు తాజా ఉదాహరణలు. 20 ఏళ్లలోపు 120 మిలియన్ల మహిళల్లో పదిలో ఒకటో వంతు సెక్స్, ఇతర లైంగిక చర్యల్లో బలవంతంగా పాల్గొనేటట్లు చేశారు. 30దేశాల్లో 200 మిలియన్ల 5-15 వయస్సు కలిగిన బాలికల జ్ఞానేంద్రియాలు కత్తిరించబడ్డాయి అని యునిసెఫ్ వంటి సంస్థలు చెబుతున్నాయి. ఎంత ఘోరం. ప్రపంచవ్యాప్తంగా చిన్నతనంలోనే వివాహాలు చేయడం వల్ల ప్రతి యేటా 22వేల మంది జీవితాలు ఛిద్రం అవుతున్నాయి. దక్షిణ ఆసియాలో రెండువేల మంది మరణిస్తున్నారు. పశ్చిమ, మధ్యఆఫ్రికాలో 9600 మంది బాలికలు బలైపోయారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలపై హింస నిరోధించే విధంగా ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 1979,1999, 2008 వివిధ తీర్మానాలు చేసి, మహిళలకు కనీస రక్షణ, హక్కులు కల్పించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే 1981 నుంచి నవంబర్ 25వ తేదీన మహిళా హింసా వ్యతిరేక దినోత్సవం జరుపుతూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు.ఈ ఆధునీకరణ ప్రపంచంలో అందరూ సమానమే అనే భావన అందరిలోనూ కలగాలి.సాటి మనిషిగా మహిళలను గౌరవించాలి. స్త్రీ లేనిదే మానవ మనుగడ లేదని గ్రహించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లల అలవాట్లపై శ్రద్ధ తీసుకోవాలి.వారుచూసే పలు ఇంటర్నెట్ వెబ్‌సైట్‌లు, చేసే స్నేహాలు పరిశీలన చేయాలి. నైతిక విలువలు, కుటుంబ సంబంధాలు తెలపాలి. ప్రభుత్వాలు కూడా మహిళలకు పలుచట్టాలు నిర్భయ, దిశ,దిశయాప్, షీటీం వంటివి ఏర్పాటుచేసి రక్షణ అందిస్తున్నాయి. బాలికల పాఠశాలలుఏర్పాటు చేస్తున్నాయి.మహిళలు కూడా ఈ అవకాశాలు అందిపుచ్చుకోవాలి. చదువు,ఉద్యోగం,ఉపాధి పొందుట ద్వారానే మహిళలు ఈ నవీన కాలంలో సమాజంలో సగౌరవంగా బతుకగలరు అనే భావన వచ్చినప్పుడే మహిళల సాధికారత కలసాకారం అవుతుంది. ●

# ప్రజావాక్కు



## రేషన్ బియ్యం ఇబ్బందులు

ఆహార భద్రత కార్డులలో చాలాసంవత్సరాల నుంచి అందులో మరణించిన కుటుంబ సభ్యుల పేర్లను రేషన్ కార్డుల్లో తొలగించకపోవడంవల్ల ప్రతినెల అదనంగా బియ్యం పంపిణీ జరుగుతుంది. దీనికి అడ్డుకట్టవేయడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆహారభద్రత కార్డులు ఉన్నవారందరు చౌక ధరలకు దుకాణాల్లో వేలిముద్రలు వేసి ఈ-కేవైసీ చేయించుకోవాలని చెప్పడంతో ప్రజలందరూ రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. కొన్నిచోట్ల కుటుంబ సభ్యుల వేలిముద్రలు సరిగా పడడం లేదు. కొన్ని సాంకేతికసమస్యలవల్ల సర్వర్ సమస్యలు తలెత్తుతున్నాయి.అలాగే ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని లేకపోతే రేషన్ కార్డుల్లోపేరు ఉండదని,తద్వారా బియ్యం రావనే ప్రచారం జరుగుతుండడంతో ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారు. ఆధార్‌కార్డుల అప్డేట్ కోసం జనాలు మీ-సేవ కేంద్రాలకు వెళ్తున్నారు. దీన్ని అదునుగా చేసుకొని మీ-సేవ నిర్వాహకులు కొంతమంది నిర్ణీత రుసుము కంటే ఎక్కువ డబ్బులను వసూలు చేస్తున్నారు.

-కొలిపాక శ్రావణ్, కొండాపూర్

## ఆకలి కేకలు

**గ్లోబల్** హంగర్ ఇండెక్స్ 2023 నివేదిక ప్రకారం దేశంలో ఆకలి కేకలు పెరిగిపోయాయి. 125 దేశాల ఆకలి సూచిలో భారతదేశం 111వస్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. ఆకలి సూచి ప్రకారం మూడేళ్ల క్రితం 96వ ర్యాంకులో ఉన్న భారత్ మరుసటి యేడాది అది 101కి, ఆ తర్వాతి యేడాది 107కి,తాజాగా 111వ స్థానానికి పరిమితమైనది. పోషకాహార లేమి, శారీరక ఎదుగుదల లోపాలు, శిశుమరణాలు ప్రాతిపదికగా సూచిలో ర్యాంకుల నిర్ధారణ జరుగుతుంది.వంద పాయింట్లు స్కేలులో జీరో అంటే అసలు ఆకలి బాధలు లేకపోవడం. వంద అంటే అత్యంత అధ్వాన్నమైన పరిస్థితి. ఈ స్కేలులో భారత్ 28.7 స్కోరు సాధించింది.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

## చట్టాల్లో మార్పు తేవాలి

**అవినీతి** ఆరోపణలతో జైలుకెళ్లిన నేరస్తులకి బెయిల్ ఇవ్వకూడదు. ఇస్తేవారు సాక్షులను బెదిరించడం, డబ్బులను బాగా ఖర్చుపెట్టి తీర్పుని తమకు అనుకూలంగా వచ్చేలాచేసుకోవడం, ప్రభుత్వాధినేతల అండదండలతో కేసుల నుంచి పూర్తిగా విముక్తి పొందడం వంటి పనులు చేయవచ్చు. అందుకని ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వడం కాకుండా వారు ఏ నేరం చేయలేదని రుజువయ్యాక ఒకేసారి జైలు నుంచి విడుదల చేయాలి.

-జి.రమేష్, హైదరాబాద్

## డబ్బులున్న వారిదే గెలుపు

**డబ్బులున్న** ధనవంతులేరాజకీయాలలో ఉండగలుగుతున్నారు. వారే పార్టీలు పెట్టగలుగుతున్నారు. అవినీతిపనులు చేసి అక్రమంగా సంపాదించిన ధనాన్ని పెట్టుబడిగా పెట్టి ఎన్నికలలో గెలవగలుగుతున్నారు. అధికారంలోకి రాగలుగుతున్నారు. ఆ తరువాత వీరికి తిరుగు ఉండడం లేదు. ఎంతో మంది ఏకమయినా ఎన్నిపార్టీలు పోటీచేస్తున్నా గెలుపు వారినే వరిస్తోంది. ఉప ఎన్నికల్లో కూడా వీరిని ఓడించలేకపోతున్నారు. దీంతో వీరు తమకిక ఓటమే లేదని తమని ఎవరూ కదిలించలేరని కొన్ని దశాబ్దాల పాటు అధికారం మాదేనని మంత్రులుగా మేమే ఉంటామని చెప్పుకుంటున్నారు. అయితే మహానేతలే ఎన్నికల్లో ఓటమిపాలై తెరమరుగు అయిన చరిత్ర మనది. భవిష్యత్తులో వీరికీ అలాంటి పరిస్థితే రాక మానదు. ప్రజలు వీరికి ఓటమి రుచి ఎలా ఉంటుందో చూపించక వదలరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## యువతను మార్చాలి

**అతిచిన్న** వయసులోనే మత్తు మందులకు బానిసలూ అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలో విచక్షణజ్ఞానం కోల్పోయిచెడుస్నేహాల బారినపడి ఇటు ధుమపానం అటు మధుపానం(మద్యపానం) చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకుపుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటియువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళనకరం, ఆవేదన కలిగించే విషయం. ఏదిఏమైనా మద్యపానం, ధూమపానం అనే ఈఅత్యంత ప్రమాదకరమైన విషసర్పాల వంటి దురలవాట్లు యువత భవిష్యత్తుకు ఒక శనిలా పట్టిన చీడపురుగులు.

-బి.మధుపాళి, నంద్యాలజిల్లా

## ప్రైవేట్ దోపిడీకి కళ్లెం వేయాలి

**తెలుగురాష్ట్రాల్లో** పండుగలసందర్భంగా పట్నం నుంచి పల్లెలకు, నగరాలకు సొంతుళ్లకు విద్యార్థులు, సామాన్య జనం వెళ్తున్నారు. అందులో భాగంగా టిఎస్, ఎపిఎస్ ఆర్టీసీ, ప్రైవేట్ ట్రావెల్స్ సేవలను వినియోగించుకుంటున్నారు. అయితే ఆర్టీసీ కంటే ఎక్కువ మొత్తంలో ప్రయాణ ఛార్జీలను ప్రైవేట్ దారులు దండుకుంటున్నారు. దీనికి కారణం సరిపడా బస్సులుఏర్పాటు చేయకపోవడమని భావించాలి. దీనిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాల రవాణాశాఖ కట్టడి చేయాలి. వీలైనన్ని ఎక్కువ బస్సులు తిప్పాలి.

-ఎన్.రాము, యాదాద్రిజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాజస్థాన్‌లో పోలింగ్ నేడే

## మొత్తం 199 నియోజకవర్గాలకు ఒకే విడతలో ఎన్నికలు



**జైపూర్, నవంబర్ 24:** రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్ని కల పోరుకు రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో గురు వారం సాయంత్రంతో ప్రచార పర్వం ముగిసింది. గత నెలన్నర రోజులుగా హోరెత్తిన మైకులు మూ తపడ్డాయి. రాజస్థాన్‌లో 200 అసెంబ్లీ నియోజ కవర్గాలు ఉండగా కరన్‌పూర్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్‌సింగ్ ఇటీవల మరణించారు. దీంతో మిగిలిన 199 నియోజవర్గాలకు ఒకే విడతగా శని వారం పోలింగ్ జరగనున్నది. దాదాపు 5.25 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగిం చుకో నున్నారు. రాష్ట్రంలో శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్రం లో ప్రధాన పార్టీ లుగా ఉన్న అధి కార కాంగ్రెస్, ప్రతిపక్ష బిజెపి ప్రచారంతో హోరె త్తించాయి. ఆయా పార్టీల అగ్రనేతలు విస్తృ తంగా ప్రచారం చేపట్టా రు. తమ ప్రభుత్వ పని తీరు, పథకాలతో కాంగ్రెస్ ప్రచారం చేపట్టింది. ఇక రాష్ట్రంలో మహిళలపై పెరిగిన నేరాలు, అవినీతి, పేపర్ లీకులను లక్ష్యంగా చేసుకుని కమలంపార్టీ పెద్దఎత్తున ప్రచారం చేసింది. రాజ స్థాన్‌లో 2018లో అధికార పీఠమెక్కిన కాంగ్రెస్ వ్యవహారం మొదటి నుంచి కలహాల కాపురంగానే సాగింది. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతున్నది. సిఎం అశోక్‌గెహ్లాట్, మాజీ డిప్యూటీ సిఎం సచిన్ పైలట్ మధ్య విభేదాలు హస్తంపార్టీకి తలనొప్పిగా మారా యి. వీరిద్దరి వైరం పార్టీని దెబ్బకొట్టే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు అంటున్నారు. ఇండియా కూటమిలోని ఆప్ వంటి పార్టీలు విడిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ఇది కాంగ్రెస్ గెలుపోటము లపై ప్రభావం చూపుతుందని అంటున్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ సర్కార్ తూట్లు పొడించింది. అయిదేండ్లు అధికారంలో ఉన్నా హామీల అమలులో హస్తం పార్టీ ఘోరంగా విఫలమైందని, ఏ ఒక్కదాన్ని సంపూర్ణంగా నెరవేర్చలేదని ప్రజలు తీవ్ర ఆగ్ర హంతో ఉన్నారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, యువతులకు ఉచిత విద్య, రూ.3,500 నిరోద్య గభృతి, రూపాయికే కిలో గోధుమలు, పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు, ప్రతి పంచాయతీకి ఇంటర్నెట్ సదుపాయం తదితర హామీలిచ్చిన ఆ పార్టీ అమలులో చేతులెత్తేసింది. ఉచిత విద్యుత్ విషయం అటుంచితే గృహ వినియోగ విద్యుత్ బిల్లులను పెంచేసింది. రాష్ట్ర బిజెపి పూర్తిగా ప్రధాని మోడీ చరిష్మానే నమ్ముకొన్నది. ఇందుకు అనుగుణంగా ఆయన రాజస్థాన్‌లో పెద్దఎత్తున ప్రచార సభల్లో పాల్గొన్నారు. రోడ్‌షోలు చేపట్టారు. మరోవైపు పార్టీలో నెలకొన్న అసంతృప్తి బిజెపిని కలవర పరుస్తున్నది. మాజీ సిఎం వసుంధరరాజే వర్గీయులకు టికెట్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని ఆమె వర్గం తీవ్ర ఆగ్రహంతో ఉన్నది. టికెట్ రాని పలువురు నేతలు, వారి అనుచరులు ఏకంగా పార్టీ కార్యాల యాలపైనే దాడులు చేశారు. కొన్ని చోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మళ్లీ టికెట్ ఇవ్వడంపై నిరసనలు వ్యక్తం చేశారు.

**Ref.B1/123/2016, dt. 22-11-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**రూఢీ ప్రకటనకు సవరణగా అదనపు అనుబంధము**

(2013 వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్-25, సబ్ రూల్(1) ననుసరించి)

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టులో భూములు ప్రజహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం కూనవరం మండలం, కొండరాజుపేట గ్రామము తాలూకు స.నెం. 1/2, 1/3 వగైరా., తదితర సర్వేనెంబర్లలో సేకరింపబడిన భూమికి సంబంధించి, స్పెషల్ కలెక్టర్, (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి సూచిక బి1/123/16, తేది. 16.05.2023 లో భూసేకరణ చట్టంనందలి 19(1) సెక్షను ప్రకారం రూఢీ ప్రకటన ఆమోదించబడినది. ఆంధ్రప్రదేశ్ గజెట్ అసాధారణము నెం.పిఐపి/103/23, తేది. 16-05-2023 లో కూడా ప్రచురించబడినది. సదరు రూఢీ ప్రకటన 19(1) కు అదనపు అనుబంధముగా సవరణ పైన తెల్పిన గ్రామమునకు చెందిన చెట్లుకు ఈ ప్రకటన జారీ చేయడమైనది.

షెడ్యూల్

మండలం : **కూనవరం** — గ్రామం : **కొండరాజుపేట**

| | ప్రచురణ జరిగినది | | | | ప్రచురణ జరగవలసినది | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| వరుస సంఖ్య | సర్వే నెం | ప్లాటు నెం. | ఇంటి యజమాని పేరు, తండ్రి/భర్త పేరు | చెట్ల వివరాలు | సర్వే నెం | ప్లాటు నెం. | ఇంటి యజమాని పేరు, తండ్రి/భర్త పేరు | చెట్ల వివరాలు |
| 1 | 1/6 | 1.85 | 1. గుజ్జ సాయిలు S/o ముత్తయ్య, 2. గుజ్జ సత్యం S/o సాయిలు, 3. గుజ్జ కన్నయ్య S/o సాయిబాబు, 4. గుజ్జ రాజులు S/o ముత్తయ్య, 5. గుజ్జ బూబమ్మ W/o బాబు, 6.గుజ్జ బాబు S/o ముత్తయ్య, | -- | 1/6 | 1.85 | 1. గుజ్జ సాయిలు S/o ముత్తయ్య, 2. గుజ్జ సత్యం S/o సాయిలు, 3. గుజ్జ కన్నయ్య S/o సాయిబాబు, 4. గుజ్జ రాజులు S/o ముత్తయ్య, 5. గుజ్జ బూబమ్మ W/o బాబు, 6.గుజ్జ బాబు S/o ముత్తయ్య, | తాటి-22 ఇప్ప-1 ఐడిమామిడి-1 |
| 2 | 1/7 | 0.37 | 1. నోడే బూబమ్మ W/o నాగులు, 2. నోడే నారాయణ S/o నాగులు | -- | 1/7 | 0.37 | 1. నోడే బూబమ్మ W/o నాగులు, 2. నోడే నారాయణ S/o నాగులు | తాటి-15 |
| 3 | 1/9 | 0.28 | 1. గుజ్జ సాయిలు S/o ముత్తయ్య, 2. గుజ్జ సత్యం S/o సాయిబాబు, 3. గుజ్జ కన్నయ్య S/o సాయిబాబు, 4. గుజ్జ రాజులు S/o ముత్తయ్య, 5. గుజ్జ బూబమ్మ W/o బాబు, 6. గుజ్జ బాబు S/o ముత్తయ్య, | -- | 1/9 | 0.28 | 1. గుజ్జ సాయిలు S/o ముత్తయ్య, 2. గుజ్జ సత్యం S/o సాయిబాబు, 3. గుజ్జ కన్నయ్య S/o సాయిబాబు, 4. గుజ్జ రాజులు S/o ముత్తయ్య, 5. గుజ్జ బూబమ్మ W/o బాబు, 6. గుజ్జ బాబు S/o ముత్తయ్య, | తాటి-6 |
| 4 | 2/1 | 0.80 | 1. నోడె ముత్తమ్మ W/o సంకూరు, 2. నోడే వెంకయ్య | -- | 2/1 | 0.80 | 1. నోడె ముత్తమ్మ W/o సంకూరు, 2. నోడే వెంకయ్య | ఇప్ప-1 |
| 5 | 2/7 | 1.20 | 1 .సీసం ముత్తమ్మ W/o ధర్మయ్య, 2.ఇరకం లాలమ్మ W/o ముత్తయ్య, 3. సీసం శాంతమ్మ W/o నారాయణ, | -- | 2/7 | 1.20 | 1 .సీసం ముత్తమ్మ W/o ధర్మయ్య, 2.ఇరకం లాలమ్మ W/o ముత్తయ్య, 3. సీసం శాంతమ్మ W/o నారాయణ, | తాటి-12 |
| 6 | 2/11 | 0.35 | గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్యగుజ్జ కన్నయ్య, గుజ్జ మోహన్ రావు | -- | 2/11 | 0.35 | గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్యగుజ్జ కన్నయ్య, గుజ్జ మోహన్ రావు | తాటి-14 |
| 7 | 2/12 | 1.05 | గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్యగుజ్జ కన్నయ్య, గుజ్జ మోహన్ రావు | -- | 2/12 | 1.05 | గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్యగుజ్జ కన్నయ్య, గుజ్జ మోహన్ రావు | తాటి-18 |
| 8 | 2/13 | 0.62 | గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్యగుజ్జ కన్నయ్య, గుజ్జ మోహన్ రావు | -- | 2/13 | 0.62 | గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్యగుజ్జ కన్నయ్య, గుజ్జ మోహన్ రావు | తాటి-16 |
| 9 | 2/15 | 1.08 | 1. నోడె శాంతమ్మ W/o ముద్దయ్య, 2 . నోడే రమణ W/o పాండయ్య 3.నోడె ముత్తయ్య | -- | 2/15 | 1.08 | 1. నోడె శాంతమ్మ W/o ముద్దయ్య, 2 . నోడే రమణ W/o పాండయ్య 3.నోడె ముత్తయ్య | తాటి-13 |
| 10 | 3/1 | 1.92 | 1. గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్య, 2. గుజ్జ మోహన రావు S/o తమ్మయ్య | -- | 3/1 | 1.92 | 1. గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్య, 2. గుజ్జ మోహన రావు S/o తమ్మయ్య | ఇప్ప-1 |
| 11 | 3/2 | 1.75 | 1. గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్య, 2. గుజ్జ మోహన రావు S/o తమ్మయ్య | -- | 3/2 | 1.75 | 1. గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్య, 2. గుజ్జ మోహన రావు S/o తమ్మయ్య | తాటి-11 |
| 12 | 3/3 | 2.80 | 1. నోడే శాంతమ్మ W/o నోడే ముద్దయ్య, 2. నోడే రమణ W/o పాండయ్య, 3.నోడె ముత్తయ్య, నోడే మహాలక్ష్మి | -- | 3/3 | 2.80 | 1. నోడే శాంతమ్మ W/o నోడే ముద్దయ్య, 2. నోడే రమణ W/o పాండయ్య, 3.నోడె ముత్తయ్య, నోడే మహాలక్ష్మి | తాటి-176 ఇప్ప-5 |
| 13 | 3/4 | 1.07 | 1.నోడె ముత్తమ్మ W/o సంకూరు, 2.పాయం శ్రీరాములు | -- | 3/4 | 1.07 | 1.నోడె ముత్తమ్మ W/o సంకూరు, 2.పాయం శ్రీరాములు | ఇప్ప-1 |
| 14 | 4/5 | 0.50 | జోడే వీరమ్మ W/o లేటు మల్లయ్య, నోడే కృష్ణ S/o సీతయ్య , జోడే పాండయ్య S/o సుబ్బయ్య | -- | 4/5 | 0.50 | జోడే వీరమ్మ W/o లేటు మల్లయ్య, నోడే కృష్ణ S/o సీతయ్య , జోడే పాండయ్య S/o సుబ్బయ్య | ఇప్ప-1 |
| 15 | 4/9 | 2.02 | 1.పాయం కాంతమ్మ W/o కామయ్య, 2.పాయం కామయ్య S/o బజారు, | ఇప్ప-2 తాటి-230 | 4/9 | 2.02 | 1.పాయం కాంతమ్మ W/o కామయ్య, 2.పాయం కామయ్య S/o బజారు, | ఇప్ప-3 తాటి-71 |
| 16 | 4/10 | 1.05 | నోడే కృష్ణ S/o సీతయ్య, | -- | 4/10 | 1.05 | నోడే కృష్ణ S/o సీతయ్య, | ఇప్ప-1 |
| 17 | 4/12 | 1.05 | పాయం కాంతమ్మ W/o కామయ్య , పాయం కామయ్య S/o బజారు, | -- | 4/12 | 1.05 | పాయం కాంతమ్మ W/o కామయ్య , పాయం కామయ్య S/o బజారు, | తాటి-50 చింత-1 ఇప్ప-2 టేకు-1 |
| 18 | 5/5 | 0.25 | 1. నోడె పుల్లమ్మ W/o చిన్నబ్బి, 2. నోడె చిన్నబ్బి S/o మల్లయ్య | -- | 5/5 | 0.25 | 1. నోడె పుల్లమ్మ W/o చిన్నబ్బి, 2. నోడె చిన్నబ్బి S/o మల్లయ్య | తాటి-2 |
| 19 | 5/8 | 0.40 | లచ్చయ్య S/o రామయ్య, 3. నోడె కిక్కల కృష్ణయ్య S/o రామయ్య, 4. నోడె కిక్కల బుచ్చయ్య S/o రామయ్య | -- | 5/8 | 0.40 | లచ్చయ్య S/o రామయ్య, 3. నోడె కిక్కల కృష్ణయ్య S/o రామయ్య, 4. నోడె కిక్కల బుచ్చయ్య S/o రామయ్య | తాటి-13 చింత-1 |
| 20 | 6/4 | 0.87 | 1. నోడె కిక్కల నారాయణ S/o రామయ్య 2. నోడె కిక్కల లచ్చయ్య S/o రామయ్య, 3. నోడె కిక్కల కృష్ణయ్య S/o రామయ్య, 4. నోడె కిక్కల బుచ్చయ్య S/o రామయ్య | -- | 6/4 | 0.87 | 1. నోడె కిక్కల నారాయణ S/o రామయ్య 2. నోడె కిక్కల లచ్చయ్య S/o రామయ్య, 3. నోడె కిక్కల కృష్ణయ్య S/o రామయ్య, 4. నోడె కిక్కల బుచ్చయ్య S/o రామయ్య | తాటి-198 చింత-1 వేప-1 మామిడి-7 |
| 21 | 7/1A | 0.86 | పాయం నర్సమ్మ W/o బొజ్జి, పాయం బొజ్జి | -- | 7/1A | 0.86 | పాయం నర్సమ్మ W/o బొజ్జి, పాయం బొజ్జి | తాటి-35 ఇప్ప-1 |
| 22 | 7/2A | 0.10 | 1. మడకం బజారు S/o పెద వెంకయ్య. 2. మడకం పెద వెంకయ్య S/o కన్నయ్య | -- | 7/2A | 0.10 | 1. మడకం బజారు S/o పెద వెంకయ్య. 2. మడకం పెద వెంకయ్య S/o కన్నయ్య | తాటి-35 |
| 23 | 7/3 | 0.32 | 1. నోడే పెద వెంకయ్య S/o కన్నయ్య, 2. పూనెం ముత్తమ్మ W/o ముత్తయ్య | -- | 7/3 | 0.32 | 1. నోడే పెద వెంకయ్య S/o కన్నయ్య, 2. పూనెం ముత్తమ్మ W/o ముత్తయ్య | తాటి-11 |
| 24 | 7/4C | 0.22 | మడకం చిన వెంకయ్య S/o రాజులు | -- | 7/4C | 0.22 | మడకం చిన వెంకయ్య S/o రాజులు | తాటి-12 |
| 25 | 7/5 | 1.78 | 1. నోడె శాంతమ్మ W/o రామయ్య, 2 . నోడే సీతమ్మ W/o సత్యం 3. నోడె రమణ W/o పాండయ్య ఇరకం లాలమ్మ, నోడె మల్లయ్య, పీసం శాంతమ్మ | తాటి-130 | 7/5 | 1.78 | 1. నోడె శాంతమ్మ W/o రామయ్య, 2 . నోడే సీతమ్మ W/o సత్యం 3. నోడె రమణ W/o పాండయ్య ఇరకం లాలమ్మ, నోడె మల్లయ్య, పీసం శాంతమ్మ | తాటి-123 చింత-1 |
| 26 | 7/6 | 0.67 | 1. నోడె శాంతమ్మ W/o రామయ్య, 2 . నోడే సీతమ్మ W/o సత్యం 3. నోడె రమణ W/o పాండయ్య ఇరకం లాలమ్మ, నోడె మల్లయ్య, పీసం శాంతమ్మ, నోడె మహాలక్ష్మి | -- | 7/6 | 0.67 | 1. నోడె శాంతమ్మ W/o రామయ్య, 2 . నోడే సీతమ్మ W/o సత్యం 3. నోడె రమణ W/o పాండయ్య ఇరకం లాలమ్మ, నోడె మల్లయ్య, పీసం శాంతమ్మ, నోడె మహాలక్ష్మి | తాటి-11 |
| 27 | 7/7 | 0.97 | 1. నోడె దుర్గమ్మ W/o లచ్చయ్య 2. నోడె సంకూరు S/o లచ్చయ్య, 3.నోడె రామకృష్ణ | -- | 7/7 | 0.97 | 1. నోడె దుర్గమ్మ W/o లచ్చయ్య 2. నోడె సంకూరు S/o లచ్చయ్య, 3.నోడె రామకృష్ణ | తాటి-32 ఇప్ప-1 |
| 28 | 11/1 | 0.25 | పాయం వెంకయ్య S/o నాగులు | -- | 11/1 | 0.25 | పాయం వెంకయ్య S/o నాగులు | తాటి-10 |
| 29 | 17/2 | 3.37 | 1. కట్టం తమ్మయ్య S/o ముత్తయ్య, 2. కట్టం ముత్తయ్య, 3. కట్టం రామారావు, 4. కట్టం పాపారావు S/o తమ్మయ్య,కట్టం ముత్తమ్మ | చింత-1 సాపూన్-1 తాటి-320 ఇప్ప-3 మామిడి-1 | 17/2 | 3.37 | 1. కట్టం తమ్మయ్య S/o ముత్తయ్య, 2. కట్టం ముత్తయ్య, 3. కట్టం రామారావు, 4. కట్టం పాపారావు S/o తమ్మయ్య,కట్టం ముత్తమ్మ | తాటి-180 ఇప్ప-3 టేకు-1 మామిడి-1 |



# టన్నెల్ వద్ద రెస్క్యూకు అంతాసిద్ధం

## సొరంగం నుండి కార్మికులను బయటకు రప్పించే పైప్ ఏర్పాటు

### రోలింగ్ స్ట్రెచర్లను రెడీగా ఉంచిన అధికారులు

**డెహ్రాడూన్, నవంబర్24:** ఉత్తరాఖండ్‌లోని ఉత్త రకాశీ జిల్లాలో సిల్క్యారా సొరంగం ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను బయటకు తీసే పనులు నేటితో చివరి రోజుకు చేరుకున్నాయి. ఈ కూలీ లందరినీ తరలించేందుకు ఎన్డీఆర్ఎఫ్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రెస్క్యూ పైపు కార్మికుల వద్దకు చేరిన వెంటనే ఎన్‌డిఆర్ఎఫ్ బృందం కార్మికులను ఒక్కొక్కరిగా బయటకు తీస్తుంది. ఇందుకోసం రోలింగ్ స్ట్రెచర్లను కూడా సిద్ధంగా ఉంచామని, వాటిపై కార్మికులను సురక్షితంగా తరలిస్తామ న్నారు. కార్మికులంతా ఆరోగ్యంగా ఉన్నారని నోడల్ అధికారి నీరజ్‌ఖైర్వాల్ తెలిపారు. మానసిక ఆరోగ్య నిపుణులు అతనితో నిరంతరం టచ్‌లో ఉన్నారు. 41 అంబులెన్స్‌లను బయట సిద్ధంగా ఉంచారు. కార్మికులను తరలించిన వెంటనే గ్రీన్ కారిడార్ ద్వారా నేరుగా ఆసుపత్రికి తరలిస్తారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులకు 80 సెంటీ మీటర్ల వ్యాసార్థంలో రెస్క్యూ పైపును అందిం చారు. చివరి పైపును అమర్చే పనులు చివరి దశలో ఉన్నాయని ఖైర్వాల్ తెలిపారు. దీని తరు వాత పైప్ ద్వారా కార్మికులను ఒక్కొక్కరిగా బయ టకు తీస్తారు. 21 మంది సభ్యులతో కూడిన ఎన్ డిఆర్ఎఫ్ బృందం బయట మోహరించబడు తుంది. బయటకు వచ్చిన కార్మికులకు ఆక్సిజన్ ప్యాక్ మాస్క్, రోలింగ్ స్ట్రెచర్ ఉంది. ముందుగా రెస్క్యూ పైపును ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందం శుభ్రపరుస్తుంది. అందులో మట్టి, రాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కార్మికులను బయటకు తీయడానికి రెస్క్యూ పైపు సరిపో తుందని ఎన్‌డిఆర్ఎఫ్ డిజి అతుల్ కర్వాల్ తెలి పారు. టీమ్ కూడా రిహార్సల్ చేసిందన్నారు. యం త్రంతో మొత్తం 60 మీటర్ల సొరంగం వేయాల్సి ఉంది. ఇది మరింత స్థలాన్ని పొందడానికి సహా యపడుతుంది. చాలా వరకు పనులు జరిగాయి. కేవలం ఆరు మీటర్ల పొడవునా స్టీల్ పైప్ వేయాల్సి ఉంది. కార్మికులను రోలింగ్ స్ట్రెచర్‌పై పడు కోబెట్టి బయటి నుంచి తాడుతో లాగాల్సి వస్తుం దని పిఎంవో మాజీ సలహాదారు భాస్కర్ ఖుల్బే అన్నారు. కార్మికులను ఒక్కక్కరుగా బయటకు వస్తారు. కార్మికులందరినీ తరలించడానికి ఈ ప్రక్రి య కనీసం మూడు గంటల సమయం పడు తుంది. కార్మికులు 41 అంబులెన్స్‌లలో బయ టకు రాగానే చిన్యాలీసౌర్‌లోని కమ్యూనిటీ సెం టర్‌లో 41 పడకలతో కూడిన ప్రత్యేక వార్డులో ఉంచుతారు. ఆరోగ్యం మరింత క్షీణించిన కార్మి కులను రిషికేశ్ ఎయిమ్స్‌కు తరలిస్తారు. సొరం గంలోని కార్మికులకు పైపును పంపిణీ చేయడానికి 46.8మీటర్ల తవ్వకం పని పూర్తయింది. తవ్వకా లకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూసేందుకు డ్రోన్ల సాయం తీసుకుంటున్నారు. సహాయక చర్య లు చివరి దశలో ఉన్నాయని ఎన్డీఆర్ఎఫ్ తెలి పింది. త్వరలోనే పనులు పూర్తి కాగలవు.

# అమల్లోకి వచ్చిన ఇజ్రాయెల్- హమాస్ కాల్పుల విరమణ

## విడుదల కానున్న 13 మంది బందీలు




**జెరూసలేం, నవంబరు 24:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ మొదలైంది. శుక్రవారం ఉదయం నుంచి రెండు వర్గాల మధ్య కుదిరిన సంధి అమల్లోకి వచ్చింది. సాయంత్రానికి బందీల మార్పిడి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు ఖతార్ ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. బందీల విడుదల, కాల్పుల విర మణ కోసం కొంతకాలంగా అంతర్జాతీయ సమా జం చేస్తున్న ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలిం చడంతో నాలుగురోజుల కాల్పుల విరమణకు ఇజ్రా యెల్ అంగీకరించింది. ఆ ఒప్పందం శుక్రవారం ఉదయం నుంచి అమలులోకి వచ్చింది. ఇందుకు ప్రతిగా తన చెరలో ఉన్న 240 మంది బందీల్లో 50 మందిని హమాస్ విడిచిపెట్టనున్నది. అటు ఇజ్రాయెల్ కూడా తమ వద్ద జైళ్లలో ఉన్న పాలస్తీనా మహిళలు, చిన్నారులను విడుదలచేస్తుందని గతంలో ఖతార్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంతో గాజాకు మరింత మానవతా సాయం అందించేందుకు వీలు కలుగ నున్నది. ఇదిలా ఉంటే శుక్రవారం హమాస్ 13 మందిని విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఆ బందీల పేర్ల జాబితా ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రభు త్వం వద్దఉంది. ఈ క్రమంలో వారి కుటుంబాలకు ప్రభుత్వం సమాచారం ఇచ్చింది. అదే సమయంలో ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న పాలస్తీనా ఖైదీలు కూడా విడుదల కానున్నా రని ఖతార్ విదేశాంగ శాఖ ప్రతినిధి వెల్లడిం చారు. అయితే ఎంతమంది విడు దల చేస్తున్నారనన్న దానిపై స్పష్టత లేదు.

**ఒప్పందం ప్రారంభమైన నిమిషా ల్లోనే వైమానిక దాడి సైరన్లు:** శుక్ర వారం ఉదయం గాజాకు సమీ పం లోని రెండు గ్రామాల్లో ఇజ్రాయెల్ వైమానిక దాడి సైరన్లు మోగాయి. హమాస్ ఉగ్ర వాదులు రాకెట్ దాడి చేయొచ్చని హెచ్చరించింది. కాల్పుల విరమణ అమలులోకి వచ్చిన నిమిషాల వ్యవధి లోనే ఈ పరిణామం చోటుచేసుకుంది. అయితే, ఇజ్రాయెల్ హెచ్చరించినట్లుగా రాకెట్ దాడి జరిగిందా?లేదా? అనేది తెలియాల్సి ఉంది.

# అసోంలో 7.25 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్

**దిస్పూర్, నవంబర్ 24:** అస్సాంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. విశ్వసనీయ సమాచారం మేరకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గువాహటిలోని కటాహ్‌బారీ ప్రాంతంలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఈక్రమంలో పోలీ సులు మత్తుమందు సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారిని 7.25 కోట్ల విలువైన 29వేల యాబా ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. వారిని ముజక్కిర్ హుస్సెయిన్, సైఫుల్ ఇస్లాంగా గుర్తించారు. ఈ నెల 18న కరీంగంజ్‌లో రూ.50 లక్షల విలువైన మాదక ద్రవ్యాలను పోలీసులు పట్టుకున్నారు. సర్గోల ప్రాం తంలో ఆటోలో తరలిస్తున్న 1060 కిలోల బరువున్న 96 వేల యాబా ట్యాబ్లెట్లను పోలీసులు గుర్తించారు. దీంతో వాటిని సీజ్ చేశారు.

(మిగతా 6వ పేజీలో')

# చెరువు విస్తరణ, అండర్ డ్రైయినేజికి రూ.186కోట్లు మంజూరు: ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు



**ప్రభాతవార్త - నరసాపురం.** జిల్లాలోని నరసాపురం మున్సిపాలిటీలో 70 సంవత్సరాలుగా సమస్యాత్మకంగా వున్న కుళాయి నీరు సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రెయినేజిలకు చెక్ పెడుతు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ఎమ్.ఎల్.ఎ. ముదునూరి ప్రసాదరాజు రూ. 186 కోట్లు మున్సిపాలిటీకి మంజూరు చేయించారు. మంచినీటి చెరువు విస్తరణ నూతన పైప్‌లైన్ గొట్టాల మార్పు, ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం తదితర పనులకు రూ. 82 కోట్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజి నిర్మాణానికి రూ. 84 కోట్లు వచ్చాయని ఆయన తెలుపారు. స్థానిక ఒకటి,రెండు వార్డులకు సంబంధించి శుక్రవారం శ్రీహరిపేటలో జరిగిన జగన్ మళ్ళీ ఎందుకు అవసరం కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన అమలు జరుగుచున్న సంక్షేమ పథకాలను వివరించారు. రాబోయే రోజుల్లో జగన్‌కు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. జనవరి 1 నుంచి నెలకు రూ. 3,000/- పెన్షన్ ఇస్తారని తెలిపారు. నరసాపురం నియోజక వర్గంలో ఇల్లులేని పేదలను గుర్తించి 4,500 మందికి ఇళ్ళ స్తలాలు ఇవ్వడం జరిగిందని ఇందుకు 100 ఎకరాలు సేకరించి లేఅవుట్ చేసామని మౌలిక వసతుల కల్పన కూడా జరిగిందన్నారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకట రమణ, కమీషనర్ డా. కె. వెంకటేశ్వరరావు, బూసారపు జయప్రకాష్, వై.కె.ఎస్. బొంతు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

(5వ పేజీ తరువాయి)

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 30 | 17/8 | 0.98 | 1.మద్దా వెంకటరమణ W/o రాంబాబు, 2.కట్టం లచ్చయ్య S/o కన్నయ్య, 3.కట్టం బొజ్జి S/o కన్నయ్య, | -- | 17/8 | 0.98 | 1.మద్దా వెంకటరమణ W/o రాంబాబు, 2.కట్టం లచ్చయ్య S/o కన్నయ్య, 3.కట్టం బొజ్జి S/o కన్నయ్య, | తాటి-5 |
| 31 | 17/9 | 0.50 | 1.కట్టం పెదరాజులు S/o లచ్చయ్య, 2.కట్టం వీరయ్య S/o లచ్చయ్య, 3. కట్టం చిన రాజయ్య S/o లచ్చయ్య, 4. కట్టం రాజయ్య | -- | 17/9 | 0.50 | 1.కట్టం పెదరాజులు S/o లచ్చయ్య, 2.కట్టం వీరయ్య S/o లచ్చయ్య, 3. కట్టం చిన రాజయ్య S/o లచ్చయ్య, 4. కట్టం రాజయ్య | తాటి-5 |
| 32 | 17/11 | 0.15 | 1) మద్దా వెంకటరమణ W/o రాంబాబు, 2) కట్టం లచ్చయ్య S/o కన్నయ్య, 3) కట్టం బొజ్జి S/o కన్నయ్య, | -- | 17/11 | 0.15 | 1) మద్దా వెంకటరమణ W/o రాంబాబు, 2) కట్టం లచ్చయ్య S/o కన్నయ్య, 3) కట్టం బొజ్జి S/o కన్నయ్య, | తాటి-10 |
| 33 | 18/5 | 1.12 | 1) సోడె చిన్న నారాయణ S/o నాగులు, 2.సోడే భూటమ్మ W/o నాగులు, | తాటి-26 చింత-1 ఇప్ప-2 | 18/5 | 1.12 | 1) సోడె చిన్న నారాయణ S/o నాగులు, 2.సోడే భూటమ్మ W/o నాగులు, | తాటి-26 ఇప్ప-2 టేకు-1 |
| 34 | 21/3 | 0.80 | 1.సోడె రాము S/o వెంకటేశ్వర్లు, 2.సోడె అశోక్ S/o వెంకటేశ్వర్లు, 3.సోడె కృష్ణ S/o చిన లచ్చయ్య 4.సోడె నారాయణ S/o చిన లచ్చయ్య 5. సోడే చిన నారాయణ S/o చిన లచ్చయ్య 6. సోడె వెంకటేశ్వర్లు S/o చిన్న లచ్చయ్య, 7.సోడే రాజు, | తాటి-9 ఇప్ప-2 | 21/3 | 0.80 | 1.సోడె రాము S/o వెంకటేశ్వర్లు, 2.సోడె అశోక్ S/o వెంకటేశ్వర్లు, 3.సోడె కృష్ణ S/o చిన లచ్చయ్య 4.సోడె నారాయణ S/o చిన లచ్చయ్య 5. సోడే చిన నారాయణ S/o చిన లచ్చయ్య 6. సోడె వెంకటేశ్వర్లు S/o చిన్న లచ్చయ్య, 7.సోడే రాజు, | తాటి-10 ఇప్ప-1 |
| 35 | 21/7 | 1.10 | 1.సోడె చిన్న నారాయణ S/o పొట్టి మల్లయ్య, 2.సోడె భూటమ్మ W/o నాగులు, | ఇప్ప-1 | 21/7 | 1.10 | 1.సోడె చిన్న నారాయణ S/o పొట్టి మల్లయ్య, 2.సోడె భూటమ్మ W/o నాగులు, | ఇప్ప-1 |
| 36 | 23/3 | 1.25 | 1.మొట్టుం బ్రహ్మయ్య S/o 2.మొట్టుం సీతయ్య స/ఓ బ్రహ్మయ్య | -- | 23/3 | 1.25 | 1.మొట్టుం బ్రహ్మయ్య S/o 2.మొట్టుం సీతయ్య స/ఓ బ్రహ్మయ్య | తాటి-10 |
| 37 | 25/5 | 1.45 | 1.కట్టం ముత్తమ్మ W/o తమ్మయ్య, 2.కట్టం ముత్తయ్య S/o గంగులు, | -- | 25/5 | 1.45 | 1.కట్టం ముత్తమ్మ W/o తమ్మయ్య, 2.కట్టం ముత్తయ్య S/o గంగులు, | తాటి-10 |
| 38 | 25/6 | 1.10 | 1.కట్టం భద్రమ్మ W/o పెంటయ్య, 2. కట్టం పెంటయ్య S/o వెంకయ్య, | తాటి-10 వెదురు-3 చింత-1 | 25/6 | 1.10 | 1.కట్టం భద్రమ్మ W/o పెంటయ్య, 2. కట్టం పెంటయ్య S/o వెంకయ్య, | చింత-2 ఇప్ప-2 |
| 39 | 26/7 | 1.20 | 1. కట్టం చిన రాజయ్య S/o లచ్చయ్య, 2. కట్టం రామయ్య, 3. పరమళ్ల శ్రీను, 4. వెంకటేష్ S/o పెద రాజులు, 5. కట్టం వీరయ్య S/o రాజులు | తాటి-21 | 26/7 | 1.20 | 1. కట్టం చిన రాజయ్య S/o లచ్చయ్య, 2. కట్టం రామయ్య, 3. పరమళ్ల శ్రీను, 4. వెంకటేష్ S/o పెద రాజులు, 5. కట్టం వీరయ్య S/o రాజులు | తాటి-22 |
| 40 | 27 | 6.30 | కట్టం భద్రమ్మ W/o పెంటయ్య,సోడే చిన రామయ్య S/o తమ్మయ్య, సోడే ముత్తమ్మ W/o శంకురు, | -- | 27 | 6.30 | కట్టం భద్రమ్మ W/o పెంటయ్య,సోడే చిన రామయ్య S/o తమ్మయ్య, సోడే ముత్తమ్మ W/o శంకురు, | ఇప్ప-1 |
| 41 | 28/1 | 1.00 | 1. కట్టం ముత్తమ్మ W/o తమ్మయ్య, 2. సోడే చిన రామయ్య S/o తమ్మయ్య, 3.కట్టం పెదరాజులు, కట్టం చిన రాజయ్య, సోడే రాంబాబు | -- | 28/1 | 1.00 | 1. కట్టం ముత్తమ్మ W/o తమ్మయ్య, 2. సోడే చిన రామయ్య S/o తమ్మయ్య, 3.కట్టం పెదరాజులు, కట్టం చిన రాజయ్య, సోడే రాంబాబు | టేకు-1 |
| 42 | 28/3 | 1.10 | 1. కట్టం రామయ్య S/o పెద్ద రాజయ్య, 2. కట్టం చిన్నరాజయ్య S/o లచ్చయ్య, | -- | 28/3 | 1.10 | 1. కట్టం రామయ్య S/o పెద్ద రాజయ్య, 2. కట్టం చిన్నరాజయ్య S/o | తాటి-7 |
| | | | 3. కట్టం వీరయ్య S/o లచ్చయ్య, 4. కట్టం రాజయ్య | | | | లచ్చయ్య, 3. కట్టం వీరయ్య S/o లచ్చయ్య, 4. కట్టం రాజయ్య | |
| 43 | 31 | 7.00 | గుజ్జ తమ్మయ్య S/o కన్నయ్య, గుజ్జ మోహన రావు S/o తమ్మయ్య, గుజ్జ కన్నయ్య S/o తమ్మయ్య | వెదురు-1 | 31 | 7.00 | గుజ్జ తమ్మయ్య S/o కన్నయ్య, గుజ్జ మోహన రావు S/o తమ్మయ్య, గుజ్జ కన్నయ్య S/o తమ్మయ్య | వెదురు-1 తాటి-4 |
| 44 | 34/1 | 2.00 | 1) పీసం ముత్తమ్మ W/o దానమయ్య 2) ఇరకం లాలమ్మ W/o ముత్తయ్య 3) పీసం శాంతంగ W/o నారాయణ 4)సోడె రామయ్య | -- | 34/1 | 2.00 | 1) పీసం ముత్తమ్మ W/o దానమయ్య 2) ఇరకం లాలమ్మ W/o ముత్తయ్య 3) పీసం శాంతంగ W/o నారాయణ 4)సోడె రామయ్య | తాటి-14 |

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

# జన నీరాజనంలో వైఎస్సార్సీ సామాజిక బస్సు యాత్ర

## -శ్రీశైలం నియోజకవర్గంలో పది వేల మందితో భారీ సభ

**ఆత్మకూరు,నవంబర్ 24,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వై.యస్.ఆర్.సి.పి.ప్రభుత్వం బడుగు బహీన వర్గాలకు చేసిన మేలును మరో సారి ప్రజలకు వివరించేందుకు సామాజిక సాధికార బస్సుయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా అణగారిన వర్గాలలోని ఎసీ్స,ఎస్టీ,,బీసి, మైనార్టీలకు ప్రభుత్వం చేకూర్చిన లబ్దితో పాటు చట్టసభలతో పాటు స్తానిక సంస్థల్లో కల్పించిన అవకాశాలను ప్రతి నియోజకవర్గానికి వెళ్ళి వివరిస్తూన్నారు. నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవులు కట్టబెట్టి సమాజంలో ప్రత్యేక గుర్తింపు కలిపించింధి. చేసిన మంచిన వివరించేందుకు ఏర్పాటు చేసిన సామాజిక సాధికార బస్సు యాత్ర శుక్రవారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరు మండ పరిధిలోని వై.యస్.ఆర్.స్మృతి వనంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాదాపు 5కి.లో మీటర్ల మేరకు సభ ప్రాంగణానికి చేరుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు వై.యస్.ఆర్.స్మృతి వనంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి రాష్ట్ర మంత్రులు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం స్మృతి వనంలో ముస్లీం మైనార్టీ ఎస్టీ ఎస్సీ బీసి సామాజిక వర్గం సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎథిక్ కమిటీ చైర్మన్ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మేల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, యువనాయకుడు శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటి సి.యం.నంద్యాల జిల్లా ఇన్‌చార్జి అంజాద్‌బాష, రాష్ట్ర మున్సిపల్ మంత్రి వర్యులు ఆదిమూలపు సురేష్, నంద్యాల ఎం.పి.పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల పార్లమెంట్ మాజీ ఎం.పి,బుట్టా రేణుక, నందికొట్కూరు ఎమ్మేల్యే తోగూరు ఆర్థర్, కరూ ్నలు ఎమ్మేల్యే హాఫీజ్‌ఖాన్, నారాయణస్వామి సమావేశంలో ముస్లీం ఎస్టీ,ఎస్సీ,బీసి సంఘం నాయకులు మంత్రులకు తమతమ సమస్యలను విన్నవించుకున్నారు. రాష్ట్ర మంత్రుల సమావేశంలో మాట్లాడుతు జగన్‌మోహాన్‌రెడ్డి మళ్ళి ఎందుకు సి.యం.కావాలో అందుకు మనం చేయవలసిన కృషిని వారికి వివరించారు. సి.యం.జగన్‌మోహాన్‌రెడ్డి ఒక ప్రత్యేక లక్ష్యంతో చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు. సాయంత్రం అయిదు గంటలకు ఆత్మకూరు పట్టణంలో గౌడు సెంటర్‌లో బస్సుయాత్ర సభను ప్రారంభించారు. ముందుగా నియోజకవర్గం ఎమ్మేల్యే మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అన్ని రంగాలలో పెద్దపీత వేశారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో బడుగు బలహీనవర్గాలకు అండగా నిలవడంతో వైసిపి సామాజిక బస్సు యాత్రకు జననీరాజనం పట్టారు. బస్సు యాత్ర 10 వేల మందితో విజయవంతం అయిందన్నారు. బస్సు యాత్ర ముందుబాగంలో భారీ ఎత్తున బాణాసంచా పేల్చి కార్యకర్తలు పెద్దఎత్తున సంభరాలు చేశారు. సభా వేదికకు రావడానికి సుమారు రెండు గంటల సమయం పట్టింది. నియోజకవర్గంలో అయిదు మండలాల నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు మహిళలు తరలిరావడంతో సభ విజయవంతం కావడంతో రాష్ట్ర మంత్రులు హార్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆత్మకూరు మున్సిపల్ ఛైర్మన్ డా.మారూఫ్‌యాసియా, మండల యం.పి.పి.నల్లకాలువ తిరుపాలమ్మ, వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# సిఎం జగన్ బెయిల్ కొనసాగింపు కేసులో ఆయనతో సహా సిబిఐ, ప్రతివాదులందరికి సుప్రీంకోర్టు నోటీసులు

**విజయవాడ,నవంబర్24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ ఎంపీ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జగన్,సీబీఐ సహా ప్రతివాదులందరికి జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ పంకజ్ మిత్తల్ నేతృత్వంలోని ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. గత పదేళ్ళగా జగన్ బెయిల్‌పై ఉన్నారని, అధికారంలోకి వచ్చాక సాక్ష్యాలు చెరిపేస్తున్నారని,వెంటనే బెయిల్: రద్దు చేయాలని ఎంపీ రఘురామ పిటిషన్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌పై సుప్రీఒ కోర్టు విచారణ చేపట్టింది,సాక్ష్యాలు చెరిపేస్తున్నారు అనటానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా? అని ధర్మాసన పిటిషనర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. జగన్‌కు బెయిల్ మంజూరు చేసిన తరువాత, దర్యాప్తు సంస్థలు ఉన్నత న్యాయస్దానంలొ సవాలు చేయలేదని కోర్టు దృష్టికి తీసుకునివచ్చారు. దీంతో ప్రతివాదులందరికి నోటీసులు జారీ చేయాని సుప్రీం కోర్టు ధర్మాసనం ఆదేశించింది.

# ఎస్ఐ నియామకాలపై రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక నిర్ణయం

**- హైకోర్టు నియమించే బృందం సమక్షంలో తిరిగి అభ్యర్దుల ఎత్తు కొలత**

**- పిటిషన్‌దారుల ఆరోపణ తప్పని రుజువైతే ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా**

విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలో ఎస్ఐ నియామకాలపై ఏపీ హైకోర్డు డివిజన్ బెంచ్ కీలక నిర్ణయం తీసుకుంది. అభ్యర్దుల ఎత్తు విషయంలో అవకతవకలు జరిగాయనే అంశంపై హైకోర్టు నియమించే బృందం సమక్షంలో అభ్యర్దులకు తిరిగి ఎత్తు కొలుస్తామని డివిజన్ బెంచి న్యాయమూర్తి తెలిపారు. ఈ సందర్భంలో అభ్యర్ధులు తప్పుడు ఆరోపణలు చేసినట్లు నిరూపితమైతే ఒక్కో అభ్యర్దికి రూ.లక్ష చొప్పున జరిమానా విధిస్తామని హెచ్చరించింది. ఈ నెల 29న ఎంతమంది హాజరవుతారో తెలపాలని పిటిషనర్ తరపు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 29కి హైకోర్టు వాయిదా వేసింది. అంతకు ముందు ఏపీలో ఎస్ఐ నియామకాలపై గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేసింది.

# 26న కార్తీకపౌర్ణమి కోటి దీపోత్సవం



సహస్ర లింగార్చనలో శ్రీ స్వామివారి అలంకారం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 24, ప్రభాతువార్త' :** అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ ఆలయంలో పవిత్ర కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా ఈనెల 26 ఆదివారం నాడు కోటి దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర ్భంగా పౌర్ణమి పర్వదినాన ఆలయంలో విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. అలాగే 27 సోమవారం ఉదయం 7 గంటలకు గిరి ప్రదక్షిణ వుంటుందన్నారు. బెజవాడ దుర్గమ్మ ఆలయంలో భవానీ మాలధారణకు వచ్చే భక్తుల సందడి పెరిగింది. 2వ రోజు శుక్రవారం పెద్దఎత్తున తరలి వచ్చి భవానీ మాలధారణలు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఇఓ కెఎస్ రామారావు పలు చర్యలు తీసుకున్నారు. ఈ సందర ్భంగా శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, ఇతర ఆర్జిత సేవలలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్జనను శుక్రవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యా కాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

# ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో వ్యవహరించండి

## - ప్రధాని మోడీ పర్యటనపై సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులకోసం రెండురోజులపర్యటననిమిత్తం తిరుమలకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యక్రమాల్లో అధికారులు ప్రణాళికాబద్దంగా,సమన్వయంతో వ్యవహరించాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. 26వతేదీ సాయంత్రం 6.30గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకుని, రాత్రి 8గంటలకు తిరుమలకు విచ్చేస్తారని, ఏర్పాట్లు, సదుపాయాలు,ఆయన భద్రతా పరంగా జిల్లా యంత్రాంగం,టిటిడి ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రదాని పర్యటన సమయంలో భద్రత కట్టుదిట్టం చేయాలన్నారు. వచ్చే భద్రతా సిబ్బందికి,రాష్ట్రప్రభుత్వం అధికార యంత్రాంగానికి సకల సౌకర్యాలు కల్పించాలని ఆదేశాలిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం అమరావతినుండి సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ, జిల్లా రెవెన్యూ అధికారి పెంచలకిషోర్ పాల్గొని ఏర్పాట్ల గురించి వివరించారు. ప్రధానమంత్రి మోదీ భద్రత అధికారులు శుక్రవారం సాయంత్రం తిరుమలకు చేరుకుని పర్యటన ఏర్పాట్లు, భద్రతా అంశాలపై సమీక్షించారు.



# మీ ఎక్స్‌పైరీ డేట్ 3 నెలలే

## -టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్

అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోవైకాపా పాలన తీరును ప్రశ్నిస్తూ టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ శుక్రవారం స్పందించారు..ఈమేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు.' నిన్ను మేం సైకో అని ఊరికే అనలేదు' అని వ్యాఖ్యానించారు. ప్రజారాజధాని అమరావతిలో సెక్రటేరియట్‌ను టిడిపి ప్రభుత్వం కట్టిందన్నారు. అందులో కూర్చొని ఇదేం రాజధాని అంటూ జగన్ అంటున్నారని,. విశాఖను రాజధాని చేస్తానంటున్నారని అన్నారు. కోర్టుల ఆదేశాలున్నా..వ్యవస్థల్ని బెదిరించి దొడ్డిదారిన ప్రభుత్వ కార్యాలయాల్ని తరలించేందుకు సిఎం జీవోలను ఇప్పిస్తారంటూ దుయ్యబట్టారు. ఐటి డెవలప్‌మెంట్ కోసం టిడిపి సర్కారు కట్టిన మిలీనియం టవర్‌ను ఖాళీ చేయించి, వేల కోట్ల ఆదాయంతెచ్చి పెట్టే కంపెనీలను పక్కరాష్ట్రాలకు సిఎం తరిమేస్తున్నారంటూ విమర్శించారు. వేలాది మందికి ఉద్యోగాలు లేకుండా చేశారని, రుషికొండను ధ్వంసం చేశారని, కైలాసగిరిని నాశనం చేశారన్నారు. విశాఖను విధ్వంసం చేసి ఆ శిథిలాలపై కూర్చొని ఏంచేస్తారంటూ ప్రశ్నించారు.. ఇంతా చేస్తే జగన్ పాలన ఎక్స్‌పైరీ డేట్ 3నెలలు మాత్రమే అని చెప్పారు..' మూడు నెలల మీ ముచ్చట ప్రజల సొమ్ము వేలకోట్లు తగలేస్తున్నారంటే సైకోఅనే పిలవాలి' ..అంటూ లోకేష్ పేర్కొన్నారు.

### సంగం డెయిరీని కబ్జా చేయాలని చూశారు...కానీ కుదరలేదు:

సంగం డెయిరని కబ్జా చేయాలని చూశారని, కానీ అది కుదరలేదని లోకేష్ వ్యాఖ్యానించారు.. సర్కారు కబ్జాలకు అడ్డుపడిన టిడిపి నేత ధూళిపాళ్ల నరేంద్రపై సైకో జగన్ కక్షకట్టారని, నరేంద్రపై తప్పుడు హత్యాయత్నం కేసు జగన్ నమోదు చేయించగా,. హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారన్నారు. నరేంద్ర బెయిల్ వచ్చే లోపే అక్రమ అరెస్టుకు యత్నించటం జగన్ సైకోయిజానికి పరాకాష్ట అని లోకేష్ పేర్కొన్నారు. నరంద్రపై వైకాపా పెడుతున్న తప్పుడు కేసులు, నిర్బంధాలు, దాడులను తీవ్రంగా ఖండిస్తున్నారని లోకేష్ తెలిపారు.

# హైకోర్టు తీర్పుల్ని ధిక్కరిస్తూ ప్రభుత్వ కార్యాలయాల తరలింపు

## - స్వయం ప్రకటిత చక్రవర్తిలా జగన్‌రెడ్డి నియంత పోకడ

## - అచ్చెన్నాయుడు నిశిత విమర్శ



**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇక్కడే ఇల్లుకట్టుకున్నా. అమరావతినే రాజధానిగా కొనసాగిస్తానని చెప్పి జగన్‌రెడ్డి గత ఎనినకల్లో రాష్ట్ర ప్రజల్ని నమ్మించి మోసం చేశారని ఎపి టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆరోపించారు.. ఉత్తరాంధ్రకు మకాం మారుస్తున్నా.. ఉత్తరాంధ్ర ప్రజల జీవితాలు మార్చేస్తా.. అంటూ మరోమోసానికి ఆయన సిద్ధమయ్యారని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ తన నియంతృత్వ పోకడలను చాటుకుంటున్నారని దుయ్యబట్టారు.. గత ప్రభుత్వ హయాంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన మిలీనియం టవర్స్‌ను బలవంతంగా ఖాళీ చేయించటం జగన్‌రెడ్డి పెత్తందారీ విధానాలకు నిదర్శనమని అన్నారు. ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అకాశాలు నాశనం చేసి ఇక్కడకు సిఎం వచ్చి ఏం సాధిస్తారని అన్నారు. దాదాపు 40వేల కోట్ల విలువైన 70వేల ఎకరాల భూముల్ని ఉత్తరాంధ్రలో కబ్జా చేశారన్నారు.. విశాఖలోని ప్రభుత్వ భూముల్ని తాకట్టు పెట్టి రూ.25వేల కోట్ల అప్పులు తెచ్చుకున్నా రన్నారు.. ఐటీ కంపెనీలను తరిమేశారని, లులూ, ఆదానీ డేటా సెంటర్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, కాండ్యుయెంట్ లాంటి ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులను దూరం చేశారనానరు. ఏం ఉద్ధరిద్ధామని విశాఖకు మకాం మారుస్తున్నారో జగన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.. ఎన్నికల ముందు అమరావతే రాజధాని అని ప్రకటించి, అధికారంలోకి వచ్చాక భూములిచ్చిన రైతుల ఉసురు తీశారన్నారు.. దాడుల చేసి, కేసులు పెట్టి అరాచకం సృష్టించారని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.. ఇపుడు ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయటానికి విశాఖకు మకాం మార్చాననిచెప్పటం హాస్యాస్పదం అని అన్నారు. జగన్‌రెడ్డి ఎన్ని మాయ మాటలు చెప్పినా, ఎన్ని కబుర్లు చెప్పినా నమ్మేందుకు ఉత్తరాంధ్ర ప్రజలు సిద్ధంగా లేరని గుర్తుంచుకోవాలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం, 25 నవంబర్, 2023




## కాయల వెంకటరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కెకె రాజు




విశాఖపట్నం నవంబర్ 24, ప్రభాతవార్త

ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా వున్న కాయల వెంకటరెడ్డిని మరలా రెండోసారి ఛైర్మన్‌గా నియమితులైన సందర్భంగా వైసీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు శుభాకాంక్షలు తెలిపారు. 14వ వార్డు కార్పొరేటర్ అనిల్‌కుమార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాయల చెరువు పరిసరాలు పరిశీలించిన దామా



11లో

## విశాఖ నుంచి పాలనకు కీలక అడుగు

-పలు శాఖల కార్యాలయాలకు భవనాల కేటాయింపు
- రూ. 61,127 కోట్ల పెట్టుబడుల రాక - డీప్‌ఫేక్ వీడియోలు అరికట్టే కఠిన చట్టాలు రావాలి -ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 24,ప్రభాతవార్త ప్రతినిధి



సీఎం జగన్ ప్రభుత్వం విశాఖ నుంచి పాలన చేసేందుకు కీలక అడుగు వేసిందని, ఈ మేరకు మిలీనియం టవర్లలో మంత్రులు, అధికారుల క్యాంపు కార్యాలయాలు ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తోంది యంత్రాంగం. ఎ,బీ టవర్లలో 1.75 లక్షల చదరపు అడుగుల వసతి, 16 శాఖలకు పలు ప్రాంతాల్లో భవనాలు కేటాయింపు, సచివాలయం, వివిధ శాఖల కార్యాలయాలకు 2.27 లక్షల చదరపు కేటాయించిందన్నారు. ప్రభుత్వం మంచి సంకల్పంతో అడుగులు వేస్తోందని, బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేయంతోపాటు ఉన్నత చదువులకు ఊతం ఇవ్వటానికే వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫాకు టెన్త్ ఉత్తీర్ణత, కనీస -మిగతా 11లో

# వైజాగ్ మీకు ఏం అన్యాయం చేసింది?

-ఇక్కడికి ప్రభుత్వ కార్యాలయాల తరలింపును ఎందుకు వద్దంటున్నారు?-అమరావతిలో మీ భూముల విలువలు పడిపోతాయనేగా?

- టీడీపీ ఎల్లో మీడియాకు పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్న



విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రాంతం ఈ రాష్ట్రంలో లేదా? ఈ ప్రాంతం అభివృద్ధి చెందాల్సిన అవసరం లేదా అని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అన్నారు. శుక్రవారం సర్క్యూట్ హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతంపై ఎందుకంత అక్కసు వెళ్లగ క్కుతున్నారు. గ్రాఫిక్స్‌లో చూసిన అమరావతిలోనే ప్రభుత్వం ఉండాలా? అని ప్రశ్నించారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి నుంచైనా పరిపాలించవచ్చు ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకించడం సరికాదు విశాఖ పట్నం ఎంతో శక్తివంతమైన నగరం నగరానికి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉంది ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ వల్ల ఇక్కడ ఎంతో పురోగతి ఉందని మంత్రి స్పష్టీకరించారు. పొలిటికల్ టూరిస్టులుగా మాజీ సీఎం చంద్రబాబు ఆయన పుత్రులు ప్రభుత్వ నిర్ణయాన్ని అదే పనిగా తప్పుపడుతున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌ను ప్రజలు హర్షిస్తున్నారు. ఇకనైనా చంద్రబాబు వాస్తవాలు - మిగతా 11లో

## చరిత్ర సృష్టించిన ఆడిటోరియం ప్రారంభించడం ఆనందదాయకం

-నేను ఇక్కడ షూటింగ్‌కి వస్తాను.. ఎందరో కళాకారులు ఇక్కడి నుంచి పుడతారు
- ఏయూలో ఆధునీకరించిన అస్కిన్‌స్క్వేర్-ఆరుబయలు రంగ స్థలాన్ని ప్రారంభించిన సినీ నటుడు నాగార్జున

11లో







## ఏపీ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

-ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో వైసిపి ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి కెకె రాజు



11లో

## బీసీలను అణిచి వేసేందుకు జగన్ కుట్ర

- రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ నేతలు



9లో

## మీరు కష్టాల్లో ఉన్నారనే వచ్చా...

- వైసీపీ పాలనలో రౌడీమూకలు రాజ్యమేలుతున్నాయి
- జెట్టీని ఆధునీకరణ చేస్తామని చెప్పి ఇప్పటికీ విద్యుత్ దీపాలు వెయ్యలేకపోయారు
- బోటు ప్రమాద బాధితులకు పవన్ ఆర్థిక సహాయం




11లో

## ఎయు ఇన్‌ఛార్జి వీసీగా రెక్టార్ సమత

పది రోజుల్లో పూర్తిస్థాయి వీసీ నియామకం - ప్రభుత్వానికి మూడు పేర్లను ప్రతిపాదించిన సెర్చి కమిటీ - వీసీ పదవి ఓసీలకా? బీసీలకా ?



విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీగా రెక్టార్ ఆచార్య కె. సమతను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మండలి నుంచి యూనివర్శిటీకి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రొఫెసర్ ప్రసాద్‌రెడ్డి ఇన్‌ఛార్జి వీసీగా ఒకటన్నరేళ్లు, పూర్తిస్థాయి వీసీగా మూడేళ్లపాటు పనిచేశారు. శుక్రవారంతో ఈయన పదవీ కాలం ముగిసింది. దీంతో ప్రభుత్వం ఇన్‌ఛార్జి వీసీగా ఆచార్య సమతను నియమించింది. కాగా మరో పదిరోజుల్లో పూర్తిస్థాయి వీసీని నియమించనున్నట్లు సంబంధిత వర్గాల నుంచి సమాచారం. ఇప్పటికే నూతన వీసీ నియామకం కోసం సెర్చి కమిటీ ముగ్గురు పేర్లను ఎంపిక చేసి ప్రభుత్వానికి నివేదించింది. ఆచార్య ప్రసాద్‌రెడ్డి, ఆచార్య రామ్మోహనరావు పేర్లతో పాటు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఒక ప్రొఫెసర్ పేరును సూచించింది. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఆచార్యులు, ఎయుతో సంబంధం లేదు. ఈయనకు ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలు గట్టిగా ఉన్నాయని సమాచారం. అయితే, బీసీలకు ఇవ్వాలా? ఓసిలకీ ఇవ్వాలా? అనే సందిగ్ధంలో ప్రభుత్వం ఉంది. రాష్ట్రంలో మరో అయిదు యూనివర్శిటీల - మిగతా 11లో

## పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- స్కూల్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో కలెక్టర్ డా.మల్లికార్జున




11లో



ఉత్తర, దక్షిణ భారత దేశాలకు వారధి, ఆర్య, ద్రావిడ భాషల సాహిత్య సారధి రెండు డాక్టరేట్‌లు, రెండు సాహిత్య అకాడమీ అవార్డులు, రెండు పద్మశ్రీ, రెండు అగ్ర రాజ్యాల ప్రశంసలు పొంది....సప్త గ్రంథాలు రాసి 70వ పుట్టిన రోజు సందర్భంగా ప్రముఖ హోటల్‌లో యార్లగడ్డ లక్ష్మిప్రసాద్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు , ప్రముఖులు తదుపరి ప్రముఖ సినీ హీరో అక్కినేని నాగార్జునను పలకరించారు. కార్యక్రమంలో రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

- విశాఖపట్నం, ప్రభాతవార్త

## కేర్ ఫౌండేషన్ ఇన్‌పేషెంట్ బ్లాక్ నిర్మాణానికి వితరణ

- రూ. ఐదు లక్షల చెక్కు అందజేసిన మైక్రో మీడియా ఎండి రామకృష్ణ పి.ముసునూరి




జగదాంబ, నవంబర్ 24, ప్రభాతవార్త

మేక్రో మీడియా డిజిటల్ ఇమేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ సిఎస్ఆర్ ఫండింగ్ నుంచి సెంటర్ ఫర్ పిల్లేటివ్ అండ్ జిరియాట్రిక్ కేర్ సామాజిక బాధ్యతగా రెండో విడతగా ఐదు లక్షల రూపాయలను కేర్ ఫౌండేషన్ ఇన్‌పేషెంట్ బ్లాక్ నిర్మాణానికి గాను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు చెక్‌ను మైక్రోమీడియా డిజిటల్ ఇమేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ హోల్‌టైమ్ డైరెక్టర్ రామకృష్ణ పి.ముసునూరి అందచేసారు. గతంలో మొదటి విడతగా మార్చినెల 24న రూ. ఐదు లక్షల చెక్కు ద్వారా చెల్లించినట్టు వివరించారు.

## బీఆర్‌టీఎస్ బాధితులకు న్యాయం చేస్తా : ముత్తంశెట్టి




8లో

# నేడు కళ్యాణ మండపాలకు శంఖుస్థాపన



కశింకోట, నవంబరు 24 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలో గల శ్రీనూకాంభిక ఆలయం వద్ద రెండు కళ్యాణ మండపాల నిర్మాణాల కొరకు శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు దంపతులు, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ దంపతులు, అనకాపలి పార్లమెంటు సభ్యురాలు భీశెట్టి వెంకటసత్యవతి దంపతులు, జిలా పరిషత్ చైర్మన్ సుభద్ర, వైసీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేపట్టినట్లు వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు తెలిపారు. అరబిందో ఫార్మా కంపెనీ అధినేత ఆనంద్‌రెడ్డి సమకూర్చిన నిధులతో కశింకోట మార్కెట్ యార్డులో నిర్మించిన భవనాలను కూడా ప్రారంభిస్తారాని తెలిపారు.

# నేడు కార్యదర్శులు,డిఎలతో అత్యవసరసమావేశం

## గైర్హాజరైతే కఠినచర్యలు-ఎంపిడిఒ లాలంసీతయ్య వెల్లడి



కొయ్యూరు, నవంబర్24, ప్రభాతవార్త

ఈనెల25న మండలపరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామసచివాలయాల పరిధిలోపి పంచాయితీకార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు, జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ సమావేశానికి గైర్హాజరైతే కఠినచర్యలు తీసుకోనున్నట్లు కొయ్యూరు ఎంపిడిఒ లాలం సీతయ్య శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. సమావేశంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ మరియు నోట్‌కామ్ అటెండెన్స్ పైనా, స,ఇవాలయ సిబ్బంది జీతముల విషయంలో ఎంపిడిఒ కౌంటర్‌సైన్ మరియు టూర్‌డైరీ, అలాగే విఆర్వో, సర్వేయర్, ఎనర్జీ అసిస్టెంట్లు హాజరు మరియు జీతాలు, అలాగే జిల్లా, డివిజన్‌స్థాయి అధికారుల సచివాలయ ఆకస్మిక తనిఖీలు, ముఖ్యంగా తాగునీరు, బోర్‌వెల్స్, మోటార్‌మరమ్మతులు, అలాగే ఎల్‌బిడిఆర్ ప్రోగ్రెస్, పెండింగ్స్ పైనా, ఆధార్, ఈ-సర్వీసులు, పల్లెకుపోదాం, ఆడుదాం ఆంధ్రాపైనా సచివాలయ సిబ్బంది, గ్రామవాలంటీర్ల శిక్షణాకార్యక్రమాలపైనా , ఆయుష్మాన్‌భారత్ ఇకెవైసి, జెకెసి(స్పందన), వాలంటీర్లు అటెం డెన్స్ తదితర అంశాలపై రివ్యూ నిర్వహించడం జరుగుతుందని, అందరూ పూర్తిసమాచారంతో హాజరు కావాలని కోరుతూ, ఎవరికీ, ఎటువంటి మినహాయింపులేదని ఎంపిడిఒ లాలంసీతయ్య హెచ్చరించారు.

# నాడు-నేడు భవనాల మౌళికవసతులకై మదర్స్‌కమిటీలు

## 27న సభ్యులు హాజరుకావాలి-సిడిపిఒ విజయకుమారి



కొయ్యూరు, నవంబర్24, ప్రభాతవార్త

కొయ్యూరు ఐసిడిఎస్‌ప్రాజెక్టుపరిధిలో నాడు-నేడు ఫేస్2బి క్రింద మంజూరైన అంగనవాడికేంద్రాల సొంతభవనాలకు మౌళికసదుపాయాల కల్పన కొరకు నిధులు మంజూరైనట్లు, వీటిని ఖర్చుచేసేం దుకు అంగనవాడికేంద్రాల పరిధిలో ఏడుగురు సభ్యులతోకూడిన 'మదర్స్ కమిటీ'లు ఏర్పాటుచేయనున్నట్లు కొయ్యూరు సిడిపిఒ విజయకుమారి ఒకప్రకటనలో తెలిపారు. ఈమేరకు శుక్రవారం స్థానిక విలేకరులకు పంపిన ఒకప్రకటనలో ఇలా వివరించారు. మదర్స్ కమిటీలో ఆయా అంగనవాడికేంద్రం పరిధిలోని అంగనవాడి కార్యకర్త, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ప్రధానోపాధ్యాయుడు, ఇంజనీరింగ్‌అసిస్టెంటు, 2నుండి 5 సంవత్స రాల వయస్సులోపు పిల్లల తల్లులు ముగ్గురు సభ్యులుగా ఉంటారని వివరించారు. మదర్స్ కమిటీ ఏర్పాటుకొరకు సభ్యులుగా నియమించనున్నవారి ఆధార్, రేషన్, ఓటరుఐడికార్డులు, అలాగే ప్రతీసభ్యుడి మూడు పాస్‌పోర్టుసైజుఫోటోలు, మరియు సూపర్‌వైజర్ పాన్‌కార్డు, ఓటర్, ఆధార్‌కార్డు, ఫోటోలతో మంజూరైన కేంద్రాలపరిధిలోనివారంతా ఈనెల27న ఐసిడిఎస్‌కార్యాలయానికి హాజరుకావాలని, కమిటి సమావేశం నిర్వహించడం జరుగుతుందని సిడిపిఒ విజయకుమారి వివరించారు.

# విద్యుత్‌స్థంభాల స్థానచలనానికి ఛార్జీలు తప్పనిసరి!

## కొయ్యూరు విద్యుత్‌శాఖ ఎఇ నాగేశ్వర్రావు వెల్లడి



కొయ్యూరు, నవంబర్24, ప్రభాతవార్త

విద్యుత్‌స్థంభాల స్థానచలనానికి నిబంధనలమేర ఛార్జీలు తప్పనిసరని, శిధిలమైన విద్యుత్‌స్థంభాల స్థానంలోమాత్రమే విద్యుత్‌శాఖ ద్వారా నూతనవిద్యుత్ స్థంభాలు ఉచితంగా నిర్మించడం జరుగుతుందని కొయ్యూరు విద్యుత్‌శాఖ ఎఇ నాగేశ్వర్రావు తెలిపారు. మండలంలోని రావణాపల్లిలో వీధిరోడ్డుమధ్యలో విద్యుత్‌స్థంభం ఉందని, దీనివలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ బుధవారం జరిగిన మండలపరిషత్ సర్వసభ్యసమావేశంలో లేవనెత్తిన నేపథ్యంలో రావణాపల్లి గ్రామంవెళ్లి, పరిశీలించినట్లు ఎఇ నాగేశ్వర్రావు వివరించారు. అయితే విద్యుత్‌వైర్లు అస్థవ్యస్థంగానూ, క్రిందికి వ్రేలాడి ప్రమాదకరంగా ఉన్నట్టయితే తాము సరిచేస్తామని, స్థంభం మార్పిడికిమాత్రం విధిగా ఛార్జీలు వర్తిస్తాయన్నారు. మండలంలో ఏ గ్రామంలోనైనా విద్యుత్‌స్థంభాలు ప్రక్కకు జరపాల్సిన చోట స్థానికులు ఫిర్యాదుమేరకు పరిశీలించి, ఏమేర ఛార్జీలు వర్తిస్తాయో తెలియజేస్తామన్నారు. ఆమేరకు చార్జీలు చెల్లిస్తే స్థంభాలను ప్రక్కకు జరపడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఎక్కడైనా విద్యుత్‌స్థంభాలు, వైర్లు ప్రమాదకరస్థితిలో ఉంటేమాత్రం తమదృష్టికి తీసుకువస్తే వెంటనే సరిచేస్తామని ఎఇ నాగేశ్వర్రావు వివరించారు.

# వన'విందు'..అతిథులకు చక్కని'కనువిందు'..!

## కార్తీకమాస 'ఆర్యవైశ్య వనసమారాధన'



కొయ్యూరు, నవంబర్24, ప్రభాతవార్త

శుక్రవారం మండలంలోని కొయ్యూరులో కార్తీకమాస ఆర్యవైశ్యసమారాధన కార్యక్ర మం అట్టహాసంగా సాగింది. గ్రామానికి చెందిన కిరాణావ్యాపారి గంగిశెట్టి సుబ్బా రావు కుటుంబీకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్తీకమాస ఆర్యవైశ్య వనసమా రాధన కార్యక్రమానికి కొయ్యూరు, రాజేంద్రపాలెం, శింగవరం, కాకరపాడు, మంప, రేవళ్లు, ఎం.మాకరవం, నడింపాలెం, సూరేంద్రపాలెం తదితర గ్రామాల నుండి ప్రజలు పెద్దఎత్తున హాజరై వనవిందును స్వీకరించారు. కొయ్యూరు గ్రామానికి దరి గంగవరంవెళ్లే గండి వద్ద ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించిన ఈ కార్తీకమాస ఆర్యవైశ్య వనమారాధన అతిథులకు చక్కని తెలుగింటి వంటకాలతో 'వనవిందు'తోపాటు పచ్చనివాతావరణంతో 'కనువిందు' కలిగించింది.

# త్వరలోనే భీమునిపట్నం 1920 సినిమా ప్రారంభం

## -డిసెంబర్ 1 ఉపేంద్రగాడి అడ్డా చిత్రం విడుదల -ప్రేక్షకులంతా ఆదరించి విజయవంతం చేయండి

## -సినీ నిర్మాత కంచర్ల అచ్చుతరావు



విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

ఎస్ఎస్ఎల్ఎస్ బ్యానర్‌పై కంచర్ల అచ్చుతరావు నిర్మాతగా కంచర్ల ఊపేంద్ర హీరోగా నరసింహా నంది దర్శకత్వంలో భీమునిపట్నం 1920 చిత్రం ఇటీవల హైదరాబాదు వేదికగా హాస్యబ్రహ్మ బ్రాహ్మనందం ఆధ్వర్యం లో ప్రకటిం చారు. దీనికి సంబంధించి స్క్రీప్ట్ పనులు ప్రారంభమైయ్యాయి. అయితే ఈ చిత్రానికి ప్రఖ్యాత సంగీత దర్శకుడు మాస్టర్ ఇళయరాజా పనిచేయనున్నారు. ఇటీవలే చెన్నైలో దర్శకుడు నిర్మాతలు ఇలయారాజను సాదరంగా కలిసి గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈసం దర్భంగా అచ్చుతరావు మాట్లాడుతూ ఎన్ని తరాల మారిన చెదరని స్వరం ఇళయరాజాకే సాధ్యమని ఎంతో మంది ఆయన పాతాలు ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రఖ్యాత సంగీత దర్శకుడు ఇళయరాజు అని మా అబ్బాయి ఉపేంద్ర హీరోగా తెరకెక్కుతున్న ఆరో చిత్రానికి ఆయన సంగీతం అందించడం అభినందనీ యమన్నారు. ఇళయరాజా తన బాణీలతో ప్రేక్షకులకు ఖచ్చితంగా మైమరిపిస్తారని ఆయన పాటలతో మా చిత్రం ఖచ్చితంగా విజయం సాధిస్తుందని నిర్మాత అచ్చుతరావు దీమా వ్యక్తం చేశారు డిసెంబర్ 1వ తేదీన ఉపేంద్ర హీరోగా నిర్మితమైన ఉపేంద్ర గాడి అడ్డా ప్రేక్షకుల ముందుక రానుందని దీనిని ప్రజలంతా ఆదరించాలని కోరారు. దర్శకుడు నరసింహా మాట్లాడుతూ ఖచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఈ చిత్రం శతశాతం ఉంటుందని తెలిపారు. సినిమాకు ఖచ్చితంగా అవార్డులు వచ్చే అవకాశం ఉందన్నారు..



విశాఖ పోర్ట్ ఇండోర్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ వాడొకై కరాటే డో అసోసియేషన్ ఆధ్వర్యంలో 19వ ఇంటర్నేషనల్ కరాటే పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు హాజరయ్యారు ఈకార్య క్రమంలో వైస్సార్సీపీ మహిళా నాయ కురాలు పేడాడ రమణికుమారి, నర్సీపట్నం నియోజకవర్గం పరిశీలకులు కాశీ విశ్వనాథ్ కరాటే సంస్థ ప్రతినిధులు కమిటీ సభ్యులు వివిధ దేశాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం, ప్రభాతవార్త

# యలమంచిలి మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా బొద్దపు ఎర్రయ్య దొర నియామకం


## హర్షం వ్యక్తం చేస్తున్న నేతలు కార్యకర్తలు



యలమంచిలి, నవంబర్ 24, ప్రభాతవార్త

యలమంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా మాజీ ఎంపీపీ బోద్దపు ఎర్రయ్య దొర నియమితులైనట్లు తెలిపారు. యలమంచిలి మున్సిపాలిటీ పెద్దపల్లికి చెందిన ఎర్రయ్య దొర సామ్యూనిగానే కాకుండా వివాద రహితునిగా ఉంటూ పార్టీకి విశేష సేవలు అందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి రాజకీయ అరంగేట్రం ప్రారంభించిన ఎర్రయ్యదొర అనేకమైన కీలక పదవులు అలంకరించి పార్టీకి విశేషమైన సేవలు అందించారు. కాంగ్రెస్ పార్టీ అనంతరం వైసిపి పార్టీలో మరిన్ని సేవలు అందించి అన్ని వర్గాల ప్రజలు, నేతల్లోనూ మంచి గుర్తింపు పొందారు. పెద్దపల్లి కి చెందిన 1998వ సంవత్సరంలో మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గానే కాకుండా 2006 సంవత్సరంలో ప్రతిష్టాత్మకమైన మండల పరిషత్ అధ్యక్షునిగా సేవలందించి మరింత గుర్తింపు పొందారు. వైసిపి పార్టీ పట్టణ అధ్యక్షునిగా ఎనలేని సేవలందించారు. వైసిపి పార్టీలో చేరి ముఖ్యనేతగా ఎదిగారు. స్థానిక ఎమ్మెల్యే కన్నబాబు తో పాటు ముఖ్య నేతలు అందరితోనూ మంచి గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా వివాదారహితునిగా గుర్తింపు పొందారు. ఎర్రయ్య దొరకు మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా నియామకం కావడం పట్ల పలువురు నేతలతో పాటు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన స్వగ్రామం పెద్దపల్లిలో పలువురు నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రుణ అవగాహన సదస్సు



యలమంచిలి, నవంబర్ 24, ప్రభాతవార్త

యలమంచిలి మండలం చెరువుపల్లి గ్రామంలో కొక్కిరాపల్లి పిఏసిఎస్ చైర్మన్ మల్ల కొండబాబు అధ్యక్షతన రుణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్ల కొండబాబు మాట్లాడుతూ సంఘం ద్వారా పొందిన రుణములు సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీ పొంద గలరని ఒక ఎకరానికి గరిష్టంగా రూ.5.75 లక్షల రుణం ఇస్తున్నారని ఈ అవకాశం సభ్యులైన రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు పందిరి రాంబాబు చిన్నబ్బాయి డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ లావణ్య ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసరావు సంఘం మాజీ ఉపాధ్యక్షులు గల్లా నూక నాయుడు నక్క తాతాజీ సంఘ సీఈవో మహాలక్ష్మి నాయుడు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం దిగివచ్చే వరకు సిహెచ్ డబ్ల్యుల ఉద్యమం ఆగదు



పాడేరు,నవంబర్24, ప్రభాతవార్త

ప్రభుత్వం దిగివచ్చే వరకు సిహెచ్ డబల్యుల ఉద్యమం ఆగదని ఐటీడీఏ ఎదురుగా ఉన్న టెంటు దించం దీక్షలు విరమించాం స్పందించకపోతే డిసెంబర్ 6 నుంచి నిరవదిక దీక్షలు చేస్తారని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు. బోనంగి చిన్నయ్య పడాల్ రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. శుక్రవారం అల్లూరి జిల్లా ఐటీడీఏ ఎదురుగా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు (సిహెచ్ డబ్ల్యులు) రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. దీక్షలు ప్రారంభించిన చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని మండిపడ్డారు. ఆశ వర్కర్లతో సహా పనిచేస్తున్నప్పటికీ ఇచ్చే జీతంలో సిహెచ్‌డబ్యులకు 4000 ఆశలకు 10000 వ్యత్యాసం ఉందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జులకాం సభ్యులు ఎల్.సుందర్రావు. ఆశా వర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి వై.మంగమ్మ, కమ్యూనిటీ హెల్త్‌వర్కర్ల సంఘం కిల్లో పార్వతమ్మ, టి.మోదకొండమ్మ. జె సావిత్రి, వి కొండమ్మ, కే చిన్ని, బి లక్ష్మి, పి కరుణావతి, పద్మ, శేషు, పావని, జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కమ్యూనిటీ హెల్పర్లు హాజరయ్యారు.

# ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి పరిపాలన శాఖ సమావేశం



పాడేరు,నవంబర్24,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి పరిపాలన శాఖ అధ్యక్షులు డా.ప్రసాద్ రెడ్డి అధ్యక్షత న శుక్రవారం డా. వైఎస్సార్ హెల్త్ యూని వర్సిటీలో ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి సమావేశం జరిగింది. వైద్య మండలి సభ్యులు డా.తమర్బ నర్సింగరావు హాజరయ్యారు. డా.ప్రసాద్ రెడ్డి, రిజిస్టర్ డాక్టర్ రమేష్, డాక్టర్ నర్సింగరావు డా.అచ్యుత్, డా.రామసుబ్బారెడ్డి, డా.సుబ్బారెడ్డితో జరిగిన ఈ సమావేశంలో వైద్యం మండలి తీసుకోవలసిన నిర్ణయాలపై సమీక్షించారు.

# విద్యార్థులపై దృష్టి పెట్టాలి



పాడేరు, నవంబర్ 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పాడేరు ఎంపిఆర్ బాలికల పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు ఆడపిల్లల పట్ల జరుగుతున్న నేరాల పట్ల అవగాహన కల్పించటం అయింది. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించటం అయింది. అదే విధంగా విద్యార్థులకు వారి కెరియర్ పట్ల తగు సూచనలు ఇవ్వడం అయినది, విద్యార్దులు ఎవ్వరూ చెడు అలవాట్లు లోనవ్వకుండ వారి భవిష్యత్తు మీద దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వైసీపీ ప్రభుత్వంలో కష్టాలే.. విద్యార్థి మేలుకో..

## భవిష్యత్ కాపాడుకో పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి కిడారి, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ



పాడేరు,నవంబర్24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ఆదేశాలు మేరకు టీఎన్ ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థి మేలుకో భవిష్యత్ కాపాడుకో కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్బంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు శాపంగా మారిందని విద్యార్థుల జీవితాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటమాడుతుందని అమ్మఒడి పేరుతో కుటుంబంలో ఒక్కరికే అమ్మఒడి ఇవ్వటం దుర్మార్గమని విద్యా వసతి దీవెన పేర్లతో విద్యార్థుల చదువులు ఆపేసి తల్లితండ్రులు పనులు అపుకుని డబ్బులు లేని పరిస్థితులలో బ్యాంకుల చుట్టూ సంయుక్త ఖతాలు అనుకుని బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి వైసీపీ ప్రభుత్వం తెచ్చిందని టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి విద్యార్థికీ ఫిజు రియాంబర్స్మెంట్ కళాశాల యాజమాన్యనికి ఇచ్చేవరని అన్నారు అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ మాట్లాడుతూ నాటి ప్రతిపక్ష నాయకుడు నేటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు మేనమామ నవుతానని ఈరోజు కంస మామగా తయారయ్యి విద్యార్థులకు నయవంచనకు గురిచేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, గూడ సర్పంచ్ కమిడి జ్ఞాన ప్రకాష్ సరోజ,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, తాడేపుట్టు సూపర్ సర్పంచ్ సోమేలి లక్ష్మయ్య, పాతకోట మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ చప్పాలి శంకర్ రావు, టీడీపీ యువ నాయకులు త్రినాధ్, సింహాచలం ఉబెట్టి శివ సాగర్, మురళి, దామోదర్,వికాస్, జర్సింగి నాని, స్వామి గ్రామ పెద్దలు మట్టం సింహాచలం,మట్టం రాజారావు, కొర్ర తిరుపతిరావు, మజ్జి సింహాచలం,శెట్టి గురువులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌టిఎస్ రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేస్తాం

## జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

జివిఎంసి పరిధిలో గల సింహాచలం తొలి పావంచ నుండి అడివివరం జంక్షన్ వరకు బిఆర్ టిఎస్ రోడ్డు విస్తరణలో ఆస్తులు, భవనాలు కోల్పోయిన నిర్వాసితులందరికి నష్టపరిహారాన్ని అందించి న్యాయం చేస్తామని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. శుక్రవారం అయన భీమిలి నియోజక వర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జివిఎంసి టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు బిఆర్ టిఎస్ రోడ్డు విస్తరణ భాదితులతో కలసి వాసుదేవ కళ్యాణ మండపం నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రోడ్డు విస్తరణ లో స్తలాలు కోల్పోయిన వారందరికి నష్ట పరిహార విషయంలో ఆందోళన చెందొద్దని, భాదితుల సమస్యల మేరకు న్యాయం చేస్తామని, సగం ఇల్లు కోల్పోయి, మిగిలిన స్తలంలో ఇల్లు నిర్మించుకొనేందుకు జివిఎంసి కమీషనర్ అనుమతినిస్తారని అన్నారు. పూర్తిగా ఇల్లు కోల్పోయిన సుమారు 70 మందికి 1 సెంట్ స్థలం చొప్పున ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని, ఖాళీ స్తలలకు టిడిఆర్ లు ఇప్పిస్తామని ముఖ్యమంత్రి భాదితులందరికి సమన్యాయం చేస్తున్నారన్నారు. అనంతరం పలువురు భాదితులు మాట్లాడుతూ గోశాల నుండి అడవివరం వరకు రెండు వైపులా ఒకే మార్కెట్ విలువను నిర్ణయించాలని, కొంతమందికి పూర్తిగా వ్యాపారానికి సంబంధించిన ఆస్తులు పోయాయని వారికి ఉపాది కల్పించే మార్గాలను చూపాలని, నష్ట పరిహార చెక్కులు అందరికి వచ్చేలా చూడాలని శాసనసభ్యులను, కమీషనర్‌ను కోరారు. బాధితుల సమస్యలను సానుకూలంగా విని సామరస్యపూరితంగా పరిష్కరించి అందరికి సమన్యాయం చేసేలా అధికారులు చర్యలు చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని కమీషనర్‌ని శాసనసభ్యులు కోరారు. అనంతరం కమీషనర్ స్పందిస్తూ ఈ బిఆర్ టిఎస్ రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన బాధితులు ఎవరూ కూడా అధైర్య పడవద్దని, ఆందోళన చెందవద్దని, అందరికి సమన్యాయం జరుగుతుందని అన్నారు.

# అంగన్వడీల అభివృద్ధి కమిటీల ఏర్పాటుకు సన్నాహాలు

రాజవొమ్మంగి, నవంబరు 24, ప్రభాతవార్త

అంగన్‌వాడీ కేంద్రాల్లో కనీస సౌకర్యాలను ప్రభుత్వ నిధులుతో ఏర్పాటు చేసుకోవడానికి అభివృద్ధి కమిటీలను ఎంపిక జరుగుతుందని రాజవొమ్మంగి సిడిపిఓ యల్.దేవమణి తెలిపారు. రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో 101 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వాటిలో 65 సొంత భవనాలు, 5 ఉచిత అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయన్నారు, 70 అంగన్‌వాడీ భవనాలకు రంగులు, త్రాగునీరు, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల కల్పనకు కమిటీని ఏర్పాటు చేసి వారితో బ్యాంకు ఖాతాలను ప్రారంబించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గుర్తించిన సమస్యలను నిధులు వచ్చిన వెంటనే పనులు కమిటీ పర్యవేక్షణలో జరుగుతాయన్నారు. ఈకమిటీలో అంగన్‌వాడీ కార్యకర్త, సూపర్‌వైజర్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్, సచివాలయ మహిళా పోలీసు, దగ్గరలో ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమిటీలో ఉంటారని సిడిపిఓ అన్నారు. ఉన్నతస్థాయి అధికారులు సూచనలతో కమిటీల ఏర్పాటు ప్రక్రియ జరుగుతుందని వివరించారు.

# విలీన మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

## - సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి - పోలవరం నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలి



కూనవరం, నవంబర్ 24, ప్రభాతవార్త ః

విలీన మండలాలైన కూనవరం, విఆర్‌పు రం, ఎటపాక, చింతూరు మండలాల్లో వర్షాభావ పరిస్థితుల వలన ప్రధాన పంటలైన మిర్చి, వరి, తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిం దని, ఈ మండ లాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున కూనవ రంలో జరిగిన నాలుగు మండలాల ముఖ్య కార్యకర్తల డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా ప్రతి నిర్వాసితుడికి పూర్తి న్యాయం చేయాలని అన్నారు. ఎన్నికల ముందు జగన్ మోహనరెడ్డి ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేర్చలేదని, మళ్ళీ ఎన్నికలు సమీపిస్తు న్నాయని అంటూ ఈ ప్రభుత్వం సర్వేలతోనే సరి పెడుతుందని కూడా విమర్శించారు. పోలవరం నిర్వాసితుల కోసం ఈ ప్రాంతం నిర్మిస్తున్న కాలనీలు పూర్తి నాసిరకంగా నిర్మిస్తున్నారని అన్నారు. గత వరదలకు పూర్తిగా మునిగిన ఇండ్లకు రూ.10వేల రూపాయలు నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కాని ఇంతవరకు బాధితులకు నష్ట పరిహారం ఇవ్వలేదని అన్నారు. వరదల అనంతరం వచ్చిన ముఖ్యమంత్రి పోలవరం జాతీయ ప్రాజెక్టు కావటం వలన కేంద్రం నిధులు ఇస్తేనే ఆర్‌అండ్‌ఆర్ సాధ్యమవుతుందని అన్నారని కూడా వివరించారు. కేంద్రంపై ఈ మేరకు ఒత్తిడి చేసిన దాఖలాలు లేవని అన్నారు. ఈ ప్రభుత్వానికి నిర్వాసితుల పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఈ నాలుగేళ్ళ పాలనలో ఈ మండలాలలో నిర్వాసితులకు ఏ మాత్రం న్యాయం జరగలేదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, సీనియర్ నాయకులు మండా దుర్గాప్రసాద్, డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహనరావు, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ, రైతు నాయకులు లంబు శ్రీనివాసరావు, జుత్తుక సూర్యచంద్రరావు, కసుమరాణి నాలుగు మండలాల కార్యదర్సులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 26న 'రన్ ఫర్ అంబేడ్కర్' ర్యాలీ



జగదాంబ, నవంబర్ 24, ప్రభాతవార్త

రాజ్యాంగం అనేది అన్ని మతాల వారికి పవిత్ర గ్రంధం లాంటిదని భీమసేన ఎం. రవి సిద్దార్థ అన్నారు. అంబేడ్కర్ భవన్‌లో గల వేదికపై జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన '9వ రన్‌ఫర్ అంబేడ్కర్' టి షర్ట్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది నవంబర్ 26వ తేదీన ఉదయం 6 గంలకు విశాఖ బీచ్‌రోడ్డులో 'రన్ ఫర్ అంబేడ్కర్' కార ్యక్రమాని ్న క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. ఈ విధంగా ఎనిమిదేళ్ళు పూర్తయ్యాయన్నారు. ఈ 'రన్ ఫర్ అంబేడ్కర్' టి షర్ట్‌ను మాజీ ఐఆర్ఎస్ అధికారి ఎన్.జంగాలయ్య ఆవిష్కరించారు. రాజ్యాంగం ప్రజలందరికి సమానత్వాన్ని హకు ్కలు కల్గిన చట్టాన్ని కల్పించిందన్నారు. రాజ్యాంగం పట్ల ప్రజలందరికి అవగాహన కల్పిస్తు వారిని చైతన్యపరిచేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కరీయులతోపాటు విశాఖ నగర వాసులంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భీమ్‌సేన వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.రవిసిద్ధార్థతోపాటు ఉపాధ్యక్షులు ఆర్‌జి. శివకుమార్, సిహెచ్ శ్రీకాంత్, ఎం.రామరాజు, బి.వరప్రసాదరావు, జాయింట్ సెక్రటరీస్ డి.అప్పల సూరి, ఎం.వి.జయకుమార్, డిఎస్ఆర్.రాజు, కోశాధికారి ఎం.పైడిరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎస్. అనీల్‌కుమార్, ఎస్.సురేంద్ర, ఎన్.రాము, నాయకులు ఉప్పాడ ఈశ్వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన అయ్యప్ప మహాసంగమం



జగదాంబ, నవంబర్ 24, ప్రభాతవార్త

శ్రీపూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్టు, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ పర్యవేక్షణలో ఎయు గ్రౌండ్‌లో అయ్యప్ప మహా సంగమం శుక్రవారం ప్రారంభమ య్యింది. స్థల శుద్ధి, గోపూజ నిర్వహించి పూజలు ప్రారంభిం చారు. ప్రత్యేక పూజలు నిర్వహించడానికి విచ్చేసిన మేల్ శాంతిలకు, తంత్రికిపూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. ప్రారంభ కార్యక్రమంలో శ్రీ పూర్ణపుష్కల ట్రస్ట్ చైర్మన్ డా. పైలా ఆదిమోహన్‌రెడ్డి, అఖిల భారతీయ అయ్యప్ప ప్రచార సభ అధ్యక్షులు అయ్యప్ప దాస్, రాష్ట్ర అధ్యక్షులు అయ్యప్ప బెల్లపు హరిప్రసాద్, అయ్యప్ప మహాసంగమం పూజా కోర్‌కమిటి చైర్మన్ ఎం.కృష్ణయ్య, వైస్‌ప్రెసిడెంట్ ధర్మాల శ్రీనివాసరెడ్డి, పూజా కమిటి చైర్మన్ ఆదిమూలపు నాగరాజు, ట్రస్ట్ అధ్యక్షులు నాగేశ్వరరావు, వైస్‌ప్రెసిడెంట్ ఎం.ప్రకాష్ తదతరులు పాల్గొన్నారు. 25వ తేదీ ఉదం 5.30 గంటలకు గణపతి హోమంతో ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 6 గంటలకు విలక్‌పూజా మహోత్స వంజరుగుతుంది. 26వ తేదీ తెల్లవారుజాము వరకు కేరళ నుంచి విచ్చేసిన మేల్‌శాంతిలు, తంత్రిలుమళ యాళంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. ప్రత్యేక పూజలు, పడిపూజ, అయ్యప్పభక్తి గీతాల ఆలాపన, హరిహరాసనం భక్తిశ్రద్ధలతో ఆలపిస్తారు. శబరిమలను తలపించే రీతిలో మండపాలు ఏర్పాటు చేసారు.

# 26వ తేదీ భారత రాజ్యాంగ దినోత్సవంను జయప్రదం చేయాలి

## -పలువురు నేతల పిలుపు



జగదాంబ, నవంబర్ 24, ప్రభాతవార్త

రాజ్యాంగ దినోత్సవాన్ని జయప్ర దంచే యాలని అంబేడ్కర్ మెమోరి యల్ సొసైటీ అధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు, కార్యదర్శి జె.వి. ప్రభాకర్‌రావు పిలుపు నిచ్చారు. రామాటాకీస్ సమీపంలో గల అంబేడ్కర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ75 ఏళ్ళలో రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అన్ని విధాల వెనుకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు రూపంలో ప్రభుత్వాలు చట్టాలుచేసి చేసిందికానీ,ప్రజల వద్దకు అవి చేరలేదని ఆందోళన వ్యక్తం చేసారు. నేటి నేతల చేతుల్లో విచ్ఛన్నమవుతున్న రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు. 26వ తేదీ ఆదివారంఉదయం తొమ్మిది గంటలకు ఎల్ఐసి భవనం వద్ద గల అంబేడ్కర్ విగ్రహం నుండి రామాటాకీస్ అంబేడ్కర్ భవనం వరకు బైక్ ర్యాలీ ఉంటుందని,అనంతరం ఉదయం 11 గంటలకు రాజ్యాంగం సమన్యాయంపై సదస్సు జరుగుతుందని వెల్లడించారు. అందరికీ సమన్యాయంపైసదస్సు జరుగుతుందని వెల్లడించారు. అందరికిసమాన హక్కులు కల్పించి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ రచించిన పవిత్రగ్రంధం రాజ్యాంగాన్ని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. రాజ్యాంగ దినోత్సవ సదస్సుకు రాష్ట్రస్థాయినాయకులు, రాజ్యాంగ నిపుణులు హాజరై ప్రసంగిస్తారన్నారు. ఈ సమావేశంలో కోశాధికారి జి.సత్యనారాయణగౌతంబాబు,ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాడి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



శాఖపట్నానికి వచ్చిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ని ఎయిర్పోర్ట్ లో కలిసి పుష్ప గుచ్చం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి అనకా పల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కోట్ని బాలాజీ

విశాఖపట్నం ప్రభాతవార్త

## మీ పిల్లలకి ఉద్యోగాలు కావాలంటే టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో రావలసిందే : మాజీ మంత్రి కిడారి



హుకుంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

మండలం మఠం పంచాయతీ మఠం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మీ పిల్లలకి ఉద్యోగాలు కావాలంటే టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో రావలసిందేనని గిరిజన ప్రాంతంలో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చి గిరిజనులకు గుండెకాయలాంటి జీవో నెం.3 రద్దు చేసి గిరిజన ప్రాంతంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన దుర్మార్గ వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే ప్రజలకు భవిష్యత్ ఉంటుందని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచి ప్రజలకు అమలు చేయడంలో విఫలం అయిందని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన మరుక్షణమే మహిళలకు, రైతులకు ఇచ్చిన మేనిఫెస్టో హామీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళలకు పెద్ద పీటా వేసిందని రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ గతంలో మహిళలకు ఎన్నో కార్యక్రమాలు చేశామని డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనని అన్నారు.రాబోయే 2024వ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తుందని దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామని మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం ఉంటుందని తల్లికి వందనం కింద ఒక బిడ్డకు 15000 రూపాయలు అందిస్తామని ఆడబిడ్డ నిధి కింద18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకి 1500 రూపాయలు అందిస్తామని భవిష్యత్తులో మహిళల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు టీడీపీ చేస్తుందని టీడీపీకి మహిళలందరు అండగా ఉండాలని తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని మహిళా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ సాగర సుబ్బారావు, గూడ సర్పంచ్ కమిడి జ్ఞాన ప్రకాష్ సరోజ, దారెలా సర్పంచ్ పాంగి ధర్మన్న స్వామి, శోభకోట సర్పంచ్ పలాసి శోభనాచలం పాండురంగ స్వామి, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, తాటిపుట్టు సూపర్ సర్పంచ్ సోమేలి లక్ష్మయ్య, పాతకోట మాజీ సర్పంచ్ పెట్టెలు రామలింగం, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చప్పాలి శంకర్ రావు, టీడీపీ యువ నాయకులు త్రినాథ్, సింహాచలం ఉటెల్లి శివ సాగర్, మురళి, దామోదర్, వికాస్, స్వామి గ్రామ పెద్దలు మట్టం సింహాచలం, మట్టం రాజారావు, కొర్ర తిరుపతిరావు, మజ్జి సింహాచలం, శెట్టి గురువులమ్మ గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆటో డ్రైవర్ అదృశ్యం

మాధవధార, నవంబర్ 24, ప్రభాతవార్త



ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆటో డ్రైవర్ అదృశ్యం అయ్యిన అదృశ్యమైన ఘటన కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల పైడిమాంబ కాలనీ ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీసులకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పోలీస్ కాలనీ ఇమ్మంది అప్పలరాజు అనే వ్యక్తి వారి కుటుంబంతో కలసి కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల పైడిమాంబ కాలనీ ప్రాంతంలో నివాసం ఉంటూ వృత్తిరిత్యా ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నారు. అయితే ఎప్పటిలాగానే ఈ నెల 16న ఉదయం అప్పలరాజు ఆటో తీసుకుని స్కూల్ పిల్లలను తీసుకొని రావడానికి వెళ్తాను అని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లడం జరిగిందని అప్పలరాజు భార్య ఉషా తెలిపారు. అయితే ఇంటి నుంచి వెళ్లి ఎప్పటికి తిరిగి ఇంటికి రాకపోవడంతో కలత చెందిన కుటుంబ సభ్యులు ఇరుగు పొరుగు బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భార్య ఉషా కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పోలీస్ వారు తెలిపారు. అయితే ఆర్థిక ఇబ్బందులు, అప్పులు బాధ తాళలేక ఇంట్లో నుంచి వెళ్లిపోవడం జరిగిందని కుటుంబం సభ్యులు తెలిపినట్లు తెలిపారు. సదరు అనుమానం ఉన్న వ్యక్తులను కూడా విచారిస్తున్నట్లు బాధిత మహిళ ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అప్పలరాజు ఇంటి నుంచి వెళ్లే సమయంలో సిమెంట్ కలర్ టీ-షర్ట్, ధరించి ఉన్నారని, ఎత్తు 5అడుగులు, 41సం.ల వయసు ఉంటుందని, చామన్ చాయ రంగులో ఉంటారని తెలిపారు. కావున ఎవరికైనా ఆచూకీ లభ్యం ఐతే వెంటనే దగ్గరలో పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందజేయాలని భార్య ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సాయి ఆధ్వర్యంలో మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు, హెడ్ కానిస్టేబుల్ వరహానరసింహం విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

## గిరి గ్రామాల అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం జగనన్నతోనే సాధ్యం : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ




ముంచంగిపుట్టు, నవంబర్ 24, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో మాకవరం సచివాలయం కోడ్ పరిధి స్థానిక మాకవరం, దోడిపుట్టు, పరిసర గ్రామాలలో 530 గడపలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యేకి ప్రతి గ్రామంలో పూలమాలలతో కుంకుమ తిలకాలతో ఘన స్వాగతం పలికారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటిస్తూ లబ్ధిదారులు గడపకు వెళ్ళి జరిగిన మంచిని వివరిస్తూ లబ్ధిదారులతో నేరుగా అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో పేరుకున్న ఎమ్మెల్యే గారికి గ్రామాలలో ఉన్న సమస్యలను (సిసి రోడ్లు, మంచినీటి డ్రైనేజీ) వంటి సమస్యలను దరఖాస్తు రూపంలో ఎమ్మెల్యేకి అందించారు. ఈ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ వెంటనే సమస్య పరిష్కరించేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాలని రాష్ట్రం అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈనాటి ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు మండల ప్రజా పరిషత్ గౌరవ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ వైస్ ఎంపీపీ శిరగం భాగ్యవతి వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జున మండల జెసిఎస్ కన్వీనర్ వంతల కొండలరావు మాకవరం స్థానిక సర్పంచ్ గంగాధరం దోడిపుట్టు స్థానిక సర్పంచ్ కిముడు వసంత స్థానిక ఎంపీటీసీ, వంతల సోయిత జోలపుట్టు ఎంపీటీసీ భజంగి కమల వనుగుమ్మ సర్పంచ్ కిరాసాని మిల్కీ, ఏనుగురై సర్పంచ్ సిరగం నర్సింగరావు, పెదగూడ సర్పంచ్ లిమండి బాబురావు, జోలాపుట్టు సర్పంచ్ దొర నీలకంఠం, అరకు నియోజవర్గం సోషల్ మీడియా కోకన్వీనర్ కూడా దాసు, మండల సోషల్ మీడియా కన్వీనర్ పాంగి పులిరా, బివైసిపి మండల సీనియర్ నాయకులు, జయదేవ్, సులేమాన్, మనీ, తిరుపతిరావు, సన్యాసిరావు, తిరుపతిరావు, రాజారావు, భగత్ రాం, దాశరధి, దేవా, సాదూరం, లక్ష్మందాస్, నీలకంఠం, బుద్ధా, ఉప సర్పంచ్, పాంగి జగత్, వార్డు మెంబర్లు, కిలో పరమేష్, కొట్టియా ప్రహల్లాద, డోరు త్రినాథ్, చికిడింగి బిమల, గృహసారథులు మండల ఎంపీడీవో రమేష్, వెలుగు ఏపీఓ మంగా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, స్థానిక నాయకులు, కిముడు శివ, పాంగి రాజు, దళాయి పులంధర్, భజంగి వీరన్న, కోటి పడల్, కొర్ర గోపాల్, కుర్ర లైకోన్, కార్యకర్తలు, అధికారులు గ్రామ సచివాలయం సిబ్బంది గ్రామ వార్డు వాలంటీర్లు పాంగి అచ్యుత్ కుమార్, కొమ్ములచోన్, ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు.

## వైఎస్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పట్టాల పంపిణీ

### పాల్గొన్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ




ముంచంగిపుట్టు, నవంబర్ 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజక వర్గం ముంచంగిపుట్టు మండలంలో స్థానిక ముంచంగిపుట్టు రెవెన్యూ శాఖ కార్యాలయంలో రెవెన్యూ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన భూ పట్టాల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అర్హులైన సరియాపల్లి గ్రామస్తులకు 12 మంది లబ్ధిదారులకు పోడు భూమి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులు పోడు పట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చిన తర్వాతే గిరిజనులకు పట్టాల పంపిణీ చేసి భూములపై గిరిజన రైతులకు అర్హత కల్పించారన్నారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ నర్సమ్మ, ఆర్ఐ రవి స్థానిక వీఆర్వో చెంద రమేష్ మండలం ఎంపీపీ అరిసెల సీతమ్మ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, వెంగడ రమేష్ సన్యాసిరావు, జయదేవ్, తిరుపతిరావు, లబ్ధిదారులు, పలువురు ఉన్నారు.

## ఘనంగా వరల్డ్ యాంటి మైక్రోబయల్ వారోత్సవాలు

పీఎం పాలెం, నవంబర్ 24, ప్రభాతవార్త



కమీషనర్ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశాల మేరకు డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు వరల్డ్ యాంటి మైక్రోబయల్ వారోత్సవాలు సందర్భంగా నర్సింగ్ విద్యార్థినులు, కార్యాలయ సిబ్బందితో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం నందు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సత్యం కూడలి మీదుగా తిరిగి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయానికి చేరుకుంది. డా.పి.జగదీశ్వర రావు వారు ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే ఎవరూ కూడా ఏంటి బయోటిక్స్ మందులు వాడకూడదని, మైక్రో ఆర్గానిజమ్స్ వల్ల వచ్చే వ్యాధులు (వైరస్, బాక్టీరియా, ఫంగస్) తగ్గడానికి ఏంటి బయోటిక్స్ వాడతారు. ఇవి ఎక్కువ వాడటం వలన శరీరం వ్యాధి నిరోధక శక్తి కోల్పోవడం జరుగుతుంది. కనుక డాక్టర్ ప్రిస్క్రిప్షన్ చేసినంతవరకు మాత్రమే పరిమితి మేరకు ఏంటి బయోటిక్స్ వాడవలెనని అందరికి అవగాహన కలుగచేసారు. ఈ ర్యాలీ నందు జిల్లా ప్రోగ్రాం అధికారులు, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, బి.నాగేశ్వర రావు, డెమో, శశి భూషణం, డా.జగదీశ్వర ప్రసాద్, సయ్యద్ బేగం, హెల్త్ ఎడ్యుకేటర్, రవి శంకర్, నాయుడు, బి.నాగభూషణం నర్సింగ్ విద్యార్థినులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి పూర్వ వైభవానికి కృషి చేయండి

### సిన్సియర్ కార్యకర్తలకు త్వరలో నామినేటెడ్ పోస్టులు

### -కేంద్ర పథకాలు ప్రజలకు వివరించండి : జిల్లా ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు

మాడుగుల, నవంబరు 24, ప్రభాతవార్త



జెపికి కంచుకోటగా ఉండే మాడుగులలో పార్టీ పూర్వ వైభవానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా జెపి ఇన్చార్జి కర్రి చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు. రువారం రాత్రి మాడుగుల పార్టీ కార్యాలయంలో రిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ుట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మాడుగుల పేరు ూరుమోగేదని అదే పరిస్థితిని మరల తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రజల మధ్యలో తిరుగుత ారి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ప్రధాని నరేం ోడీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తద్వారా గ్రామాల ట్టు సాధించాలని కోరారు. కేంద్ర పథకాలను వైసిపి ప్రభుత్వం రంగులు వేసుకొని తమ పథకాలు ెప్పుకుంటుందని వాటి గురించి కూడా ప్రజలకు వివరించాలని సూచించారు ఈరోజు కేంద్ర ప్రభుత్ ్రజల స్వయం సమృద్ధికి మహిళల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని వాటిని లబ్ధిదారు ు అదే విధంగా చొరవ చూపాలన్నారు. టిడిపి వైసిపి దొందు దొందేనని రెండు అవినీతిమయమ ెబుతూ మచ్చలేని పరిపాలన మచ్చలేని నాయకత్వం బిజెపికి సొంతమని, నిబద్ధత కలిగిన నాయకు జెపిలో ఉన్నారని చెప్పారు. కాబట్టి ప్రతి కార్యకర్త ఇప్పటినుంచి అయినా సరే కష్టపడి కేంద్ర ప్రభు థకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. అలాగే పార్టీని అవినీతి రహి ార్టీగా తీర్చిదిద్దాలని మోడీ ఆశయమని ఆ దిశగా ముందుకు సాగుతున్నారని చెబుతూ కార్యకర్త రుత్సాహం పడకుండా వారిలో నూతన ఉత్తేజం తెచ్చేందుకు సీనియర్ సిన్సియర్ కార్యకర్తల ామినేటెడ్ పోస్ట్ అందించాలని పార్టీ భావిస్తుందన్నారు త్వరలో ఈ కార్యక్రమం చేపట్టి అవకాశ ుందని అని చెప్పారు. ఈనెల 25న అనకాపల్లి వస్తున్న రాష్ట్ర అధ్యక్షురాలు పరమేశ్వరి పర్యటన జయవంతం చేయాలని ఆయన కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు ఉండూరు రాజు అధ్యక్షతన జరిగి ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈర్ల శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ నిస్వార్థ జీవితానికి బిజె ార్యకర్తలు నిదర్శనమని, పార్టీ స్థాపించి 40సం.లు దాటిన రాష్ట్రంలో అధికారం చేపట్టకలేకపోయి క సిద్ధాంతం కోసం జాతీయవాదంతో క్రమశిక్షణ కార్యకర్తలు బిజెపిలో ఉన్నారని చెప్పారు. ేపథ్యంలో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కార్యకర్తలకు మంచి రోజులు వస్తున్నాయ రాశ పడవద్దని కోరారు. బిజెపికి పట్టుకొమ్మలా ఉండే మాడుగులలో మరల పూర్వ వైభవం వ ధంగా ఇక్కడ గల సీనియర్ నాయకులు సలహాలు సూచనలు పాటిస్తూ కార్యకర్తలు ముందు ెళ్లాలని కోరారు. ఈనెల 25న అనకాపల్లిలో జరగనున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి సభ జయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా బిజెపి ఇన్చార్జి పుట్ట గంగయ ియోజకవర్గ ఇన్చార్జి మేడపాటి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు దంగేటి సూర్యారా ియోజకవర్గం విస్తారక్ అంబేద్కర్, మండల ప్రధాన కార్యదర్శి మట్టా కొండబాబు, పార్టీ నాయకులు గన్నాథరావు, లక్ష్మణ్, ఎస్ వెంకట్ రాజు, పి నానాజీ, కోసూరు అప్పారావు, మండల సతీష్, ఎ ంగాధర్, నాయుడు, పాచిలి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 26న ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

జగదాంబ, నవంబర్ 24, ప్రభాతవార్త

ఆర్యవైశ్య యువజన సంఘం లయన్స్‌క్లబ్‌ల సంయుక్తఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌వద్ద వల వాసవీభవన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నల్లూరి నూకరాజు, పూసర్లసురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్యవైశ్యయువజన సంఘం లక్ష్యాలలో ఒకటైన సమాజ సేవలో భాగంగా నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్యశిబిరంలో డయాబెటిక్స్‌పైఅవగాహన కల్పించడం, రీక్షలు నిర్వహించి అవరం అయిన వారికి మందులు,సలహాలు ఉచితంగా అందించడంకోస ం నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో సా ్థనిక ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని వైద్యశిబిరం ప్రాజెక్ట్ చైర్మన్ శ్రీదుర్గాసోమేశ్వరరావు కోరారు.

## తేజ స్పెషాలిటీ క్లినిక్ ప్రారంభించిన నగర మేయర్



విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

ప్రాణాలు నిలిపే వైద్యులు దేవునితో సమాన మని నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి తెలిపారు. శుక్రవారం ఆమె అక్కయ్య పాలెం 80అడుగుల రోడ్డులో వినాయకుడి మందిరం వద్ద డాక్టర మళ్ళ నవ్య తేజ, డాక్టర్ పూజాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తేజ స్పెషాలిటీ క్లినిక్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ ప్రాణాలు నిలిపే వైద్యులు దేవునితో సమానమని మారుతునన కాలానికి అనుగుణంగా రోగాలు అధికంగా వస్తునాన్యని రోగాలను నయం చేసేందుకు వైద్యులు తమ వంతు కృషి చేసి మనుషుల ప్రాణాలను కాపాడడం జరుగుతుందని అటువంటి వైద్యులు దేవునితో సమానమని మారుతున్న కాలానికి అనుగుణంగా రోగాలు అధికంగా వస్తు న్నాయని రోగాలను నయం చేసేందుకు వైద్యులు తమ వంతు కృషి చేసి మనుషుల ప్రాణాలను కాపాడ డం జరుగుతుందని అటువంటి వైద్యులు దేవునితో సమానమని తేజ స్పెషల్టీ హాస్పిటల్ ప్రారంభోత్స వానికి ముఖ్య అతిధిగా రావడం ఎంతో సంతోషమని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి వైద్య వృత్తికి ఎంతో ప్రాధాన్యతీస్తున్నారని అలాగే ప్రతి వార్డులో పేద ప్రజల కొరకు హిస్పి టల్‌ను నిరి ్మంచడం జరుగుతుందని తెలిపారు. తమ వద్దకు వచ్చే రోగులను వెంటనే వైద్యం చేసి తమ రోగాలను నయం చేసి పంపించాలని డాక్టర్లకు సూచించారు. ఈకార్యక్రమంలో లీడర్ న్యూస్ ఎడిటర్ వి వి రమణమూర్తి జీవీఎంసీ వైయస్సార్‌పీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు 43వ వార్డు కార్పొ రేటర పి ఉషా , శ్రీ గీతం కాలేజీ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జై లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ వ్యర్ధాల నిర్వహణపై సదస్సు

విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త



డా విఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల హరిత కృష్ణా ఎకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై సదస్సు నిర్వహిం చారు. ఈసదస్సులో ఐవైఎఫ్ఎస్ (ఇండియా యూత్ ఫర్ సొసైటీ) సంస్థ కార్యదర్శి వై అప్ప లరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసదస్సును ప్రారంభిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు మానవాళి జీవన విధానం లో ప్లాస్టిక్ మమేకమవడం మానవ జీవనం పర్యావరణపై దుష్ప్రభావాలను వివరించారు. వీటి ప్రభావం నుంచి మన హరిత గృహాన్ని కాపాడు కోవడానికి అందరూ ముఖ్యంగా విద్యార్థులు అవగాహన పెంచుకో వాలని సూచించారు. హరిత కృష్ణా కార్యదర్శి డా. ఎస్ పద్మావతి ప్రారంభ ఉపన్యాసం లో ఈసదస్సు లో ముఖ్య అతిధి వై అప్పలరెడ్డి ,ఐవైఎఫ్ఎస్ సంస్థ నిర్వహిస్తున్న కార్య కలాపాలను తమ వ్యక్తి గత జీవన ప్రయాణాన్ని జోడించి విద్యార్థులకు చక్కటి ప్రేరణ కల్పించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ, ఏకడమిక్ కోఆర్డినేటర్ డా. కె రవిబాబు, కెమిస్ట్రీ విభాగాధిపతి డా. ఏ వి రమేష్ పాల్గొన్నారు. పర్యావరణ అంశాలను జోడించి ప్రెరనాత్మక వీధి నాటకాన్ని ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ అధ్యపకులు డాక్టర్ పో స్వామి నాయుడు, డా వి పద్మజ, డాక్టర్ ఏహెచ్‌డి పుష్పలత, జీఆర్ఎన్ ఎస్ సుజాత పాల్గొన్నారు.

## బీసీలను అణిచి వేసేందుకు జగన్ కుట్ర

విశాఖసిటీ,నవంబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్రానికి జగన్ పీడ వదిలించెందుకు బీసీలంతా కలిసి నడుద్దామని బీసీ రౌండ్ టేబుల్ సమావేశం లో బీసీ నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో విశాఖపట్నం పార్లమెంటు పరిధిలో బి సీలకు ప్రభుత్వ నమ్మక ద్రోహం పై ఐక్య పోరాటం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. బీసీ ల భతుకులతో చెలగాటం ఆడుతున్నారు జగన్‌రెడ్డిని రాష్ట్రం నుండి తరిమెంత వరకు బీసీలంతా కలిసి పనిచేద్దామని బీసీ నేతలు పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు అధ్యక్షతన, విశాఖజిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిన విజయ్‌కుమార్ ,ప్రధాన కార్యదర్శి అనసూరి మధుసూదన రావు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు హాజరయ్యారు. జగన్‌రెడ్డి ఎన్నికల ముందు జనగణన పేరు తో బీసీలను వంచించెందుకు కుట్రలు చేస్తున్నారని ఎలాంటి చట్టబద్ధత లేకుండా వాలంటీర్లతో జనగణన చేయడం నమ్మకద్రోహం కాక మరేంటి అన్నారు. జగన్‌రెడ్డి చెప్పిన మాటలు ప్రకారం ఎన్నికలు6 నెలల ముందు ఏ కార్యక్రమం చేపట్టినా అది మోసమే అన్నప్పుడు నాలుగున్నర సంవత్సరలుగా పట్టించుకోకుండా ఇప్పుడు జనగణన అనడం మోసం కాదా అని ప్రశ్నించారు. శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ బీసీలకు చెందిన 75 వేల కోట్లు దారి మళ్లించి రిజర్వేషన్ కుదించి బీసీలను దగా చేయడమే జగన్ రెడ్డి చెప్పే బీసీ సంక్షేమమా బీసీలకు ఈ నాలుగున్నర సంవత్సరాల్లో జగన్‌రెడ్డి ని ఓడించి టీడీపీ అధికారంలోకి వచ్చినప్పుడు మాత్రమే బీసీలకు న్యాయం జరుగుతుంది అన్నారు. బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అనే బీసీ ల శవాలపై నుండి నడిచి సింహాసనం మీద కూర్చున్నాడని ఆయన తెలిపారు. కుమ్మర సంఘం నాయకులు మాట్లాడుతూ వృత్తి చేసుకునే వారికి పనిరికరాలు, పనిముట్లు అందించాలి అని అన్నారు. నగర సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టి మట్టి పనులు , క్వారీల్లో నగర వర్గీయులకు రిజర్వేషన్ కల్పించాలని వడ్డేరలకు క్వారీలో రిజర్వేషన్ కల్పించాలని రాళ్ళు, గ్రానైట్ క్వారీల ఏర్పాటు కు ప్రభత్వం నుండి ప్రోత్సాహం కల్పించాలని కోరారు.

## గీతం ఆధ్వర్యంలో బయోమెడికల్ డివైజ్ హ్యాక్‌థాన్

విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) సంయుక్త నిర్వహణలో బయోమెడికల్ డివైజ్ హ్యాకథాన్ (బయోమెడ్ భారత్-2024) నిర్వహిస్తున్నాట్లు గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం తెలిపారు. దీనికి సంబంధించిన ప్రత్యేక వెబ్‌సైట్ ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగం అవసరాలను గుర్తించి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశీయంగా అభివృద్ధి చేయడానికి యువతను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో జాతీయ స్థాయిలో ఈ హ్యాకథాన్ ను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. దేశంలోని గుర్తింపు పొందిన విద్యా సంస్థలలో ప్రస్తుతం పూర్తికాలపు అండర్ గ్రాడ్యుయేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు అభ్యసిస్తున్న వారు పరిశోధక విద్యార్థులు (పిహెచ్‌డి విద్యార్థులు) ఈ హ్యాక్‌థాన్ పోటీలలో పాల్గొనడానికి అర్హులు అని తెలిపారు. పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి గల విద్యార్థి బృందాలు ఈ ఏడాది డిసెంబర్ 15వ తేదీలోగా బయోమెడ్ భారత్ 2024 వెబ్‌సైట్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలని డిసెంబర్ 22వ తేదీ ఆర్హత సాధించిన జట్లను ప్రకటిస్తామమన్నారు. డిసెంబర్ 29వ తేదీన నిపుణల పర్యవేక్షణలో బూట్ కేంప్ నిర్వహిస్తామని 2024 జనవరి 26వ తేదీన జట్ల నుంచి తుది ఆలోచనలపై నివేదిక స్వీకరిస్తామన్నారు. మార్చి నెల 1, 2 తేదీలలో వర్క్‌షాప్ నిర్వహించి ఫైనల్స్ విజేతలను ప్రకటిస్తామన్నారు ఫైనల్ విజేతలకు ప్రధమ బహుమతిగా రూ. లక్ష రూపాయలు నగదును అందజేస్తామన్నారు. అలాగే తరువాత స్థానాలలో నిలిచిన వారికి రూ. 50వేల చొప్పున నగదు బహుమతి అందిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో గీతం ప్రొవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు, జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్ పి రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్‌లు ప్రొఫెసర్ సి విజయశేఖర్ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్, సీనియర్ ప్రొఫెసర్ బి రవికిషోర్ , ఎమ్ బాలాకుమార్, తదితరులు పాల్గొన్నారు. పూర్తి సమాచారంకోసం హెచ్‌టిటిపి:// బయోమెడ్‌భారత్. గీతం. ఈడు. పరిశీలించాల్సిందిగా సూచించారు.

## పవన్ రాష్ట్రానికి వస్తే వైసీపీ కి బయమెందుకు

### జనసేన నాయకులు కోన తాతారావు

విశాఖసిటీ,నవంబర్ 24, ప్రభాతవార్త

పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి వస్తూన్నారంటే ప్రభుత్వం బయపడిపోతుందని జనసేన పార్టీ నాయకులు కోన తాతారావు అన్నారు. మూడు గంటలకు వస్తాననే పవన్‌కళ్యాణ్ లేటు కావడంతో ఆయన శుక్రవారం జెట్టి వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో రాజమండ్రి , కాకినాడ వెళ్ళుతున్నాప్పుడు కూడా ప్రభుత్వం అడ్డంకులు పెట్టారని ఆయన తెలిపారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్ హైదరాబాద్ నుండి ప్రత్యేక విమానంలో నగరానికి మూడు గంటలకు రావాల్సి ఉందని కానీ విశాఖ పట్నంలో పరిస్థితి బాగోలేదని గొడవలు జరుగుతున్నాయని విమానాలు ల్యాండింగ్‌కు అనుకూల పరిస్థితి లేదని ఒక ఇంటెలిజెంట్ ఉన్నతాధికారి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు సమాచారం అందించారని ఆయన తెలిపారు. దీంతో ఆ ప్రత్యేక విమానం అక్కడ నుండి వెళ్ళిపోయిందని కానీ పవన్ సభకు వస్తానని చెప్పడంతో అందరూ ప్రయాణించే విమానం ఎక్కి విశాఖకు సుమారు 6.10 గంటకు చేరుకున్నారని ఆయన తెలిపారు.


రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం - I

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

(ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)

[illegible] 31-31-21, [illegible] విశాఖపట్నం-530 020

ఫారమ్ నెం. I.T.C.P – 17

అమ్మకం ప్రకటన పరిష్కరించడం కొరకు ప్రకటన

(ఆదాయపుపన్ను చట్టం 1961 [illegible])

ఓ.ఎ.నెం.2015 యొక్క 361 లోని ఆర్.పి.నెం.2017 యొక్క 315

[illegible]

Versus

[illegible]

[illegible]

రికవరీ ఆఫీసర్-I, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం



VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SUNKARI NARASING RAO S/o Sunkari Lokanadham H/o 60-33-170/D, IDP Colony, Malka puram, Vizag changing my name from Sunkari Narasing Rao to Sunkari Narasingarao S/o Sunkari Lokanadham henceforth being called as SUNKARI NARASINGARAO for all purposes.

(Ro.No.37038)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలపై ప్రతిస్పందించే ముందు తగినంతగా విచారించు కోవలసిందిగా పాఠకులకుసూచించడమైనది. ప్రకటనలను చూసి నష్టపోయినట్లయితే "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## నేటి పురందేశ్వరి సభను విజయవంతం చేయండి

మాడుగుల, నవంబర్ 24, ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు డి.పురందేశ్వరి ఈనెల 25న అనకాపల్లి విచ్చేస్తున్నట్లు మాడుగుల మండల బిజెపి అధ్యక్షుడు ఉండూరు రాజు శుక్రవారం తెలిపారు. అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్ హాల్లో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. కాబట్టి మాడుగుల మండలంలో గల పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమె సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అంగరంగ వైభవంగా భగవాన్ సత్య సాయి బాబా పుట్టినరోజు వేడుకలు.... తరలి వచ్చిన భక్తులు



నక్కపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 98వ జన్మదిన వేడుకలు మండలంలోని వేంపాడు బాబా ఆలయంలో భజన మండలి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేడుకలు వందలాది మంది భక్తులు నడుమ గురువారం నిర్వహించారు. ఉదయం నుంచే బాబా పీఠం వద్ద ప్రత్యేక కేక్ కట్ చేసి విశ్వశాంతి కోసం ప్రార్థన నిర్వహించారు. తెల్లవారుజామున పురవీధుల్లో నగర సంకీర్తన నిర్వహించిన అనంతరం వేలాది మందికి అన్న సమారాధన నిర్వహించారు. భజన మండలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు మహిళలు పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో సమస్యలను తెలపండి : జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి



అనకాపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త

పౌరసరఫరాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తేవాలని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి విజిలెన్స్ సంఘ సభ్యులను కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ (ఆహార సలహా) సంఘ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో కొత్తగా నియమింపబడిన సంఘ సభ్యులను అభినందించారు. జిల్లాలో పౌరసరఫరాలు, గ్యాస్ పెట్రోలు, రేషన్ కార్డులు, సినిమా హాళ్ళు మొదలైన వాటిలో వినియోగదారులుకు ఎదురయ్యే సమస్యల గురించి వీలైతే వాటి పరిష్కార మార్గాల గురించి సమావేశంలో చెప్పాలన్నారు. సభ్యుల అభిప్రాయాలను బట్టి తదుపరి కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. పౌర సరఫరాల గూర్చిన విధి విధానాల పట్ల అవగాహన కలిగించుకోవాలన్నారు. సభ్యులు మాట్లాడుతూ వంటగ్యాస్ సరఫరా సక్రమంగా లేదని, మార్కెట్లో సరుకులు అధిక ధరలకు అమ్ముతున్నారని, సినిమా హాళ్ళలో పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నారని, వికలాంగులకు ర్యాంపులు ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న డీలర్ పోస్టులను భర్తీ చేయాలని, ఆదిమ గిరిజన తెగలు(పి.టి.జి) వారికి ఉచిత రేషన్ అందడం లేదని, తూనిక యంత్రాలను సకాలంలో తనిఖీ చేయట్లేదని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. జీవో ఎంఎస్ నెంబర్ 35 సి ఎ ఎఫ్ అండ్ సి ఎస్ తేదీ 17-9-2007 ప్రకారం మునగపాక మండలం టి.సిరసపల్లి గ్రామం పరిధిలోని షాపు నెం.0334518 నందు 918 కార్డులు ఉన్నవి గాన ప్రభుత్వ నిబంధనల ప్రకారం విభజనకు ప్రతిపాదించగా సభలో అందరూ ఆమోదించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ కెవిఎల్ ఎన్.మూర్తి, పౌరసరఫరాల డిఎం పి.జయంతి, లీగల్ మెట్రోలజీ అసిస్టెంట్ కంట్రోలర్ బి.రామచంద్రయ్య, డీఈవో వెంకట లక్ష్మమ్మ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి కే.అనంతలక్ష్మి, సభ్యులు జడ్పిటిసిలు కాకర దేవి, ఎస్వీ గిరిబాబు, జర్నలిస్టులు జి.కాంతారావు, సిహెచ్.బి.ఎల్.స్వామి, పి.ఎస్.టి పట్నాయక్, బి.సన్యాసిరావు, శ్రీధరాల సోమరాజు, జెట్టి శ్రీను, ఆర్.సత్యనారాయణ, ఆర్. రాంబాబు, జి.సన్యాసిరావు, బుద్ధ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ




ఎస్.రాయవరం, నవంబర్ 24, ప్రభాతవార్త

గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున విశ్వావిద్యాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి పరుగు పందాల్లో మండలంలోని మత్స్యకార గ్రామమైన రేవుపోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థి చోడిపల్లి నాగరాజు సత్తా చాటాడు. వివిధ జిల్లాలకు చెందిన పలువురు క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో 400మీటర్ల పరుగు పందెంలో నాగరాజు రన్నర్గా నిలిచాడు. మత్స్యకారుడైన నాగరాజు తండ్రి చేపల వేట చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నాగరాజు విజయం పట్ల డిప్యూటీ డిఈవో అప్పారావు, ఎంఈవో మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లా శ్రీనివాస్, ఇతర సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, మత్స్యకార యువకులు గ్రామస్తులు తదితరులు అభినందించారు.

## గ్రామ పంచాయితీ సచివాలయంకు తాళాలు



అరకులోయ, నవంబర్ 24, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని చినలబుడు గ్రామ పంచాయితీ పరిధిలోని క్లస్టర్ 2లో ఎంజిఎన్ఆర్జి ఈఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్కు పంచాయతీ పాలక వర్గం తీర్మానం చేసిన వారికి కాకుండా వేరే వ్యక్తితో భర్తీ చేయడంతో, పాలకవర్గం తమ నిరసనను తెలియజేస్తూ గ్రామపంచాయతీ సచివాలయంకు తాళాలు వేసినట్లు చినలబడు పంచాయతీ సర్పంచ్ ఉపేంద్ర తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ కోసం పంచాయితీ పాలకవర్గం తీర్మానం చేసిందన్నారు. అయితే అందుకు విరుద్ధంగా ఆ పోస్టును వేరే వ్యక్తితో భర్తీ చేశారని దీనిని నిరసిస్తూ తాము గ్రామపంచాయతీ సచివాలయంకు తాళాలు వేసినట్లు తెలియజేశారు.

## ఈ నెల 27, 28 తేదీల్లో జరుగు మహపడవను జయప్రదం చేయండి



నర్సీపట్నం, నవంబర్, 24, ప్రభాతవార్త

ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరుగు మహా పడవను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు కోరారు. శుక్రవారం నర్సీపట్నం కృష్ణ బజారు సెంటర్లో మహపడవ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిగర్ల రాజు మాట్లాడుతూ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో విజయవాడలో జరుగు మహపడవ నర్సీపట్నం కార్మిక, రైతాంగం తరలిరావాలని పిలుపు చేశారు. బిజెపి ప్రభుత్వం పాలనలో దేశం అభివృద్ధి తిరోగమనం పడుతుందన్నారు. దేశ సంపద కార్పొరేట్ పాలవుతుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు బిజెపి హామీ ప్రకటనకే పరిమితమైందన్నారు. స్వాతంత్రం పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్స్ మార్చారన్నారు. వ్యవసాయాన్ని దీవాలా తీసే నూతన వ్యవసాయ చట్టాలు తెచ్చారన్నారు. రాష్ట్రంలో అధిక జిల్లాలో కరువు వచ్చిందన్నారు. అధిక సంఖ్యలో పేదలు వలస పోతున్నారన్నారు. కావున కార్మిక, రైతాంగం సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న మహపడవను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మిక సంఘం నాయకులు ఎం.రమణ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



నర్సీపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త


నర్సీపట్నం మండలం ధర్మసాగరం ప్రస్తుత ఎంపిటిసి పెట్ల అప్పయ్యనాయుడు ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. దీంతో ఆ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 4లక్షల చెక్కు మంజూరైంది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఈ చెక్కును అప్పయ్యనాయుడు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుర్ల రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, సర్పంచ్ గొంప కన్నయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రావులు చెరువు పరిసరాల సమస్య పరిష్కారానికి కృషి



గాజువాక, నవంబర్ 24, ప్రభాతవార్త

జీవీఎంసీ 86వ వార్డ్ పరిధి రావులు చెరువు పరిసరాలు, వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు విశాఖ జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు, 86వ వార్డు వైకాపా ఇన్చార్జ్ దామా సుబ్బారావు తెలిపారు. శుక్రవారం చెరువు పరిసరాలను, వాకర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలు తెలుసుకొనే నిమిత్తం సుమారు 2 గంటలు పాటు వాకింగ్ ట్రాక్పై పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా దామ సుబ్బారావు మాట్లాడుతూ ఉద్యానవనాభివృద్ధికి కరెంట్ సౌకర్యం, శానిటేషన్, వంటి సమస్యలు పరిష్కరించాలని జీవీఎంసీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అసోసియేషన్ సభ్యుల సమక్షంలోనే ఎంపీ, ఎమ్మెల్యేలకు, అధికారులకు ఫోన్ లోనే పూర్తి స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి విన్నవించడం జరిగింది. త్వరలో పర్యటనకు రావాలని, అదేవిధంగా ఎంపీ నిధులు కేటాయించి, అసోసియేషన్కు కార్యాలయం, యోగా కేంద్రం నిర్మాణం చేయాలని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వెంగళ పరుశురాములు, అసోసియేషన్ సభ్యులు బొండా యల్లారావు, సెక్రటరీ కూటికుప్పల జనార్ధనరావు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ పట్నాయక్, గొన్న రమణ రావు, భూపతిరాజు శ్రీనివాస్, ఉగ్గనెన రావు, శ్రీనివాస్, భరత్, నారాయణరావు, రమణ,పెద్ద సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.



మండలంలోని డొంకాడ గ్రామంలో గురువారం రాత్రి కార్తీక ఏకాదశి సందర్భంగా అంగరంగ వైభవంగా దీపాలు వెలిగించారు. శుక్రవారం తెల్లవారు జాము వరకు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు భజనలు నిర్వహించారు దృశ్యం (నక్కపల్లి ప్రభాతవార్త)

## చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలు..



నక్కపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జన్మదిన సందర్భంగా అనకాపల్లి జిల్లా ఐ టిడిపి అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నక్కపల్లి సామాజిక ఆరోగ్యా కేంద్రం (హాస్పటల్)లో రోగులకు పాలు రొట్లు పళ్ళు పంపిణీ చేశారు. ముందుగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు మలిపెద్ది సతీష్, ఐటిడిపి పార్లమెంట్ కమిటీ సభ్యులు మడద రాంబాబు, నియోజవర్గ ప్రధాన కార్యదర్శి అల్లు మోహన్, నక్కపల్లి ఐటిడిపి ఇంచార్జ్ గంట్యాడ రమేష్, పాయకరావుపేట ఐటిడిపి ఇంచార్జ్ దువ్వు శ్రీనివాస్, ఎస్.రాయవరం ఐటీడీపీ ఇంచార్జ్ లోవరాజు, మద్దాల శ్రీనివాసరావు, మంచాల వంశీ, రాజయ్యపేట హరీష్, జగదీష్, శివ, పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా జన్మదిన వేడుకలు

నక్కపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 98వ జన్మదిన వేడుకలు బైరా ఫౌండేషన్ అధినేత, బైరా దిలీప్ చక్రవర్తి సారథ్యంలో సోదరుడు బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో అనకాపల్లిలోని బొలిశెట్టి శ్రీనివాస్ ఇంటి వద్ద గురువారం అత్యంత ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ క్రమంలో ఆధ్యాత్మికవేత్త, ఆర్వి రామారావు ఆన్లైన్ ద్వారా స్వామివారి వైభవం గురించి ప్రసంగించడం హాజరైన వందలాదిమంది భక్తులకు వివరించారు. పలువురు రాజకీయ ప్రముఖులు బాబా ఆశీస్సులను పొందేందుకు పూజా కార్యక్రమాలు పాల్గొన్నారు.

## పెద్ద తీనార్లలో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ



నక్కపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పెద్ద తీనార్ల, చిన్న తీనార్ల, దొండవాక ప్రాంతాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్, ఆ ప్రాంతపు ఇంచార్జ్ కొప్పిశెట్టి బుజ్జి నాయకత్వంలో ప్రచారం నిర్వహించారు. ప్రత్యేకమైన బాండ్ ఇచ్చి మీ భవిష్యత్తుకు మా గ్యారెంటీ అంటూ అది సాధ్యం అవ్వాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు స్వాగతించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసుపల్లి సత్యం, గరికిన నూకరాజు, బొంది దేవుడు తదితరులు ఉన్నారు.

## కాగిత దుర్గమ్మ ఆలయంలో చోరీ...



నక్కపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని కాగిత దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం తెల్లవారుజామున ఆలయంలో ఉన్న హుండీ చోరీకి గురైంది. ఉదయాన్నే ఆలయం తలుపులు తెరిచి చూచేసరికి హుండీ పగలగొట్టి ఉండడంతో స్థానిక పోలీసులకు ఆలయ నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. విషయం తెలిసిన వెంటనే ఎస్సైఎ, విభూషణరావు సంఘటన స్థలానికి చేరుకొని చోరీకి గురైన ప్రదేశాన్ని పరిశీలించారు. అమ్మవారి బంగారపు ముక్కుపుడక ఇత్తడి చెవి దిద్దులు చోరీకి గురైనట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి చోరీకి పాల్పడిన వారి కోసం గాలిస్తున్నారు.

## జగనన్నకు ప్రజలు ఆదరణ ఉన్నంతవరకు ఆయనే మన ముఖ్యమంత్రి : ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల దీవెనలు ఆదరణ ఉన్నంతసేపు ఈ రాష్ట్రానికి ఆయనే ముఖ్యమంత్రిని ఆయన అవసరం ఎంతైనా ఉందని, ప్రజలు ఎప్పుడో నిర్ణయించారని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు అన్నారు. ఆంధ్రప్రదేశ్కు ముఖ్యమంత్రిగా జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో మండలంలోని అమలాపురం సచివాలయం పరిధిలో శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి పార్టీ జెండాను ఎగురవేసి అమలాపురం గ్రామానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు ఈనాటికి ప్రజల్లో నిలిచిపోయాయని మా జగనన్న ఉంటేనే మా కుటుంబాలు మా ఆర్థిక స్థితిగతులు బాగుంటాయని ఒక నిర్ణయానికి వచ్చారని అన్నారు. దేశంలో ఏ ఒక్కరూ చేయని విధంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఈ రాష్ట్రానికి ఆయన అవసరతను కొనసాగింపు కోసం గుర్తించారని 2024లో 175 సీట్లతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. ప్రతి ఇంటికి ప్రతి గుమ్మానికి ప్రతి ఒక్కరు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరకాసుల రామలక్ష్మి, యువ నాయకుడు గోవిందు, జిల్లా పార్టీ కార్యదర్శి లోడగల చందర్రావు, రోకల శ్రీనివాసరావు, కురుందాసు నానాజీ, గొర్ల బాబురావు, వంకా కృష్ణతోపాటు పలువురు సచివాల సిబ్బంది పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుడివాడలో పల్లె నిద్ర చేసిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు..



నక్కపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త

ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలనే కార్యక్రమంలో భాగంగా ఎస్.రాయవరం మండలం గుడివాడ గ్రామంలో పాయకరావుపేట శాసనసభ్యులు ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు శుక్రవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా గ్రామస్తులతో పలు సమస్యలపై చర్చించారు. ఆయనతోపాటు వైకాపా నాయకులు శ్రీపతి రాజు ఉన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి



నక్కపల్లి,నవంబర్ 24, ప్రభాతవార్త

ఇటుకల కోసం ఇటుక బట్టి వద్ద మట్టి తొక్కిస్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన లో ఒక వ్యక్తి మృతి చెందాడు. పాయకరావుపేట మండలం నామవరం గ్రామానికి చెందిన ఇస్సరపు రాంబాబు మండలంలోని గుడిచర్ల ప్రాంతంలో ఉన్న దాసరి సత్తిప్రసాద్కు చెందిన ఇటుకబట్టినందు పని చేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం యధావిధిగా మట్టి తొక్కిస్తున్న ఈసరపు రాంబాబు ఏపీ 37 బిఎం 4167 ట్రాక్టర్ బోల్తా పడింది ఆ సంఘటనలో గాయపడిన రాంబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై విభూషణరావు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆల్ ఇండియా యూనివర్శిటీ బాక్సింగ్ పోటీలకు తేజస్విని ఎంపిక



నర్సీపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

ఆల్ ఇండియా యూనివర్సిటీ బాక్సింగ్ పోటీలకు నర్సీపట్నంకు చెందిన యర్రా తేజస్విని ఎంపికైంది. ఈ నెల 23న ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన జెఎన్టియు ఇంజనీరింగ్ బాక్సింగ్ పోటీల్లో తేజస్విని ప్రథమ స్థానంలో నిలిచి ఆల్ ఇండియా యూనివర్సిటీ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు బాక్సింగ్ కోచ్ అబ్బు తెలిపారు. ఈ సందర్భంగా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ జగన్నాద్, వెలగా నారాయణ రావు, సైకాలజీ మేడం సుమ, బోళెం శివ, సుతాపల్లి శ్రావణ్, సుతాపల్లి శ్రీకాంత్, పారుపల్లి శ్రీకాంత్ అభినందించారు.

## ఘనంగా చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలు



నర్సీపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

నర్సీపట్నంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. విజయ్ యువజన ఆధ్వ ర్యంలో తెలుగు యువత లాలం మురళి కృష్ణ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఏరియా ఆసుపత్రిలో ఉన్న రోగులకు పాలు, పండ్లు, అందజేశారు. అనంతరం అన్న క్యాంటీన్ వద్ద కేక్ కట్ చేసి నిరాశ్రయలకు భోజనం ప్యాకెట్లు అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ. విజయ్ రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజలకు సేవచేసి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సుజాత నగర్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, నవంబర్ 24, ప్రభాతవార్త

25న (శనివారం) ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు, 11 కెవి పాపయ్యరాజు పాలెం ఫీడర్, సుజాతనగర్ ఫీడర్, నిర్వహణ, చెట్ల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించబడిందని. ఈ కింది ప్రాంతాలైన సుజాత నగర్ మెయిన్ రోడ్, సారాధనగర్, శాంతి నగర్, ఇంద్రాణి ఫంక్షన్ హాల్, చాణిక్య నగర్, సూర్య నగర్, శివ గాయత్రి నగర్, ఏరియా చినముసిడివాడ మెయిన్ రోడ్ ఏరియా మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ జోన్-3, విశాఖ పట్నం తెలిపారు.

## స్వర్ణాంధ్ర కావాలంటే జగన్ సీఎం కావాల్సిందే

### జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామరావు

### -కుమారపురంలో ఘనంగా ఏపీకి జగనే ఎందుకు కావాలంటే



పాయకరావుపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దాలంటే జగన్ మోహన్ రెడ్డి మరలా సీఎం కావాల్సిందేనని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మండల వైఎస్ ఆర్సిపి అధ్యక్షులు చిక్కాల రామరావు నొక్కి ఒక్కాణించారు. ఆంధ్రప్రదేశ్కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా మండలంలోని కుమారపురం సచివాల యంలో సర్పంచ్ పిరమళ్ళ గోవిందమ్మ, నీలపు బాలకృష్ణ రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన అధ్యక్షో పన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా చిక్కాల పార్టీ శ్రేణులతో కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి గ్రామ సచివాలయంలో నెలకొల్పిన లబ్దిదారుల సంక్షేమ శిలాపలకంతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాజిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావు మాట్లాడుతూ నవరత్నాల పథకం ఆవిష్కరణతో సంక్షేమాంధ్ర తీర్చిదిద్దిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అత్యాధునిక ప్రజా సంక్షేమ పథకాలునేడు ఏ గ్రామం వెళ్లనా పుష్పటంగా కనిపిస్తున్నాయన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమానికి పెద్ద పీట వేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుం దని ప్రస్తుతించారు. ఇందులో భాగంగానే మండలంలోని కుమార్ పురం పంచాయతీలో 16.48 కోట్ల రూపాయల విలువ కాగల పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మండల వైసీపీ అధ్యక్షులు చిక్కాల రామారావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, జెడ్పీటీసి లంకా సూర్యనారాయణ, మండల వైసీపీ నాయకులు పాయకరావుపేట వైస్ సర్పంచ్ జగత శ్రీనివాసరావు, దేవవరపు రాజేష్ కన్నా, తదితర నాయకులు తమ ప్రసంగంలో ఆంధ్ర ప్రదేశ్ కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి అంటే అనే అంశంపై కూలంకుషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నీలపు వరలక్ష్మి మహేష్ రెడ్డి, పలు గ్రమాల సర్పంచ్ లు,ఎంపీటీసిలు,ఆ పార్టీ నాయకులు,అనుబంధ విభాగాల సభ్యులు, సచివాలయ సిబ్బంది,కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సంక్షేమ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం



గాజువాక, నవంబర్ 24,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల ఎరుకల వీధి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మూడోవ రోజు కొనసాగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని ముందుగా సచివాలయం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి పనులు వివరాలు తెలిపే బోర్డు ఓపినింగ్ చేసి, అనంతరం జెండా ఆవిష్కరణ చేసారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయుకుడు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అని 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. వార్డు అధ్యక్షులు కోమటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బొద్ద గోవిందా, జెసిఎస్ మండల కన్వీనర్లు వాడపల్లి రామచంద్రరాజు, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, కోమటి రమాదేవి, ఆర్పీలు, సచివాలయం కన్వీనర్లు, గృహ సాధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు లబ్ది చేకూర్చిన ఘనత జగన్దే : ఎమ్మెల్యే నాగిరెడ్డి



గాజువాక, నవంబర్ 24, ప్రభాతవార్త

సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసింది వైసీపీ ప్రభుత్వమేనని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 65వ వార్డు గిరిజా కోలనీ సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం వికాస్ నగర్ ఇండోర్ స్టేడియం వద్ద కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాగిరెడ్డి పాల్గొని మాట్లాడారు.14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేశానని చెప్పుకొంటున్న చంద్రబాబు ఏనాడైనా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పాటుపడ్డారా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్ళ కాలంలో ఎనలేని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్కే దక్కుతుంది అని అన్నారు. పథకాలను అమలు చేయడమే కాకుండా, వాలంటీరీ, సచివాలయ వ్యవస్థను ప్రజలకు చేరువ చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు మద్దాల అప్పారావు, లోకనాథం, నగిశెట్టి శ్రీనివాస్, మంగునాయుడు,ఇరోతి గణేశ్,పెంద్ర రాజు, సింగంపల్లి దేముడు, అప్పలరాజు,గొల్లపల్లి రాంబాబు,పులి పెంటయ్య రెడ్డి,రామస్వామి,సత్యం,షాజన్ సింగ్,రమేష్, సుందరరావు, ఆర్మీ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.తొలుత వికాస్ నగర్ కూడలిలో పార్టీ జెండాను ఎగురవేశారు.అనంతరం సచివాలయంలో లబ్ధిదారులకు అందించిన పథకాలు,వాటి వివరాలతో కూడిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు.

## రాజ్యాంగ లక్ష్యాల సాధనకు యువత కృషి చేయాలి



గాజువాక నవంబర్ 24, ప్రభాతవార్త

రాజ్యాంగ లక్ష్యాలైన సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాన్ని ఏర్పరచడానికి, న్యాయాన్ని, స్వేచ్ఛను, సమానత్వాన్ని, సోదర భావాన్ని పెంపొందించడా నికి, వ్యక్తి ఔన్నత్యానికి, దేశ ఐక్యతకు యువత కృషి చేయాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సబ్బవరంలోని ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ విశాఖపట్నం క్యాంపస్లో ప్రథమ బి.టెక్. విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగంపై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు బృందాలుగా విడివడి భారత ప్రజాస్వామ్యం గురించి, లౌకిక సామ్యవాదాల గురించి, సమానత్వ సాధన గురించి చర్చలు జరిపి వారి భావాలను తెలియజేశారు. అనంతరం అంతా ప్రవేశికను పఠించారు. ప్రాథమిక హక్కులను గురించి, విధులను గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎం.యు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నకిలీ లీజ్ పత్రాలతో స్థలం కబ్జా

### ఎక్సైజ్ శాఖను బురిడీ కొట్టించి బార్ అండ్ రెస్టారెంట్కు అనుమతులు -దువ్వాడ పోలీసులను ఆశ్రయించిన వైజాగ్ ప్రొఫైల్ యజమాని -86వ వార్డు కార్పోరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు భార్య పద్మజపై ఫిర్యాదు -ఐపిసి 420,464,468,471 సెక్షన్ల కింద కేసులు నమోదు -దర్యాప్తు చేస్తున్న దువ్వాడ పోలీసులు

(విశాఖ క్రైమ్/గాజువాక - ప్రభాతవార్త)

ఆమె ప్రజలు ఎన్నుకోబడిన ఓ ప్రజాప్రతినిధి భార్య... కానీ ప్రజల అండగా నిలబడాల్సిన ఆమె ప్రజల స్థలాలనే కబ్జా చేయడం చర్చనీయాంశంగా మారింది. నకిలీ పత్రాలు సృష్టించి ఏకంగా రూ.7 కోట్ల విలువజేసే స్థలాన్ని కబ్జా చేసి అందులో బార్ అండ్ రెస్టారెంట్కు అనుమతులు తీసుకొచ్చారు.. ఈ కబ్జా వ్యవహారాన్ని ఆలస్యంగా గుర్తించిన స్థల యజమాని పోలీసులను ఆశ్రయించాడు. దీంతో ఆమెపై పలు సెక్షన్ల కింద పోలీసులు ఫోర్జరీ కేసు నమోదు చేసారు.. ఆమె ఎవరో కాదు 86వ వార్డు కార్పోరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు భార్య పద్మజ ప్రతిపక్ష పార్టీ టీడీపీ నుండి సస్పెండ్ కాబడిన 86వ వార్డు కార్పోరేటర్ లేళ్ళ కోటేశ్వరరావుపై పలు కబ్జా ఆరోపణలు లేకపోలేదు. తాజాగా అతని భార్య పద్మజ చేసిన ఫోర్జరీ వ్యవహారంలో కూడా ఇతని పాత్రే ఉందని విమర్శలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంతకీ 86వ వార్డు కార్పోరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు భార్య చేసిన ఫోర్జరీ ఏంటో తెలుసుకుందాం. వివరాలు ఇలా ఉన్నాయి వడ్లపూడి గ్రామం గ్రీన్సిటీ విల్లా నెం-28లో నివాసం ఉంటున్న వైజాగ్ ప్రొఫైల్ ప్రతినిధి బండి సురేష్ కుమార్కు దువ్వాడ పోలీస్టేషన్కు ఎదురుగా ప్రధాన రహదారికి దగ్గరలో సుమారు రూ.కోట్లు విలువజేసే 500 గజాల స్థలం ఉంది. ఈ స్థలంలో 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు భార్య పద్మజ నకిలీ పత్రాలను సృష్టించి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నుండి బార్ అండ్ రెస్టారెంట్కు అనుమతులు పొంది నిర్వహిస్తున్నారు. కబ్జా విషయాన్నీ ఆలస్యంగా గుర్తించిన స్థల యజమాని బండి సురేష్ కుమార్ తన స్థలాన్ని కాళీ చేయమని కోరగా తిరస్కరించారు. దీంతో బాధితుడు వైజాగ్ ప్రొఫైల్ ప్రతినిధి బండి సురేష్ కుమార్ ఈ ఏడాది ఏప్రిల్ 13న దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. దీనిపై పోలీసులు మీనమేషాలు లెక్కించడంతో బాధితుడు ఆ తర్వాత సెప్టెంబ్ 23న పోలీస్ కమిషనర్కు ఫిర్యాదు చేసాడు. దీంతో పాటు ఎక్సైజ్ శాఖను ఆశ్రయించారు. ఇదిలా ఉండగా లేళ్ళ కోటేశ్వరరావు భార్య పద్మజ నకిలీ పత్రాలతో కోర్టెక్కింది. ఈ మేరకు స్థల యజమాని ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేయగా విసుధీర్ అనే అధికారి తన సిబ్బందితో సెప్టెంబర్ 1తేదీనదర్యాప్తు చేపట్టి ఫోర్జరీ సంతకంతో బార్కు లైసెన్సును పొందినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు ఎక్సయిజ్ తెలియజేసారు. నివేధిక ఆధారంగా విశాఖ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమీషనర్ డి.ఎస్రీ కాంత్ రెడ్డి, 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు భార్య పద్మజ నిర్వహిస్తున్న శ్రీ దుర్గా రెస్టారెంట్ అండ్ బార్ లైసెన్సు రద్దు చేసి సీజ్ చేసారు. అయితే తిరిగి బార్ నిర్వాహనకు పద్మజ కోర్టునుంచి స్టేతీసుకురాగా అందులో సమర్పించిన పత్రాలు నకిలీవని తెలడంతో ఫిర్యాదు దారుడు న్యాయంకోసం దువ్వాడ పోలీసులను ఆశ్రయించాడు. స్థల యాజమాని బండి సురేష్ కుమార్ ఫిర్యాదు మేరకు ఐపిసి 420, 464,468, 471 తదితర సెక్షన్ల కింద దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసారు. దీనిపై పూర్తి దర్యాప్తు చేస్తున్నామని దువ్వాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు తెలిపారు.

### రాయల చెరువు

# పరిసరాలు పరిశీలించిన దామా

విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

జీవీఎంసీ 86వ వార్డు కూర్మన్నపాలెంలో గల రాయల్ చెరువు సమగ్ర అభివృద్ధికి నిరంతరం వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు, 86వ వార్డు వైసీపీ ఇంచార్జి దామా సుబ్బారావు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న విషయం విధితమే. దీనిలో భాగంగా శుక్రవారం చెరువు పరిసరాలను, వాకర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలు తెలుసుకొనే నిమిత్తం సుమారు రెండు గంటల పాటు వాకింగ్ ట్రాక్‌పై పర్యటించారు. ఈసందర్భంగా యుద్ధప్రతిపదికన కరెంట్ పునరుద్ధరణ, శానిటేషన్ వంటి సమస్యలు పరిష్కరించాలని జివిఎంసీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అసోసియేషన్ సభ్యుల సమక్షంలోనే ఎంపీ, ఎమ్మెల్యేలకు, అధికారులకు ఫోన్‌లోనే పూర్తి స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి విన్నవించడం జరిగింది. త్వరలో పర్యటనకు రావాలని అదేవిధంగా ఎంపీ నిధులు కేటాయించి అసోసియేషన్ అధ్యక్షులు బొండా యల్లాజీరావు, సెక్రటరీ కూటికుప్పల జనార్ధనరావు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ పట్నాయక్, గొప్ప రమణ రావు, భూపతిరాజు శ్రీనివాస్, ఉగ్రసేన రావు శ్రీనివాస్, భరత్ నారాయణరావు, రమణ, పెద్ద సంఖ్యలో వాకర్స్, తదితరులు పాల్గొన్నారు.

### ఎయు

# ఇన్‌ఛార్జి వీసీగా రెక్టార్ సమత

7వ పేజీ తరువాయి..

వీసీల ఎంపిక ఈ నెలాఖారులోగా ప్రభుత్వం సెర్చి కమిటీల ద్వారా పూర్తి చేయనున్నది. అయిదు యూనివర్శిటీల వీసీల పేర్లను ఒకేసారి ప్రకటించాలని ప్రభుత్వం యోచన. ఇందులోభాగంగా ఎయు వీసీ ఎంపికను సెర్చి కమిటీ పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. డిసెంబర్ మొదటి వారంలో ఎయుతోపాటు శ్రీ వెంకటేశ్వర, శ్రీకృష్ణదేవర, రాయలసీమ, ద్రవిడ యూనివర్శిటీల వీసీలను ప్రకటించనున్నారని సమాచారం. వీసీల ఎంపిక ప్రక్రియకు మరో పది రోజులు ఉండడంతో బీసీలు,ఓసీలు, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఆచార్యులు అధికార పార్టీ రాజకీయ నాయకులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

### పిల్లల భద్రత విషయంలో

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

జగదాంబ,నవంబర్ 24, ప్రభాతవార్త

బడి పిల్లల భద్రత విషయంలో జాగ్రత్తగా ఉండాలని,చిన్నపాటి నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లాకలెక్టర్ డా.ఎ.మల్లికార్జున హెచ్చరించారు. అన్ని పాఠశాలల్లో భద్రతాప్రమాణాలు పాటించాలని,సంబంధిత చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాకవిద్యాశాఖ ఆధ్వర్యంలో స్తానిక అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలోని ఆడిటోరియంలో శుక్రవారం జరిగినస్కూల్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన బడిపిల్లల ఆటోప్రమాదం తనను తీవ్రంగా కలిచివేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకూడదని కోరుకుంటున్నానన్నారు. బడికి వచ్చేపిల్లల ప్రయాణ సాదనాలపై ఆయా పాఠశాలల యాజమాన్యాలు తప్పకుండా అవగాహనకలిగి ఉండాలన్నారు వారు ఇంటింకి క్షేమంగా చేరుకునేవరకు యాజమాన్యాలే భాధ్యత తీసుకోవాలన్నారు. పిల్లల భద్రత విషయంలోచిన్నపాటి నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదని, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఒక్క చిన్న ఫిర్యాదు కూడా రాకుండా ఆయా యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని, అన్ని రకా నిబంధనలు తుచ తప్పకుండా పాటించాలని చెప్పారు. ఈ సమావేశంలో చెప్పిన అన్ని విషయాలను పాఠశాల యాజమాన్యాలు ఆచరించాలని,భవిష్యత్‌లో తప్పులు జరిగితే గనుక లైసెన్స్ రద్దుచేస్తామని హెచ్చరించారు.

**జిల్లా ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని చర్యలు చేపట్టండి:**

రానున్న రోజుల్లో విశాఖప్నం జిల్లాకు ప్రాముఖ్యత చాలా పెరుగుతుందని అందరిదృష్టి జిల్లాపై ఉందని,కావున విద్యాసంస్తల నిర్వహణలో, ప్రమాణాలు పాటించాలని సూచించారు.పాఠశాలల్లో డెంగీ కిట్లను అందుబాటులో ఉంచాలని, పాతభవనాలు ఉంటే తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

**వాహన డ్రైవర్ల బ్యాక్‌గ్రౌండ్ తెల్సుకోవాలి:**

పిల్లల్ని పాఠశాలకు తీసుకొచ్చే వాహనడ్రైవర్ల బ్యాక్‌గ్రౌండ్ తెల్సుకోవాలని వారి స్థితిగతులను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. వారి అలవాట్లపై దృష్టిసారించాలన్నారు. డ్రైవర్లకువైద్య పరీక్షలు చేయించాలని, వారి మానసిక, శారీరక ఆరోగ్యంపై శ్రద్ద తీసుకోవాలని సూచించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణలో అందరూభాగస్వామ్యం కావాలి:డిసిపి**

రోడ్డుప్రమాదాల నివారణ కేవం పోలీస్‌ల భాధ్యత మాత్రమే కాదని, అందరూ భాగస్వామ్యం వహించాలని భాధ్యతగా ఉండాలని డిసిపి కె.శ్రీనివాసరావు సూచించారు. రోడ్డుభద్రతపై,ప్రమాదాల నివారణప ఆయన పలు సూచనలు చేసారు.'సేవ్ ఆటో సేవ్ చైల్డ్' నినాదం అనుసరించాలని చెప్పారు.ట్రాఫిక్ నిబంధనలు తు.చ.తప్పకుండా పాటించాలని, హెల్మెట్ ధరించాలనిసూచించారు.ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు, ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్నారనే వచ్చా...

విశాఖసిటీ, నవంబర్ 24, ప్రభాతవార్త

నేను ఎప్పుడూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేయలేదు.చేయను కూడా .ఎప్పుడూ అలా చూడలేదు. అందరినీ నా కుటుంబ సభ్యులు అని భావించి వచ్చానని అని రాష్ట్ర జనసేనపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. శుక్రవారం ఆయన నగరానికి చేరుకుని మత్స్యకారులకు జనసేన భరోసా పేరుతో అగ్నిప్రమాద బాధితులకు సుమారు 30 లక్షల రూపాయలు ఆర్ధిక సహాయం అందించారు. ముందుగా ఆయన జెట్టీ వద్దకు చేరుకొని అక్కడ కాలిన బోటులను పరిశీలిచి బాధితులను పరామర్శించి ఏవిధంగా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన టౌన్ హాల్ వద్ద రోడ్డు పై ఏర్పాటు చేసిన సభా స్థలానికి చేరుకున్నారు. అక్కడ 49 మంది బాధితులకు ఆయన చెక్కులు పంపిణీ చేసారు. అనంతరం పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ బోట్లు దగ్ధం అయిన విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే ఎంతో బాధ కలిగిందని కష్టం వస్తే పవన్‌కళ్యాణ్ ఉన్నాడు, జనసైనికులు ఉన్నారు అని ఆయన చెప్పారు. సాటి మనిషికి కష్టం వచ్చినప్పుడు ఎవరైనా ఉన్నారు అనే భావన కొంత ధైర్యం ఉంటుందని ఆయన తెలిపారు. మీ కష్టాలలో కన్నీళ్లలో తాను తోడుగా ఉంటానని కౌలు రైతులకు ఇచ్చానని , ఇప్పుడు సుమారు 30 లక్షల రూపాయలు బోటు బాధితులకు అందించామని వాళ్ళ కష్టాలు పూర్తిగా తీర్చానని నేను నమ్మను కష్టం వస్తే పవన్ కళ్యాణ్ ఉన్నారు, జనసైనికులు ఉన్నారు, వీర మహిళలు ఉన్నారు అనే ధైర్యం అందరికీ ఇవ్వడమే అని అన్నారు. హార్బర్ హుద్‌హుద్ తుఫాన్ సమయంలో వచ్చా అప్పుడు మీ కష్టాలు చూసానని ఆవేదన వ్యక్తం చేసారు. 1976 లో ప్రారంభించిన హార్బర్ లో సుమారు 700 ల మరబోట్లుకి సుమారు ఐదు వేల నుండి పది వేల మంది వ్యాపారులు చేస్తూ వస్తున్నారని మన ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 16వేల కోట్లు రూపాయలు మత్స్య సంపద ప్రభుత్వ ఖజానాకు పంపుతున్నారని చెప్పారు. 974 కిలో మీటర్లు తీర ప్రాంతం ఉండని ఏ ప్రభుత్వం ఎప్పుడూ మిమ్మల్ని ఓటు బ్యాంకుగా చూసారని కుటుంబ సభ్యులలాగే చూసాని ఆయన స్పష్టం చేసారు. మీరు కష్టాల్లో ఉంటే నేను ఏమి చేయగలను అని ఆలోచిస్తానని వస్తే భవిష్యత్తులో ఓట్లు వస్తాయని రాను అని ఆటువంటి వ్యక్తిని కాదని కష్టాల్లో ఉన్నారు అండగా నిలబడతానని ఆయన తెలియజేసారు. గత కొద్ది రోజులుగా తెలంగాణా రాష్ట్రంలో బిజేపితో కలసి జనసేన పోటీ చేస్తున్నారని అక్కడ క్యాంపెన్ కూడా ఆపుకొని వచ్చానని తెలిపారు. ఇన్ని బోట్లు కాలిపోయి కోట్లు రూపాయలు నష్టం జరిగింది దాదాపు 700 ల బోట్లు ఉన్న అక్కడ సరైన సదుపాయాలు ఉండాలని ఆయన తెలిపారు. మత్స్యకార సోదరులు చెప్పారు ఎంతో కష్టపడి కొనుక్కొని మని ఇప్పుడు ఏమిచేయాలో అని ఆవేదన చెందారని ఆయన తెలిపారు. గత మూడు నాలుగు సంవత్సరాలలో ఇక్కడ రౌడీ యిజం పెరిగిపోయి ఒక వందరూపాయలు జేబులో పెట్టుకొని వెళ్తుంటే వాళ్ళుపై దాడిచేసి లాక్కోవడం , మహిళలపై దాడులు ఎక్కువ అయ్యాయని రాత్రి ఈ ప్రాంతం అంతా చీకటిగా ఉంటుందని మత్స్యకారులు చెప్పినట్లు తెలిపారు. గత మూడు .నాలుగు సంవత్సరాలుగా రౌడీమూకలు పెరిగిపోయాయని హార్బర్‌లో ఏవిధంగా పెరిగి పోయిందో ఆంధ్రప్రదేశ్ కూడా రౌడీమూకలు పెరిగిపోయాయని వారు రాజ్యం పాలిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మత్స్యకార సోదరులు అందరికీ ఒకే చెప్పుతున్నాను మీకు ఆరు నెలలు చెప్పాను రెండు నెలలు అయిపోయింది నాలుగు నెలలు తరువాత ఇక్కడ భద్రత లేదు హార్బర్‌ను తయారు చేస్తానని అన్నారు. వైసీపీని ఎదుర్కోవటానికి టీడీపీ తో పొత్తుకు వెళ్తున్నామని ఎక్కడా ఛాన్స్ తీసుకోకూడదని ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎంత బలం ఉన్న గానీ గెలిచామా 25 వేల మెజారిటీ తో గెలిచామా 50 వేల ఓట్లు తొలిగించారని ఆయన తెలిపారు. ఇక్కడ మెరైన్ పోలీసింగ్ ఏర్పాటు చేసి ప్రతీ మత్స్యకార మహిళలకి భద్రత కల్పిస్తామని ఆయన అన్నారు. మత్స్యకార కులాలు అన్నికూడా రాష్ట్రప్రభుత్వానికి సహాయం అందిస్తున్నారు ఇప్పుడు మీకు ఏమి చేస్తారని ఆయన ప్రశ్నించారు. నేను మనుషుడను మీకు వచ్చానని అంటే నేను ఇచ్చిన 50 వేలు మీకు సరిపోదు అని నాకు తెలుసు కానీ నేను ప్రకటిస్తే కానీ ప్రభుత్వం లో చలనం రాదని కూలంతో గుచ్చేదంకే ఈ ప్రయత్నం చేసానని మీకోసం మాట్లాడే కుటుంబ సభ్యుడు ఒకడు కావాలని ఆయన తెలిపారు. గుజరాత్ , కేరళలాగా మన జెట్టీ మనమే నిర్మించుకుందామని ఇది రూపాయిపావలా ప్రభుత్వమని ఎద్దేవా చేసారు. జగన్ అధికారంలోకి రాకముందు ఈ జెట్టీని ఆధునీకరణ చేస్తామని చెప్పారని ఇప్పటి వరకూ కనీసం విద్యుత్ దీపాలు కూడా ఏర్పాటు చేయలేదని ఆయన దుయ్యబట్టారు. భద్రత లేదు మరోసారి వైసీపీని నమ్ముకుంటే రేపో మీరే నిర్ణయించుకోండి.

తీర ప్రాంతాలలో జెట్టీలను నిర్మిస్తామని చెప్పారు. ఇప్పటి వరకూ ఎన్ని నిర్మించారు మత్స్యకార నాయకులు జెట్టీలు లాంటివి చేయ్యండి కేంద్రానికి వచ్చిన బడ్జెట్ ఏమి చేసారో ప్రశ్నించండి అని పిలుపు నిచ్చారు.మత్స్యకార సంఘాల సొమ్ములు కూడా జగనన్ ఈ ప్రాజెక్టులో ఉన్నాయి మీ దగ్గర కు వచ్చిన వైసీపీ నాయకులకు ప్రశ్నించండి. ఆం ధ్రకు రావాలంటే అడ్డంకులు పెడతారు నేను వస్తానని అని చెప్పినా ఎందుకు భయపడుతారు. ఉన్న రాజ్యాధికారాలు సరిపోవా అన్నట్లు 450 కోట్లు రూపాయలతో భవనాలు నిర్మించుకుంటున్నారు ఆసొమ్ములు పెడితే పది వేల కుటుంబాలు బాగుపడతాయని ఆయన తెలిపారు.

# వైజాగ్ మీకు ఏం అన్యాయం చేసింది?

7వ పేజీ తరువాయి..

గుర్తించాలని వైఖరి మార్చుకోవాలని కోరారు.

**ఎందుకంత అక్కసు?**

విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలు తరలింపునకు సంబందించి నిన్న ప్రభుత్వం జీఓ జారీ చేసింది శాఖలకు నగరంలో భవనాల కేటాయింపును అందులో వివరించారు. దీనిపై ఉత్తరాంధ్ర బిడ్డగా ఈ ప్రాంత ప్రజలందరి తరపున సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అయితే దీనిపై ఎల్లో మీడియా మాత్రం నిన్నటి నుంచి విషం కక్కుతోంది ఉత్తరాంధ్ర అసలు ఈ రాష్ట్రంలో లేనట్లు, ఈ ప్రాంతంపై అక్కసు వెళ్లగక్కుతోంది. రాష్ట్రానికి పొలిటికల్ టూరిస్టుగా వచ్చి పోతున్న చంద్రబాబు కానీ ఆయన కుమారుడు కానీ దత్తపుత్రుడు కానీ, టీడీపీ అనుకూల మీడియా కానీ అందరూ ఈ ప్రాంతానికి ప్రభుత్వ కార్యాలయాలు ఎలా తరలిస్తారని బాధ పడుతున్నారు. ఈ ప్రాంతంపై కోపం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు రాజమండ్రి జైలులో ఉన్నప్పుడు తప్ప ఈ నాలుగున్నర ఏళ్లలో ఏనాడైనా 50రోజుల రాష్ట్రంలో ఉన్నారా?

**అదే కదా మీ భయం?**

చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు కానీ ఓడిపోయిన తర్వాత కూడా ఇక్కడ కేవలం గెస్టుగానే ఉన్నారు. తప్ప ఏనాడు ఈ ప్రాంతాన్ని ఓన్ చేసుకోలేదు. ఆయన సొంత ఇల్లు కూడా హైదరాబాద్ లోనే ఉంది ఓడిపోయిన తర్వాత మొత్తం ఆయన అక్కడే ఉంటున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా తీసుకున్న నిర్ణయాన్ని చంద్రబాబుకానీ, ఆయన అనుకూల మీడియా కానీ ఒప్పుకోవడం లేదు. కేవలం గ్రాఫిక్స్ లో చూపిన అమరావతి నుంచే పరిపాలన సాగాలని చంద్రబాబు కోరుకుంటున్నారు ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ విశాఖకు తరలిస్తే అమరావతిలో తమ భూములను విలువ పడిపోతుందని చంద్రబాబు భయం ఆందోళన తమ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నష్టపోతామని భయం. అదే వారిలో బాధ అదే కనిపిస్తోంది.

**ఇక్కడి వారు మిమ్మల్ని క్షమించరు:**

ప్రభుత్వ నిర్ణయం వల్ల ఈ ప్రాంతం బాగా వెనుకబడి ఉన్న ఉత్తరాంధ్ర కూడా బాగు పడుతుందని కానీ శక్తివంతమైన నగరంగా విశాఖ అభివృద్ధి చెందుతుందని కనీస ఆలోచన చేయడం లేదు ఇది బాధాకరం విశాఖ పేరు ఎత్తినా, అక్కడి నుంచి పరిపాలన చేస్తామని చెప్పినా సరే, ఈ ప్రాంతంపై చంద్రబాబు ఆయన కుమార్డు ఈ ప్రాంతంపై విషం కక్కుతున్నారు. చివరకు ఇదే ప్రాంతానికి చెందిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కూడా ప్రభుత్వం నిర్ణయాన్ని తప్పు పట్టడం సరికాదు దీనిని ఇక్కడి ప్రజలు క్షమించరు. సీఎం నిర్ణయం ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేస్తుంది. అయినా వారు వ్యతిరేకించడ ంఏమాత్రం సరికాదు నిజానికి ప్రభుత్వ నిర్ణయాన్ని ఇక్కడి ప్రజలంతా ఆమోదిస్తున్నారు. అయినా ఇక్కడ విశాఖలో కార్యాలయాలు ఎలా పెడతారని ప్రధాన విపక్షం ప్రశ్నిస్తోంది.

**ప్రశ్నంచే హక్కు మీకు లేదా:**

మీ మాదిరగా జగన్ హైదరాబాద్ లో ఉండడం లేదు కదా? రాష్ట్రంలోనే ఉంటున్నారు. విజయవాడ నుంచి విశాఖ వస్తామని చెబుతున్నారు. కాబట్టి ఆయన నిర్ణయాన్ని ప్రశ్నించే హక్కు మీకు లేదా సీఎం ఎక్కడి నుంచైనా పరిపాలించవచ్చు దాన్ని ఆపే శక్తి ఎవరికి లేదు. దీన్ని అందరూ గుర్తించాలి కాబట్టి ఎల్లో మీడియాలో దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు. నిజానికి ఉత్తరాంధ్రతో పాటు ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాలకు విశాఖ సెంటర్ హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో విశాఖ కు గుర్తింపు ఉంది. నాడు ఉమ్మడి రాష్ట్రంలో మహానేత వైయస్సార్ విశాఖను ఎంతో అభివృద్ధి చేశారు.

**అవి ప్రభుత్వ భవనాలు తప్పేమిటి:**

నగరంలోని మిలేనియం టవర్స్‌లో ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు కేటాయిస్తే అక్కడ ఐటీ పరిశ్రమలు రావని రాయడం దారుణం అది 2లక్షల చదరపు అడుగుల్లో కట్టిన భవనం అది ప్రభుత్వానిది అక్కడ ప్రభుత్వ కారా ్యలయాలు పెడితే తప్పేమిటి? ప్రభుత్వ నిర్ణయం వల్ల, విశాఖకు ఐటీ పరిశ్రమల రావా? ఏమిటా రాతలు? విశాఖ మీకు ఏం అన్యాయం చేసింది? ఎందుకా విమర్శలు అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారు. మీరు మాత్రం అదే పనిగా విషం చిమ్ముతున్నారు.

**వాటిని మేనిఫెస్టోలో పెట్టగలరా?**

ప్రజలకు మరింత చేరువలో సేవలందించేందుకు గ్రామ వార్డు సచివాలయాలు ఏర్పాటు చేశాం పరిపాలన సౌలభ్యం కోసం 13జిల్లాలను 26జిల్లాలు చేశాం దానికి అనుగుణంగా అధికారులు పెరిగారు దీనివల్ల ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైంది. అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారు. ఇకనైనా వాస్తవాలు గుర్తించండి. 72గంటల్లోనే ఆదుకున్నాం: ఎక్కడ ఏం జిరిగినా వేగంగా స్పందిస్తున్నాం ఇక్కడ ఫిషింగ హార్బర్‌లో బోట్లు తగలబడితే మూడు రోజుల్లోనే చొరవ చూపి దాదాపు రూ. 7.5కోట్లు ఇచ్చాం దాదాపు 49మంది పడవల యజమానులు, వాటిపై ఆధారపడిన మరో 450మందికి కూడా ఆర్ధిక సాయం చేశాం గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు హుద్‌హుద్ తిత్లీ తుపానుల్లో నష్టపోయిన బోటు యజమానులకు ఏ మాత్రం చేయలేదు గత ప్రభుత్వం హాయంలో జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని అనుకుంటున్నాం దీనిపై నిర్ణయం తీసుకోబోతున్నాం ఆవిధంగా మేము వేగంగా స్పందించి ఒక నష్టం జరిగితే కేవలం 72గంటల్లోనే 80శాతం ఆర్ధిక సాయం చేస్తే దాన్ని కూడా రాజకీయంచేస్తున్నారన్నారు. మత్స్యకారులకు అండగా నిలబడి వారు ఊహించిన దాని కంటే ఎక్కవే సీఎం ఇచ్చారు.

**మత్స్యకారులకు భరోసా అండ:**

ఇవాళ దత్తపుత్రుడు వస్తున్నాడు ఆయన రూ. 50వేలు ఇస్తాడట, మళ్లీ టీడీపీ వారొచ్చి లక్ష ఇస్తారట నిజానికి బోట్లు తగలబడితే పూర్తిస్థాయిలో మత్స్యకారులకు అండగా నిలబడిన సీఎం వారు ఊహించిన దాని కంటే ఎక్కువగా ఇచ్చారు. మరోవైపు నిన్నటి వరకు తెలంగాణలో ఇక్కడి వారిని రాష్ట్రాన్ని తిట్టిన వ్యక్తి, ఏ ముఖం పెట్టుకుని ఇక్కడికి వస్తున్నాడో తెలియదు. ఏదైమైనా సీఎం రాష్ట్రంలోని మత్స్యకారులను పూర్తి భరోసా ఇచ్చారు. వారిని ఆదుకున్నారు. వారికి మనోధైర్యం ఇచ్చారు. ఇందుకు సీఎంకి మరోసారి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు.

# విశాఖ నుంచి పాలనకు కీలక అడుగు

7వ పేజీ తరువాయి..

వయసు నిబంధలను పెట్టిందన్నారు. అయితే ఈ పథకాలకు టెన్త్ ఉత్తీర్ణత, కనీస వయస్సు నిబంధనలు పలువురు ప్రశ్నించారని, ఆ షరతులతో బాల్యవివాహాలకు అడ్డుకట్టతోపాటు ఉన్నత చదవులకు ఊతం లభిస్తుందనే పవిత్రమైన ఉద్దేశమన్నారు. ఈ పథకం కింద ప్రభుత్వం 81.64.55.000 విడుదల చేసిందన్నారు. డీప్ ఫేక్ వీడియోలను ఆపడానికి కొత్త చట్టాన్ని రూపొందించే ప్రతిపాదనకు తాను మద్దతు ఇస్తున్నానని, తప్పుడు, అసభ్యకర, అభ్యంతకర వీడియోలు తీసే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. డీప్‌ఫేక్ వీడియోలపై కఠినచట్టాలు అవసరమని, సాంకేతికత, దానిని సృష్టించగల సామర్థ్యం పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉండడం బాధాకరమన్నారు. ఈ సాంకేతికత నిరంతరం దుర్వినియోగమవుతుందన్నారు. దీన్ని అరికట్టేందుకు చట్టం చేసి అమలుచేయాలని పేర్కొన్నారు.

# చరిత్ర సృష్టించిన ప్రాంగణం ప్రారంభించడం సంతోషం

ఏయూ, నవంబర్ 24, ప్రభాతవార్త

చరిత్ర సృష్టించిన కళా ప్రాంగణాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని సినీ నటుడు నాగార్జున అన్నారు. ఏయూలో ఆధునీకరించిన అస్కిన్ స్క్వేర్ ఆరుబయలు రంగస్థలాన్ని శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కళావేదిక చరిత్ర తెలుసుకుంటే ఎంతో సంతోషం కలుగుతోందన్నారు. నేను భవిష్యత్తులో ఇక్కడ సినిమా చిత్రీకరణకు వస్తానన్నారు. ఈ వేదిక నుంచి భవిష్యత్తులో ఎందరో కళాకారులు పుడతారన్నారు. ఇంతటి ప్రేమాభిమానాలు పంచుతున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఏయూ హిందీ విభాగం గౌరవ అచార్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ మహోన్నత సంస్కారం కలిగిన వ్యక్తిగా అకినేని నాగేశ్వరరావు నిలుస్తారన్నారు. తాను సొంత ఇంటిని కొనుక్కోకుండా గుడివాడ కళాశాలకు రూ.లక్ష విరాళం ఇవ్వడం ఏయూకు రూ. 25వేలు విరాళం ఇవ్వడం జరిగిందని వివరించారు. ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సూచించిన విధంగా నూతన విద్య విధానానికి అనుగుణంగా విద్యార్థులకు ఓపెన్ ఎలక్టివ్స్‌గా సంగీతం గానం నృతం చిత్రలేఖనం నటన కోర్సులను అందించడం జరుగుతుందన్నారు. నేటి నుంచి ఈ ప్రాంగణాన్ని నామమాత్రము రుసుముతో సాంస్కృతిక కార్యక్రమాలకు అందిస్తామన్నారు. హీరో అక్కినేని అఖిల్, నాగార్జునసోదరి సుశీల ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్ రెక్టార్ ఆచార్య కె సమత తదితరులు పాల్గొన్నారు ఏయూ సెయింట్ లూక్స్ ఆడియో ఇంజనీరింగ్ కోర్సుల పోస్టర్‌ను నాగార్జున అవిష్కరించారు. ఈసందర్భంగా సినీ గాయకుడు ధనుంజయ్ నాగార్జున నటించిన పలు చిత్రాలలో గీతాలను ఆలపించి అలరించారు సినీ నటుల ఆగమనంతో పెద్దసంఖ్యలో విద్యార్థులు ప్రాంగణంలో సందడి చేశారు. వారితో ఫోటోలు తీసుకువడానికి యువతీ యువకులు పోటీపడ్డారు. పండుగ వాతావరణం వర్సిటీలో కనిపించింది.

# ఏపీ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం అని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు కొనియాడారు. ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలు వార్డులలో నిర్వహించారు 26వ వార్డు ఇంచార్జి పీలా వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో 26వ వార్డు సచివాలయం పరిధి శాంతిపురం లాల్ బహుదూర్ శాస్త్రి పార్క్ వద్ద స్టాండింగ్ కమిటీ మెంబర కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో 47వార్డు సచివాలయం పరిధి అంబేద్కర్ ఎస్టేట్‌లోను 48వ వార్డు ఇంచార్జి నీలి రవి ఆధ్వర్యంలో 48వార్డులో సచివాలయం పరిధి ఇందిరానగర్ 3 హైవేసర్వీసు రోడ్డులో స్టాండింగ్ కమిటీ మెంబర్ చల్లా రజిని ఆధ్వర్యంలో 54వ వార్డు సచివాలయం పరిధి కంచరపాలెం రైతు బజార్ వెనుకాల ఏఎస్ఓ ఆఫీసు ముందు ఏపీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు పాల్గొని ముందుగా సచివాలయం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి పనులు వివరాలు బోర్డు ఓపినింగ్ చేసి అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూ చా తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయుకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాని ఏపీ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. డిప్యూటీ మేయర్ పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారావు మాస్టర్ ఏపిడిలు దుర్గాప్రసాద్ పద్మావతి, జెసిఎస్ మండల కన్వీనర్లు బులుసు జగదీష్ అమర్‌రెడ్డి వసంతల అప్పారావు 26, 47, 48, 54 వార్డు నేతలు చిరంజీవి, నవాబ్, గంద్రేటి రవి సుకుమార్, విజయ్, రమణమ్మ, పద్మా శేషు, అమ్మాజి సుశీల, ఫరూకి, రమాదేవి, ప్రకాష్, విజయలక్ష్మి, రాఘవులు, సురేష్, కృపా, ముక్క, రమణ పాల్గొన్నారు.

# రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి

రాజవొమ్మంగి, నవంబరు 24, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అద్యక్షతన జరిగింది. సచివాలయంలో ముందుగా ఈ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమంపై రూపొందించిన డిస్‌ప్లేను మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ ప్రారంబించారు. వైయస్ఆర్ పార్టీ జెండాను రామకృష్ణ ఎగురవేసారు. ఇంటింటికీ వెళ్ళి ఇప్పటివరకూ ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధిని వివరించారు. పథకాలు నేరుగా వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమచేసిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని రామకృష్ణ అన్నారు. ఈకార్యక్రమంలో శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, ఉపసర్పంచ్ లోతా దుర్గ, శింగిరెడ్డి రవి, దొంగర శ్రీనివాస్, గుండిబిల్లి చంద్రకుమార్, బొడ్డు విజయకుమార్, బదిరెడ్డి శ్రీధర్, బచ్చలి బేబి, ముంగారి పొన్నాలు, పెద్దాడ చిన్న సూరిబాబు, వార్డుమెంబర్లు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

# సచివాలయంలో ఆధార్ మేళా

### జిల్లామార్పు, రెన్యూవల్ అన్ని సేవలు : యంపిడిఓ యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, నవంబరు 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజ వొమ్మంగి మండలం జెడ్డంగి సచివాల యంలో ఆధార్‌మేళా కార్యక్రమం వారం రోజులు పాటు జరుగుతుందని యంపిడి ఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. గతంలో ఉన్న ఆధార్‌కార్డును ప్రతీ ఒక్కరూ క్రొత్తగా రెన్యూవల్ చేయించుకోవాలన్నారు. బ్యాంకు పాస్‌బుక్, రేషన్ కార్డు,పాన్‌కార్డు, ఓటరుకార్డు, హెల్త్‌కార్డు, ఉపాధిహామీ జాబ్‌కార్డు ఏదైనా వివరాలు కావాలన్నారు. కొత్తగా ఆధార్ కార్డుకు జననద్రువపత్రం కావాలన్నారు. ఆధార్‌కార్డులో జిల్లామార్పుకు జిల్లామారిన కులద్రువపత్రం, కలర్ ఓటరు కార్డు, డిప్యూటీ తహాశీల్ధారు, పంచాయతీ కార్యదర్శి సంతకం కావాలని ఆధార్ సిబ్బంది శ్రీనివాస్ తెలిపారు. ఆధార్ రెన్యూవల్‌కు రూ.100లు, జిల్లా, ఫోన్ నెంబరు రెండింటికీ మార్పుకు రూ.100లు, ఒక్క ఫోన్ నెంబరు చేర్పుకు రూ.100లు కనీస రుసుం అని శ్రీనివాస్ అన్నారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ ధనుంజయ్ గనోరే వారి ప్రోత్సాహంతో ఈఆధార్ మేళా జరుగుతుందన్నారు. ఇప్పటికే కింద్ర, లబ్బర్తి, వాతంగి, బడదనాంపల్లి, చికిలింత, వంచంగి, గడుఒకుర్తి, చెరుకుంపాలెంలో ఆధార్ సేవలను ప్రజలకు వినియోగించుకొని మార్పు చేసుకున్నట్లు శ్రీనివాస్ అన్నారు.

# బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

రాజవొమ్మంగి, నవంబరు 24, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంనచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వంచంగి పంచాయతీలో శుక్రవారం టిడిపి, జనసేన పార్టీలు సంయుక్తంగా బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జనసేన మండల అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు ఆద్వర్యంలో బలిజిపాడు, చేనుమకాలు, వంచంగి, జి.కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టిడిపి పార్టీ చేసే సంక్షేమ పథకాలను ఇంటింటా పెద్దిరాజు, త్రిమూర్తులు (కేబుల్ మూర్తి) అవగాహన కల్పించారు. ఏటా రైతుకు రూ.20 వేలు, 20 లక్షలు మంది నిరుద్యోగులకు ఉపాధి, నిరుద్యోగ భృతిలో నెలకు రూ.3వేలు, ఇంటింటికీ మంచినీళ్ళు కొళాయిలు, బిసిల రక్షణకు ప్రత్యే చట్టం వంటి అంశాలను వివరించారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల జనసేన అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, టిడిపి నేతలు జెట్టి మధు, కొప్పిలి శ్రీనివాసరెడ్డి, కాకర శంకురమయ్య, వూర వీరభద్రరావు, రెడ్డి రమణ, కొచ్చా రాంబాబు, జనుమూరి రాజబాబు, జర్తా బాబూరావు, కోటంశెట్టి సత్తిబాబు, సుంకర వీరభద్రరావు, కాకర వెంకటేశ్వరరావు, హరికృష్ణ, జనసేన నేతలు కొచ్చా లోకేష్, జర్తా సత్తిబాబు, ఆవూరి హరి, గోవిందు నరసింహామూర్తి, పల్లి చిట్టిబాబు, పోకల మల్లికాసులు, బద్రి పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

రాజవొమ్మంగి, నవంబరు 24, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయతీ జి.కె.వీధిలో రూ.5 లక్షలు రాజవొమ్మంగి జెడ్‌పిటిసి నిధులుతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన పూజా కార్యక్రమాన్ని యంపి టిసి కానెం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ శుక్రవారం నిర్వహించారు. 600 మీటర్లు పొడవు, 5మీటర్లు వెడల్పుతో ఈరోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని యంపిటిసి అచ్చియ్యమ్మ అన్నారు. ఈకార్యక్రమంలో జడ్డంగి యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ, అంకం రవికుమార్, వీరమళ్ళ సత్యనారాయణ, జి.కె.వీధి గ్రామస్థులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు తథ్యం

### -మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

అగనంపూడి, నవంబర్ 24, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం 85వ వార్డు నిర్వాసిత కాలనీ బొర్రమాం బ దిబ్బలపాలెం లో వార్డు అధ్యక్షులు కర్రి దశేంద్ర ఆధ్వర్యం లో అగనం పూడి ఆరాధ్య దేవత బొర్రమాంబ ఆలయంలో పూజలు చేసి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ నిర్వహించిన కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిధులుగా హాజరయి 85వ వార్డులో ఇంటింటికి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేస్తూ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈసందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడు నెలల్లో వైసీపీ జనసేన ఉమ్మడి ప్రభుత ్వమని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి చేసే దుబారా ఖర్చునే ఆదా చేసి ప్రజలకు సంక్షేమాన్ని అభివృద్ధినిసమపరిపాలనతో అందిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో గంతకోరు అప్పారావు ప్రధాన కార్యదర్శి విందుల రాజు, కరణం సత్యారావు, శీరంశెట్టి బాబ్జి, ఈగల పోలినాయుడు బలిరెడ్డి సత్యనారాయణ, మాడిశ వెంకటరావు, డొక్కా రమేష్, పొన్నగంటి వెంకటరమణ ఉరికూటి రామనాయుడు, ఉరికూటి రాజు,ఈగల కన్నారావు, ముచ్చురాజు చందు రమేష్, పలక అచ్చుత్ గజ్జల నూకరాజు, పచారి రాము, వడ్డాది శ్రీను, సింగిడి సింహాచలం గీతా అన్నపూర్ణ, సిమి మ్మటి సింహాచలం, కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సాగరతీరాన వైభవంగా శ్రీవిష్ణుహారతి

జగదాంబ, నవంబర్ 24, ప్రభాతవార్త



గురుకొండవీటి జ్యోతిర్మయి సెంట్రల్ ట్రస్టు హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో విశాఖసాగరతీరాన కార్తీక మాసం క్షీరాబ్ధి ద్వాదశి సందర్భం గా శ్రీవిష్ణు హారతిని వైభవంగా నిర్వహించారు. ముందుగా ముఖ గాయని అమ్మగురు కొండవీటి జ్యోతిర్మయి శ్రీకాళీమాత ఆలయం నుండి మంగళధ్వని వేదమంత్రాలతో కోలాటములతో భక్తజనసందోహంతో సాగర రానికి చేరుకున్నారు. అనంతరం సాగరుని తనయ లక్ష్మీదేవికి పంచామృతాలు, పసుపు కుంకుమలు, పుష్పములు సమర్పించి అర్చన నిర్వహిచి సాగరుని సాక్షిగా శ్రీవిష్ణుహారతి సమర్పించారు.కార్యక్రమం అనంతరం శ్రీకాళీమాత అమ్మఎరి దేవాలయంలో గల వేదికపై ఐదుగురు రైతు దంపతులనుఘనంగా సతరించి చేనేత వస్త్రాతలను అందచేసారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ భగవంతుని దయవలన మనందరం జీవిస్తున్నామని, ముఖ్యగా దేశానికి సర్వజనావళికి వెన్నెముకగా నిలిచిన రైతులను సత్కరించి వారి నిస్వార్థ సేవలను కొనియాడదారు. అనంతరం జ్యోతిర్మయి భక్తులందరిచేత సామూహికంగా భగవన్నామ సంకీర్తన చేయించారు.ఈ కార్యక్రమంలో గురుకొండవీటి జ్యోతిర్మయిసెంట్రల్ ట్రస్ట్ సభ్యులు కెవి చలపతిరావు, డాక్టర్ కె.రామారావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, పి.మోహన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు జగన్మోహన్ రెడ్డి ఎందుకు ముఖ్యమంత్రి కావాలి కార్యక్రమం



పెదబయలు, నవంబర్ 24, ప్రభాతవార్త

పెదబయలు మండలం రుడాకొట్టా సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్మోహన్ రెడ్డి ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమానికి మండల పార్టీ మండల అధ్యక్షులు వంతాల ఆనందరావు, మండల జెసిస్ కన్వినర్ గంపరాయి అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రూడా కొట్టా పరసరళ గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ఆంధ్రప్రదేశ్‌కు జగన్మోహన్ రెడ్డి ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అన్ని వివరించారు. సర్పంచ్ కాంతారి సురేష్ కుమార్ పెదబయలు మండల వైస్ ఎంపీపీ కొర్రా రాజుబాబు జడ్పీటీసీ సభ్యులు కూడా బోంజుబాబు ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ వనాలభ సన్యాసి మాజీ ఎంపీపీ సళంగి ఉమామహేశ్వరావు మాజీ జడ్పీటీసీ సభ్యులు కొంట్టా సూర్యనారాయణ పెదబయలు మండల పోలింగ్ భూత్ కన్వీనర్ కొర్రా కనకరాజు వైఎస్సార్సీపీ సేవాదళ్ అధ్యక్షులు బోండా అప్పలరాజు జామిగూడ సచివాలయం కన్వినర్ జర్సింగి రామానాయుడు రుడాకొట్టా సచివాలయం కన్వీనర్ సందడి ఆనందరావు సిగోయి బాలకుమారి సింగోయి సింహాచలం వార్డు మెంబర్స్ జోతి మాజీ వైస్ సర్పంచ్ గాలేల దామోదరామ్ వాడే కృష్ణారావు పాల్గొన్నారు.

## పనసపుట్టులో శిశువు మృతి



హుకుంపేట, నవంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని పాతకోట పంచాయతీ పనసపుటు గ్రామంలో గల్లుంగు సంజీవరావు, సన్నమ్మ దంపతులకు చెందిన రెండున్నర నెలల బాబు గురువారం రాత్రి మృతి చెందినట్లు బాధిత తల్లిదండ్రులు తెలిపారు. ఆరోగ్యంగానే ఉంటు జలుబు దగ్గుతో గురువారం రాత్రి11 గంటలకు అకస్మాత్తుగా మరణించినట్లు శిశువు తల్లితండ్రులు బోరున విలపించారు. గత ఆరునెలల క్రితం కూడా మండలంలోని పలు గ్రామాల్లో ఇటువంటి శిశు మరణాలు ఎన్నో జరిగాయి. అయితే వీటి మరణాలకు గల కారణాలను నిర్ధారించడంలో వైద్య శాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. అసలు పౌష్టికాహారంలో పమా, లేకరక్త హీనత లోపమా లేక ఇతర కారణాలతో మృతి చెందుతు న్నారా అనేదాన్ని కోణంలో అధికా రులు ప్రత్యేక వైద్య బృందంతో వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. కానీ గతంలో ఇక్కడ మండలంలో పర్య టించిన ప్రత్యేక వైద్యాధికారులు ఏ విధంగా వైద్య పరీక్షలు నిర్వహించి శిశువులు మృతులకు గల కారణా లు ఏమిటోనానేది బయట తెలియపరచలేదు. ఇంకా అటువంటి సంఘ టనలు ఇప్పటికీ పునరావృత మవుతుండడంతో మండల గిరిజనులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా తక్షణమే శిశువుల మృతికి గల కారణాలపై ప్రత్యేక వైద్య బృందంతో పకడ్బందీగా అధ్య యనం చేసి దాని గల కారణాలను తెలుసుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మండల గిరిజనులు, రాజకీయ నాయకులు, పలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

## పాడి పశువుల పెంపకంతో ఆర్థిక తోడ్పాటు

హుకుంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

పాడి పశువుల పెంపకంతో ఆర్థిక తోడ్పాటు కలుగుతుందని హుకుంపేట స్థానిక పశువు వైద్యాధి కారి డా.కే.చరణ్ అన్నారు. బుధవారం పాత పాతకోట పంచాయతీపాలెం గ్రామంలో స్థానిక సచివాలయం యానిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ కే సింహాచలం ఆధ్వర్యంలో నిర్వహిం చిన పశు విజ్ఞా న బడీ కార్యక్రమంలో ఆయన గిరి రైతులతో మాట్లా డుతూ పాడి పశువులు, మేకలు, కోళ్లు పెంపకం వలన ఆర్థికంగా మంచి లాభాలు ఉంటుందని పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ చేసి ఉండి మరణిస్తే ప్రభుత్వం నుండి ఒక్కోక మేకకి రూ.6 వేలు ఇన్సూరెన్స్ ఇస్తుందని అన్నారు. కావున మేకలు పెంచే రైతులందరు కేవలం రూ.40ఇన్సూరెన్స్ కడితే, మరణించినట్లయితే దానికి రూ.6వేల ఇన్సూరెన్స్ వస్తుంది. కావున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎనిమల్ హెల్త్ కార్డ్స్ లబ్ధిదారులకు సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కోళ్లకు, గోట్ పాక్స్ వ్యాక్సినేషన్ గొర్రెలు, మేకలకు నట్టనివారణ మం దులు సుమారుగా 155 మందికి పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ పాటీ లక్ష్మి, వైసిపి నాయకులు పాటీ చిన్నయ్య, కొటగులి బాలన్న, పశుసంవర్ధక శాఖ విఏ సిహెచ్ ప్రశాంత్, పశు సంవర్ధక సహా యకులు ఎ.ప్రేమమల్లీ, జీ.నూకరాజు, గ్రామ వాలంటరీ కే.రాంబాబు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మొండిగెడ్డలో డి-ఫారం పట్టాల పంపిణీ కార్యక్రమం

### గిరిజనుల ఆర్థిక స్థిరత్వమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనితీరు


### పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి, నవంబర్ 24, ప్రభాతవార్త

గిరిజన ప్రాంత ప్రజల ఆర్థిక అస్థిరత్వమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మొండిగెడ్డ పంచాయితీలో ఎంపీపీ బోయిన కుమారి జడ్పిటిసిల ఆధ్వర్యంలో నిర్వహించిన డి-ఫారం పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు తన చేతులు మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోదరీమణుల పేరిట ప్రభుత్వం అందజేస్తున్న డి-పట్టా, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా భూములను నిరుపయోగంగా ఉంచొద్దని ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పళ్ళ మొక్కలను గాని టేకు వంటి వ్యాపార మొక్కలను గాని ఆ భూముల్లో నాటి వాటి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఈ పట్టాల పంపిణీ వెనుక ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గిరిజనుల ఆర్థిక పురోభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ఈ భూమిని అందిస్తుందన్నారు. ఆర్థిక స్వావలంబన చేకూరినప్పుడే గిరిజనుల జీవన స్థితిగతుల్లో మార్పులు వస్తాయని దాని ఆశించే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాను గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు తమకు సరైన పట్టాలు లేక రైతు భరోసా రావడం లేదని అనేకమంది విన్నవించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మీరు సాగుచేస్తున్న భూమికి ప్రత్యేకంగా సర్వే చేపట్టి డీపట్టాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ మండలంలో 83 మంది రైతులకు 98 ఎకరాల భూమిని డిపార్ట్ కింద ఎంత అందించడం జరుగుతుందని చెప్పారు. దీంతో పాటు 255 ఆర్ఓఎఫ్ పట్టాలను కూడా ఇస్తున్నట్లుగా పేర్కొన్నారు. డి పట్టాలకు, జరాయితి పట్టాలకు కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వైఎస్సార్ రైతు భరోసా ఇస్తున్నాయని ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాలకు పూర్తిగా రూ.13,500 రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి 56 వేల డి-పట్టాలను పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేశారన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ భూమిని భారీ ఎత్తున పంపిణీ చేశారని ఆ తరహా పద్ధతిలో మళ్లీ నేడు లిజగన్మోహన్ రెడ్డిలి మాత్రమే ఆ పని చేయగలుగుతున్నారన్నారు. రైతులు భూములకు సంబంధించి రెవెన్యూ పరమైన సమస్యలు తలెత్తితే కచ్చితంగా అధికారులు పరిష్కరిస్తారని అందులో సందేహం అక్కరలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ అడపా ప్రియాంక, మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మత్స్యరాస మత్స్యరాజు, మండల ప్రధాన కార్యదర్శి జోరంగి ప్రసాద్, యూత్ అధ్యక్షులు వంతల అరుణ్, దామనాపల్లి సర్పంచ్ కుంచేరి రామకృష్ణ, సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, సర్పంచ్ బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ, సీనియర్ నాయకులు అడప విష్ణుమూర్తి, ఎంపిటిసిలు వైయస్ఆర్సిపి సీనియర్ నాయకులు పసల రాజేష్, గణపతి, గంగరాజు, జానకిరామ్, అంజి, కంకిపాడు రామారావు, బోయిన వెంకట్రావు, షరీఫ్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## సీతంలో అంతరిక్షంలో అద్భుత అవకాశాలు అనే అంశంపై ఒక రోజు సెషన్



మాధవధార, నవంబర్ 24, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో అంతరిక్షంలో అద్భుత అవకాశాలు అనే అంశంపై ఒక రోజు సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నంకి చెందిన తారామండల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కో-ఫౌండర్ ఎ.వినీల్ జడ్సన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అంతరిక్ష రంగంలో భారతదేశం దూసుకుపోతుందని, అలాగే రానున్న రోజుల్లో అంతరిక్ష రంగంలో వ్యాపారం ఒక ట్రిలియన్ డాలర్‌కు చేరుకుంటుందని, భారత ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు కూడా అంతరిక్ష ప్రయోగాలకు అవకాశం ఇచ్చిందని, ఈ అవకాశాన్ని విద్యార్థులంతా సద్వినియోగపరుచుకోవాలని దీనిలో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, అతి త్వరలో సీతం విద్యార్థులతో ఉపగ్రహం తయారు చేయడానికి, తారామండల్ టెక్నాలజీతో ఒప్పందం కుదుర్చుకుంటామని ఆయన తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎ.వినీల్ జడ్సన్‌ను సీతం యాజమాన్యం సత్కరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డా.టి.దామోదర్ నాయుడు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి వై.సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌తోనే సర్వతోముఖాభివృద్ధి : జడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ



మునగపాక,నవంబర్ 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ అన్నారు. మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి ఆయన హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరిగిన అభివృద్ధి ఆంధ్రప్రదేశ్లో జరిగిందని, దీనికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రం మరింత ప్రగతి సాధించాలంటే మళ్లీ జగన్మోహన్‌రెడ్డి సీఎం కావాలని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99% అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు,తిమ్మరాజుపేట గ్రామ ఉపసర్పంచ్, మండలం బీసీ సెల్ అధ్యక్షులు కాండ్రేగుల జగన్, మండలం ఎస్సీ సెల్ సహాయ కార్యదర్శి ముప్పిడి కుమార్ స్వామి, వైసీపీ నాయకులు,గృహ సారధులు, గ్రామ వాలంటీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి గారు డిఎస్సి ప్రకటించాలి

### ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ మూల వెంకటరావు



మాధవధార, నవంబర్ 24, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో 52 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించారని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ ఛైర్మన్ మూల వెంకటరావు అన్నారు. రాష్ట్ర విభజన తరువాత గత ప్రభుత్వం 2018లో 7వేల ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ నిర్వహించింది. ఇప్పుడు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఉపాధ్యాయులు ఖాళీలు భర్తీ చేయడం కేవలం నియమకాల కోసమే కాదు. శ్రీకాకుళం విజయనగరం,అనంతపురం, కర్నూలు వంటి జిల్లాలలో ఆర్థిక వెనకబడిన జిల్లాలో ఉపాధి ఉద్యోగం పొందడం కుటుంబాలకు ఒక గౌరవంగా భావిస్తారు. రాష్ట్రంలో బీఈడీ, డిఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు సుమారు ఐదు లక్షల పైగా ఉన్నారు.వారు ఎంతో ఆశగా ఆత్రుతగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. టెట్ పరీక్షలలో అర్హత సాధించిన వారు 3 లక్షలకు పైగా ఉన్నారు. ఎక్కువగా పేద, గ్రామీణ ప్రాంత అభ్యర్థులు డిఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే కోచింగ్ కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లగా పాఠశాలలో కొన్ని మౌలిక సదుపాయాలు కల్పించింది. మధ్యాహ్నం భోజనం వంటి మార్పులు తీసుకువచ్చింది. కానీ పిల్లలు ఉపాధ్యాయులు నిష్పతిలో తేడా కనిపిస్తుంది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి విజయనగరం జిల్లాకు చెందినవారు. వారికి సామాన్యుల కష్టాలు బాగా తెలుసు.కావున రాష్ట్ర విద్యాశాఖ మంత్రి విశాల హృదయంతో ఆలోచించి 30 వేలకు పైగా ఖాళీలతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఇవ్వాలని గౌరవ విద్యాశాఖ మంత్రిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ ఛైర్మన్‌గా మూలవెంకటరావు కోరుకుంటున్నారు.

### నాడు -నేడు ఫేజ్ 2-బి పథకం కింద అంగన్వాడి భవనాలకు

## మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు..........

### అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి



ముంచంగిపుట్టు, నవంబర్ 23, ప్రభాతవార్త

నాడు నేడు ఫేజ్ 2-బి పథకం కింద అల్లూరి సీతారామరాజు జిల్లాలో అంగన్వాడి కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడు తుందని అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి అన్నారు. అందులో భాగంగా ముంచంగిపుట్టి మండలంలో 45 అంగన్వాడి కేంద్రాల్లో ఈ పనులు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నామని ఆమె అన్నారు. గురువారం ముచంగి పుట్టు వచ్చిన ఆమె స్థానిక వెలుగు కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు పిల్లల తల్లులు గ్రామ సచివాలయ సిబ్బంది అయినా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మహిళా పోలీసులు సూపర్‌వైజర్లతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాత శిశు సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని అందుకు కోట్లాది రూపాయలు వ్యయంతో గర్భిణీలు బాలింతలు పిల్లల తల్లులకు చిన్న పిల్లలకు ప్రత్యేక పౌష్టికాహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్యం ఎదుగుదలకు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో చాలావరకు అంగన్వాడి సెంటర్లకు సంబంధించి భవనాలు లేకపోవడం ఉన్న భవనాలు మరమ్మతులకు గురికావడంతో వాటిని మరమ్మత్తులు చేసి వాటికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆమె అన్నారు. ప్రతి అంగన్వాడి సెంటర్‌కు ప్రధానంగా త్రాగునీరు విద్యుత్తు మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబంధించి 401 అంగన్వాడి కేంద్రాలను గుర్తించామన్నారు. అందులో భాగంగా ముంచంగిపుట్టు మండలంలో 45 అంగన్వాడి సెంటర్లకు మౌళిక సదుపాయాలు కల్పించునున్నట్లు ఆమె తెలిపారు. అంగన్వాడి సెంటర్లలో మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మహిళా పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలని నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. అదేవిధంగా పన్నుల నాణ్యత ప్రమాణాలను పిల్లల తల్లులు భాగస్వామ్యులై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆమె కోరారు. చిన్నారులకు గర్భిణుకు బాలింతలకు మాత శిశు సంరక్షణ పథకం కింద అందించే పౌష్టికాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడాలని వీటిపై సంబంధిత సిడిపిఓ అంగన్వాడి సూపర్‌వైజర్లు పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉండాలని ఆమె అన్నారు. అదేవిధంగా పౌష్టికాహార పంపిణీలో నిర్లక్ష్యం వహించిన అవకతవకలకు పాల్పడిన అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలతో పాటు క్రమశిక్షణ చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముంచింగి పుట్టు సిడిపిఓ ఎం.వరహాలమ్మ, అనంతగిరి సిడిపిఓ సంతోషి, ఎంపీడీవో, ఎంఈఓతో పాటు ముంచంగిపుట్టు ప్రాజెక్ట్ సూపర్‌వైజర్లు రాజేశ్వరి, జయభారతి, వరహాలమ్మ, సత్యనారాయణమ్మ, పార్వతితో పాటు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు అవగాహన కార్యక్రమం



యలమంచిలి, నవంబర్ 24, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ప్రైవేటు పాఠశాలల ఆవరణలో ఆటో కార్మికులకు (డ్రైవర్లకు) సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ ఉన్నతి అధికారుల ఆదేశాలతో ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపల్, స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వర్ రావు మాట్లాడుతూ పాఠశాలలకు విద్యార్థులను తరలించే వాహనాల్లో విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పరిమితికి మించి పిల్లలను ఎక్కించుకోరాదని తెలిపారు. ఆటో డ్రైవర్లు తూచా తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలను లోబడి ఆటోను నడపాలని వేగంగా అతివేగంగా ఆటోల నడపరాదని స్కూల్ పిల్లల బ్యాగులను బయటికి వేలాడే విధంగా తగిలించరాదని పిల్లలను ఆటోలో మధ్యలో మాత్రమే కూర్చోబెట్టుకోవాలని వెనక సైడ్ డోర్ కిందకి వాల్చి కూర్చోబెట్టరాదని డ్రైవర్ సీటు పక్కన కూడా కూర్చోబెట్టుకోకూడదని తెలిపారు నిబంధనలు అతిక్రమించి ఎవరైనా వ్యవహరించడంతో కఠిన చర్యలు తీసుకోబడును సూచించారు పాఠశాల యాజమాన్యాలు కూడా ఆటోలో పిల్లలను తరలించే విధానాన్ని కూడా తూచా తప్పకుండా చూసుకోవాలని ప్రమాదాలు రాకుండా ముందుగానే కఠినంగా వ్యవహరిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగవు అని సూచించారు. ఆటో డ్రైవర్లు స్కూల్ పిల్లలను తరలించే క్రమంలో పిల్లల పట్ల ఎంతో హుందాగా ఉండాలని ఎవరైనా దురుసుగా ప్రవర్తించినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాంటి వారి గురించి నేరుగా పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్, పట్టణంలో గల ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆటో డ్రైవర్లు కార్మికులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణాలు..

### ప్రమాదాలకు నిలయంగా వాహనాలు -ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వాలి



యలమంచిలి, నవంబర్ 24, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీలో పరిధిలో వందలాది సంఖ్య లో ఆటోలు నిత్యం చుట్టుపక్క గ్రామాలకు తిరుగుతూ ఉంటాయి కనీసం ట్రాఫిక్ రూల్స్ కూడా తెలియని కొందరు డ్రైవర్లు కూడా ఆటోలో నడుపుతున్నారు. ఎక్కడైనా ప్రమాదం జరిగినప్పుడే రూల్స్ అన్ని గుర్తుకు వస్తున్నాయి సాధారణ వేళల్లో ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తున్న కనీసం పోలీసులు అటుగా చూడరు. ఒకవేళ పోలీసులు కేసులు రాస్తున్నారు. అనగానే దారులు కూడా మార్చి వేరే రహదారి గుండా ప్రయాణాలు సాగిస్తున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలోని ఎక్కించుకొని ఆటో డ్రైవర్లను గుర్తించి వారికి ప్రత్యేకమైన కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. పాసింజర్ ఆటోలకు ఉన్న వాటిలో కనీసం ఇన్సూరెన్స్ సంబంధించిన డాక్యుమెంట్లు ఉన్నాయా లేవా అని కూడా అధికారులు తనిఖీ చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆటోలకు సంబంధించిన డాక్యుమెంట్స్ పరిశీలించాలని పలువురు కోరుతున్నారు. స్కూల్ పిల్లలను తరలించి ఆటోలను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని దీంట్లోనే స్కూల్ యాజమాన్యాలు కూడా బాధ్యులను చేయాలని పలువురు కోరుతున్నారు దూరప్రాంతాలు వారికి బస్సు సౌకర్యం ఉండడంతో పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి ఆటోలోనే పిల్లలను స్కూలుకు తరలిస్తున్నారు. ఇటువంటి తరుణంలో పిల్లల తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యాలు కూడా ఆటో డ్రైవర్‌కి లైసెన్స్ ఆటోకి పూర్తి డాక్యుమెంట్స్ ఉన్నాయా లేదా అని కూడా చూసుకోవలసిన బాధ్యత ఉందంటూ, ఆటోలోని పరిమితికి మించిన పిల్లలను ఎక్కించకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులు కూడా చూసుకోవలసిన పరిస్థితి నెలకొన్నాయని అంటున్నారు.

## రేటినోపతి ఆఫ్ ప్రీ మెచ్యూరిటి మీద అవగాహన



పీఎం పాలెం, నవంబర్ 24, ప్రభాతవార్త

కమీషనర్ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశాల మేరకు డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం, డా.ఎన్.వి.సమత, జిల్లా ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి వారి పర్యవేక్షణలో డిఈఐసి వారి అధ్వర్యంలో కెజిహెచ్ నందు పిల్లల డిపార్టుమెంటులో రేటినోపతి అఫ్ ప్రీ మెచ్యురిటి మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. తక్కువ బరువు, నెలలు నిండకుండా పుట్టిన చిన్నారులలో కంటి లోపలి పొర సమస్యల బారిన పడకుండా కాపాడాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. దీనిలో భాగంగా పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు విశాఖపట్నం, అనకాపల్లి, నర్సీపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డిఈఐసి స్టాఫ్ నర్స్‌లకు, వైద్యాదికారులకు, పిజిలకు, ఆప్టోమెట్రిస్టలకుఎస్ఎన్‌సియు స్టాఫ్ నర్స్‌లకు, ఇతర స్టాఫ్‌కు అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. ఆర్ఓపి అంటే ఏమిటి? ఎటువంటి పిల్లలకి ఈ సమస్య వస్తుంది? ఎప్పుడెప్పుడు స్క్రీనింగ్ పరీక్షలు చేయాలి? ఎటువంటి ట్రీట్మెంట్ చేయవలసి వస్తుంది అన్న వాటి మీద అవగాహన కల్పించారు. ట్రీట్మెంట్‌లో భాగంగా ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా లేజర్ యాంటీ వెజ్ ఇంజక్షన్ అవసరమైన చిన్నారులకు ఇవ్వబడుతుంది. ఆర్వోపి మీద డా.హర్షిత (పుష్పగిరి కంటి ఆసుపత్రి) వారు అవగాహన కల్పించారు. కెజిహెచ్ పిడియాట్రిక్ డిపార్టుమెంటు హెచ్ఓడి డా.ఎం.ఎస్.రాజు, డా.బి.చక్రవర్తి, డా.సత్యవాణి ఈ సదస్సులో పాల్గొన్నారు.

## పరదాల చాటున తిరిగే నాయకులు మీరే..

### అప్పుడు ఇప్పుడు ప్రజలతోనే ఉన్నాం : మాజీ జడ్పిటిసి వేణుగోపాల్



గొలుగొండ, నవంబర్ 24, ప్రభాతవార్త

ప్రజలకు మొహం చూపించలేక భయపడి పరదాల మాటున తిరిగే నాయకులు మీరేనని... అప్పుడు ఇప్పుడు ఎప్పుడు ప్రజల తోటే మమేకమై తిరుగుతున్నామని టిడిపి మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ అన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలను ఏఎల్ పురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ స్థానిక నాయకులు, మండల నాయకులు తెలుగుదేశం పార్టీ ప్రజల మధ్య తిరగలేక భయపడేదని చెప్పడం విడ్డోరమన్నారు. మీ నాయకుడే పరదాల మాటను తిరుగుతూ కాలినడకని వెళ్లే దూరానికి కూడా ప్రభుత్వ ఖర్చుతో హెలికాప్టర్ వాడుతున్నారని ఎవరు ప్రజలు చూసి భయపడుతున్నారు. ఆ ప్రజలే అర్థం చేసుకుంటున్నారు అన్నారు. ఇలా తప్పుడు మాటలు మాట్లాడుతూ తప్పుడు ప్రకటనలు చేస్తూ ప్రజలను ఎన్ని రోజులు మభ్యపెడతారో ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి మూడు నెలలకి నాలుగు నెలలకి ప్రజలతో కలుస్తూ అధికారంలో ఉన్నప్పుడు అన్ని సమస్యలు పరిష్కారం చేస్తూ అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కూడా సమాన స్థాయిలో తీసుకెళ్లిన ఘనత టిడిపికే తగ్గుతుంది అన్నారు. ఇలా ప్రజలను మభ్యపెట్టే మాటలు మాట్లాడడం వైసిపి పార్టీకే అలవాటుగా మారిందని సేవ చేశారు. ఏ ఎల్ పురంలో ఎంత మేరా అభివృద్ధి చేశారు, అర్హులని ఎంతమందిని పథకాలకు దూరం చేశారు బహిరంగ చర్చకు రావాలని ఈ సందర్భంగా వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. ఎంతోమంది అర్హులను పక్కనపెట్టి అర్హత లేకపోయినా పథకాలను కట్టబెట్టారని విమర్శించారు. మీరా మాట్లాడేది భయపడి తిరుగుతున్నారు అంటూ తప్పుడు ప్రచారం చేసి గొప్పల కోసం ప్రజల్లో మనుగుడి కోసం ఇలా చౌక్ భారీ మాటలు మాట్లాడవద్దు అంటూ హితవు పలికారు. అనంతరం విజయ్ పుట్టినరోజు సందర్భంగా స్థానికంగా ఉన్న పేదలకు, వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ పురం ఎంపీటీసీ ఉత్తర శివరామకృష్ణ, పెట్ల నారాయణమూర్తి, లగుడు రమేష్ తో పాటు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోంది

### పంటనష్ట పరిహారం అందించడానికి చర్యలు -ఇ-క్రాప్ బుకింగ్

### పక్కాగా జరగాలి : పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి




పాడేరు, నవంబర్24,ప్రభాతవార్త

రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించని జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వనశాఖ, పశు సంవర్ధక శాఖ, చిన్న నీటి పారుదల, ప్రకృతి వ్యవసాయం, సెరికల్చర్, మత్స్యశాఖల జరుగుతున్న సాగు విధానం, రైతులకు అందిస్తున్న వ్యవసాయ పథకాలు, రాయితీలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వలన రైతులకు పంట నష్టం జరిగిందని రైతులకు పంట నష్ట పరిహారం అందించడానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంతో కష్టపడి రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని, ప్రకృతి సహకరించక పంట నష్టం జరిగిందని అన్నారు.రైతులకు పంట నష్ట పరిహారం, రైతు భరోసా, పీ.ఎం. కిసాన్ ప్రోత్సాహకాలు అందించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఇ-క్రాప్ బుకింగ్ పక్కాగా చేయాలని చెప్పారు. రాగులకు అందిస్తున్న మద్దతు ధరపై ఆరా తీశారు. కిలోకు రూ.38.46 పైసలు మద్దతరపై రైతు భరోసా కేంద్రాలలో ప్రచార బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. రైతులు రైతు భరోసా, బ్యాంకు రుణాల వివరాలు తెలుసుకోవడానికి బ్యాంకులకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు ఎం.సరస్వతి మాట్లాడుతూ గిరిజన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ ఉపకరణాల వివరాలను రైతు భరోసా కేంద్రాలలో ప్రచురించాలని సూచించారు. కాఫీ రైతులకు మిరియాల నర్సరీల పెంపకంపై శిక్షణ అందించాలని చెప్పారు. మాక్స్ సంస్థకు కాఫీ పళ్లును సరఫరా చేస్తున్న రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.సంద్, జిల్లా ఉద్యాన వన అధికారి పి.రమేష్ కుమార్‌రావు, పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు నరసింహులు, ఎపి ఎంఐపిపిడి రహీమ్, డిఆర్‌డి ఏ పిడి, వి.మురళి, పౌర సరఫరాల డి.ఎం.బి.గణేష్, ఎపి సీడ్స్ డి.ఎం. నాగ సాయి, మండల వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుసర్లపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ మరల జగనే ఎందుకు కావాలి

పాడేరు, నవంబర్24, ప్రభాతవార్త

పాడేరు మండలం అయినాడ సచివాలయం పరిధిలో కుసర్లపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మరల జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ పథకాల గురించి వివరిస్తూ, పార్టీ జెండాను ప్రతి ఇంటా ఎగురవేస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వనుగు బసవన్న దొర, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిదరి మంగ్లన్న దొర, ఎంపీటీసీ సభ్యులు కుంతూరు నరసింహమూర్తి, సర్పంచ్ గోళ్లోరి నీలకంఠం, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సిరగం దశమూర్తి, స్థానిక సర్పంచ్ జీలుగుబోయిన భిమలమ్మ, తుపురు ఏర్రయమ్మ, గ్రామ సచివాలయం కన్వీనర్ తూపురు గంగరాజు, సీనియర్ నాయకులు ఈశ్వర్ రావు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, గృహ సారదులు పాల్గొన్నారు.

## కుసర్లపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మరల జగనే ఎందుకు కావాలి



పాడేరు,నవంబర్24, ప్రభాతవార్త

లిపాడేరు మండలం అయినాడ సచివాలయం పరిధిలో కుసర్లపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మరల జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ పథకాల గురించి వివరిస్తూ, పార్టీ జెండాను ప్రతి ఇంటా ఎగురవేస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వనుగు బసవన్న దొర, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిదరి మంగ్లన్న దొర, ఎంపీటీసీ సభ్యులు కుంతూరు నరసింహమూర్తి, సర్పంచ్ గోళ్లోరి నీలకంఠం, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సిరగం దశమూర్తి, స్థానిక సర్పంచ్ జీలుగుబోయిన భిమలమ్మ, తుపురు ఏర్రయమ్మ, గ్రామ సచివాలయం కన్వీనర్ తూపురు గంగరాజు, సీనియర్ నాయకులు ఈశ్వర్ రావు, అధికసంఖ్యలో పార్టీ శ్రేణులు, గృహ సారదులు పాల్గొన్నారు.

## రిలయన్స్ ఫౌండేషన్, పశుసంవర్ధన శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



మునగపాక, నవంబర్ 24, ప్రభాతవార్త

మండలం రామగిరి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్, పశుసంవర్ధనక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో 35 పశువులు గర్భకోశ చికిత్సలు,10 పశువులకు చర్మ వ్యాధులకు టీకాలు వేసి మందులు, 10 లేగ దూడలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగింది. అలాగే పశువులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. సమాచారం కోసం రిలయన్స్ ఫౌండేషన్ హెల్ప్ లైన్ నెంబర్ 18004198800 సంప్రదించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు భాను, ఉమామహేశ్వరి, పద్మజ, సుమతి పారావెట్ సిబ్బంది గణేష్, సంధ్య గ్రామ సర్పంచ్ పార్వతమ్మ, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, రామచంద్రరావు పాల్గొన్నారు.

## ఆయా పోస్ట్‌కు దరఖాస్తు చేసుకోండి



మాడుగుల, నవంబర్ 24, ప్రభాతవార్త

మాడుగుల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మాడుగుల మండలం ఎం కె వల్లపురం అంగన్వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్ట్‌కు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. అర్హులైన మహిళ అభ్యర్థులు డిసెంబర్ 4వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 21 నుంచి 35సం.ల మధ్య వయసులో ఉండి పదవ తరగతి ఉత్తీర్ణులై ఆ గ్రామంలో స్థిర నివాసులైన మహిళలు మాత్రమే ఆయా పోస్టుకి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు.

## పాడిపశువులకు పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ



మాడుగుల, నవంబర్ 24, ప్రభాతవార్త

చిడికాడ మండలం జైతవరం గ్రామంలో సర్పంచ్ కోడూరు సత్యవతి శుక్రవారం ఉదయం పాడి రైతులకు, పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ చేశారు. పాడి పశువులకు అత్యవసర సమయాల్లో పాడి రైతులు 1962 నెంబర్కు ఫోన్ చేసి రైతులు వైఎస్సార్ పశు సంచార వైద్యాన్ని ఉపయోగించుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రం ద్వారా గడ్డి విత్తనాలు, పశువులకు దాన కూడా సబ్సిడీ అందిస్తున్నామన్నారు. ప్రతిపాడి రైతుకి ఈ కార్డులు అందిస్తామన్నారు. పసు సంవర్ధక సహాయకులు ఎం.శ్రీనివాసరావు, విశాఖడైరీ కోడూరు గోవిందరావు, డోకల రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త

# ఘనంగా ఆకాశదీపం ప్రజ్వలన



శృంగవరపుకోట, నవంబర్ 24, ప్రభాతవార్త

మండలంలో కిల్తంపాలెం పంచాయతీ రాజీపేటలోని శ్రీ గాయత్రి తపస్వి శంబలనగరిలో ఈ నెల 27వ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం ఆకాశదీపం ప్రజ్వలన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు శంబలనగిరి నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ఋషి చైతన్యంతో వెలిగించే ఆకాశదీపానికి సంబందించి 200 కేజీల శ్రేష్టమైన ఆవు నెయ్యి, 300 మీటర్ల దీపవత్తు, 9 కేజీల కర్పూరంతో అఖండ వైభవంగా ఆకాశదీపం ప్రజ్వలన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఆ రోజు ఉదయం మూడు గంటల నుంచి గాయత్రీమాత హోమంతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించి మద్యాహ్నం భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనాలని కోరారు.

# మంత్రి బోత్సా ఆరోగ్యంగా ఉండాలని మండల నేతల పూజలు

గుర్ల, నవంబర్ 24, ప్రభాతవార్త



రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గుండెకు సంబంధించి శస్త్ర చికిత్స విజయవంతమైన నేపథ్యంలో ఆయనకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని మండల నేతలు మండల కేంద్రంలో గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఎంపిపి పొట్నూరు ప్రమీల, పలాస నియోజకవర్గం వైఎస్సార్ పార్టీ పరిశీలకులు కె.వి. సూర్యనారాయణ రాజు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జిల్లా వైఎస్సార్ సిపి కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, జి.సిఎస్ మండల కన్వీనర్ బెల్లాన బంగారునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు తదితరులంతా శుక్రవారం వేకువజాము నుంచి సుమారు రెండు గంటల పాటు శివునికి ప్రత్యకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయనగరం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి బొత్స సత్యనారాయణ అనారోగ్యానికి గురవడం ఎంతో బాధను కలిగించిందన్నారు. ప్రజల కోసం నిరంతరం పాటుపడిన ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆ మహాశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఆయన త్వరగా కోలుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహ కమిటీ సభ్యుడు మధుసూధనరావు, మండల పిహెచ్ఎస్ కన్వీనర్ బొల్ల మణి, జమ్ముపేట సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, వరత ఈశ్వరరావు, సర్పంచ్ ప్రసాద్, ఎంపిటిసి సీతారాం, కేశవరావు, జమ్ము సర్పంచ్ గొర్లె నరసింహమూర్తి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు వైఎస్సార్‌సిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎంపీపీ ప్రమీల శంకుస్థాపన

గుర్ల,, నవంబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని పాలవలస గ్రామంలో బీసీ కాలనీలో రూ. రెండు లక్షల వ్యయంతో నిర్మించబోతున్న సీసీ డ్రైనేని పనులకు ఎంపిపి పొట్నూరు ప్రమీల శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక సదపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులుగా పొట్నూరు సన్యాసినాయుడు, ఉప సర్పంచ్ వల్లూరు రాము, పెనుమజ్జి అప్పలనాయుడు, రౌతు రామునాయుడు, సుంకరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి మంది భక్తులకు అన్న సమారాధన

గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 24, ప్రభాతవార్త



కార్తీక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన భద్రగిరి గ్రామాలయ సన్నిదిలో వెయ్యి మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట, లక్కగూడ, లేవిడి తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాం

దత్తిరాజేరు, నవంబర్ 24, ప్రభాతవార్త



పార్టీలకతీతంగా కుల మతాలకు అతీతంగా అర్హులైన ప్రతీ లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించామని ఎంపిపి గేదెల సింహాద్రవ్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. జగన్ కావాలని అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పోతల రామలక్ష్మి అధ్యక్షతన సంక్షేమ పథకాల బోర్డును, వైసిపి జెండాలను ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను వాలంటీర్ల ద్వారా నేరుగా ప్రజలకు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని గెలుపించుకోవాని ప్రజలను కోరారు. మరడాం మర్రివలస అడవి కొత్తవలస గ్రామాలను 28 లక్షలు రూపాయలతో ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అభివృది చేశారని, అధికారంలో ప్రతిపక్ష టీడీపీ ఉన్నప్పుడు ఈ గ్రామానికి రోడ్డే లేదని గుర్తు చేశారు. వైసీపీ చేస్తున్న అభివృద్ధి చూసి ప్రతిపక్ష పార్టీల ఓర్వలేక లేనిపోని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వైఎస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, జేసిఎస్ కన్వీనర్ మహదేవ్ ఫనేంద్ర, టెలికం బోర్డు డైరెక్టర్ చిరంజీవి, సచివాలయం కన్వీనర్ శంకరరావు, కృష్ణ గోవింద, అధికారులు, పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ప్రదర్శనలు

గరివిడి, నవంబర్ 24, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎస్‌బిఐ అందిస్తున్న సేవలకు సంబంధించి నిర్వహించిన కళాప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రజల్ని విశేషంగా ప్రభావితం చేశాయి. కేంద్ర పథకాలు, భారతీయ స్టేట్‌బ్యాంకు సేవలకు సంబంధించి కళాప్రదర్శనలు ద్వారా విస్తృత ప్రచారాన్ని గరివిడి ఎస్‌బిఐ శాఖ చేపట్టింది. అందులో భాగంగా మండలంలోని వెంకుపాత్రునిరేగ, తోండ్రంగి, శివరాం, గెడ్డపువలస, దేవాడ, దుమ్మెద గ్రామాల్లో రాజమహేంద్రవరానికి చెందిన కళాకారులు, మ్యాజిక్‌షో, ఇతర కళా ప్రదర్శనలు ద్వారా ప్రజలకు వివరిస్తూ విస్తృత ప్రచారం గావించారు. ప్రదానంగా కేంద్ర ప్రభుత్వం, బ్యాంకుల ద్వారా అందించే సేవలు పథకాలైన అటల్‌ఫెన్షన్ యోజన, విశ్వకర్మ లోన్, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి ప్రదాన మంత్రి సురక్ష యోజన, ఎస్‌బిఐ యోనోయాప్ ఆర్డీ అకౌంట్, రూపే కార్డు వినియోగం, సురక్ష యోజన పథకాలపై రాజమహేంద్రవరం కళాకారులు ప్రజలకు వివరించారు. మ్యాజిక్‌షో కళాప్రదర్శనలు ద్వారా కళాకారులు వివరించే తీరు ప్రజల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. గరివిడి ఎస్‌బిఐ బిఎం, ఇతర సిబ్బంది చేపట్టిన ప్రచార కార్యక్రమం పట్ల పలువురు అభినందించారు. బి.ఎం చేపట్టిన కార్యక్రమం ఆయన ముందు చూపునకు నిదర్శనమని పలువురు కొనియాడారు.

# నీటిలో మునిగిన వరి - గగ్గోలు పెడుతున్న రైతులు

మెంటాడ, నవంబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని జగన్నాథపురం అకాల వర్షాలకు తడిసి ముద్దయిన వరి చేను తీస్తున్న రైతులు చివరకు చేదు అనుభవం మిగిలిందని గగ్గోలు పెడుతున్నారు. బంక మట్టి పొలం సుమారు 70 ఎకరాలు నీటిలో మునిగిందని చాలా మంది రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జయతి గ్రామంలో కూడా వర్షాల కారణంగా వరిచేను తడిచి ముద్దయ్యాయి. దీంతో రైతులు ఆందోళనకు గురువుతున్నారు. శుక్రవారం పూడిబంద చెరువు ఆయకట్టులో సుమారు 50 నుంచి 60 ఎకరాలు వరిచేలు తడిచి మొలకలు వచ్చాయి. కాదను చెరువు, చాపను చెరువు, కాచన్న చెరువు, నాయుడు చెరువు, అనేక ప్రాంతాలలో వరిచేలు కోయడంతో ఆ చేలన్నీ వర్షాలకు తడవడం వల్ల ఎందుకు పనికిరాకుండా పోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలతో తాము తీవ్రంగా నష్టపోయినట్లు రైతులు భవిరెడ్డి రామకృష్ణ, బెల్లాన రామచంద్రుడు, బల్ల నారాయణప్పుడు,

# యువత అపోహలు విడనాడి రక్తదానం చెయ్యాలి

## ప్రముఖ వైద్యులు డా.ఎం. వెంకటేశ్వరరావు

విజయనగరం అర్బన్, నవంబర్ 24, ప్రభాతవార్త



రక్తదానం ఆరోగ్యకరమైన ప్రక్రియ అని 18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయవచ్చని డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. రక్తదానంపై ప్రతీ ఒక్కరూ అపోహలు వీడనాడాలని సూచించారు. సమాజంలో రక్తదానం సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని కోరారు. యువత అపోహలు వీడనాడి రక్తదాన సామాజిక బాధ్యతగా స్వీకరించి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. రోటరీ బ్లడ్‌బ్యాంకు, వెంకటపద్మ పౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన కల్పించారు. యువతలో ఉన్న అనేక అపోహల వల్ల రక్తదానానికి ఎవరూ ముందుకురావడం లేదని, సరైన సమయానికి రక్తం అందక బారతదేశంలో రోజుకి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రక్తదానం వల్ల ఆరోగ్యానికి ఎటువంటి హాని ఉండదని, రక్తదానం వల్ల ఎన్నో ప్రాణాలను నిలబెట్టవచ్చని తెలిపారు. రక్తదానాన్ని ప్రతీఒక్కరూ అలవాటు చేసుకోవాలని 18 ఏళ్ళ నుంచి 64 వరకు ఎవరైనా రక్తదానం చేయవచ్చన్నారు. శరీరంలో 12.5 దాటి రక్తం ఉన్నవారు రక్తదానం చేయవచ్చన్నారు. బిసి, సుగర్ వంటి జబ్బులు ఉన్నప్పుడు అవి కంట్రోల్ ఉన్నప్పుడు రక్తదానం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు ప్రవీణ్‌కుమార్ అంచల్య, అబ్దుల్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వీర బ్రహ్మేంద్ర స్వామి విగ్రహావిష్కరణ

విజయనగరం అర్బన్, నవంబర్ 24, ప్రభాతవార్త



కాలజ్ఞాన స్ఫూర్తి ప్రదాత జగద్గురు వీర బ్రహ్మేంద్ర స్వామి కాంస్య విగ్రహాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సంయుక్తంగా ఆవిష్కరించారు. నగరపాలక సంస్థ కార్యాలయం జంక్షన్‌లో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు. అట్టహాసంగా, శాస్త్రోక్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వీరబ్రహ్మేంద్రస్వామి భక్తులు పాల్గొన్నారు. నాల్గవ డివిజన్ కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ భూత భవిష్యత్ వర్తమాన కాలానికి మార్గనిర్దేశం చేస్తూ కాలజ్ఞానాన్ని రచించి మానవాళికి అందించిన గొప్ప శక్తి వంతుడు వీరబ్రహ్మేంద్రస్వామి అని అన్నారు. అటువంటి స్ఫూర్తి ప్రదాత కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతీ సంవత్సరం భక్తిభావంతో పూజించే విధంగా ఏర్పాట్లను చేయాలని నిర్వాహకులకు సూచించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కాలజ్ఞానాన్ని రచించి రాబోయే కాలంలో సమాజంలో జరిగే మంచి చెడులను విశద పరచాలన్నారు. ఆయన చెప్పిన విధంగానే అన్ని జరుగుతున్నాయన్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పీఠాధిపతి వీరదర్మజ స్వామి, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు, విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ జానాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అదితి జన్మదిన వేడుకలు

విజయనగరం అర్బన్, నవంబర్ 24, ప్రభాతవార్త



విజయనగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు పుట్టిన రోజు వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు, కార్యకర్తలు ఆమెకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డెఫ్ అండ్ డంబ్ విద్యార్థులతో కేక్ కట్ చేయించి నిరాడంబరంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం తమ పుట్టినరోజు వేడుకలను అట్టహాసం లేకుండా జరుపుకోవడం తన తండ్రి అశోక్‌గజపతిరాజు నేర్పిన పాఠమని తెలిపారు. అనంతరం ప్రతీ సంవత్సరం లాగే పట్టణంలో పేర్లవారి జంక్షన్‌లో ఉన్న పేర్ల రామ్మూర్తిచెట్టి పాఠశాల విద్యార్థులను సంవత్సర కాలం పాటు దత్తత తీసుకుని వారి విద్య కోసం 54 వేల రూపాయలను పాఠశాల యాజమాన్యానికి అందజేశామని తెలిపారు. కాగా జనసేన పార్టీ నాయకుడు గురాన అయ్యలు బంగ్లాకు వచ్చి అదితి గజపతిరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.



# వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం

బొబ్బిలి, నవంబర్ 24, ప్రభాతవార్త



మండలంలో పక్కి, దిబ్బగుడ్డివలస ,గోపాలరాయిడుపేట గ్రామాలలో 23.94 లక్షల రూపాయల విలువతో నిర్మించిన నూతన భవనాలను ఎమ్మెల్యే శంబంగి శంబంగి వెంకట చినప్పలనాయుడు, ఎంపిపి శంబంగి లక్ష్మి ఆద్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవలసిన అవసరం లేకుండా భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి వ్యవసాయి రంగంలో విప్లవాత్మమకమైన మార్పులు చేస్తూ వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రైతుల కోసం ఆనేక పథకాలు పెట్టి వ్యవసాయానికి పెద్దపీటవేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో శంబంగి వేణుగోపాలనాయుడు, జెడ్పీటీసీ సంకిలి శాంతకుమారి గోపాలరాయిడు పేట ఎంపిటిసీ సీతారాం, మండపార్టీ కన్వీనర్ తమ్మిరెడ్డిదామోదరరావు, ఏడి మజ్జి శ్యామ్‌సుందర్ , పక్కి కార్యదర్శి మదు బాబు తదిరులు పాల్గొన్నారు.

# ప్రతి మారుమూల గ్రామానికి రహదారులకు ప్రాధాన్యత

కురుపాం, నవంబర్ 24, ప్రభాతవార్త



ప్రతి మారుమూల గ్రామానికి రహదారికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మంగళ వారం కురుపాం మండలం, ఆవిరి రోడ్డు నుంచి వెలగమానుగూడ వరకు, వలగమానుగూడ నుంచి అగంగూడ వరకు రహదారులను భూమి పూజ చేశారు. వీటిని రెండు కోట్ల 35 లక్షలు రూపాయలతో మూడు కిలోమీటర్లు మే బిటి రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, మండల పార్టీ అద్యక్షుడు గౌరీ శంకరరావు, వైస్ ఎంపిపి అన్నాజీరావు, మాజీ గ్రంథాల చైర్మన్లు వెంకటరావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన టీడీపీ నాయకులు

మక్కువ, నవంబర్ 24, ప్రభాతవార్త



మండలంలో కొన, డబ్బగడ్డ గ్రామాల్లో వర్షాలు లేక సాగునీరు అందక దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి సాలూరు టీడీపీ ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి రైతులను పరామర్శించారు. సుమారు 150 ఎకరాల పంట నష్టం జరిగిందని రైతులు ఆమెకు తెలిపారు. కర్రి వెంకటరమణ, సత్యనారాయణ, దాసరి సత్యనారాయణ, మింది సింహాచలం, బలివాడ కృష్ణ, పెదపోలి లక్ష్మణరావు వారి పంటలు పూర్తిగా పోయాయని వారి బాధలని వెళ్ళబుచ్చారు. కనీసం ఇంతవరకు పాలకులు గాని, ప్రభుత్వ అధికారులు గాని పంట నష్ట పరిశీలనకు రాలేదని తెలిపారు. రైతులు బాధలు విని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగేలా చేస్తామని సంధ్యారాణి హామీ ఇచ్చారు. లేని పక్షంలో రైతులతో కలిసి నిరసన తెలుపుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు

# డిప్యూటీ సీఎం వార్డులో రేషన్ సరుకులు కరువు



సాలూరు, నవంబర్ 24, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర నివాసం ఉంటున్న 23వ వార్డు రామకాలనీ ప్రజలకు గత మూడు నెలలుగా ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులు ఇవ్వడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఆ వార్డులో నివాసం ఉంటున్న ప్రజలకు కేవలం 16,17 తేదీలలో రెండు రోజులు మాత్రం రేషన్ ఇవ్వడం జరుగుతుందని ఇలా కొంతమంది రేషన్ కార్డు లబ్దిదారులకు రేషన్ అందుతుందని మిగతా వారికి రేషన్ సరుకులు అందడం లేదని స్థానికులు ఆ వార్డు కౌన్సిలర్ లక్ష్మోజి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అవార్డు కౌన్సిలర్ శుక్రవారం పట్టణ ఎమ్మార్‌కు తెలియజేసి వార్డు ప్రజలందరికీ రేషన్ సరుకులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ సీఎం నివాసం ఉంటున్న వార్డులో ప్రజల పరిస్థితి ఈ విధంగా ఉంటే మిగతా వార్డుల ప్రజల పరిస్థితి ఏమిటోనని పలువురు విమర్శిస్తున్నారు.

# ఎస్ఎఫ్ఐ దీక్షలకు మద్దతు తెలిపిన టీడీపీ ఇన్‌చార్జి విజయచంద్ర

పార్వతీపురం, నవంబర్ 24, ప్రభాతవార్త



జిల్లా విద్యారంగంలో విద్యార్థుల సమస్యలు తిష్ట వేసుకుని కూర్చొన్నాయని వాటిని వెంటనే పరిష్కారం చేయాలని పీజీ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ సి.హెచ్ పావని డిమాండ్ చేశారు. జిల్లా విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని శుక్రవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎస్ఎఫ్ఐ నిరసన దీక్షలను నిర్వహించింది. ఈ దీక్షలకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను వెంటనే తీర్చాలని వైసిసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులే బావితర పౌరులని వారి విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి ఉంటుందన్నారు. జిల్లా కేంద్రంలో పీజీ సెంటర్ లేకపోవడం చాలా దారుణమని దానివల్ల విద్యార్థుల చదువులపై చాలా ప్రభావం పడుతుందని, చదువులకై ఇతర ప్రాంతాలకు వెళ్లలేక చదువులు డిగ్రీతోనే ఆపివేసి పరిస్థితి ఉత్పన్నమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.పండు, పి.రాజశేఖర్, నాయకులు అఖిల్, సిసింద్రీ, డేవిడ్, రవి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన లోకం మాధవి

భోగాపురం, నవంబర్ 24, ప్రభాతవార్త



విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల నెల్లిమర్ల నియోజకవర్గ చెందిన 12 మంది మత ్యకారులు బోట్లు, ఆ మంటల్లో దగ్ధమైన విషయం తెలుసుకున్న జనసేన నేత లోకం మాధవి సంబందిత బాదితులని పరామర్శించి, వారికి ధైర్యం నింపారు, అయితే ఆ అగ్ని ప్రమాదంలో సర్వం కల్పోయిన మత్స్యకారులకు పవన్ కల్యాణ్ యాభై వేల రూపాయలు సహయం చేస్తామని ప్రకటించగా వైసిపి నాయకులు ఆ సహాయాన్ని అందుకుంటే వారికి ప్రభుత్వం నంఉచి ఎటువంటి లబ్ధి, తెలియేయడమే కాకుండా కొంతమందికి ఆ చెక్కులు ఇంకా కొంతకాలం సమయం పడుతుందని ఆ నాయకులు చెప్పుకొచ్చారు. విషయం తెలుసుకున్న లోకం మాధవి ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టి వెంటనే బాధితులను మయంలో ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విభిన్న ప్రతిభావంతులకు అండగా ప్రభుత్వం

గజపతినగరం, నవంబర్ 24, ప్రభాతవార్త



విభిన్న ప్రతిభావంతులకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వారి సంక్షేమం కోసం పాటుపడుతుందని విజయనగరం ఎం.పి బెల్లాన చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విభిన్న ప్రతిభావంతులకు 58 లక్షల రూపాయలు విలువ చేసే తొమ్మిది రకాల ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎం.పి బెల్లాన తొలుత మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని తొలిత జిల్లాలో కేంద్రమంత్రి నారాయణస్వామి ద్వారా ఈ ఉపకరణాలు పంపిణీ చేపట్టడం చాలా సంతృప్తినిచ్చిందన్నారు. తన ఎంపి నిధులు 73 లక్షల రూపాయలు జోడించి, సిఎస్ఆర్ ఫండ్స్ రెండు కోట్ల 22 లక్షల రూపాయలతో మొత్తం మూడు కోట్ల 23 లక్షల రూపాయలు విలువ గల ఉపకరణాలు పంపిణీ ఏయడం జరిగిందన్నారు. ఈ ఉపకరణాలకు ఏడాది వరకు ఉచిత సర్వీసు ఉంటుందన్నారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య మాట్లాడుతూ ఎంపి బెల్లాన మంచి ఆలోచన, మనసున్న వ్యక్తి అన్నారు. జిల్లాలో అత్యధికంగా గజపతినగరం నియోజకవర్గానికి 58 లక్షల రూపాయలు విలువ గల ఉపకరణాలు అందజేయడం ఆనందదాయకమన్నారు. దివ్యాంగులు ఈ ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిజమైన అర్హులైన లబ్దిదారులను మాత్రమే ఈ ఉపకరణాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు వినికిడి యంత్రాలు, ట్రై సైకిల్స్ తదితర పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, ఎంపిపిలు బెల్లాన జ్ఞాన దీపిక, చల్లా చల్లంనాయుడు, జడ్పీటీసీ గార తవుడు, రౌతు రాజేశ్వరి, జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, బూడి వెంకటరావు, బెల్లాన త్రినాథరావు, కరణం ఆదినారాయణ, సామంతుల పైడిరాజు, కనకల సుబ్రహ్మణ్యం, రెడ్డి పద్మావతి, రేగ సురేష్, ఎంపిడిఓలు కె.కిశోర్‌కుమార్, పి.తివిక్రమరావు, సుబ్రహ్మణ్యం తహశీల్దార్ మరడాన అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం

## టీడీపీ పోల్ మేనేజ్‌మెంటు కో-ఆర్డినేటర్ రవిశేఖర్



నెల్లిమర్ల, నవంబర్ 24, ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి సీనియర్ నాయకుడు,పోల్ మేనేజ్‌మెంటు నెల్లిమర్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ సువ్వాడ రవిశేఖర్ అన్నారు. మండలంలోని వల్లూరు పంచాయితీ పెదతరిమి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన 'బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి ముద్రించిన భవిష్యత్తుకు గ్యారంటీ బాండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రవిశేఖర్ మాట్లాడారు. వైసిపి హయాంలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరిచి రానున్న ఎన్నికల్లో టిడిపి కి ఓటు వేయాలని ఆయన సూచించారు. పార్టీ టిడిపి నాయకుడు పంచాది జగన్నాధం, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లెంక సన్యాసిరావు, యూనిట్ ఇన్‌చార్జ్ మొంగం శ్రీనివాసరావు,పార్టీ నాయకులు పైడి మల్లేష్, పాపినాయుడు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# అలుగోలు- విజయనగరం ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం



నెల్లిమర్ల, నవంబర్ 24, ప్రభాతవార్త

నెల్లిమర్ల మండలం శివారు గ్రామం అలుగోలు నుంచి విజయనగరానికి ఎపిఎస్ఆర్‌టిసి బస్సు సర్వీసు శుక్రవారం పున: ప్రారంభమయింది. గత కొన్ని సంవత్సరాలుగా తిరిగిన ఈ బస్సుసర్వీసును తర్వాత నిలిపివేశారు. విజయనగరం నుంచి అలుగోలు కు ఆర్‌టిసి బస్సు సర్వీసును నడపాలని వైస్ ఎంపీపీ సారికి వైకుంఠంనాయుడు ఎపిఎస్ఆర్‌టిసి రీజనల్ చైర్‌పర్సన్ గదల బంగారమ్మకు చేసిన విజ్ఞప్తి మేరకు ఆమె స్పందించి ఆర్‌టిసి ఉన్నతాధికారులతో మాట్లాడి బస్సు సర్వీసును మంజూరు చేయించారు. ఈ సందర్బంగా శుక్రవారం అలుగోలు ఈ బస్సు సర్వీసును ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బస్సు సర్వీసును విద్యార్దులు, స్తానికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి

## 'బబుల్‌గమ్' అందరినీ అలరిస్తుంది: మెగాస్టార్

రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల తొలి చిత్రం బబుల్‌గమ్ ..ఇప్పటికే హ్యూజ్ బజ్‌ను సొంతం చేసుకుంది..తాజాగా ఈచిత్రానికి సంబంధించిన సెకండ్ సింగిల్, పవర్‌ఫుల్ సెల్ఫ్ రెస్పెక్ట్ ఆంథమ్ ' ఇజ్జత్ ..' సాంగ్‌ను మెగాస్టార్ చిరంజీవి విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. సుమ, రాజీవ్ కనకాల సుపుత్రుడు రోషన్‌నటించిన తొలి సినిమా బబుల్‌గమ్ రెండో సింగిల్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈ పాట యూత్‌ను



రాక్ చేస్తుందన్న నమ్మకం ఉందన్నారు. అంత హుషారుగా ఈ పాట ఉందన్నారు.. ట్రైలర్‌ను చూశానని, చాలా బాగుందన్నారు.. యూత్‌ను ఆకట్టుకునే కొత్తకథాంశంతో ఈచిత్రాన్ని ప్రజెంట్ చేసిన దర్శకుడు రవికాంత్‌ను అభినందిస్తున్నానని అన్నారు. శ్రీచరణ్ మంచి సంగీతం ఇచ్చారన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది... ఈచిత్రం డిసెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ తెలిపారు.

## 'యానిమల్' ట్రైలర్ రిలీజ్

రణబీర్‌కపూర్ హీరోగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోతున్న చిత్రం యానిమల్.. వైల్డ్ యాక్షన్ సాగా యానిమల్ బ్లడీ టీజర్.. అద్భుతమైన సౌండ్ ట్రాక్‌తో సంచలనం సృష్టించింది.. శుక్రవారం యానిమల్ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. రణబీర్ కపూర్ తన తండ్రి పాత్ర పోషించిన అనీల్‌కపూర్‌తో తనుచిన్నపిల్లాడిగా ఉన్నపుడు జరిగిన ఓ సంఘటన చెబుతూ ట్రైలర్ స్టార్ట్ అవుతుంది. ఈ సన్నివేశం తండ్రి కొడుకుల మధ్య కాంప్లెక్స్ రిలేషన్‌కు డ్రమటిక్ అండర్ టోన్‌గా



సెట్ చేస్తుంది.. రణబీర్‌కపూర్ తన నటన విశ్వరూపం ప్రదర్శించారు.. తన పాత్ర ఆర్క్‌మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. యువకుడు, భర్త , ప్రతీకారం తీర్చుకునే కొడుకు చాలా కోణాలు ఉన్న పాత్రలో రణబీర్ బ్రిలియంట్‌గా నటించారు. రష్మిక మందన్న రణబీర్ భార్యగా తన పాత్రలో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈచిత్రం డిసెంబర్ 1న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ 5భాషల్లో విడుదలకానుంది. భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ టి-సిరీస్, ప్రణయ్‌రెడ్డి వంగా, భద్రకాళి పిక్చర్స్ నిర్మించాయి.

## 'విక్రమ్ రాథోడ్' రిలీజ్ డేట్



విజయ్ ఆంటోనీ రీసెంట్‌గా బిచ్చగాడు, బిచ్చగాడు2 సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకునానరు.. అదే జోష్‌లో ఇపుడు మరో డిఫరెంట్ కాన్సెప్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు... తెలుగు, తమిళ భాషల్లో విక్రమ్ రాథోడ్ తెరకెక్కింది.. ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. అపోలో ప్రొడక్షన్స్ , ఎస్ఎన్ఎస్ మూవీస్ సంయుక్త సమర్పణలో తెరకెక్కింది.. బాబు యోగేశ్వరన్ దర్శకత్వం వహించారు. రావూరి వెంకటస్వామి, ఎస్. కౌసల్య రాణి నిర్మాతలు.. ఇళయరాజా సంగీతం అందించారు.. ఈసినిమా తెలుగులోఓ శివ గంగా ఎంటర్‌ప్రైజెస్ (కె.బాబూరావు), పిఎస్ఆర్ ఫిల్మ్ (జీ పిఎస్ రెడ్డి) బ్యానర్లపై డిసెంబర్ 1న భారీఎత్తు విడుదల కానుంది.. త్వరలో ట్రైలర్‌ను విడుదల చేస్తున్నారు. సురేష్‌గోపీ, రమ్య నంబీశన్, సోనుసూదన, సంగీత నటిస్తున్నారు.




## 'ఉషా పరిణయం' షూటింగ్ ప్రారంభం



ప్రముఖ దర్శకుడు కె.విజయ్ భాస్కర్ మళ్లీ ఓ సరికొత్త ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను రూపొందిస్తున్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో ఉషా పరిణయం పేరుతో రూపొందనున్న ఈ లవ్‌ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ప్రారంభోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. పూజా కార్య క్రమాల అనంతరం హీరో, హీరోయిన్లపై సన్నివేశాల చినరతీకరణతో రెగ్యులర్ షూటింగ్‌ను స్టార్ట్‌చేశారు.. విజయ్ భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా, తాన్వీ ఆకాంక్ష హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది.. వెన్నెల కిశోర్, శివాజీ రాజా , ఆమని, సుధ, ఆనంద్ చక్రపాణి, రజిత, బాలకృష్ణ, సూర్య, మధువాణి తదితరులు ఇతర పాత్రల్లో నటించనున్నారు. ఆర్ఆర్ ధ్రువన్ సంగీతం అందిస్తున్నారు.

## 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' నినాదం...

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది 'ఉక్కు సత్యాగ్రహం'.. ఈచిత్రం ట్రైలర్, సాంగ్స్‌ను గద్దర్ కుమార్తె వెన్నెల విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు.. నాన్నగారు ప్రజల కోసం ఎంతో పాటుపడేవారన్నారు. ఆయన రాసిన పాటలు, గేయాలు అన్ని ప్రజల కోసం, ప్రజా సమస్యల మీదనే ఉండేదన్నారు. కరోనా సమయంలో కూడ తెలుగు రాష్ట్రాలో తిరిగి తన వంతు సేవ చేశారన్నారు.. ప్రజా సమస్యలపై పోరాడే చిత్రాల్లో



ఆయన నటించారని ఈసినిమాలో పాటలు రాయటంతోపాటు నటించినట్టు తెలిపారు. కార్యక్రమంలో బస్‌కండక్టర్, గాయని ఝాన్సీ, దర్శకుడు త్రినాధరావు నక్కిన, విశాపట్నం (చోడవరం) ఎమ్మెల్యే ధర్మశ్రీ, దర్శకుడు సత్యారెడ్డి తదితరులు మాట్లాడారు.

## ఒకే స్టూడియోలో ఇండియన్ 2, తలైవర్ 170 షూటింగ్

లెజెండరీ యాక్టర్స్ సూపర్‌స్టార్ రజనీకాంత్, యూనివర్సల్ స్టార్ హీరో కమల్‌హాసన్.. ఇండియన్ మూవీ ఇండస్ట్రీలో వీరికున్న ఫాలో యింగ్ తెలియంది కాదు.. కెరీర్ ప్రారంభం నుంచి ఇద్దరూ కలిసి ఇండస్ట్రీలోకి పలు చిత్రాల్లో నటిం చారు.. ప్రస్తుతం వీరిద్దరూ ఒకే స్టూడియోలో తమ సినిమాలకు సంబంధించిన షూటింగ్స్‌లో పాల్గొ న్నారు. ఒకే స్టూడియోలో ఉన్నామని తెలుసుకున్నవారు ఒకరినొకరు కలుసు కుని ఆప్యాయంగా గతస్మృతులను తలచు కున్నారు. ఒకే స్టూడియోలో వీర్దిద్దరూ కలుసుకోవటం జరిగి 21 సంవత్సరాలు అయ్యింది. శంకర్ దర్శకత్వంలో



లైకా ప్రొడక్షన్స్ ఇండి యన్2 చిత్రీకరణ చెన్నైలోని ప్రసాద్ స్టూడియో ఎరినాలో జరుగుతోంది. దీనికి సమీపంలో సూపర్‌స్టార్ రజనీ కాంత్ హీరోగా జ్ఞానవేల్ దర్శకత్వం లో టిజె లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న మరో భారీ బడ్జెట్ చిత్రం తలైవర్ 170 షూటింగ్ జరుగుతోంది. దీంతో అగ్రహీరోలిద్దరూ కలుసుకునే అవకాశం లభించింది.

## 'డబుల్ ఇస్మార్ట్'లో మణిశర్మ ఆన్‌బోర్డ్

పూరి జగన్నాథ్ , మెలొడీ బ్రహ్మ మణిశర్మలది బ్లాక్‌బస్టర్ కాంబినేషన్.. పోకిరి, చిరుత, ఇస్మార్ట్ శంకర్ చిత్రాలు చార్ట్‌బస్టర్ ఆడియో, బాక్సాఫీసు హిట్స్‌గా నిలిచాయి.. ఉస్తాద్‌రామ్ పోతినేనితో దర్శకుడు పూరిజగన్నాద్ చేస్తున్న తాజా చిత్రం డబుల్ ఇస్మార్ట్.. కోసం ఈ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ మరోసారి కలిసి పనిచేస్తోంది... ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా ముంబైలో జరుగు



తోంది. బాలీవుడ్ స్టార్ సంజయ్‌దత్ ఈచిత్రంలో ఇంపార్టెంట్ లెన్త్రీరోల్‌లో నటిస్తున్నారు. ఇందులో ప్రముఖ నటీనటులు ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరిజగన్నాథ్, చార్మికౌర్ నిర్మిస్తున్నారు. వచ్చేఏడాది మార్చి 8న శివరాత్రికి తెలుగు, తమిల,కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## ఫుల్‌లెంగ్త్ కామెడీతో 'ప్లాంట్ మ్యాన్'

హారర్ మూవీస్‌తో ఆడియెన్స్‌ను థ్రిల్ చేసిన డైరెక్టర్ పన్నా రాయల్. ఇపుడు నిర్మాతగా మారి డిఎం యూనివర్సిటీ స్టూడియోస్ పతాకంపై ప్లాంట్ మ్యాన్ అనే విభిన్న చిత్రాన్ని ప్రేక్షకులకు అందిస్తున్నారు.ఫస్ట్‌లుక్, లిరికల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. ఫుల్‌లెంగ్త్‌కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది.. డిసెంబర్‌లో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను



ఘనంగా నిర్వహించారు.. డైరెక్టర్ పన్నా రాయల్ కొత్త సంస్థను ప్రారంభించి కొత్తవారిని ప్రోత్స హించాలని, వారికి అవకాశాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు తన డైరెక్షన్‌లో హారర్ బేస్డ్ మూవీస్ వచ్చాయన్నారు. నిర్మాతగా చేస్తుననన ఈచిత్రాన్ని కామెడీబ్యాక్‌డ్రాప్‌లో చేస్తున్నట్టు తెలిపారు. కుటుంబ సమేతంగా అందరూచూడదగ్గ మూవీ అన్నారు.



## 'కలశ' టీజర్

చంద్రజ ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్‌పై బిగ్‌బాస్ ఫేం భానుశ్రీ, సోనాక్షివర్మ, అనురాగ్ కీలకపాత్రల్లో నటించిన చిత్రం 'కలశ'.. కొండ రాంబాబు దర్శకత్వంలో రూపొందింది.. ఈచిత్రాన్ని డాక్టర్ రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మించారు.. షూటింగ్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈసందర్భంగా టీజర్ ఆవిష్కరణ వేడుకను ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. భీమ్లానాయక్ మూవీ డైరెక్టర్ సాగర్ చంద్ర టీజ్‌ను విడుదలచేశారు. బ్యానర్ లోగోనున వివిన్ ఆదిత్య లాంచ్ చేశారు. టైటిల్‌లోగోను యూట సత్యనారాయణ, మోషన్ పోస్టర్‌ను వీరశంకర్ లాంచ్ చేశారు.

## వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు 'జోరుగా హుషారుగా'

బేబి చిత్రంలో నటుడిగా అందరి ప్రశంసలు అందుకున్న హీరో విరాజ్ అశ్విన్.. ఇపుడు హీరోగా చేస్తున్న తాజా చిత్రం జోరుగా హుషారుగా.. పూజిత పొన్నాడ హీరోయిన్‌గా నటించింది.. అను ప్రసాద్ దర్శకుడు, శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్ఎల్‌పి పతాకంపై నిరీష్ తిరువీధుల నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ అండ్ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రాన్ని డిసెంబర్ 1న విడుదల చేస్తున్నట్టు తెలిపారు.. ఇందుకు సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు.. నిర్మాత మాట్లాడుతూ, యూత్‌ఫుల్ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గాఉంటుందన్నారు. అందరినీ ఆకట్టుకునే వినోదం ఉంటుందన్నారు. చూసినవారందరూ ఓ మంచి సినిమా చూసేమనే ఫీలింగ్‌లో ఉంటారన్నారు. విరాజ్ అశ్విన్‌ను కొత్తగా చూస్తారన్నారు. ఆయన పాత్రలో మంచి ఎనర్జీ కూడ ఉంటుందన్నారు. కొత్తదనం ఆశించే ప్రేక్షకులు తప్పకుండా ఈచిత్రాన్ని ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నామన్నారు. సాయికుమార్, రోహిణి, మధునందన్, చమ్మక్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.



## భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి ఘన స్వాగతం



రణస్థలం, నవంబర్ 24, ప్రభాతవార్త

భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి శుక్రవారం జిల్లా పర్యటనకు విచ్చేశారు. ఈసందర్భంగా ఈమెకు ఆపార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు నడుకుదిటి ఈశ్వరరావు మండల కేంద్రం రామతీర్థాలు కూడలి వద్ద ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అఖిల భారత అయ్యప్ప దీక్ష పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటరావు

రణస్థలం, నవంబర్ 24, ప్రభాతవార్త



అఖిలభారత అయ్యప్ప దీక్ష పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొన్ని వెంకటరావు, నాజాన కళావెంకటరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం అఖిలభారత అయ్యప్ప దీక్ష పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డివిఎస్ఎన్ మూర్తి ఆద్వర్యంలో ఈ ఎంపిక జరిగింది. సంఘ ం పరిధిలో జరుగు కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లాలో అన్ని మండలాల్లోను మండల కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు బలివాడ శ్రీనివాసరావు, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చేతి చేపుడు వేలును విరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి

రణస్థలం, నవంబర్ 24, ప్రభాతవార్త



మండల కేంద్రం జెఆర్‌పురంలోని అంబేద్కర్ విగ్రహం చేతి చూపుడు వేలును విరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎపి దళిత మహాసభ రణస్థలం మండలశాఖ డిమాండ్ చేసింది. నేడు దేశంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నాడంటే అది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పెట్టిన బిక్షేనని మరిచిపో వద్దని హెచ్చరించింది. ఈ చర్య ఉద్దేశ పూర్వకంగానే జరిగినట్లుగా భావించి మండలశాఖ శుక్రవారం జెఆర్‌పురం పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసింది. సుమోటోగా కేసు నమోదు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. ఎపి దళిత మహాసభ రణస్థలం మండల శాఖ అధ్యక్షులు పల్ల నీలయ్య, గౌరవ అధ్యక్షులు సాకేటి పోతయ్య, ప్రధాన కార్యదర్శి కుప్పిలి పైడిరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి దుక్క ఆదినారాయణ, ఉపాధ్యక్షులు పల్ల అప్పన్న, సీనియర్ నాయకులు కుప్పిలి సీతప్పడు, దత్తి గోవింద, సహాయ కార్యదర్శులు బంకపల్లి అప్పారావు, మామిడి జగదీశ్వరరావు, కోశాధికారి టొంపల సూరప్పడు, తదితులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పాలనలో జవాబుదారీతనం

### అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వర్తింపు -ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, నవంబర్ 24, ప్రభాతవార్త



రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటినుంచి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం ఆమదాలవలస మండలం శ్రీనివాసచార్యులపేట పంచాయతీ పరిధిలో మండాది ఈసర్లపేట గ్రామల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు గడపలకు వెళ్లి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా చేరుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సేవలు, పథకాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు గడచిన నాలుగున్నర ఏళ్లలో ప్రభుత్వం వివిధ పథకాల రూపంలో అందించిన ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. నిరుపేదల గౌరవాన్ని పెంచేలా జగన్ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఆలోచన, ఆశయానికి ప్రతిరూపంగా ఉన్న గడపగడపకు మన ప్రభుత్వ లక్ష్యం ఉద్దేశాన్ని ఆయన ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం అన్నారు. సాంకేతికపరమైన సంక్షేమ పథకాలు అందకపోతే, గ్రామ సచివాలయం ద్వారా ధరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు. స్థానిక నాయకులు గురుగుబెల్లి ప్రభాకరరావు, పిఏసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు అధికారు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## స్పీకర్ తమ్మినేని తన స్థాయికి దిగజారి ప్రవర్తిస్తున్నారు..

### ఆముదావలస పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు - తక్షణమే స్పీకర్ పదవినుంచి బర్తరఫ్ చేయాలని గవర్నర్‌కు విజ్ఞప్తి -తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ ఆరోపణ

ఆముదాలవలస, నవంబర్ 24, ప్రభాతవార్త



స్పీకర్ తమ్మినేని సీతారాం రాజ్యాంగా బద్ధమైన పదవిలో ఉండి కూడా ఆ పదవికి కళంకం తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. ఈ నేపథ్యం లోనే శుక్రవారం ఆముదాలవలస పోలీస్‌స్టేషన్‌లో స్పీకర్ తమ్మినేని సీతారాంపై బి.వి.రామ్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తి ఎంతో హుందాగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. కానీ ఒక వైసీపీ కార్యకర్తలా ఆయన వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుపై స్పీకర్ తమ్మినేని సీతారామ దూషణలు చేశారన్నారు. తన స్థాయి దిగజారి ప్రవర్తిస్తున్న తమ్మినేని సీతారాంను స్పీకర్ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

## ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రకృతి ఉత్పత్తులు అమ్మకాలు



కొత్తూరు, నవంబర్ 24, ప్రభాతవార్త

కొత్తూరు ఎంపీడీఓ కార్యాలయంలో మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ ఎన్ఎఫ్ఏ గోవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో 10వ వారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకాలు స్టాల్ శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికంగా గిరిజన రైతులు కొండ మీద పండించే వివిధ రకాల పంటలైన జునుములు 10కేజీలు, స్థానికంగా పండించే మునగ 20 కేజీలు, అరటి కాయలు 20 డజన్లు, అరటిపళ్లు 10 డజన్లు, క్రపెండలం 10కేజీలు, సేమదుంపలు 10కేజీలు, వంకాయలు 5 కేజీలు, బీర 5 కేజీలు, కొర్రలు 5 కేజీలు, సామ 5కేజీలు, రాగిపిండి 5 కేజీలు, బ్లాక్ రైస్ అటుకులు 5 కేజీలు, బ్లాక్ రైస్ మరియు రాగిపిండి 2 కేజీలు అమ్మకాలు జరిగాయి. అనంతరం మండల మహిళా సమాఖ్య సమావేశమందిరంలో డివిజన్‌స్థాయి సమీక్షా సమావేశం ఎన్ఎఫ్ఏ గోవింద్‌రెడ్డి మరియు డివిజన్ మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణలు సంయుక్తంగా నిర్వహించారు. ఈ నెలలో సాధించిన ప్రగతి, రాబోయే రబీ సీజన్‌లో ఎటువంటి ఏఏ ఆరుతడి పంటలు వేసుకోవాలో సిబ్బందికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల యూనిట్ ఇన్‌చార్జ్‌లు, ఇతర సిబ్బంది హాజరయ్యారు.

## రేపు సంతబొమ్మాళిలో న్యాయ విజ్ఞాన సదస్సు

సంతబొమ్మాళి, నవంబర్ 24, ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు కోటబొమ్మాళి మండల న్యాయసేవా సంఘం ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు కోటబొమ్మాళి కోర్టు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి సి.హరిప్రియ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

## చెన్నాపురం గ్రామంలో జగనే ఎందుకు కావాలంటే...

నరసన్నపేట, నవంబర్ 24, ప్రభాతవార్త



నరసన్నపేట మండలం చెన్నాపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ మరియు ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవికుమార్, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, జెసిఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, సర్పంచ్ కొంక్యాన నర్సింహమూర్తి, ఎంపీటీసీ విశ్వనాథం, జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాల్, నరసన్నపేట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొలంబడి రైతులకు ధృవీకరణ పత్రం



బూర్జ, నవంబర్ 24, ప్రభాతవార్త

మేలైన యాజమాన్య పద్ధతులు ఆచరిస్తున్న పాలవలస, అన్నంపేట పరిధిలో గల 55 మంది పొలంబడి రైతులకు ధృవీకరణపత్రాలను జారీ చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణసంస్థ అధికారి పి.వెంకటరావు అన్నారు. శుక్రవారం పి.రామన్నపేటలో వ్యవసాయశాఖ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయశాఖ ఏడీలు సిహెచ్ వెంకటరావు, బొడ్డేపల్లి రాజగోపాలరావు, మండల వ్యవసాయశాఖ అధికారి వి.రాజేశ్వరరావు సిబ్బంది, వన సహజ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి వరి పంట పొలాలను పరిశీలించారు. పొలంబడి ద్వారా మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తున్న రైతులు వారీగా నమోదు చేసిన రికార్డులు, డాక్యుమెంట్స్ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహా సంచాలకులు మాట్లాడుతూ పంట ఉత్పత్తుల శాంపిల్స్‌ని సేకరించి పురుగు మందుల అవశేషాలు నిమిత్తం రాష్ట్రస్థాయి ప్రయోగశాలకు పంపించడం జరుగుతుందని వాటి ఫలితాలు ఆధారంగా పొలంబడి రైతులకు ధృవీకరణపత్రాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. సేంద్రీయ పద్ధతులను ఆచరించిన రైతులను, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చిన్నమ్ముడు, జగన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన సహజ రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధి గణేశ్వరరావు, శివప్రసాదరావు, పొలంబడి రైతులు పవన వరలక్ష్మి, పనస తవిటినాయుడు, వావిలాపల్లి తవిటినాయుడు, కూర్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ స్కూల్ జోనల్ కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబర్చిన జ్ఞానజ్యోతి విద్యార్థులు



నరసన్నపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

76వ అంతర పాఠశాల జోనల్ గ్రీన్ పోటీల్లో కళింగపట్నంలో జరిగిన కబడ్డీ పోటీలోల ప్రథమస్థానం గెలుపొందిన శ్రీజ్ఞానజ్యోతి స్కూల్ నరసన్నపేట విద్యార్థులలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను శుక్రవారం స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించి అభినందించారు. చదువులతో పాటు క్రీడల్లో కూడా ఉన్నత స్థానం సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. అంతేకాకుండా విద్యార్థుల మనో వికాసానికి క్రీడలు ఎంతో తోడ్పడుతాయని క్రీడల్లో నైపుణ్యత ప్రదర్శించేలా విద్యార్థులను తీర్చిదిద్దిన పాఠశాల పీఈటిని యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీజ్ఞానజ్యోతి స్కూల్ యాజమాన్యం బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ, పాగోటి లక్ష్మి, స్కూల్ పిఇటి లబ్బ కిరణ్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంద పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిషేధించాలి : సర్పంచ్ రామచంద్రరావు



ఆముదాలవలస, నవంబర్ 24, ప్రభాతవార్త

గ్రామాల్లో అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది సమన్వయంతో బాల్య వివాహాలను నిరోధించవల్సిన అవసరం ఎంతైనా ఉందని కట్టాచార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. శుక్రవారం సచివాలయంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని అన్నారు. 18 సంవత్సరాల తర్వాతే వివాహాలు జరపాలని అన్నారు. 18 సంవత్సరాలు దాటకుండా ఎవరైనా పెళ్లి చేస్తే వారిపై కఠిన చర్యలు అధికారులు చేపడతారని అన్నారు. అలాగే సచివాలయం పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై నివేదిక తయారు చేసి ప్రణాళికలు సిద్ధం చేయాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్ అభివృద్ధికి సహకారమందిస్తాం



ఇచ్ఛాపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

క్రికెట్ అభివృద్ధికి సహకారమందిస్తామని ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ క్రీడామైదానాల అభివృద్ధి సలహాదారు మరియు మాజీ రంజీ క్రికెట్ ప్లేయర్ ఎం.ఎస్.కుమార్ అన్నారు. ఆయన సురంగిరాజా క్రీడామైదానాన్ని పరిశీలించారు. క్రికెట్ నెట్‌ను పరిశీలించారు. క్రికెట్ స్థానికంగా అభివృద్ధి చెందుతుండడంతో ప్రశంసించారు. ప్రోత్సహించేందుకు మరింత కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ సంఘం సభ్యులు ఇలియాజ్ అహ్మద్, లాల్, స్పెషల్ కోచ్ కృష్ణమోహన్, ఐసిసి క్లబ్ అధ్యక్షులు దాసరి రాజు, సబ్‌సెంటర్ సభ్యులు అలీంఖాన్, బత్తుల రమణ, బత్తిన నాగరాజు,కోచ్ గోపి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సామాజిక భవనం స్థలం కేటాయింపును నిరసిస్తూ ఆందోళన



ఇచ్ఛాపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

పాతాళేశ్వర ఆలయానికి వెళ్లే దారిలో క్రైస్తవ సామాజిక భవనానికి స్థలం కేటాయించాలని నిరసిస్తూ హిందువులు ఆందోళన చేపట్టారు. రామలింగేశ్వర ఆలయం నుంచి అయ్యప్ప స్వామి భక్తులు, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు హిందువాదులు ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఇన్‌చార్జ్ తహశీల్దార్ గురుప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. నర్తు అప్పారావు, దుర్గా గురుస్వామి, కొండ శంకర్‌రెడ్డి, బుద్దాల నిర్మలారెడ్డి, జన్నెల వరప్రసాద్, ఆశి చిరంజీవులురెడ్డి, బచ్చు జగన్, దక్కత విశ్వనాథరెడ్డి, తిప్పన కూర్మారెడ్డి, మన్యాల విఘ్నేష్, బోర తులసీరావు, శేఖర్, దొరబాబురెడ్డి, సత్యం, గవరయ్య, తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి ఉండాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

బాల్య వివాహాల నిర్మూలనకు అందరు కట్టుబడి ఉండాలని 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్‌యాదవ్ అన్నారు. వార్డు సచివాలయం పరిధిలో మహిళ పోలీస్ సుమిత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఆర్‌పిలు, వలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాలిన గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం క్షేత్రంలో అలరించిన సంగీత విభావరి



ఇచ్ఛాపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

ప్రసిద్ధ ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం సింహాచలం వరహాలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో సంగీత విభావరి జరిగింది. టి.బరంపురం తిప్పన ధనుంజయరెడ్డి సంగీత బృందం గాత్రకచేరి నిర్వహించారు. కాతిల ధనవతి, కాతిల రుక్మిణి, పటాన రాహిత్య తదితరులు గాత్రం అందించగా వినోద్‌కుమార్ వాయిద్య సహకారం అందించారు. కళావేదిక ఇన్‌చార్జ్ మారుతీరావు బృందాన్ని అభినందించారు.

## పురందేశ్వరి పర్యటనకు తరలిన బీజేపీ నాయకులు



ఇచ్ఛాపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా జిల్లాకు వస్తుండడంతో స్థానిక నాయకులు పెద్దఎత్తున తరలి వెళ్లారు. బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలరెడ్డి ఆధ్వర్యంలో వీరంతా తరలి వెళ్లారు. బర్రి రామ్మూర్తి, సాలిన కిషోర్‌యాదవ్, కృష్ణవేణి, నీలవేణి, హేమ, తులసీరావు, సుశీల తదితరులు తరలి వెళ్లారు.

## ఖోఖో పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు



ఇచ్ఛాపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 14 బాలికల రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో డొంకూరు విద్యార్థులు సత్తా చాటారు. ఈ నెల 9 నుంచి 11 వరకు చిత్తూరు జిల్లా బంగారుపల్లెలో జరిగిన పోటీల్లో ఎర్ర భవానీ, దున్న మీన జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి రజత పతకం పొందారు. జాతీయ పోటీల్లో జట్టుకు స్టాండ్‌బైగా ఎర్ర భవానీ ఎంపికయ్యారు.




టెక్కలి క్యాంపు కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి చేతుల మీదుగా కంచరాన తిరుపతిరావు స్వీయ దర్శకత్వంలో నిర్మించిన పల్లెగూటికి పండగొచ్చింది సినిమా ప్రీ రిలీజ్ బ్రోచర్ ఆవిష్కరించారు. ప్రభాతవార్త - టెక్కలి:



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



ఇచ్ఛాపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

కొళిగాం బిసి బాలుర వసతి గృహం విద్యార్థులకు ప్రభుత్వం దుప్పట్లు పంపిణీ చేసింది. వీటిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ కాంతారావు, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ పూండి, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే సచివాలయం మహిళా పోలీస్ ప్రమీల ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సమావేశం నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మిను, అమిత, సోమేశ్వరరావు, వర్ష, దేవకి, పాపారావు, కేశవరావు, జగ్గారావు, పాల్గొన్నారు.

## సేంద్రియ ఉత్పత్తులపై ఫీల్డ్ ప్రదర్శన



ఇచ్ఛాపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి.జెడ్.సి డిగ్రీ మూడవ సంవత్సరం విద్యార్థులకు సేంద్రీయ ఉత్పత్తులపై ఫీల్డ్ ప్రదర్శన నిర్వహించారు. భిర్లంగిలో సేంద్రీయ ఆహార పంటలపై అవగాహన కల్పించారు. బోటనీ లెక్చరర్ బృందావన్ సాహు ఆహార పంటల పెంపకంలో మెలకవలు నేర్పించారు. రసాయన ఎరువులు వాడడం వలన కలిగే అనర్థాలు, సేంద్రీయ ఎరువులు వాడకం వల్ల కలిగే లాభాలు గురించి వివరించారు.

## పాతాళేశ్వర ఆలయం వద్ద సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



ఇచ్ఛాపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 17 వార్డు పాతాళ సిద్దేశ్వర ఆలయం నుంచి రైల్వే టన్నెల్ వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. 10లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి భూమిపూజ చేశారు. కమిషనర్ ఎన్.రమేష్, కౌన్సిలర్ ప్రతినిధి టెంక లోకేష్, బొబ్బిలి నర్సింహులు, పిలక సంతు, జెఇ కామేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగితే సహించేదు లేదు

### తహశీల్దార్ చందక సత్యన్నారాయణ



వీరఘట్టం, నవంబర్ 24, ప్రభాతవార్త

వీరఘట్టం మండలంలో ఓటర్ల జాబితాలో అవకత వకలు జరిగితే సహించేది లేదని, ఖచ్చితమైన ఓటరు జాబితాలను రూపొందించాలని తహశీల్దార్ చందక సత్యన్నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సూపర్‌వైజర్లుతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 65 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని ఇందులో 223 నుంచి 287 వరకు పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. మండలంలో సుమారు 56000 వరకు ఓటర్లు ఉన్నారన్నారు. బిఎల్‌ఓలు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాలను నిశితంగా పరిశీలించాలని ఆయన అన్నారు. పిఎస్ఈ, డిఎస్ఈలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఫోటోలు, డేటా సరిగా ఉన్నది లేనిది సరి చూడాలన్నారు. అలాగే ఒక వ్యక్తికి ఒక దగ్గర మాత్రమే ఓటు హక్కు కలిగి ఉండాలని ఓటరు మృతి చెందినా లేదా వివాహం జరిగి వేరే చోటుకి వెళ్లిన ఆయా ఓట్లను తొలగించాలని ఆయన అన్నారు. సూపర్‌వైజర్లు బిఎల్‌ఓలకు ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేయాలన్నారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితాలను తయారు చేయాలన్నారు. సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ఏపీ జూనియర్ ఇంటర్ జిల్లా సాఫ్ట్ టెన్నీస్‌కు జిల్లా టీం పయనం



పాతపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

కాకినాడ డిఎస్ఎ టెన్నిస్ గ్రౌండ్‌లో ఈ నెల 25, 26 తేదీల్లో జరగబోవు ఎంపి సబ్ జూనియర్ జిల్లా సాఫ్ట్ టెన్నిస్ చాంపియన్‌షిప్ టోర్నమెంట్‌కు జిల్లా నుంచి సాఫ్ట్ టెన్నిస్ టీం పయనం అవుతుందని సాఫ్ట్ టెన్నిస్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న తెలిపారు. జరగబోవు ఈ పార్లమెంటులో బాగా ఆడి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని కోరారు. వీరికి అసోసియేషన్ సభ్యులు, పిఇటి, పిడిస్ టీం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్నతో పాటు పీఈటి, పిడిస్ గౌరవ అధ్యక్షులు వై.శేఖర్‌బాబు, పీడీలు కృష్ణ, శ్రీను, పీఈటీ లోకేశ్వరరావు, సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి దొర లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించిన సిఐ



పాతపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

పాతపట్నం మండల కేంద్రంలో సిఐ, ఎస్సైలు సంయుక్తంగా ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వినోద్‌బాబు మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి పాసింజర్లను గాని స్కూల్ విద్యార్థులను గాని తీసుకు వెళ్లకూడదని అలాగే ర్యాష్ డ్రైవింగ్ చేయవద్దని, ప్రయాణీకులతో అమర్యాదగా మాట్లాడవద్దని, ఎవరైనా మద్యం సేవించి ఆటో నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని మీ దృష్టికి మద్యం సేవించి ఆటో డ్రైవ్ చేసినట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆటోలో పెరిమిట్, టాక్స్ ఇన్సురెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, లేని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే స్కూల్ పిల్లలను తీసుకు వెళ్తున్న ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా వారి ఆధార్‌కార్డు డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఆటోలో ఎంత మంది పిల్లలు వెళ్తున్నారు, విద్యార్థుల పేర్లు, అడ్రస్‌లు తప్పనిసరిగా పోలీస్‌స్టేషన్‌కు అందజేయాలని తెలిపారు. ఎస్సై మహమ్మద్ యాసిన్ మాట్లాడుతూ ఆటోలో స్కూల్ పిల్లలు ఆరుగురికి మించి తీసుకు వెళ్లవద్దని స్కూల్‌పిల్లలను తీసువెళ్లేటప్పుడు చాలా జాగ్రత్తగా వెళ్లాలని టైం అయిపోతుందని స్పీడ్ డ్రైవింగ్ చేసి ప్రమాదాలు తేవద్దని హెచ్చరించారు. సిఐ వినోద్‌బాబు, ఎస్సై మహమ్మద్ యాసిన్, ఎఎస్సైలు సింహాచలం, శ్రీనివాసరావు, పాతపట్నం, కొరసవాడ ఆటో యూనియన్ లీడర్లు, ఆటో డ్రైవర్‌లు పాల్గొన్నారు.

## నాడు-నేడు మరమ్మతు పనులపై శిక్షణ



పాతపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

పాతపట్నం మండలం మహిళా సమైక్య భవనంలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు అంగన్వాడీ కార్యకర్తలకు నాడు నేడు రిపేర్ పనులపై శిక్షణ కార్యక్రమం జరిగింది. పాతపట్నం, మెళియాపుట్టి మండలాల పరిధిలో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో సిడిపిఓ విమలారాణితో పాటు డిఈఓ మరియు సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష



సోంపేట నవంబర్ 24, ప్రభాతవార్త

సోంపేట మండలం ఎంపీడీఓ కార్యాయంలో ఎంపీడీఓ బి.వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంజనీరింగ్ సహాయకులు, హౌసింగ్ సిబ్బందితో గృహనిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణతో హౌసింగ్ ఏఈ శివరామ కృష్ణారావు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

25-11Pg10exHMNWJQE:Layout 1 1/1/02 5:55 AM Page 1



# పదో సీజన్‌కు సిద్ధమైన కబడ్డీ మెగా లీగ్

## డిసెంబరు 2 నుండి ఫిబ్రవరి 21వ వరకూ పోటీలు
## జనవరి 19 నుండి 24 వరకూ హైదరాబాద్ వేదిక
## షెడ్యూల్ విడుదల చేసిన భారత్ కబడ్డీ అసోసియేషన్




**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** కబడ్డీ లీగ్ పదో సీజన్ త్వరలోనే ప్రారంభం కాబోతోంది. ఈ పదో సీజన్ డిసెంబరు 2వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. దాదాపు రెండున్నర నెలల పాటు ప్రేక్షకులను అలరించనున్న ఈ లీగ్ పోటీలు 2024 ఫిబ్రవరి 21న ముగియనుంది. ఈ సారి పోటీల్లో మొత్తం 12 జట్లు పాల్గొంటున్నాయి. ఇప్పటికే 9 సీజన్లు పూర్తి చేసుకున్న ఈ లీగ్ పోటీలు అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎకెఎఫ్ఐ) ఇప్పుడు పదో సీజన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ మెగా ప్రొఫెషనల్ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ద్వారా గ్లోబల్ లెవల్లో పాపులర్ ఆటగా పదో సీజన్‌కు సిద్ధమవుతోంది. పోటీలకు సంబంధించిన షెడ్యూల్‌ను భారత్ కబడ్డీ ఫెడరేషన్ ఖరారు చేసింది. డిసెంబరు 2 నుండి 7 వరకూ అహ్మదాబాద్‌లోను, 8 నుండి 13 వరకూ బెంగుళూరులోను, 15 నుండి 20 వరకూ పూనేలోను, 22 నుండి 27 వరకూ చెన్నైలోను, డిసెంబరు 29 నుండి 2024 జనవరి 3 వరకూ నోయిడాలోను, 5 నుండి 10 వరకూ ముంబై లోను, 12 నుండి 17 వరకూ జైపూర్‌లోను, 19 నుండి 24 వరకూ హైదరాబాద్‌లోను, 26 నుండి 31 వరకూ పాట్నాలోను, ఫిబ్రవరి 2 నుండి 7 వరకూ ఢిల్లీ వేదికగా ఈ పోటీలు జరగనున్నాయి. భారత్‌లో ఐపీఎల్, పీఎస్ఎల్ తర్వాత ఆ స్థాయిలో ఫాలోయింగ్ ఉన్న ప్రొపెషనల్ కబడ్డీ లీగ్ పోటీల్లోనూ ఆటగాళ్లపై కోట్ల వర్షం కురుస్తోంది. అయితే ఈ సీజన్లో ప్రైజ్ మనీ ఎంత అనే వివరాలు ఆసక్తిని రేపుతున్నాయి. ఈ మెగా లీగ్ పోటీల్లో విజేతతో పాటు, మొదటి ఆరు స్థానాల్లో నిలిచిన అన్ని జట్లకూ ప్రైజ్ మనీ ఇవ్వనుంది. ఆటగాళ్లతో పాటు, రిఫరీలకూ కూడా ప్రైజ్ మనీ ఉంటుందని భారత్ కబడ్డీ ఫెడరేషన్ తాజాగా వెల్లడించింది. ప్రొఫెషనల్ కబడ్డీ లీగ్ పద సీజన్‌లో మొత్తం ప్రైజ్ మనీ 8 కోట్ల రూపాయలుగా ఉంది. ఐదో సీజన్ నుండి ప్రతీ సీజన్‌లోనూ మొత్తం ప్రైజ్ మనీని భారత్ కబడ్డీ ఫెడరేషన్ ఈ విధంగానే ప్రకటిస్తూ వస్తోంది. ఇందులో విన్నర్, రన్నరప్‌త పాటు, ఆరో స్థానం వరకూ నిలిచిన జట్లు, ఆటగాళ్లు, రిఫరీలకు ప్రైజ్ మనీని అందించనుంది. ఈ కబడ్డీ మెగా లీగ్ పోటీల్లో విజేతకు 3 కోట్ల రూపాయలు, రన్నరప్‌కు 1.8 కోట్ల రూపాయలు, మూడు, నాలుగు స్థానాలు వచ్చిన వాటికి ఒక్కొక్కరికి 90 లక్షల రూపాయలు, ఐదు, ఆరు స్థానాలకు సంబంధించి ఒక్కో జట్టుకు 45 లక్షల రూపాయలు చొప్పన ప్రైజ్ మనీ ఉంటుంది. ఈ విధంగా మొత్తం 8 కోట్ల రూపాయల ప్రైజ్ మనీలో 7.5 కోట్ల రూపాయలను టాప్ 6 జట్లకు పంచుతారు. ఇక మిగిలిన 50 లక్షల రూపాయలను వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ఆటగాళ్లు, రిఫరీలకు అందచేస్తారు. ఇందులో భాగంగా మోస్ట్ వాల్యబుల్ ప్లేయర్‌కు 15 లక్షల రూపాయలు, బెస్ట్ రైడర్‌కు 10 లక్షల రూపాయలు, ఏస్ డిఫెండర్‌కు 10 లక్షల రూపాయలు, ఉత్తమ డెబ్యుటెండ్‌కు 8 లక్షల రూపాయలు, బెస్ట్ రిఫరీ మేల్, ఫిమేల్‌కు ఒక్కొక్కరికి 3.5 లక్షల రూపాయలు చొప్పున ప్రైజ్ మనీని ఇవ్వాలని భారత్ కబడ్డీ ఫెడరేషన్ నిర్ణయించింది.

# డేవిస్ కప్‌లో వరల్డ్ నంబర్ 1గా జకోవిచ్

## నోరీపై నొవాక్ ఘన విజయం



**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక డేవిస్ కప్‌లో వరల్డ్ నెంబర్ 1గా నోవాక్ జకోవిచ్ జోరు కొనసాగిస్తున్నాడు. స్పెయిన్‌లో శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో బ్రిటన్‌కు చెందిన కామెరూన్ నోరీపై గెలుపొందాడు. ఏకపక్ష పోరులో జకోవిచ్ 6-4, 6-4తో నోరీని చిత్తు చేశాడు. సింగిల్స్‌లో ఈ స్టార్ ప్లేయర్‌కు ఇది వరుసగా 21వ విజయం కావడం విశేషం. దాంతో బ్రిటన్‌కు 2-0 ఆధిక్యంతో సెర్బియా జట్టు డేవిస్ కప్ సెమీస్‌కు దూసుకెళ్లింది. ఈ మూడేండ్లలో ఆ జట్టుకు ఇది రెండో సెమీస్ కావడం గమనార్హం. మరో విషయం ఏమిటంటే జకోవిచ్‌కు ఈ టోర్నీలో ఇది 44వ విజయం. తద్వారా డేవిస కప్ చరిత్రలో విజయవంతమైన సెర్బియా ఆటగాడిగా జకోవిచ్ గుర్తింపు సాధించాడు. తదుపరి మ్యాచ్‌లో సెర్బియా, జన్నిక్ సిన్నర్ నేతృత్వంలోని ఇటలీతో తలపడనుంది.
దేశం తరపున ఆడటం ఎల్లప్పుడూ కొత్త ఉత్సాహాన్ని ఇస్తోందని ఈ సందర్భంగా జకోవిచ్ తెలిపాడు. సుదీర్ఘ టోర్నీలో తాము మంచి స్థితిలో ఉన్నామని, తర్వాత ఇటలీతో ఆడనున్నట్లు తెలిపాడు. ఇటలీ జట్టు బలమైనది అయినప్పటికీ తమ గెలుపు కోసం కోర్టులో సర్వశక్తులూ ఒడ్డుతామని మ్యాచ్ అనంతరం స్పష్టం చేశారు. కాగా మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌పై 2-1తో ఇటలీ గెలుపొందింది. ఈ వారంలోనే జరిగిన ఏటీపీ ఫైనల్స్‌లో జకోవిచ్, సిన్నర్ ఎదురుపడ్డారు. రెండు సెట్లలో ఆధిపత్యం చెలాయించిన జకోవిచ్ రికార్డు స్థాయిలో 7వ సారి ఛాంపియన్‌గా నిలిచాడు.

## అత్యధిక సిక్సర్లు చేసిన భారత్ వికెట్ కీపర్‌గా ఇషాన్ రికార్డు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** టీ20 ఫార్మాట్ ఒకే మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత వికెట్ కీపర్‌గా ఇషాన్ కిషన్ రికార్డు కెక్కాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య విశాఖ వేదికగా జరిగిన తొలి టీ20 సిరీస్‌లో భారత జట్టు చిచ్చరపిడుగు ఇషాన్ కిషన్ ప్రత్యర్థి జట్టు బౌలర్లను ఉతికారేస్తూ హాఫ్ సెంచరీలతో రాణించాడు. 208 పరుగుల ఛేదనలో సుడిగాలి ఇన్నింగ్స్ ఆడిన ఇషాన్ కేవలం 39 బంతుల్లోనే 5 సిక్సర్లతో 58 రన్స్ చేశాడు. దాంతో గతంలో రిషభ్ పంత్ పేరిట ఉన్న సిక్సర్ల రికార్డు బద్దలు కొట్టినట్లయింది. 2019లో పంత్ వెస్టిండీస్‌పై 42 బంతుల్లోనే 4 సిక్సర్లతో 65 పరుగులు చేశాడు. ఇప్పుడు విశాఖలో ఇషాన్ 5 సిక్సర్లు కొట్టి పొట్టి ఫార్మాట్ ఒకే మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత వికెట్ కీపర్‌గా గుర్తింపు సాధించాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరపున దంచికొట్టిన ఇషాన్ రెండేళ్ల క్రితం టీ20ల్లో అరగేట్రం చేశాడు. ఇప్పటి వరకూ 30 టీ20 మ్యాచ్‌ల్లో ఈ లెఫ్ట్ హ్యాండర్ 25.65 సగటుతో 744 పరుగులు కొట్టాడు. అందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# చైనా మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్లోకి భారత్ స్టార్ షట్లర్ ప్రణయ్



**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** భారత్ స్టార్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ చైనా మాస్టర్స్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. మెన్స్ సింగిల్ ప్రికార్వర్టర్స్‌లో ఎనిమిదో సీడ్ ప్రణయ్ 21-12, 21-18తో డెన్మార్క్‌కు చెందిన మాగ్నస్ జొనాసెన్‌పై ఉత్కంఠ భరితంగా సాగిన గేమ్‌లో విజయం సాధించాడు. 40 నిముషాల మ్యాచ్‌లో భారత్ ప్లేయర్ 6-1 లీడ్‌తో తొలి గేమ్‌ను మొదలు పెట్టాడు. కానీ వెంటనే తేరుకున్న జొనాసెన్ క్రాస్ కోర్టు ర్యాలీలతో 8-6, 14-11తో ముందంజ వేశాడు. ఈ దశలో తన అనుభవాన్ని ఉపయోగించిన ప్రణయ్ లాంగ్ ర్యాలీస్‌తో తన ప్రత్యర్థిని నిలువరించి ఉత్కంఠ మధ్య గేమ్‌ను గెలిచాడు. రెండో గేమ్‌లో ఇద్దరూ 15-15, 18-18 స్కోరుతో సమంగా నిలిచారు. చివర్లో ప్రణయ్ సూపర్ స్మాష్‌లతో విన్నర్‌గా నిలిచాడు. క్వార్టర్స్‌లో ప్రణయ్ జపాన్‌కు చెందిన కొడాయ్ నరోకాతో తలపడుతున్నాడు. మెన్స్ డబుల్స్ ప్రిక్వార్టర్స్‌లో టాప్‌సీడ్ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ షెట్టి 21-15, 21-16తో జపాన్‌కు చెందిన అకీర కోగా, తైచి సైటోపై గెలిచి క్వార్టర్స్‌లోకి ప్రవేశించారు.

# హజారే ట్రోఫీలో హైదరాబాద్ బోణీ

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** దేశవాళీ వన్డే టోరీన విజయ్ హజరే ట్రోఫీలో హైదరాబాద్ జట్టు ఘుశుభారంభం చేసింది. జైపూర్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌కు సంబంధించి ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్న హైదరాబాద్ విజయ్ హజారే ట్రోఫీలో బోణీ చేసింది. మణిపూర్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. మణిపూర్ నిర్దేశించిన 204 పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ 5 వికెట్లు కోల్పోయి 29.5 ఓవర్లలోనే ఛేదించింది. టార్గెల్ ఛేజింగ్‌లో కెప్టెన్ రాహుల్ సింగ్ 70 పరుగులతోను, చందన్ సహానీ 41 పరుగులతో నిలకడగా ఆడటంతో తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో మణిపూర్‌పై గెలిచింది. టాస్ ఓడిన మణిపూర్ 50 ఓవర్లలో 203 పరుగులకు ఆల్ ఔట్ అయింది. మిటనన కిషంగ్ బామ్ 41 పరుగులు, బికాస్ సింగ్ 41 పరుగులు, ప్రియోజిత్ 38 పరుగులు, జాన్సన్ సింగ్ 35 పరుగులతో రాణించారు. రవితేజ 3 పరుగులు, రణ్‌రెడ్డి, తనయ్ త్యాగరాజన్ చెరో రెండు వికెట్ల తీశారు. తర్వాత హైదరాబాద్ 29.5 ఓవర్లతో 5 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసి విజయం సాధించింది. రోహిత్ నాయుడు 27 పరుగులు, రాహుల్ బుద్ధి 26 పరుగులు, రవితేజ 23 పరుగులతో నాటౌట్‌గా ఫర్వాలేదనిపించారు. కాగా మణిపూర్ బౌలర్లలో కిషాన్ సింఘా 3 వికెట్లతో రాణించగా, రేక్స్ రాజ్‌కుమార్‌న, బిశ్వర్జిత్ చెరో వికెట్ తీసుకున్నారు. మరోవైపు ఆంధ్ర జట్టు ఓటమితో టోర్నీని మొదలుపెట్టింది. తొలి మ్యాచ్‌లో ఆంధ్ర జట్టుపై హిమాచల్‌ప్రదేశ్ 7 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆంధ్ర జట్టు 47.3 ఓవర్లలో 206 పరుగులు చేసి ఆలౌట్ కాగా, హిమాచల్‌ప్రదేశ్ 43.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 212 పరుగులు చేసి విజయం సాధించింది. కాగా వన్డే ప్రపంచ కప్‌తో పాటు, ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు పక్కనపెట్టిన సెలక్టర్లకు స్పిన్నర్ యుజువేంద్ర చాహల్ తన ప్రదర్శనతో గట్టి సమాధానం ఇచ్చాడు. విజయ్ హజారే ట్రోఫీలో హర్యానా తరపున ఆడుతున్న చాహల్ ఉత్తరాఖండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే 6 వికెట్లతో దుమ్ము రేపాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన ఉత్తరాఖండ్ చాహల్ స్పిన్ మాయలో చిక్కుకుని 47.4 ఓవర్లలోనే 207 పరుగులకే కుప్పకూలింది.

# స్టాక్ మార్కెట్, రియాల్టీ..దీర్ఘకాలిక రాబడికి ఏది బెటర్!

**ముంబై, నవంబరు 24:** పెట్టుబడుల విషయంలో స్వల్పకాలంలో రాబడి ఇచ్చే వాటి కంటే దీర్ఘకాలిక పొదుపు మార్గాల్లో పెట్టుబడి పెడితే మంచి రాబడి వస్తుంది. కానీ దీర్ఘకాలంలో పెట్టుబడికి ఏ రంగం మంచిదో తెలియక చాలా మంది తికమక పడుతూ ఉంటారు. మార్కెట్ నిపుణులు మాత్రం దీర్ఘకాలిక రాబడి కోసం స్టాక్ మార్కెట్‌తో పాటు రియల్ ఎస్టేట్ పెట్టుబడితో మంచి రాబడి పొందవచ్చని సూచిస్తున్నారు. అయితే ఈ రెండు రంగాల్లో ఏది మంచిదో తెలుసుకోవడానికి చాలా మంది నిపుణులను ఆశ్రయిస్తున్నారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడానికి ఒకేసారి సొమ్ము కావాల్సి ఉంటుంది. ముఖ్యంగా మార్కెట్‌లో భూమి సంబంధించిన వివరాలు తెలుసుకున్నాకే పెట్టుబడి పెట్టాలి. అయితే రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెడితే దీర్ఘకాలంలో చాలా లాభాలు ఉంటాయి. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి అంటే ప్రత్యక్ష ఆస్తికి నమూనా. మన పెట్టుబడి ఎల్లప్పుడూ మనకు కనిపిస్తూనే ఉంటుంది. ప్రస్తుత రోజుల్లో ద్రవ్యోల్బణం అనేది తప్పనిసరిగా ఉంటుంది. ఇలాంటి సందర్భంగా మార్కెట్లో భూముల ధరలు పెరుగుతాయి. తద్వారా పెట్టుబడిపై మంచి రాబడి వస్తుంది. మనం కొంటున్న భూమి మంచి ప్రైమ్ ఏరియాలో ఉంటే దారిలో స్థిర ఆదాయం వస్తుంది. ముఖ్యంగా భూమి అద్దెకివ్వడంతో పాటు అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి భాగస్వామ్య పద్ధతి డెవలప్ చేసుకుంటే మంచిరాబడి వస్తుంది. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి లిక్విడ్ క్యాష్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. మనకు ఏదైనా అవసరం వచ్చి డబ్బు అర్జెంట్‌గా కావాల్సి వస్తే నగదు రూపంలో డబ్బు అందుబాటులో ఉండదు. ఎందుకంటే మనం కొన్న భూమి వేరే వాళ్లకు అమ్మేదాకా డబ్బు చేతికి రాదు. అయితే ప్రైమ్ ఏరియాల్లో భూమిని కొంటే మంచి రాబడి వచ్చినా ప్రభుత్వం ఏదైనా రహదారి విస్తరణకు నామ మాత్రపు ధరకు భూమిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటుంది. స్టాక్ మార్కెట్ ప్రతి పెట్టుబడిదారుడికి అవకాశాలు ఉంటాయి. అయితే నష్టాల విషయంలో అవగాహనతో మాత్రమే పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. స్టాక్ మార్కెట్‌లు అంటే లిక్విడ్ క్యాష్‌కు అనువైన పెట్టుబడి ఎంపిక. మనకు సొమ్ము అవసరమైనప్పుడు మన స్టాక్‌లను విక్రయించి నగదు పొందవచ్చు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడితో ఊహించని రీతిలో రాబడి కూడా వచ్చే అవకాశం ఉంటుంది. అయితే రియల్ ఎస్టేట్‌తో పోలిస్తే స్టాక్ మార్కెట్లో చాలా చిన్న మొత్తంతో పెట్టుబడి పెట్టవచ్చు.

## ఇన్వెస్టర్లకు సెబి చీఫ్ హెచ్చరిక!

**ముంబై, నవంబరు 24:** ఒకప్పుడు స్టాక్ మార్కెట్లు అనగానే కంపెనీలు, వాటి షేర్లలో పెట్టుబడిఅంటూ ప్రజలు అనుకునే వారు. కానీ ప్రస్తుతం లక్షాధికారి కావాలంటే ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్ మార్గంగా అనేక మంది నయా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. అయితే వాస్తవానికి ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ చేసేవారిలో దాదాపు 90 శాతం మంది నష్టాలను మూటకట్టుకుంటున్నట్లు వెల్లడైంది. దీంతో అనేక మంది రిటైల్ ఇన్వెస్టర్లు తమ డబ్బును కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ ఇన్వెస్టర్లు ఎందుకు వీటిలో పెట్టుబడి కోసం ఆత్రుత పడుతున్నారో తెలియడంలేదని, ఈ ధోరణిని చూసి తాను ఆశ్చర్యపోవటంతో పాటు అయోమయానికి లోనయ్యాయని మార్కెట్ రెగ్యులేటర్ సెబి చీఫ్ మాధబి పూరి బుచ్ అభిప్రాయపడ్డారు. దీర్ఘకాలికపెట్టుబడులు, రాబడులపై ఇన్వెస్టర్లు దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని మాధబి అభిప్రాయపడ్డారు. ఈ వ్యూహం ద్వారా ద్రవ్యోల్బణాన్ని అధిగమించే రాబడులను పెట్టుబడిదారులు పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఆసియాలోని పురాతన స్టాక్ మార్కెట్ బిఎస్ఇలో ఇన్వెస్టర్ రిస్క్ రిడక్షన్ యాక్సెస్ (ఐఆర్ఆర్ఎ) ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించిన సందర్భంగా బుచ్ ఈ కామెంట్స్ చేశారు. ఎఫ్అండ్ఒ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న 45.24లక్షల మంది ఇన్వెస్టర్లలో కేవలం 11శాతం మంది మాత్రమే లాభాలను పొందుతున్నట్లు ఇటీవలచేసిన పరిశోధన గణాంకాలు స్పష్టం చేశాయి. 2019 ఆర్థిక సంవత్సరం నుంచి ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న వారి సంఖ్య ఏకంగా 500 రెట్లు పెరిగినట్లు రీసెర్చ్ వెల్లడించింది. నష్టాల నుంచి తప్పించుకునేందుకు ప్రతి ఒక్కరూ దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహాలవైపు మొగ్గుచూపాలని మాధబిబుచ్ అభ్యర్థించారు. ప్రధానంగా ఎఫ్అండ్ఒ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న వారిలో మూడోవంతు మంది 20-30 యేళ్ల వయస్సు మధ్య వారేఉన్నారని వెల్లడైంది. ఒక వ్యాపారి అతని,ఆమె బ్రోకర్ అంతరాయాన్ని ఎదుర్కొన్న సందర్భంలో ఐఆర్ఆర్ఎని డౌన్ లోడ్ చేసుకోవడానికి లింక్‌తోఎస్ఎంఎస్‌ను పొందుతారు. రెండుగంటల లోపు ఓపెన్ పొజిషన్‌లను స్క్వేర్-ఆఫ్ చేయగలరని బుచ్ వెల్లడించారు.



## ఎయిర్‌టెల్ నుంచి కొత్త ఐపిఒ

**ముంబై, నవంబరు 24:** దేశీయ టెలికం రంగంలో అతి పెద్ద కంపెనీల్లో ఒకటిగా ఎయిర్‌టెల్ ప్రస్తుతం కొనసాగుతోంది. జియోకు ఏ మాత్రం తగ్గకుండా తన సేవలను అందిస్తూ పోటీలో నిలిచిన ఏకైక కంపెనీగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో చాలా కాలం తర్వాత కంపెనీ నుంచి ఒక ఐపిఒ మార్కెట్లోకి రాబోతోందని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. కంపెనీ సబ్సిడరీ అయిన భారతీ హెక్సాకామ్ ఐపిఒను తీసుకురావాలని ఎయిర్‌టెల్ యోచిస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దీని ప్రకారం కంపెనీ దాదాపు రూ.20వేల కోట్ల విలువైన ఐపిఒను ఫ్లోచ్ చేసేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించిందని, దీని కోసం ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లను నియమించుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి భారతీ హెక్సాకామ్ సంస్థను ఏప్రిల్ 20, 1995న స్థాపించడం జరిగింది. ఇందులో ఎయిర్‌టెల్ మెజారిటీ వాటాలను కలిగి ఉండగా, దాదాపు 30శాతం వాటాను కేంద్ర ప్రభుత్వం టెలికమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కలిగి ఉంది. భారతీ హెక్సాకామ్ రాజస్థాన్, నార్త్ ఈస్ట్ సర్కిల్‌లో టెలికమ్యూనికేషన్ వ్యాపారాన్ని కలిగి ఉంది. రాజస్థాన్, ఈశాన్య ప్రాంతాలలో అతిపెద్ద మొబైల్ టెలిఫోనీ సేవల ప్రొవైడర్‌గా, రాజస్థాన్‌లో ఫిక్స్‌డ్ లైన్, బ్రాడ్‌బ్యాండ్ సేవలను కూడా అందిస్తోంది. భారతీ హెక్సాకామ్ మార్చి 2024 నాటికి అన్ని పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లోని కొన్ని ప్రదేశాలను 5జి సేవలతో కవర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎయిర్‌టెల్ 5జి ప్లస్ 4జి కంటే 30 రెట్లు వేగవంతమైన డౌన్‌లోడ్ స్పీడ్‌ని అందిస్తోందని కంపెనీ దాని వార్షిక నివేదికలో పేర్కొంది. 5జి హ్యాండ్‌సెట్ పర్యావరణ వ్యవస్థ సరసమైన ధరల వద్ద వినియోగదారులకు మరిన్ని ఆప్షన్లతో క్రమంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొంది.




# పెట్రోల్ బంకుల్లో తస్మాత్ జాగ్రత్త!

## వాణిజ్యం

**ముంబై, నవంబరు 24:** ఇటీవల కాలంలో అందరూ కారును కలిగి ఉండేందుకు ఇష్టపడుతున్నారు. కరోనా అనంతర పరిణామాల్లో పబ్లిక్ ట్రాన్స్‌పోర్టేషన్ వినియోగించడానికి పెద్దగా ఇష్టపడడం లేదు. కుటుంబంతో కలిసి సొంత వాహనం కలిగి ఉండేందుకు మొగ్గుచూపుతున్నారు. అయితే కారును కలిగి ఉండడమే కాదు, దాని మెయింటెనెన్స్‌కు కూడా అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. అలాగే కారును కలిగి ఉన్న వారు ఇస్తారు కూడా. అయితే ఒక్క విషయంలో కాస్త నిర్లిప్తంగా ఉంటారు. అదెప్పుడూ అంటే కారులో పెట్రోల్ లేదా డీజిల్ కొట్టించుకునేటప్పుడు. ఆ సమయంలోనే ఎక్కువ మోసపోయేందుకు ఆస్కారం ఉందని నిపుణులు చెబుతున్నారు. మీ కారులో పెట్రోల్, డీజిల్‌ను నింపడం చాలా సులభమైన పనిలా అనిపించవచ్చు. అయితే బంకుల్లో మోసాలపై అప్రమత్తంగా లేకపోతే నష్టపోయే అవకాశాలుంటాయి. ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొడుతున్నట్లు చూపిస్తూ తక్కువ లీటర్లు కొట్టి మోసం చేస్తూ ఉంటా రు. అందుకే ఆ సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ఆదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల విభాగం ఓ ట్వీట్ ద్వారా తెలియచేసింది. ఆ ట్వీట్‌లో 'వినియోగదారులారా గమనించండి! పెట్రోల్, డీజిల్‌ను నింపే ముందు ఈ పాయింట్‌లను గుర్తించుకోండి. డిస్పెన్సింగ్ మెషీన్ ధృవీకరణ సర్టిఫికెట్ కనిపించాలి. మీటర్ రీడింగ్ 0.00 ఉండాలి. కస్టమర్‌లు వారు ఎంచుకుంటే డెలివరీ చేయబడిన పరిమాణాన్ని ధృవీకరించడానికి గ్యాస్ పంపు వద్ద ఐదు లీటర్ స్కేల్‌ని ఉపయోగించవచ్చు' అని పేర్కొంది. కస్టమర్లకు ఏవైనా సందేహాలు ఉంటే నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ నంబర్ 1915 లేదా లీగర్ మెట్రాలజీ ఆఫీసర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వినియోగదారుల వ్యవహారాల శాఖ వివరించింది. పెట్రోల్ సాంద్రతలో ఏదైనా వ్యత్యాసం ఉండే, మీరు చాలా డబ్బును కోల్పోవచ్చు. సాంద్రత నేరుగా పెట్రోల్ లేదా డీజిల్ స్వచ్ఛతకు సంబంధించినది కావడం విశేషం. ఇంకా కొన్ని సార్లు ఎంబెడెడ్ చిప్ పంప్‌లోనే చొప్పించబడినందున గ్యాస్ పంపుల నిర్వాహకులు లేదా ప్రాథమిక యజమానులచే స్పష్టమైన మోసం ఉంది. మీటర్ పూర్తి మొత్తాన్ని చూపడంతో, ఈ చిప్ ప్రతిసారీ 3శాతం తక్కువ ఆయిల్‌ను అందిస్తుంది. ఈ విధంగా అంతా బాగానే ఉన్నట్లు అనిపించినా, మీరు రూ.1000 విలువైన పెట్రోల్‌ను అభ్యర్థించినప్పటికీ, మీకు రూ.970 విలువైన పెట్రోల్ మాత్రమే అందుతుంది. అందుకే వినియోగదారులు పెట్రోల్ బంకుల్లో మోసాలపై అప్రమత్తంగా ఉండాలని లేకుంటే మోసపోతారని నిపుణులు కూడా హెచ్చరిస్తున్నారు. బోర్డులో జీరో ఇండికేషన్ చూసుకోవడం, అవసరం అయితే కారు దిగి తనిఖీ చేసుకోవడం ఉత్తమమని చెబుతున్నారు.



# రిజర్వ్ బ్యాంకు 9 టన్నుల బంగారం కొనుగోలు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** రిజర్వు బ్యాంకు సెప్టెంబర్ త్రైమాసికంలో తొమ్మిది టన్నుల బంగారాన్ని కొనుగోలుచేసినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో గ్లోబల్ సెంట్రల్ బ్యాంకులు మొత్తంగా 337 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి. దీంతో ఆయా దేశాల వద్ద బంగారం నిల్వలు గత త్రైమాసికంలో భారీగా పెరిగిపోయాయి. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజిసి) ప్రకారం భారత్ వద్ద అధికారికంగా సెప్టెంబర్ చివరి నాటికి గోల్డ్ నిల్వలు 806.7 టన్నులకు చేరుకున్నాయి. ఈ యేడాది ఇప్పటి వరకు ఇండియా 19.3 టన్నులు కొనుగోలు చేసింది. 2017 నుంచి ఇప్పటి వరకు భారతీయ సెంట్రల్ బ్యాంకు మొత్తంగా 248.9 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ డేటా వెల్లడించింది. భారత దేశం మొత్తం విదేశీ నిల్వలు 586.9 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటిలో కేవలం బంగారం విలువ మాత్రం 43.7 బిలియన్ డాలర్లుగా నిలిచింది. ఎంత కరెన్సీని కలిగి ఉండాలి, ఎంత మొత్తాన్ని కలిగి ఉండాలి అనే విషయంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు అంతర్గత విధానాన్ని కలిగి ఉంటుందని బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ పేర్కొన్నారు. అమెరికా ట్రెజరీ దిగుబడులు, డాలర్ రేటు తగ్గినప్పుడు బంగారం వైవిధ్యభరితంగా పనిచేస్తుందని అన్నారు. ప్రధానంగా విదేశీ మార్కెట్లలో కొనసాగుతున్న అస్థిరతల కారణంగా రిజర్వ్ బ్యాంకు బంగారం నిల్వలను తన వ్యూహాలకు అనుగుణంగా పెంచుకుంటోందని కూడా నిపుణులు వెల్లడించారు.




# గూగుల్ పే కస్టమర్లకు అలర్ట్

**ముంబై, నవంబరు 24:** డిజిటల్ చెల్లింపులు విస్తృతంగా దేశంలో విస్తరిస్తున్నందున దీనికి సంబంధించిన మోసాలు కూడా అదేస్థాయిలో పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా యుపిఐ చెల్లింపులు ప్రజాధరణను పొందడం తెలిసిందే. ఈ క్రమంలో గూగుల్ పే దేశంలోని టాప్-5 డిజిటల్ చెల్లింపు యాప్స్‌లో ఒకటిగా కొనసాగుతోంది. అలాగే ప్రపంచంలో గూగుల్ చెల్లింపుల వ్యవస్థకు భారత్ అతిపెద్ద వ్యాపారాన్ని కలిగి ఉంది. ఈ క్రమంలో యూజర్ల భద్రత కోసం గూగుల్ ఉత్తమమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మోసాలను నివారించే సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు వెల్లడించింది. దీనికోసం పరిశ్రమలోని ఇతర కంపెనీలతో కలిసి చురుకుగా పనిచేస్తున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో వినియోగదారులకు కొన్ని హెచ్చరికలు జారీచేసింది. గూగుల్ పే యాప్ వినియోగించడానికి అన్ని స్క్రీన్ షేరింగ్ యాప్‌లను మూసివేయాలని తెలిపింది. లావాదేవీ చేసినప్పుడు స్క్రీన్ షేరింగ్ యాప్‌లను ఎప్పుడూ ఉపయోగించవద్దని స్పష్టం చేసింది. స్క్రీన్ షేర్, ఎనీడెస్క్, టీమ్‌వివేర్ వంటి స్కీన్ షేరింగ్ యాప్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని పేర్కొంది. వాస్త వానికి వీటిని ఏదైనా సమస్యను పరిష్కరించేందుకు రిమోట్ యాక్సిస్ ద్వారా ఉపయోగిస్తుంటారు. వీటి ద్వారా ఫోన్, టాబ్లెట్ లేదా కంప్యూటర్లలో దుర్వినియోగం జరగకుండా వినియోగదారులు చూసుకోవాలి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.